First Edition 1937
Second Edition 1949

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
Addepally & Co, Educational Publishers
Order No. 5330/1949

ఉపోద్ఘాతము



మేరీరాణి వధ చరిత్ర ప్రసిద్ధము. స్కాట్లండు దేశాధీశ్వరియగు మేరీరాణి తన దేశమున నిలువఁజాలక యింగ్లాండు దేశమునకుఁ బాఱిపోయి (1568), ఆంగ్లరాణిని శరణుజొచ్చి, 18 సంవత్సరము లాంగ్ల నిర్బంధమున నవసి, యా దేశమును బాలించు ఎలిజబెత్తు మహారాణికి మహాద్రోహ మొనరించెనను నేరమునకుఁ బాల్పడి వధింపఁబడెను. మేరీరాణి నేరమును ఋజువుచేయుటకు ధారాళమగు నాధారములు లేవు. ఆమె వ్రాసిన లేఖలే యామె నేరమును ఋజువుచేయునని యాంగ్లాధికారులు నిరూపించిరి. ఆలేఖలు తాను వ్రాయలేదనియు, తన శత్రువులు మిథ్యాపత్రములను కల్పించిరనియు మేరీరాణి మృత్యుసమయమునఁ గూడ నిశ్చలచిత్తయై వాక్రుచ్చెను. సాక్ష్యము సందిగ్ధముగ నుండు నపుడు, ముద్దాయిని క్షమింపవలయునని న్యాయశాస్త్ర ముద్ఘోషించుచున్నది. ఒకవేళ మేరీరాణి నేరస్థురాలైనను, ఆమెను నిర్బంధించి విమర్శించి మరణశిక్ష విధించుట కాంగ్లరాణికి నధికారములేదు. ఆంగ్లరాణివలె నామెయు స్వతంత్ర రాజ్యాధీశురాలు. ఆమె యునికి భయకారణమగు నేని, మేరీరాణిని ఇంగ్లాండు దేశమునుండి వెడలింపవలయును.

గాని, యన్యథా యొనరించుట యధర్మము. * కాని, రాజనీతి దయా ధర్మము లెఱుంగదు. స్కాట్లండు దేశపు రాణి యింగ్లాండు దేశము నకుఁ గూడ దగ్గర వారసురాలై యుండెను. ఆకారణమున, మేరీరాణి యింగ్లాండునం దుండుటయును, అన్యదేశమున నుండుటయుఁ గూడ నాంగ్లరాణి కపాయకరముగ నుండెను. కావున శరణాగతురాలగు మేరీ రాణిని వధించుటయే కర్తవ్యమయ్యెను.

స్కాట్లండు దేశ నృపాలుఁడగు జేమ్సు నామధేయుని యేకసంతాన మగు మేరీరాణి జనించిన వారముదినములకే తండ్రినిఁ గోల్పోయి, రాణి యయ్యెను (1542). ఆసమయమున, అష్టమ హెన్రీ నృపాలుఁ డాంగ్లసింహాసనమున నారూఢుఁడై యుండెను. ధూర్తుఁడును సమర్థుఁ డును నగు నాంగ్లనృపాలుఁడు స్కాట్లండు దేశము నాక్రమింపవలయు నని యాశించి, పసిపాపయగు మేరీరాణిని దనకుమారునకుఁ బెండ్లి చేయవలయునని నిశ్చయించి, స్కాట్లండు దేశముపై దండెత్తెను. స్కాట్లండు దేశసంరక్షకులు భయాగ్రహపరులై తమరాణిని ఫ్రాన్సు దేశమునకుఁ బంపివైచిరి (1547). నాగరకతానిలయమగు ఫ్రెంచి దేశ మున నా రాజపుత్రి ప్రవర్ధిల్లి, విదుషీమణియై, యసదృశరూపరేఖా విలాస విభ్రాజితయై ఫ్రెంచియువరాజును పరిణయమాడి, యచిరకాల

---

* cf. "Whether she was rightly accused or not depends upon the authenticity of the Casket Letters. The historical mystery connected with them will probably never be solved, as they were not published and have disappered.........Mary had been Queen of Scotland...It is the received doctrine that a foreign sovereign is immune from all process of law. If such a visitor violates the law, the proper remedy is to bring about his or her departure."—'Famous Trials of History"—by, Lord Birkenhead.

మున ఫ్రెంచి రాణియు నయ్యెను. కాని, ఆమె భాగ్యభానుఁడంత నస్తం గతుఁ డయ్యెను. స్కాట్లండు రాణి ఫ్రెంచిరాణియై, యిఁక నింగ్లీషురాణి యుం గానుండునని చూచుచుండిన సమయమున ఫ్రెంచినృపాలుఁడు మరణించెను. ఆమె భర్తృవిహీనయై, యధికారవిరహితయై పరదేశ మున నుండనొల్లక తన దేశమునకుఁ దరలివచ్చెను (1561). ఆమె ప్రాయ మప్పుడు పందొమ్మిది సంవత్సరములు.

మేరీరాణి తన దేశముఁ వీడి పదునాలుగేండ్లయ్యెను. అంతలో దేశ పరిస్థితులు పూర్తిగ మారిపోయెను. ఆంగ్ల దేశపరిస్థితులు కూడ మార్పుఁ గాంచెను. ఆంగ్లనృపాలుఁడు మరణించెను. ఆతని కుమారుఁడును కుమా ర్తెయును వరుసగా సింహాసన మారోహించి మరణించిరి. అంతట, హెన్రీనృపాలుని రెండవపుత్రికయగు ఎలిజబెత్తు రాజ్యారూఢయయ్యెను (1558). స్కాట్లండు దేశమునం దన్ననో! పూర్వపు క్యాతలిక్కు మతము పోయి, ప్రొటస్టెంటుమతము ప్రబలమయ్యెను. మేరీరాణి ఫ్రాన్సు దేశమున నుండిన కాలమునం దామె తరఫున రాజ్యపాలన మొనరించిన ప్రభువులు స్వార్థపరులై రాజద్రోహులైరి. ఆంగ్లరాణికి వారు వశం వదులై, తమరాణిని రాజ్యభ్రష్టురాలి నొనరించుటకు సంసిద్ధులైరి. చిరకాలమున కరుదెంచిన తమరాణికి సాభిమానముగా స్వాగతమిచ్చు వారు లేరైరి. అనూనరూపయౌవన తేజోవిద్యా విరాజితయగు వనితా రత్నము, దేశాధికారిణియగు మేరీరాణి తన దేశమునఁ బరదేశస్థురా లయ్యెను. ఆమె సోదరుఁడే (జనకుని యుంపుడుకత్తె కుమా రుఁడు) విరోధివర్గమునకు నాయకుఁడయ్యెను. అనాథయగు రాణి నాలుగు సంవత్సరములు చూచి పునర్వివాహమాడఁ దలంచెను. కాని, రాణి వివాహ మామె విరోధివర్గమునకును, ఆంగ్లరాణికిని దుస్సహ మయ్యెను. ఆమె ద్వితీయవివాహమున నామె మగఁడు దుర్బలుఁడై దుష్టుఁడయ్యెను. ఆ మగఁడు దుష్టవంతురాలి ప్రయత్నమంతయు వ్యర్థ

మయ్యెను. విరోధివర్గముచే నోటువడి, పట్టువడి చెఱనుండి తప్పించు కొని, యామె తనకుమారుని వీడి యింగ్లాండు దేశమునకుఁ బాఱిపోయి యాంగ్లరాజ్ఞి సాహాయ్యము నపేక్షించెను. దైవోపహతమైన మేరీ రాణి యవస్థ పెనమునుండి నిప్పునఁబడిన చందమయ్యెను.

మేరీరాణి గుణశీలము లాకర్షణీయముగఁ జిత్రింపఁబడియున్నవి. మేరీ రాణి వివాహప్రయత్నమును, విరోధివర్గస్థుల దారుణ ప్రతిఘటనమును, ఆమె మగని భీరుత్వ నీచత్వ దుష్టత్వములును, కార్యదర్శియగు రిజియో మహాశయుని నిరుపమాన రాజభక్తి స్వార్థత్యాగములును, ఇటలీదేశ మునుండి యుట్టిపడిన మహాశూరుఁ డత్యద్భుతధైర్యసాహసము లొనరించి యౌదార్యమూర్తియై రాణి నుద్ధరించిన తెఱఁగును, — ఈనవల యందు మనోహరముగ వర్ణింపఁబడి యున్నవి. మేరీరాణి వ్రాసిన లేఖల వలన విషాదకరమగు నామె యుత్తరచరిత్ర తెలియఁగలదు.

కథాసంవిధానమునం దమేయమైన ప్రతిభ గల రైనాల్డ్సు నవలలు కడుంగడు మనోహరములు, నేను తెనిగించుట కియ్యది రెండవది. మొదటిది "అంతఃపురము."

శ్రమయనక యీ వ్రాత ప్రతినిజూచిన నా మిత్రులు విద్వాంసులు బ్రహ్మశ్రీ నిరోగి రామమూర్తిశాస్త్రిగారికి, నా నవలలను సాభిమానముగాఁ బ్రచురించు సరస్వతీగ్రంథమాలాధికారులు శ్రీయుతులు అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారికిని కృతజ్ఞుఁడను.

ఈ సందర్భమున స్వవిషయము గొంత చెప్పవలయును. ఈ నవలను జిరకాలముక్రిందటనే చదివి, ఐదుసంవత్సరముల క్రిందట వ్రాయఁ బూనితిని. సరస్వతీగ్రంథమండలి ప్రచురించుట కియ్యకొనెను. కాని, నా బావమరదియగు నాభి గోపాలరావు పంతులుగారు పక్షవాతరోగ పీడితులై తొమ్మిదినెలలు బాధపడి 1932 సంవత్సరాంతమున మరణించిరి. ఆ కారణమున నా వ్రాతపని యొకసంవత్సరము నిల్చిపోయెను.

అనంతరము గ్రంథము దీసినంతనే నా సోదరిపుత్రిక పదేండ్ల బాలికయు, ఆమె మనుమరాలును, మనుమఁడును, ఆ తరువాత మఱియొక మనుమరాలును, మఱియొక సోదరిపౌత్రికయును వరుసగా నొక సంవత్సరము లోపున నాకస్మికముగా మృతినొందిరి. ఇతరకారణములు కూడఁ బ్రతికూలించుటచేత వ్రాయుటకుఁ దగిన యవకాశము చిక్కకుండుటయేగాక, మనస్సు వికలమగుటవలన నీ నవల నింకను దీయుట కోహటించితిని. అప్రయత్నమట్లు విరమించినను కేవల మూరకుండఁజాలక, యవకాశము చిక్కించుకొని, 'ఔరంగజేబుపాదుషా' యను గ్రంథమును, 'సింద్బాదుకథ' లను వ్రాసి ప్రచురించితిని. ఆపిమ్మట, మహారాష్ట్రప్రజాయుద్ధమను శీర్షికతో రెండువ్యాసములు వ్రాసి గత సంవత్సరాంతమున భారతీపత్రిక కంపితిని. ఇఁకను విఘ్నవిఘాతములచేత మూలఁబడిన మేరీరాణిని బూర్తిచేయవలయునని కృతనిశ్చయుఁడనైతిని. విజయనగరమున మదీయభ్రాతృసన్నిధి నుండి గ్రంథమును ముగించి మురిసితిని. కాని, తీరనికష్టము మహానష్టము నా కంతలోఁ బ్రాపించునని యెఱుంగనైతిని. మ. రా. శ్రీ రాయబహద్దూరు సత్యవాడ సూర్యనారాయణప్రసాదరావు పంతులుగారి పుత్రిక, తల్లిదండ్రుల కల్లారు ముద్దుగాఁ బెరిగిన సుకుమారి, సుమారు పదునారు సంవత్సరములనుండియు హిస్టీరియా మొదలగువ్యాధులచేఁ బీడింపఁబడిన సాధ్వి, లోకజ్ఞానమెఱుంగని బేల, ముప్పదినాలుగేండ్లు నిండని నా సతి దివికేగె నను తంతివార్త 29-1-36 సాయంకాలము పిడుగువలె వచ్చెను.

విశాఖపట్టణము
28-12-1936

మొసలికంటి సంజీవరావు.

అంకితము

సంపన్నగృహంబున సుఖముగఁ బ్రవర్ధిల్లియు సౌఖ్య మెఱుంగక, ప్రతిభాసంతతుల పుత్రికయయ్యు సన్మాత్రయుంచియు విద్యాసంస్కారమెఱుంగక, ఇహముననుండియు నైహిక సంబంధము లేనట్టులు ముప్పదినాలుగు సంవత్సరములు కాలక్షేప మొనరించి, 29 - 1 - 36 తేదీని ఈబాధామయప్రపంచము వీడి శాశ్వతావాస మాకాంక్షించిన నాయర్ధాంగి వేంకటరత్నమ్మకు — ఈమేరీరాణి నంకితమిచ్చువాఁడను.

“బిడ్డలారా! మీ పరిశ్రమ ప్రశంసార్హము. మన పుణ్యవశంబున నదీ జలములం గడిన భాగ్యహీనుల అంత్యసంస్కారము చేయంగ, జలదేవత గాంచగలదు, మీ సాహాయ్యమునఁ శ్రీ స్త్రవాచారసమ్మతము పుణ్యఫ బడయఁగలరు. కాని, మీరు పరోపకారపరులై, యతిసాహస మొనరింపరాదు. మీ భార్యాపుత్రులు మీకొఱకుఁ బ్రతీక్షించుచున్నా నుఁడీ! భద్రము!”

అంత నౌకాడిట్లు బదులాడెను.

"గురువర్యా ! జలచరములు మానవకళేబరములను పీడుట కిచ్చి గింపవు కాంబోలు! ఆయాపదార్థములేగాని, శవములు కానరాకున్నవి."

"ఏమి ! మానవమృతకళేబర మొక్కటియైనను జిక్కలేదా ?"

"చిత్తము, గురువర్యా! సంక్షుభితపారావారమునఁ బడి వెదకు చుంటిమి. తుపాను రేయి యెంతయుగ్రముగ నుండెనో, యీ భగ్న నౌకాఖండసహస్రములు గాంచినఁ దెలియఁగలను. ప్రబలజంఝూమారుతోద్వేగమున మృతకళేబరము లీ నదిలోనికిఁ జొచ్చియుండును. క్రమముగా నయ్యవి నదీతీరములకుఁ గొట్టుకొని రాఁగలవు."

"కాని, మానవశవ మొక్కటియైనను దక్కకపోయెనా ?"

"గురువర్యా ! ఒక్కనిమాత్రము తీయఁజాలితిమి. నిశీథమున మే మెల్లరము నిద్రించుచుండ, సముద్రమున మునిఁగిపోవు జనుల యార్త రవ మాకస్మికముగా మా వీనులఁబడెను. మేమందర మాక్షణము లేచి, తీరమునకు రయమ్మునఁబోతిమి. గాలివాన వడి దుస్సహముగనున్నను, నదీముఖము మిక్కిలి కల్లోలముగనున్నను, ఆర్తరక్షణోత్సాహమున నడుమునకొక త్రాడు కట్టుకొని, మృత్యువువలెఁ దాఁకఁగడంగు భయదోత్తుంగ తరంగములతోడఁ బోరాడి, యొక యువకునిమాత్రము రక్షింపఁజాలితిమి."

"తక్కిన వారందఱు మరణించిరా ? ఆ యువకుఁడెవఁడు ?"

"జర్మనీదేశమునుండి యేఁబదిమంది బయలుదేఱిరి. అందొక్క యువకుని మాత్రము రక్షించితిమి. మనదేశమునందలి వేఁజొకనగరము వాని గమ్యస్థానము. కాని, సముద్రమున భయంకరమైన గాలివాన చెలరేఁగినంతనే వారలాత్మరక్షణపరాయణులై యీనదీముఖముం జొచ్చిరి. ఐనను, అపాయము తప్పినదికాదు. నౌక మునిఁగెను. వాఁ డొక్కఁడుతక్క వారెల్లరు మరణించిరి."

"తరువాత?"

"మేము రక్షించినయువకుఁడు స్పృహతప్పి యుండెను. నాకుటీర మున కాతనిఁ గొంపోయి, దివ్వెటి వెల్గించి, వలయునుపచారము లొన రించితిమి. కొంతతడవున కాతఁడు తెలివొందెను. వెంటనే యాతఁడు కనువిచ్చెను. అంతవఱకును జచ్చినటు లుండిన యాపురుషుని నయ నములు తత్క్షణము తీక్ష్ణముగఁ బ్రజ్వరిల్లెను. వాని నయనములకంతటి ప్రకాశము సహజముగఁ గలదో, లేక మాంకరదీపికాకాంతులు వాని నేత్రగోళములఁ బ్రతిఫలించెనో చెప్పఁజాలనుగాని, మనుష్యమాత్రుని నేత్రములంతతీక్ష్ణముగా దీపించుట యెన్నఁడు గాంచి యెఱుంగను. అతఁడట్లు తీక్ష్ణనయనుఁడై, లోపలిచొక్కాయి జేబు తడవికొని, క్రోధ వేదనావేశమున నొక్క కేకవైచెను. నే నదరిపడితిని. వాని ప్రోల నెద్దియో మెఱయుటఁజూచి, దానిం దీసితిని. అయ్యది గోచరించి నంతనే, ఆ యువకుఁడు వికసితవదనుఁడై, విపరీతమగు నాతురమునఁ దత్క్షదమావస్తువును లాగికొనెను. అతఁడచేతనుఁడై యుండినపు డాతనిహృదయమును నేను పరీక్షించుసమయమున నా పదార్థము జారి నేలఁబడియుండును—"

ఆపదార్థ మేమని మఠాధికారి ప్రశ్నింప, వాఁడిట్లు బదులొడెను-

"అదియొక లోహపుగొట్టము. ఎనిమిది తొమ్మిది యంగుళములు పొడవుండును. ఒకయంగుళము దళముండును. తెల్లఁగఁ దళతళలాడు చుండెను. తగరమో, వెండియో కావలయును. అందొక యమూల్య పదార్థ ముండవలయు—"

"గుల్లగ నుండెనా? కొనలు తెఱచి యుండెనా?"

"లేదు. రెండువైపులను మూసియుండెను. ఐనను, గుల్లయని చెప్పఁ గలను. ఏమన, ఆ లోహనాళిక భారములేదు. ఆయువకుఁ డట్లు రయ మ్మున నాక్రోవిని లాగికొని, లోపలిజేబునందు దాచి, భద్రము

[illegible] నేనుసూ గొంటిగను.
[illegible] నేనుచటుఁ గాంహారణ
[illegible]
[illegible] ఫ్రూటు
[illegible]”

“[illegible] దేశీయుడు సుదంతోషాలింపుకోలేదు ఆతాధికారి చిత్త మేలకో [illegible] వొచ్చెను. ఆ యువకుఁడే దేశ్యుఁడో యూరోపియనుఁడని యూ[illegible] యూఁడై నతీవడి నటునటించెను. కాని, యువకుఁడు తత్పూర్వము నూతావు వీడెను తెలియుచున్నటుచేత నాచార్యుఁడు [illegible] — “ఇంకను నేను గంటలు కాలేదే! అప్పుడే వెడలి పోయినా?”

ఆ భోజనగృహాధికారిణి యిట్లు పలికెను— “అతఁడు మిక్కిలి ముత్తముఁడు సుమా. చేయవలసిన సదుపాయములన్నియుఁ జేసితిని. ఉదయమునందంతనే భోజనమారగించునని — యీ బల్లమీద నున్నవి, చూడుము — కమ్మని యాహారము సిద్ధముచేసితిని. కాని, యెంత ధర్మాత్ముఁడు! ఉన్నది యొక్క ఫ్రూటు. ఐనను, ఎన్నో దినములున్నట్లు [illegible]ధన మొసఁగి, సుమారొక గంటక్రిందట వెడలెను. ఎంతయౌదార్యము!”

ఫ్రూటకూళ్ళమ్మ యటులా యువకుని బ్రశంసింపుచుండ, నాచార్యుని చిత్తమంతయు సంకటపడుచుండెను—“వెడలెనా!”

“ఔను. రేయి యెంతయు బాధపడి యలసియున్నను, ఆఱుగంటలకిట్లు లేవఁగలిగెనో యాశ్చర్యకరము. కాని యేమి వాని యౌదార్యము! నాయన్న తన ప్రాణము రక్షించినందుల కామహానీయుఁడు వానికి బహుమానముగా నీసువర్ణములు లొసఁగెను. మఱియొకటి చెప్ప మఱచితిని. నీటఁబడి మరణించిన తన యనుచరుల కళేబరములు

[illegible] తేప, నా[illegible] [illegible] చేయింపవలెనని నన్ను హెచ్చరించెను. [illegible] కలుగలేదట: రానియెడల, ధన[illegible]—"

"కాని, [illegible]? ఎక్క[illegible]? విపరీతముగ నున్న[illegible] [illegible]తెనా?"

"[illegible]? నాయొద్ద నొక యశ్వముండెను. ఒకఁడు నాకు [illegible] బుణము దీర్పలేకపోవుట చేత, [illegible] నాకు [illegible]. పూర్వసూహాయము సర్వలక్షణలక్షితమై యుండెను. [illegible]—"

"సర్వానర్థకము గా నున్నను, వానికిఁ గట్టఁబెట్టితిని. కాని—"

"ఎంత [illegible]! ఎంత భాగ్యవంతుఁడు! ఖరీదు చెప్పి [illegible]!"

కాని [illegible] సల్లాపము లాలించుట కోపిక లేదు — "[illegible] కడునాతురమున వెడలెను గదా! కాని, వానియొద్ద నొక తెల్లని గొట్టము గాని మఱియేవింత వస్తువుగాని యుండెనా?"

"ఆ! గొట్టమా! [illegible]. మాయన్న చెప్పెను. కాని, నేను నా సందడిలో నుండుటవలనఁ గనిపెట్టకపోతిని. ఆ ధ్యానమే నాకు లేక పోయెను."

కరాళ మృత్యుదేవతా కరాగ్రస్తుఁడై బ్రదుకఁజాలిన విదేశయువకుఁడు తన యౌదార్యముచేత భోజనగృహాధికారిణి నెంతయుఁ దృప్తిపఱచి హయారూఢుఁడై వడివడిఁబోయెను. అతఁడా దేశస్థుఁడు గాకున్నను, ఆయామార్గము లెఱుంగుటకు కాఁబోలు: లేదేని, కారణాంతరమునఁ దన త్రోవను గుఱించి యామెనుఁ బ్రశ్నింపకుండ వెడలియుండును.

ఆతని యాకృతి యాకర్షణీయముగా నుండెను. ప్రాయమిరువది నాలుగు సంవత్సరములుండును. కేవల హిమసన్నిభ ధావళ్యముగాక కించిదసితచ్ఛాయాంచిత సువర్ణవర్ణముగల దేహము నాతఁడు దక్షిణాదేశస్థుఁడు కావలయునని తెలుపుచుండెను. ఆజానుబాహులును, సమున్నతమూర్తియు, స్థూలముగాని బలిష్ఠదేహమును, వివిధాంగముల సౌకుమార్యమును గణనీయములు. ఉజ్జ్వలనీలనయనాంచిత వదనము కుటిల వినీల శిరోజాచ్ఛాదితమై దర్శనీయముగ నుండెను. సన్నని మురిపెంపుమీసమును, తళతళదీపించు దంతములును, సహజసుందరాననమున కనూనశోభావైభవముల నాపాదించుచుండెను. తాను సాధారణవస్త్రములను భారతరమగు ఖడ్గమును ధరించియుండెను. ఐనను, అతఁడు వీరుఁడనియు శూరుఁడనియుఁ జూచినంతనే స్ఫురించుచుండెను.

యువకుఁడు గ్రామము వీడినంతనే తన తేజి నైజము తెలిసెను. తాను నేర్పుమెయి నదలించినను, అశ్వము యథామందగమనమునఁ గుంటుచుఁ బోవుచుండెను —"కానిమ్ము. ఈజంతువు నాగమ్మస్థానమును జేర్చినఁ జాలును. కాని, నేనటు పోవలయును? ఎంతదవ్వు పోవలయును? భోజనాగారమునఁ బ్రశ్నించిన బాగుండెడిది. కాని నేను కపాన్య కార్యభారము వహించి యెట్లు ప్రశ్నింపఁగలను? ప్రశ్నయును సిన్నులింగమున సనుమానము ప్రజ్వరిల్లకుండునా? ఈ లోహసాళిక ద్వారులకంటఁ బడుటయే చాలు. ఆ కుటీరమున నేను కృతస్మారకుఁడ

నైనంతనే, ఈయమూల్య పదార్థమును గాంచక, యొమిత భయ సంభ్ర మాగ్రహాధీనుఁడ నగుటఁ గాంచి, యచ్చటివార లేమనుకొనిరో ? ఈయల్పవస్తువున కింతగాఁ దల్లడిల్లనేల యని వారు వెఱగంది యుం దురు. ఈ విషయ మొకరి కింతగాఁ జెప్పఁజాలరు. కావున, నే నప్రమత్తుఁ డను గావలయును. అప్పాటుకూటింటి దన్నానో, నేను ప్రయాణాతురుఁ డనై యున్నానని వెడలితినని మాత్రము చెప్పఁగలను. కాని, యెట్లు వెడలవలయునో తెలియదుకదా ! ”

యువకుఁడు మార్గమెఱింగినవాఁడు కాఁడు. ఆ విషయమై ప్రశ్నిం చినయెడల ననుమాన మొదవుననియు, కార్యభంగ మగుననియు నాతఁడు భయపడెను. కాని, గమ్యస్థానము చేరు టెట్లు ? అదృష్టవశ మున నావంక నొక బట్టలవర్తకుఁడు సమీపించుచుండెను. వానినిఁ బిలిచి, యొక వెండినాణెమిత్తునని యాశపెట్టి, యతఁ డిట్లు ప్రశ్నించెను — “ ఈమార్గము ఎడింబరో నగరమునకుఁ బోవునా ? కానిచో — ”

వర్తకుఁ డిట్లు బదులాడెను — “ నీ వెక్కడనుండి వచ్చుచుంటివో కాని, నీవు పోవునదే రాజధాని యగు నెడింబరో నగరమునకు వెళ్లు త్రోవ. కాని, నీవు మొదట ‘ కినరాసు ’ నగరమును గాంతువు. ”

“ ఈ కినరాసు పట్టణ మెంతదూరము ? అచటికి రాజధాని యెంత దవ్వున నుండును ? ”

“ కినరాసునగర మెనిమిదితొమ్మిది మైళ్లదూరమున నుండును. అటనుండి సుమారు పదమూఁడు మైళ్లు ప్రయాణము చేయుదువేని, నిరుప మానమగు రాజధానీసమున్నత ప్రాకారాదులు దృగ్గోచరమగును. ”

యువకుఁడు సతుష్టాంతరంగుఁడై, వాని కీయఁదలంచిన బహు మానమిచ్చి, మగుడఁ బ్రయాణ మొనరింపఁ దొడంగెను. కాని, యింక నొక విషయ మాతఁడరయవలసి యుండెను. ఐనను, అధిక ప్రసంగ మనుమానాస్పదమని యెంచి, మఱియొకనిఁ బ్రశ్నింపవల[illegible]

[illegible]ంచించెను. [illegible] [illegible] [illegible], [illegible]దెంతో
త్వరపడుచుండెనో. [illegible] [illegible] [illegible], [illegible] కూడ
సరళముగా నుండెను, [illegible] [illegible] [illegible], [illegible]
కనుసోహాలుముగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
సాగెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
డంతఁ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ముగా వాని నిట్లు ప్రశ్నించెను — " [illegible]! [illegible] [illegible]
దెంచుచుంటిరి? వార్తావిశేషములేమి?"

" విశేషములా? [illegible] [illegible] [illegible] కృత
నిశ్చయుగాలై యున్నదనియు, [illegible] [illegible]
ప్రాయులై [illegible] [illegible] యున్నారనియు వింటిని.
కాని — "తనకుఁ దెలియని క్రొత్తమానవజాతి [illegible] రాజ
కీయ విషయములగుఱించి యట్లు ధారాళముగాఁ బ్రసంగించుట ప్రమాద
కరమని యెంచి, యాతఁడు సంకుచితమనస్కుఁడై, [illegible] నిటు
లనెను — " నావంటి [illegible] కేమి తెలియును? '[illegible]' [illegible]
చెప్పుకొను మాటలు వినియుంటిని. నాకుఁ దెలియదు."

విదేశస్థుఁ డంత నిట్లు ప్రశ్నించెను — " కిమరానుసగరమా! ఆ
కొండల కవ్వల నే యుండుఁగదా?"

యువకుని తత్తరపాటు వర్ణనాతీతము. తదావేశమున నతఁడు వడి వడి నిట్లు ప్రశ్నించెను — "మిత్రమా! యోచింపుము -- స్మరణకుఁ దెచ్చుకొమ్ము! -- " అతఁడంతఁ దెలివొంది, తన తత్తరము నడంచుకొని, యథానిశ్చల స్వరమున మగుడ నిట్లనెను --

"భువనైకసుందరి యని పేర్వడసిన భవద్రాజ్ఞీసందర్శనార్థమే గదా, యింతదూర మరుదెంచితిని! అన్యథా తలంపకుము."

నిజరాజ్ఞీప్రశంసాలాప శ్రవణమున బాలికుఁ డానందపరవశుఁ డాయెను. వాని యనుమాన మంతరించెను. కాని, వానిబుద్ధి మందగించుటవలన రాణి విడిసినపట్టణము జ్ఞప్తికి రాకుండెను. తుదకు వాఁడు సాభిమానముగా నిట్లనెను —

"మా రాణి చిరతరాయురారోగ్య సౌఖ్యములు గాంచుఁగాక! తద్విరోధిప్రభువర్గము నశించుఁగాక! ఆర్యా! నీవు మారాణిని గౌరవించువాఁడవగుట మా కెంతయుఁ బ్రీతికరము. కాని, యేమి నా దౌర్భాగ్యము! ఎంత యోచించినను, ఆ నగరము తోఁపకున్నది. నీ విటు లొనరింపుము. కినరాసునగరము జేరునంతనే కన్యాచిహ్నముగల మద్యశాలయందు విడియుము. అతిభాషిణియగు నాయధికారిణివలన నీకుఁ దప్పక తెలియఁగలదు." అని, వాఁడు తనదారిని బోయెను.

యువకునకు విస్పష్టసమాచారము తెలియకపోయెను. ఐనను, రాణి రాజధానియందు లేనటులు తెల్లమాయెను. కాని యామె యెచట నుండును? ఆ మతిమాలిన కాఁపు రాణి పెర్తునగరముననో, మఱి యెచటనో విడిసెనని వింటినని సందిగ్ధముగఁ బలికెను. యువకుని చిత్తమాకారణమున నెంతయుఁ బరితపించెను.

మార్గమంతకంతకు దుర్గమ మయ్యెను. కొంతదూర మటులేగ, నా త్రోవ రెండుగఁజీలిపోయెను. యువకుఁడెటుఁ బోవలయు? కర్షకుఁడు చూపినదెస సంస్మరించి యెంతయుఁ జింతించి, కాతు ఆ మార్గము

ననుసరించెను. కాని, యతఁడాపథమునఁ బోవుకొలఁది నా కాంతరము
సాంద్రతరమాయెను. అట్టి దుర్గమ నిర్జనారణ్యము వర్జనీయమనియుఁ
దానువీడిన రెండవమార్గమే కినరాసునగరమునకు పోవుననియు నిటలీ
యువకుఁడు నిశ్చయించెను. కాని, కడచివచ్చిన దవ్వంతయు మగిడి
వెడలుట యవివేకమని యెంచి, దిక్కులు లెక్కించి లెక్కించి, యతఁ
డొక యడ్డుత్రోవఁబట్టెను.

కినరాసునగరముఁ జేరి రాణియునికి యరయవలయునని యతఁ
డెంతయుఁ దత్తరపడుచుండెను. కాని, యాతఁడెంత తీవ్రపడుచుండెనో,
వాని యశ్వమంత మందముగఁ బోఁజొచ్చెను. అట్టులే యొకగంట
ప్రయాణమొనరింప నా మార్గము సుగమము కాఁజొచ్చెను. కాని,
కినరాసునగర మెచటనుండును ? హయారూఢుఁడైన యువకుఁడు తదా
లోచనాధీనుఁడై యిటునటుఁ గాంచుచుండ, నా వారువ మాకస్మిక
ముగాఁ దొట్రిల్లి, గుభాలున నేలఁగూలెను. రౌతు నేర్పరియగుటచే
భూపతనము గాంచకుండ నపాయరహితముగ నుఱుకఁజాలెను. ఆ
ప్రమాదమునకుఁ గారణమేమన, లతాపత్రసమాచ్ఛాదితమగు భూవివర
మున నశ్వఖురము తగుల్కొనెను. పతనమున కయ్యదె కారణము.

అశ్వము నిరర్థకమాయెను. కాన, నిటలీయువకుఁడు తత్సాహాయ్య
విరహితుఁడై పోవలసినవాఁ డాయెను. ప్రకృతము కినరాసునగర మట
నుండి కాన్పించునేమో యరయవలయును. కావున, నతఁడొక సము
న్నత ప్రదేశ మారోహించెను. ఆపై నొక యున్నతశిలాగ్రముండెను.
యువకుఁడు తదధిరోహణమొనరింపఁ గడఁగునంతలో నా యెదుట నా
శిలాపార్శ్వమునుండి యొక దివ్యమోహనదృశ్యము తళుక్కన మెఱ
సెను. యువకుఁడు సంభ్రమాశ్చర్యపరవశుఁడై, యనిమిషనయనుఁడై,
యచేతనుఁడై యట్టె నిలిచిపోయెను.

కార్యాతురుఁడగు యువకు నా పగిది విభ్రమచేతస్కు నొనరించినది

యొక యపూర్వసుందరీవదనసందర్శనము. ఆ భాసురాంగి వదన మొక్క సారి వీక్షించినఁ జాలు, చిత్తమున శాశ్వతావాస మేర్పఱచుకొనును. ఆ తొయ్యలి విశాలవినీలనయనములు కించిద్భయవిహ్వాలములై, సపరి శీలనముగ నా యువకునిపైఁ బొఱి, యటనిలిచెను. వదనము పాండు రముగ నుండుటచేత నా మేల్బంతి మనోహరాధరము విస్పష్టతరారుణ కాంతులతోడ దీపించెను. చెక్కులు పాండురములయ్యు, కళావిహీన ములుగాక, ప్రశస్తములగు తెల్లనిగులాబులవలె నలరారుచుండెను. ఆ లావణ్యవతి ధరించిన శిరోవేష్టనమునుండి సుస్నిగ్ధవినీలకుటిల కుంతల ములు మనోహరములగు భుజములను భృంగవ్రాతమువలె నాచ్ఛాదించి యుండెను. ప్రాయము సుమారు పందొమ్మిదిసంవత్సరము లుండును. మూర్తి సమున్నతముగాదు, హ్రస్వమునుగాదు. సుందరకనకశలాక సన్నిభముగనున్న యాకాంత పొడవుగనే తోఁచుచుండెను. బిగువైన నల్లనిమొగమలు కంచుకము ధరించి, యాపైనొక పట్టువలువ దైచు కొని సగర్వముగ గంభీరముగఁ గాన్పించు నా మచ్చెకంటి సత్కుల ప్రసూత కావలయునని స్ఫురించుచుండెను.

ఇటలీదేశస్థుఁడు రయమ్మునఁ గృతస్మారకుఁడై, సగౌరవముగా నిట్లు సంబోధించెను — "తరుణీ! క్షమింపుము. నన్నుఁ గాంచి భయభ్రాంతు రాలవై యుందువు—"

యువకు నాశ్చర్యము ద్విగుణీకృతమయ్యెను. ఆ సుందరి యటఁగాన రాకుండెను! ఎంతపరికించినను గానరాకుండెను. ఆ మనోహర వదన నెట్లు సాక్షాత్కరించెనో, యట్లే విద్యుత్సన్నిభముగ నదృశ్యమయ్యెను. మానవాంగన కాదేమో, యని సహిత మాతని చిత్త మొక్కక్షణము కలంగెను. కాని, యాతఁడు మరుపుతిరిగి చూడ నా మెఱుఁగుఁబోఁడి తరుగుల్మలతాసమృద్ధమగు కొండొకప్రదేశము వడివడిఁ బ్రవేశించుట గానవచ్చెను. ఆమె తనుఁగాంచి భయాతిరేకమునఁ బరుగిడుచుండె

సేమోాయను ననుమాన మాతని బాధించెను. యువకుఁ డా కారణమునఁ బరుగిడి, యామెను డాసెను. కాని, యాసుందరి తత్క్షణము వెనుదిరిగెను: యువకుఁడట నిలిచిపోయెను.

ఆ కోమలిరూప మిప్పుడు దుర్నిరీక్ష్యముగ నుండెను. విరాజమాన వినీల వలయాంతరవజ్రములవలె నామె దివ్యనయనము లాగ్రహానల ప్రజ్వలితము లాయెను. హస్తమున నొకచిన్న కృపాణము మెఱయ, నా కాంత కలస్వనమున భయంకరముగ నిట్టులనెను– "పొమ్ము! పొమ్ము! లేదేని మదీయ నిశితఖడ్గధారకెరనై మడియఁగలవు! పొమ్ము!"

యువకుఁడు ధీరుఁడయ్యుఁ గొంతతడవు నిశ్చేష్టుఁడయ్యెను. అనంతరము, అతఁడా విషయముగుఱించి విమర్శించుకొనెను. తన యునికి సహింపని కాంతను డాయఁబోవుట యనుచితమని, పౌరుషహీనమని, హేయమనియుఁ జింతించి, యాప్రయత్నమును విడనాడెను. కాని, యామగువ యున్మత్తురాలై యట్లు విపరీతముగ మెలంగియుండునా? లేక, యన్యపురుషదర్శనసముద్భవభయావేశమున నట్లు సంక్షోభించియుండునా? యువకుఁడేమియు నిర్ణయింపఁజాలకపోయెను. ఏమైనను, ఆ యపూర్వసౌందర్య మాతని హృదయమున నాటుకొని పోయెను.

కాని, యువకుఁ డపరిచితకాంతాచింతనమునఁ గాలహరణ మొనరించుట కవకాశములేదు. కావున నతఁడా శిలాగ్రమధిరోహించి, చుట్టును బరికించెను. నగరచిహ్నము లేమాత్రమును గోచరింపకుండెను. ఐనను, అనతిదూరమునఁ దరుషండముల నొక మందిరశిఖరము కాన్పించెను. తన్మందిరాంతరజనంబుల నడిగి, కినరాసునగరమార్గ మరయువచ్చునని యువకుఁ డటు వెడలెను. అదియొక దేవళము. ఇటలీదేశస్థుఁడు పదునైదునిమిషములలో దానిని సమీపించెను. తొల్లి, స్కాట్లండు జనులాంగ్లేయుల నడంచి, తాము కాంచిన విజయమునకు సాక్షిగా నా దేవాలయమును నిర్మించిరి. కాని, అయ్యది ప్రకృతము పాడుపడి నిర్మా

సువ్యముగా నుండెను. యువకుఁడు హతాశుఁడై, తదీయవిపినాంతరమునఁ గలకలఁ బ్రవహించు శీతలవిమలజలంబులు ద్రావి, ఆ తీరమునఁ గొంతతడవు విశ్రమించి లేచు సమయమునఁ దొల్లిటి విద్యుల్లతా విగ్రహము మగుడ సాక్షాత్కరించెను!

యువకుఁడు విశ్రమించినతావు తరుగుల్మలతా సమృద్ధమైయుండిన కారణమున, నతఁ డగోచరుఁడై, యా మోహనాంగి చేష్టలు లరయఁ జాలెను. సుందరి యాప్రార్థనాలయము సమీపించి, సునిశిత వీక్షణములంజుట్టును గలయఁజూచి, యన్యు లట లేరని విశ్వసించి, తన్మందిర కుడ్య శిలాఖండ మొకటి తీసి, యన్యజనభయంబున మగుడ నిట్టట్టు దీక్షముగఁబరికించెను. వైభవసముజ్జ్వలములగు నానిశితంపుఁ జూడ్కులు తనపైఁ బడునేమొ యని యువకుఁడు భయపడెను. ఏకాంతమున నుండఁగోరు మానిని వెంటనుండుట హేయము గదా!

నిజవైభవోజ్జ్వల వీక్షణము లాయిటలీ యువకుని హృదయమును గలంచి వైచెనని యా మెఱుఁగుఁబోఁడి యెఱుంగదు. తాఁదెచ్చిన లేఖ నందుఁ బొందుపఱచిన యనంతర మాకాంత యా శిలాఖండమును యథావిధమున నాకుడ్యముననిడి, వేత్రాలోక వృక్షకదంబమున మాయమాయెను.

ఆ నవమోహనాంగి యటులేల ప్రవర్తింపవలయు? ప్రణయిని తత్సాంకేతికముగఁ బ్రణయలేఖ నందు దాఁచియుండునా? యువకున కేమియుఁ దోఁపకుండెను. చిత్త మధిక కౌతూహలాధీనమై యున్నను, తల్లేఖా పరిశీలన మొనరించుట హేయమని యెంచి, యా యుదార వంతుఁ డటు లొనరింపఁడాయెను.

ఆ భాసురాంగి యదృశ్యయై సుమారొక గడియ కావచ్చెను. యువకుఁడు తదవసర సంభవాలోచనా ప్రవాహమున మునిఁగియుండెను. కాని, యెంతవిపరీతము! నిర్జనారణ్య ప్రదేశమునఁ దదపూర్వ సుందరీ సందర్శనము మూఁడుసారు లయ్యెను. లోమట్లు తారసిల్లుట విశేష

తమై యుండునా యని యిటలీయువకుఁ డాలోచించెను. కాని, నిర్మా
నుష్య కాంతారాంతరమునఁ గ్రుమ్మరు మత్తకాశిని రహస్య ప్రణయ
వ్యాపార పరాయణయై యుండునను ననుమాన ముదయించినంతనే
యాతని చిత్తము చుఱుక్కు మనెను. కాని, తాను మహత్తర కార్య
భారము వహించి యట్టి విషయ చింతనమునం దవులువడుట తగదని
యెంచి చిత్తమును మఱల్చుకొని, కినరాసునగర మెట్లు చేరుదునాయని
విచారించెను. ఆ ముహూర్తమున సత్వరహయరింఖానినాదములు విన
వచ్చెను. తనకేక మార్గము తెలియఁగలదని యతఁడెంతయు సంతసించెను.

క్రొత్తమూసిని యశ్వారూఢుఁడై శిథిలదేవళము వంకకే యరు
దెంచుచుండెను. ఆనందపరవశుఁడైన యువకుఁడు సత్వరమాతని
డాయవలయునని లేచెను. అంతలో, నొక యూహ మెఱపు మెఱసిన
చందమున నుదయింప, నాతఁడట నిలిచిపోయెను. ఆయువతి ప్రణయిని
యగునేని, యీ రౌతు ప్రణయి కావచ్చును. నిజప్రణయినీ నిక్షిప్త
లేఖా పరిశీలనార్థ మతఁడరుదెంచి యుండును. అట్టి సమయమునఁ
దాను వెలువడి రహస్యభంగమును, గార్యభంగము నొనరించుట హేయ
ముగదా యని వితర్కించి, యిటలీయువకుఁడు మగుడ యథాస్థాన
మున నాసీనుఁడాయెను.

ఇటలీయువకుఁ డనుమానించినట్టులే, రౌతు ప్రార్థనద్వారము
సమీపించి, హయావరోహణ మొనరించి, సత్వర మా రహస్యలేఖం
దీసెను. యువకుఁడాశ్చర్య పరవశుఁడాయెను. కాని, తదాశ్చర్యము
వెంటనే యంతరింప, నతఁడమిత జుగుప్సాపరుఁడాయెను. కారణ
మేమన, నవీనుఁడు రూపరి కాఁడు. మూర్తిహ్రస్వము, ఆకారవిర
హితము, కురూపము: వదనము గూడఁ దదనుగుణముగఁ గోలగ,
దీర్ఘముగ, మందముగ, హేయముగ నుండెను. కాని, అమూల్యములగు
[illegible]గములు దుస్తులును, సముతాలంకార విరాజమానములగు [illegible]

మును గాంతుమేని, వాఁడొక కులీనుఁడో, యున్నత రాజోద్యోగియో కావలయునని స్ఫురించుచుండెను. అతఁడు లౌకికవ్యవహార దక్షుఁడని కూడ యువకుఁ డరయఁజాలెను.

యువకుఁడు విశేషపరిశీలన మొనరించుట కవకాశము లేకపోయెను. ఆశ్వికుఁడు లేఖను గ్రహించి, ముద్రావిచ్ఛేదన మొనరించి, తదవగాహన మొనరించుకొని, జేబున భద్రపఱచి, యుత్తాఘువంబున హయారూఢుఁడై, రయమ్మున నిర్గమించెను.

యువకుఁడు గాంచుచుండ, నారాతు నాలుగైదు నిముసములలో నదృశ్యుఁడాయెను — "ఛీ! అసంభవము అసదృశరూప విభవాంచిత భాసురాంగి ధనాశాపారవశ్యమునఁ గాని, యధికారాపేక్షను గాని, యిట్టి కురూపిని వరించునా? అసంబద్ధము. ప్రణయవ్యాపారము కాఁ జాలదు. కాని, నే నెంతటి యవివేకిని! మహత్తరకార్యధురంధరుఁడ నై యుండి, యిట్టి విషయవిచారణ మొనరింపఁదగునా?"

యువకుఁడు తోడనే లేచి, యా నూతనాగతుఁడు వెడలిన మార్గమునే యప్రయత్నముగ ననుసరించెను. మఱవవలెనని యెంత ప్రయత్నించినను, ఆ సుందరియు నా కురూపియుఁ దలఁపునకు వచ్చుచునే యుండిరి. మార్గ మపరిచితమైనను, యువకుఁడు వడివడిఁ బోసాగెను. పదునైదునిమిషములలో ననతిదూరమున నొకనగరము గోచరించెను, అది కినరానుపట్టణము కావలెనని యతఁ డానందపరవశుఁ డాయెను.

ఆ కారణమున యువకుని గమనవేగము ద్విగుణీకృతమాయెను. అంతలోఁ దురంగరింఖానినాదములు, ఉల్లసితహాసధ్వనులు, చిఱుగంటల రవంబులును వినవచ్చెను. యువకుఁ డావంకఁ బరికింప, సుందరనారీమణులును, మనోహరాకారులగు పురుషులును ఉత్తమతురంగారూఢులై యరుదెంచుచుండిరి. తదపూర్వదృశ్యమానందప్రదము. యువకుఁ డను కొక యాలోచనపొడమెను, కాని, ప్రయోజనమేమి? కా[illegible]

3

మేరీరాణి యెచటనుండెనో తెలిసికొనవలయునని, ఇటలీయువకుఁడు తత్తరపడుచుండెఁగదా. ఆమె రాజధానియం దుండెనో లేదో యని యాతఁడు తల్లడిల్లుచుండెను. ఆ సమాచారము 'కినరాసు' నగరమున స్పష్టముగఁ దెలియునని యతఁడు పెందత్తరమునఁ బ్రయాణము సాగించుచుండెను. కాని, రాణి యాప్రాంతముననే ప్రత్యక్షమాయెను! కినరాసునగరము చాలదగ్గరనుండును. రాణి యా పట్టణమును విడిచి యిటు వాహ్యాళి వెడలెనా? లేక, కినరాసునగరము వీడి వేఱొక ప్రదేశమునకుఁ బ్రయాణమైయుండునా? అశ్వముండెనేని, యతఁడా మార్గమనుగమించెడివాఁడు. పాదచారియై వారిని డాయుంబోవుట యసంబద్ధము. కావున, తత్సమీపముననున్న కినరాసునగరమునకుఁ బోయి, వాయువును సంపా

దించి, రహస్యముగ నిరపాయముగ నరయఁగల విషయము లరసి, రాణియేఁగిన మార్గమునఁ బోవలయునని యువకుఁడు యోచించెను.

కినరాసునగరముం జేరునప్పటికి, సుమారు పదునొకండు గంటలాయెను. తొల్లిటికర్షకుఁడు చెప్పినచందమునఁ గన్యాలాంఛనదీపితమగు భోజనాగారమరసి, యువకుఁడందు విడిసెను. పరిచారిక యొకతె యరుదెంచి నను, అతనిగాంభీర్యముఁ గాంచి, తదధిపతులు లాతని సముచితముగ గౌరవించిరి. కాలహరణ మొనరించుట కవకాశము లేనందున నతఁడిట్లనెను—“సత్వరము భోజనసమాయత్తము చేయుఁడు: నాయశ్వము కుంటుపడి నిరర్థకమైనది — మఱియొకటి కావలయు: ఖరీదునకో యుద్దెకో సిద్ధము చేయుఁడు.”

భోజన సమర్చుటకై గృహాధికారిణి లోనికివెళ్ళెను. అధికారి యిట్టులనెను— “అశ్వములిచట విశేషముగాలేవు. ఉన్నను, మిక్కిలిగ్రొత్తవి. ప్రభుత్వోద్యోగులకొఱకుఁ బ్రత్యేకముగా మాఁడు ప్రశస్తహయములు సిద్ధముగనున్నవి. నీకు నచ్చినదానినిఁ గైకొనుము.”

అంతట వారు లేచి, గుఱ్ఱపుసాలకుఁబోయిరి. ఆ పాచకున కనుమాన ముదయింపకుండవలయునని, యిటలీయువకుఁ డప్రమత్తుఁడై యథా నిశ్చలస్వరమున యథాలాపముగా నిట్లు ప్రశ్నించెను — “ఓయీ! ఇచటి వింతలేమి?”

“వింతలా! అయ్యా! ఒకవారముక్రింద నరుదెంచియుంటివేని, మహాదద్భుతము గాంచియుందువు.”

“అట్టి యద్భుతవిషయ మేమై యుండునో!”

“ఆర్యా! నీవీ దేశస్థుఁడవుగావు. కావుననే నాభావము గ్రహింపఁజాలకుంటివి. అస్మద్దేశాధీశురాలగు మారాణి యిష్టజనపరివేష్టితయై, మహావైభవాక్రాంతయై మెఱపుమెఱసిన చందమున నీనగరము మీఁదుగ వెడలెను. కన్నులున్నందులకుఁ దగినఫలమనుభవించితిని.

యువకుని గాంభీర్యమంతరించెను. — "ఎన్ని దినములాయెను ?"

"నేఁటికి వారము. సరిగ మహారాజ్ఞి యొక్క తృణమైన నిట నిలిచె నేని, సముచితముగ నాతిథ్యమొసఁగియుందుము గదా. ప్రభుత్వోద్యోగులు సదా యిక్కడ విడియుచుందురు. కాని, మా కట్టిభాగ్యము లేకపోయెను. ఆ యమ 'ఝాన్సీ' నగరమున మూఁడుదినములుండెను. ప్రస్తుతము 'పెర్తు' నగరమున విడిసియుండును. ప్రభుత్వాధికారు లిచట చనుదెంచుచుండుటవలన నా కీసమాచారములు ముందుగఁ దెలియుఁ గను. సందేహము లేదు."

"ఓయీ! ఇప్పుడిప్పుడె రాణినిఁ గాంచియుంటినే! రాణి కాకున్న, నట్టిపరివారము, అట్టి వైభవమును నెటులుండును ?"

"ఆర్యా! పొరపడియుందువు. మా గ్రామమున కింతచేరువగ నరుదెంచుటయు, నాకుఁ దెలియకుండుటయునా! పొరబడియుందువు—"

వారిక నశ్వశాలఁ బ్రవేశింపనుండిరి. అట్టిసమయమున నాగృహాధికారిభార్య మిక్కిలి తత్తరపడుచు వానిని సంబోధించెను. తోడనే యతఁడు యువకుని సెలవుపడసి రయమ్మున నటుఁబోయెను.

సాలయందు మూఁడశ్వములుండెను. మూఁడును సలక్షణముగనే యున్నను, వెనుక మోసపోయినకారణమున యువకుఁడు వానినిఁ లెస్సఁగ బరిశీలింపఁగడఁగెను. గుఱ్ఱపువాఁ డిట్లనెను — "ఆర్యా! ఈహయము లుత్తమములు. వీనిని సాధారణముగ రాజోద్యోగులే యుపయోగింతురు. అధికముగఁ బరీక్షింప నక్కరలేదు.

వానిపలుకులు సమంజసముగ నుండెను. యువకుఁడు సంతసించెను. అంతలో నాగృహాధిపతి సగర్వముగ నరుదెంచి, యిటు లనెను—

"అయ్యా! నీపలుకు నిక్కము. రాణి యిష్టజనపరివృతయై యిట వాహ్యాళి వెడలెను. కాని, నామాటయు సత్యమె. రాణి పెర్తునగరమున విడిసియున్నది."

ఇదియే సమయమని యువకుఁడు ప్రశ్నలు వేయఁదొడఁగెను—

"పెర్తునగరమున విడిసియున్న రాణి కినరానునగరమువంక రానేల?"

"ఆర్యా! మారాణి కేవల వినోదార్థ మిట్లు వాహ్యాళి సలుపుచు నుండును."

"వినోదమా! ఇంతదూరమా! ఈ ప్రాంతము నాకపరిచిత మైనను, పటము జూచియుంటిని. పెర్తునగర మిచటకుఁ బది పండ్రెండు మైళ్ళ దూరముండును."

"పండ్రెండుకాదు— పదునాల్గని చెప్పవచ్చును. ఐననేమి? ఇంతకు రెండింతలుదూరమైనను, మామహారాణి లెక్క సేయదు."

యువకుఁడింకను నట్టి శంకలు వైచుచుండుటచేత నా పాచకుఁడు కుపితుఁడై యిటులనెను— "మాకెప్పటి సమాచార మప్పుడు తెలియు చుండును. ఇచటి మధురస మాస్వాదించుటకు బాటసారి యొకఁ డిప్పుడే యరుదెంచెను. నీవలె వాఁడును మహారాణినిఁ గాంచెను. అట నుండి పెర్తునగరమున కడ్డుత్రోవ గలదా యని రాణియే వానినిఁ బ్రశ్నించెను. ఆసమాచార మెఱింగించుటకు వాఁడిప్పుడే యరుదెం చెను. ఆసమాచారము వాని ముఖమున నేనుగూడ వినవలయుననియే నాపత్ని నా కొఱకుఁ గడు నాతురమునఁ గేక వైచెను. కాని, నీకిట్టి కాలహరణమేల? భోజన మారగింతువుగాక, దయసేయుము."

అశ్వముగుఱించి ముందే పరిష్కరించుకొనవలయునని యువకుఁడు వాంఛించెను. గుఱ్ఱమునెల పూర్తిగఁ దనవద్ద నుంచవలయుననియు, గడువులోపునఁ దనయశ్వమును దిరిగి పంపివేసినయెడల నా దినముల కగు నద్దెమాత్రము దీసికొని, మిగిలినపైక మిచ్చివై చెదననియు నాయధిపతి తెలిపెను. యువకుఁడు సమ్మతించెను. కాని, వాని చిత్త మెటులుండెను? రాణి యునికి స్పష్టముగఁ దెలిసెను. ఉత్తమతురం గము సిద్ధముగనుండెను. ఇఁక భోజనమేల? తత్క్షణము రాజ్ఞిని [illegible]

ప్రాణభయమునని యతఁ డెంతయుఁ దత్తరపడెను. కాని, అట్టి వేగిరపా టనుచితమని యిటలీ యువకుఁడు భోజనము సాగింపఁ బోయెను.

రాణి సహాహారమునకు సరయుఁగోరి యువకుఁడా యజమానునిఁ గూడ భోజనమున కాహ్వానించెను. సంభాషణా ప్రియుఁడగు గృహాధిపతి మాటల నెంబడి నిట్లు ప్రశ్నించెను— "ఆర్యా! నీ వెటుఁ బోదువో తెలిగింతువా? ఇట్లు ప్రశ్నించితినని యన్యథా తలంపకుము. ఈచుట్టునుండు ప్రదేశమంతయు నాకు సుపరిచితము. నీవు సుఖముగ విడియఁగల తావులు చెప్పఁగలను."

అంతవఱకును గంభీరముగ నుండిన యువకుఁడు మఱి తాను పెర్తు నగరమునకుఁ బోదునని పలికెను. తోడనే గృహాధిపతి యనుమాన గ్రస్తుఁడాయెను. — "పెర్తునగరమా! నీవటనుండియే యరుదెంచుచు మార్గమధ్యమున రాణినిగాంచియుంటివికదా?"

ఇటలీయువకుఁడు తన యవివేకమున కెంతయు లోలోనఁ బరితపించెను. కాని వానియనుమానము తొలఁగించుట కడు నవసరము. కాన నతఁడు మందహాస మొనరించి, నిశ్చలస్వరమున గంభీరముగ నిట్లనెను — "ఓయీ! నేను పెర్తునగరమునుండి రాలేదు. ఈ దేశస్థుఁడఁ గానుగదా. త్రోవతప్పి పరిభ్రమించి — "

"ఆర్యా! నీయుదంతమునా కేల? నీయశ్వము సిద్ధముగనున్నది. యథేచ్ఛగఁ బ్రయాణ మొనరింతువుగాక. కాని — "

వృద్ధుఁడింక మాటాడనొల్లక, దిగ్గునలేచి, విరసముగ వందన మొనరించి వెడలెను. యువకుఁడిట్లు పరితపించెను — "అవివేకినై కార్యము చెడగొట్టుకొంటిని. ఈవృద్ధుఁడు ప్రసంగప్రియుఁడు. వీనివలన నింకను గొన్ని సంగతు లరయవలసియుండెను. నిర్జనకాంతారమున నారహస్య లేఖను గ్రహించి, యాపిమ్మట రాణివెంట స్వారియొనరించు కురూపి యెవ్వఁడో తెలియఁగనైతి. నాపై గృపాణము ఝళిపించి యారహస్యలేఖ

నట దాఁచిన మోహనాంగి జాడయుఁ దెలియునని యాశిం చితిని. ఐనను, మఱికొంచెము మద్యముఁ గొని వీనిని మఱల బుజ్జగించి చూచెదను. ”

కాని, యంతలో మఱిముప్ఫ రతిథులు ప్రవేశించిరి. గృహాధిపతి యువకునివంకఁ జూడనైనఁ జూడకుండెను. వాని వైఖరిఁగాంచి యువకుఁ డిట్లు చింతించెను — “ వీనితో నిఁకఁబనిలేదు. ఈ యనుమాన గ్రస్తుఁడు నాతో నిఁక మాటాడుటకే యిచ్చగింపనట్లు తోఁచెడిని. ఇఁక నిటఁదడసినచో నపాయముగూడ వాటిల్లవచ్చును. ”

యువకుఁ డాక్షణము లేచి, యాతిథ్యశుల్కము సమర్పించుట కటుఁ బోయెను. వృద్ధుఁ డటలేఁడు. గృహాధికారిణి మాత్రముండెను. కాని, యామె చనవుగ మాటాడక, రావలసిన పైకము సగౌరవముగా స్వీకరించెను. యువకుఁడు రయమ్మున హయారూఢుఁడై నిర్గమించెను.

మన యువకునకు మార్గము పరిచయమాయెను. వాహనము ప్రశంస నీయము. కానఁ బ్రయాణమిపుడు సుకరముగ, సంతోషకరముగ నుండెను. తాను తొల్లి చిక్కువడిన కాంతార మతఁడు మఱలఁ బ్రవేశించెను. శిథిలదేవాలయమును, అపూర్వసుందర సందర్శనము బ్రప్రథమ మొదఁగూర్చిన యాతావును — ఉన్నత శిలా శిఖరమునుగూడ ననతి దూరమునఁగాన్పించెను. తన కుంటిగుఱ్ఱము నేలఁబడిన ప్రదేశముగూడ నతఁడు కాంచెను. ఆప్రక్కనేయుండిన రాజమార్గమపుడు కానరాకుండినను, ఇపుడు స్పష్టముగఁగాన్పించెను. కాని, యా ప్రదేశమున కరుదెంచినంతనే తనయశ్వము స్మరణకు వచ్చెను: తోడనే యువకుని చిత్తము కరుణార్ద్రమాయెను. ఆ జంతువునొక్కసారిచూచి పోవలయు నని యతఁడు వాంఛించెను.

కాని, యాహయ మచటఁ గానరాకుండెను. నేలను ప్రాఁకు ల[illegible] వర్ణాదులును, ఆ భూవివరమును గూడఁ గాన్పించెను. తావ[illegible]

అశ్వమును మాత్రము లేదు. శత్రుసైన్యములో జెవ్వరేని భూతదయాపరులై దానిని గొనియుండవలయు నని యెంచి, యువకుఁడు సంతసించెను. అతఁడు తదాలోచనాధీనుఁడై యుండ, హయ రింఖానినాదములు దడ దడ వినవచ్చెను. రెండు నిముసములలో నొక రౌతు ప్రత్యక్షమాయెను.

నూతనాగతుఁడు విలువగల ముఖములు వస్త్రములు ధరించెను. మూర్తి సమున్నతమై, బలాఢ్యమై, గంభీరముగ నుండెను. రూపము మనోహరము గాకున్నను, వికృతముగ లేదు. ముప్పదిమూఁడు ముప్పది నాలుగు సంవత్సరముల ప్రాయము గల యా వీరుఁడు సాలంకృతవినీల హయరాజమును సగర్వముగ శాసించుచుండెను. అతఁడు నడిప్రాయపు వాఁడయ్యు, చిత్తము విచార సంభరిత మగుటచేఁగావలయు, ఫాలము ముడుతలువడి యుండెను. అతఁడు సద్వంశజుఁడని స్పష్టముగఁ దెలియు చుండెను. అట్టివాఁడు పరివార రహితముగ, నేకాకియై, యానిర్జన స్థలమున గ్రుమ్మరుట విపరీతముగ నుండెను. అంత నవీనుఁడే మన యువకుని సగౌరవముగ సంబోధించెను —

"ఆర్యా ! సుదినము. నష్టపదార్థాన్వేషణ మొనరింపుచుంటి వని తోఁచెడిని ?"

యువకుఁడును దదుచిత గౌరవ పురస్సరముగాఁ బ్రతివందన మాచరించి యిటు లనెను — "ఆర్యా ! అట్టులే యగుఁగాక. కాని, తదల్ప విషయమునఁ గాలహరణ మొనరించు టనవసరము."

నవీనుఁ డిట్లు పల్కెను — "నీవు హయమును వెదకుచుంటివి. దిగు లొందకుము. నా సేవకు లాజంతువును గొని సముచితోపచారము లొనరించుచున్నవారు."

"ఆర్యా ! కృతజ్ఞుఁడను నాయశ్వముకే యన్వేషింపు చుంటిని. నేనిఁక నిర్విచారముగఁ బ్రయాణ మొనరింపఁ గలను."

ఇటులీ యువకుఁడు గమనాతురుఁడై యుండెను. కాని, నవీనుఁ

జూలియాపై తీక్ష్ణముగ దృష్టినిల్పి [illegible] — "[illegible] ప్రచండ లీవాగ్రమునఁ గ్రుచ్చిన [illegible], [illegible], [illegible] నీవేనన్నఁ దవు గదా ?"

"ఔను, [illegible] నేనన్నఁడను. నట్ [illegible] నాయుద్దేశముఁడనని [illegible] నాశత్రువుల [illegible] కొంతయును [illegible]డను."

"ఇటలీ దేశస్థుఁడ [illegible] [illegible]డవు గూడనా ? [illegible] — "

ఇటలీ శూరాగ్రణి [illegible] [illegible] యుత్తరమిచ్చెను — "ఆర్యా ! క్షమింపుము: నేనిచటఁ దడయఁజాలను. నత్వరము పోవలయును."

నూతనాగతుఁడగు స్పాని దేశస్థుఁ డట్టి యుపసంహార ప్రవర్తన మెఱుంగని వాఁడగుటచేఁ గ్రోధ ఘూర్ణితవదనుఁ డయ్యెను. గాల్డి శూరాగ్రణి తన్నిదర్శనములు గుర్తించి, క్రోధ ప్రకంపితుఁడై, నిర్లక్ష్యముగ గాంభీర్యము ధరించెను. నవీనుఁ డిట్లనెను —

"నేవెంత శీఘ్రముగఁ బోయినఁ బోదువుగాక — కాని, నీఖంజాశ్వము నేమి చేయుదువు? ఎవ్వరికైనఁ బంపుదువా ? లేక — "

గాల్డిశూరాగ్రణి వినువున నిట్లనెను — "నీవట చూచినను లేమిచేసినఁ జేయవచ్చును. నావంటి వాని కయ్యది నిరర్థకము."

"విదేశ జనులు పాఱవేయు దానిని మాపరిజనులు పరిగ్రహింపరు. కావున, నీయశ్వము నడవఁజాలిన యనంతరము నీవు దానికిఁ గైకొన వలయు. నీవిప్పుడు చెప్పకతప్పదు ! — ఎవరికైన పంపుదువా ? లేక —"

"తప్పదా ? — త్వదాలాపము సున్నహాసము !"

"శూరాగ్రణీ ! ఇయ్యది త్వదీయ ఘూర్ణప్రవర్తన కారణోద్భూతము కాని, యిందు నాదోసఁగులేదు." నవీనుఁ డిట్లు పలుకుచుఁ దన ఖడ్గముపైఁ జేయివైచెను. ఇటలీ శూరుఁడు క్రోధవివశుఁ డయ్యు దాల్మి వహించి నిశ్చల గంభీర స్వరమున నిట్లనెను —

గాల్డ్రిహోహుఁడు దురంతక్రోధ ఘూర్ణమానమానసుఁడై యిటు లనెను.—"ఓరోరి మూర్ఖా! నీతోడ సగౌరవముగఁ బ్రసంగించుట నిరర్థకము. మదీయమార్గావరోధమును సహింపను. తొలఁగిపొమ్ము!"

తోడనే, ఖడ్గములు విద్యుత్సన్నిభములుగ దీపింప నావీరులిర్వురు ద్వంద్వయుద్ధమునకుఁ దలపడిరి. ఇర్వురును సమయోధులగుటచేతఁ గొంతతడవు సమానబలకౌశలములు ప్రదర్శింపుచుఁ బరస్పరప్రహారణంబులు నేర్పుమెయి బరస్పరము వారించుకొనుచు వారు ప్రశంసనీయముగఁ బోరాడిరి. కాని, గాల్డ్రిహోహుఁడధికతరకుశలుఁడని యనతికాలమున స్పష్టమాయెను. ఖడ్గము భారతరముగ నున్నను అతఁడపూర్వలాఘవమున సారించుచుండెను. వాని ప్రావీణ్యము నవీనున కనుభవవేద్యమాయెను. కాన, వైరిఘాతంబులఁ దప్పించుకొనుచు, సమయమరసి యరసి యొక్క తీవ్రతర ప్రహారణంబున వానిం బొరిగొనంపవలయునని సాఁచివీరుఁడు కృతనిశ్చయుఁడై యుండెను.

గాఢ్లీశూరుఁడా కుతంత్రము గుర్తించి, వైరిని మోసగించి యొక్క ప్రేటు వైచినంతనే, వాని ఖడ్గము ముష్టినుండి పిసువడి, చివ్వున నెగిరి నేలఁబడెను! గాఢ్లీశూరుఁడు విజయముగాంచె. కాని, యంతలో నెంతటి యంతరాయము! స్కాచిశూరుని ఖడ్గము నేలఁబడునంతలో నాల్గుగురు నౌకరులు బిలబిల నరుదెంచి, హుంకరించి, యిటలీ శూరునిఁ జుట్టిరి. గాఢ్లీశూరుఁడు నిశ్చలచిత్తుఁడై యాత్మరక్షణ మొనరింపఁ బ్రయత్నించెను. కాని, పిడుగువలెఁబడు వైరుల ఘాతకుఁ దాళఁజాలక, యశ్వము నుండి తూలి, యాతఁడు గతస్మారకుఁడాయెను.

నేలఁబడిన గాఢ్లీశూరుఁడు కనువిచ్చి చూడ, దృశ్యము వింతవింతగఁ గాన్పించెను. కాంతారాంతర యుద్ధరంగమున స్మృతిహీనుఁడై పడియుండిన యోధుఁడిపుడు విశాలవినిశ్చలకాసార మధ్యమున నౌకాయాన మొనరింపుచుండెను. భయంకరాకారులగు పరిజను లాతనిచుట్టు నుండిరి. తానా యరణ్యమధ్యమున ద్వంద్వయుద్ధమునకుఁ దలపడి, విజయముగాంచు ముహూర్తమున నాకస్మికముగా నొక్క పెట్టున మీఁదఁబడిన చెనటులే, యని యతఁడు గుర్తింపఁజాలెను. ఒకింత దవ్వున నా యోధుఁడును గానవచ్చెను. అంతలో నొకవిషయము జ్ఞప్తికి వచ్చెను. తోడనే, శూరుఁడు వడివడి జేబుఁదడవికొని దుర్దాంత క్రోధప్రకంపితుఁడయ్యెను. ప్రాణప్రదముగ దాఁచియుంచిన లోహనాళిక యదృశ్యమాయెను!

శూరుఁడు సావేశముగ హుంకరించి, యట్టి హేయకార్యమొనరించిన దురాత్ముని మదమడంపవలయునని ఖడ్గము దీయఁబోయెను. కాని, కరవాలమెక్కడ? శత్రుజను లంతకుఁబూర్వమే వానిని విగతాస్త్రు నొనరించిరి. నయనము లనలముగ్రక్క, శూరుఁడు చుట్టును బరికించెను. పండ్రెండుగు రాయుధీయు లప్రమత్తులై చుట్టు నుండిరి. గాఢ్లీశూరుఁడు హతాశుఁడయ్యెను. స్కాచిప్రభువు కుటిలముగా మంద

హాసమొనరించెను. గాల్లీ శూరుఁడు దుర్భరాగ్రహావరిభావానలతప్తుఁడై యిట్టులనెను — "నీవెవ్వఁడవైనను, ఇట్టి నుడువ మొనరింపఁదగునా?"

"శూరుఁడా! నీ పరాక్రమము ప్రశంసనీయము. ధీటులగుశూరులు వైరులైనను, మాకు గౌరవనీయులు. కాన, నాపరిజనులు నిన్నాపగిది దాఁకుట తొలుత సహింపనైతి. కాని, యింక నా యుపచారము లేదని నీవే గ్రహింతువుగాక. నీకాటుఁగాంచి, సకరుణముగ నీకు నను చికిత్సోపచారములు చేయింప సమకట్టి, నీబొక్కాయి తీయింప — "

అట్లుపలుకు స్కాఁచిప్రభువును గాల్లీశూరుఁడు వారించెను — "తెలిసె, తెలిసె! మీకిరాజ్యప్రభుత్వము సైఁపని రాజద్రోహికిఁ జిక్కి-యుందును! — "

ఇటులీశూరుఁడు వికలస్వాంతుఁడై, సగర్వముగ నిందాగర్భితముగ నట్లుప్రశ్నింప, స్కాఁచినాయకుఁడు కఠినముగ నిటులనెను.

"నీవా విపినస్థలమున నాప్రశ్నలకు సమాధానమీయనైతివి. నేనును సమాధానమొసఁగువాఁడను గాను. అల్లదే! — యామార్గమున నీవు కొంతకాల ముండవలయు ననిమాత్ర మెఱుంగుము. నీవు బంధీకృతుఁడ వైనను, మేటిశూరుఁడవగుటచేత నాకెంతయు గౌరవనీయుఁడవు— "

యువకునకట్టి ప్రసక్తి దుస్సహముగ నుండెను.— "స్మృతిహీనుఁడనై యుండిన ననుమున్ను మదధీనవస్తువును ద్రుమ్మువలె, హేయముగఁ దస్కరించితివి! — దానినెట్లు వినియోగింతువో! — అహో! స్మృతి యుండెనేని, మదీయహృదయారుణరుధిరము ప్రవహించుదనుక నీదౌష్ట్యము నిరోధించియుందునే — "

స్కాఁచిప్రభువు క్రోధోద్దీపితుఁడై సగర్వముగ నిటు లనెను — "శూరుఁడా! ఇఁకఁ బ్రలాపింపకుము. నిన్ను సగౌరవముగఁ గారాగృహమున నుంచువాఁడను. అసంబద్ధనిష్ఠురోక్తులాడి నే నస్యథాప్రవర్తించు నటు లొనరింపకుము!"

"కారాగృహాశిక్షాధికారము వహించుటకు నీ వెవ్వఁడవు ?"

"మత్త్రేప్రభుఁడను!" స్కాచిప్రభునట్లు నిశ్చల గంభీరస్వరమునఁ బలికి నంతనే, గార్డినూరునకు గతసమాచారమంతయు విస్పష్టముగ నవగత మాయెను.

౨

మత్త్రేప్రభువు మేరీరాజ్ఞిజనకుని దాసీపుత్రుఁడు. పంచమజేమ్సు నామధేయుఁడగు స్కాచినృపాలుఁడు వివాహమాడుటకుఁ బూర్వ మొకమచ్చెకంటినివలచి తత్ప్రణయఫలితముగ నిరువ్వురు పుత్రులను గాంచెను. అందు మత్త్రేప్రభువు జ్యేష్ఠుఁడు. దాసీపుత్రులైనను దనకు సోదరప్రాయులగుటచేత, మేరీరాణి వారిని సోదరులవలెనే గౌరవించి, యున్నతపదవులొసంగెను. అందు జ్యేష్ఠుఁడగు మత్త్రేప్రభువు 'ఎర్లు' బిరుదాంకితుఁడై, మంత్రివర్గమునం దగ్రగణ్యుఁడై దేశమునందుఁ బ్రతిష్ఠాగరిష్ఠుఁడైయుండెను. తన సోదరియగు రాణియెడ నాతఁడు సహజముగఁ గృతజ్ఞుఁడై, రాజభక్తిపరాయణుఁడైయుండెను. కాని, రాణి 'క్యాతలిక్కు' మతస్థురాలు. మత్త్రేప్రభువు తద్విరుద్ధమగు 'ప్రొటస్టెంటు' మతస్థుఁడు. క్యాతలిక్కులు క్రైస్తవ జగద్గురువగు 'పోపు' నధికారమునకు బద్ధులు. ప్రొటస్టెంటు లట్లు పూర్వాచార బద్ధులై మనసొల్లక, పోపునధికారము ధిక్కరించి మతస్వాతంత్ర్య మనుభవింపఁజూతురు.

తాను ప్రొటస్టెంటు మతస్థుఁడైనను, మత్త్రేప్రభువు కొంతకాలము రాజభక్తిపరాయణుఁడై విశ్వాసబద్ధుఁడైయుండెను. కాని, యంతలో రాణి పరిణయమాడునని తెలియవచ్చెను. రాణి వివాహమాడునేని, మత్త్రేప్రభు వనుభవించు ననంతగౌరవాధికారములు క్షీణించును. అతఁ డట్టి భంగపాటు సహింపనొల్లక, రాజ్ఞీవివాహమును నిరోధింప నమ

కట్టెను. హెన్రీ నామధేయుఁడగు ప్రభువును రాణి వివాహమాడఁ దలంచెను. వాఁడును క్యాథలిక్కు మతస్థుఁడు. రాణి స్వీయమతస్థు నాశ్రయించుట సహజము. కాని, రాజ్ఞీభర్తయును పోపు మతస్థుఁడుగ నేని, ఆ కక్షబల మధికతరమగును: మర్రే ప్రభువు నాయకత్వము వహించిన ప్రొటెస్టెంటు కక్ష కీడ్వడుట తథ్యము. కావున, మర్రే ప్రభువు మొదలగు స్వార్థపరులు మతావేశము దెచ్చుకొని, మత రక్షణ మొనరించు నెపమున, రాణి తలపెట్టిన వివాహమును బ్రతిఘ టింపవలయునని కృతనిశ్చయులై యుండిరి. కాని, రాణి యింకను దన పెండ్లి గుఱించి మంత్రులతోడ సంప్రతింపలేదు. వారా కారాగారమునఁ దమ యసమ్మతి దెలుపుట కవకాశము లేకపోయెను. వారు రహస్య కుతంత్రము లొనరించుచుండిరో, లేదో, ముందుఁ దెలియవలయు.

ఇఁకఁ గథ ననుసరింతము. కాసారమధ్యస్థమగు దుర్గము సమీపించి సంతనే నౌక నిలిచెను. మర్రే ప్రభువు నేలకుఱికి, గాల్డిసూరునిఁగాంచి యిటులనెను — "ఆర్యా! నీకిపుడు స్వాగతమీయఁబూనుట హాస్యా స్పదమగును. కాన, నీకిందు గౌరవభంగము వాటిల్లకుండ నీ సదుపా యము లరయుదునని మాత్రము చెప్పవాఁడను. నీవొక యతిథివలె —"

"అతిథినా! చాలు! బంధితుఁ డాతిథ్య మెటులంగ నేరఁడు. ఒక్క విషయముమాత్రము చెప్పవలయు. నౌకయందే యీ విషయము బ్రశ్నింప, వారించితివి. మదధీనమై యుండిన యీ యమూల్యపదార్థ మిట్లు వినియోగించిన వినియోగింతువుగాక! — మదీయభక్తి విశ్వాస ములకు, గౌరవమునకు మాత్రము కళంకమాపాదింపకుము. వీడరాని యమూల్య పదార్థమును గోల్పోతిని. — ఐన నిందు నా దోసఁ గేమియు లేదు."

"శూరుఁడా! నీకా వంతవలదు. మనము వైరులమని యేల తలంప వలయు! పరిస్థితుల ననుసరించి, నిన్ను బంధింపవలసివచ్చెను. తదనంత

రము, నీ కార్యదీక్ష నభినందించుచు నొక పత్రము వ్రాసియిత్తును. అన్యథా తలంపకుము."

స్కాచిప్రభువట్టు లుదారమనస్కుఁడై ధారాళముగ బదులాడి నంతనే, గాల్డీశూరుఁ డావేశపరుండై సావేశముగ నిటులనెను.—

"ప్రభూ! నీచిత్తము కేవలము సంకుచితము కాదు. నీవు కేవల మహాదార్య శౌన్యుఁడవు కాఁజాలవు. ప్రభూ! నీవానరింపఁబూనిన కార్యముగుఱించి లెన్సగవిచారింపుము—ప్రతిమాలెదను. ఆత్మలాభపరాయణుఁడనై నిన్నర్థింపనుసుమా. నీదుకూర్మిసోదరి, రాణియునగు వనితారత్నమునకు ద్రోహమాచరింపనుంటివని కాన్పించెడిని—"

ఇటలీశూరుఁడావగిది స్కాచిప్రభుహృదయమును గరగింపఁ బ్రయత్నించెను. కాని, యాతని వదనము నిశాంధకార సన్నిభమాయెను. ఐనను, మత్రేప్రభువు రయమ్మున నిగ్రహించుకొని యిటులనెను —

"శూరుఁడా! నీకపరిచితమగు విషయము బ్రసంగింపవలదు. ఈ సమయమున నిన్ను బెదరింపనొల్లను. ఐనను, స్కాచిప్రభునితోడ నెక్కసక్కములాడుట క్షేమకరముకాదని యెఱుంగుము!"

కాని, ఇటలీశూరుఁడా సమయమున నుచితాచితములు మఱచి యాతని సక్రోధముగ దూషించెను. మత్రేప్రభు నాగ్రహము చల్లారి యుండనిచో నాశూరున కపాయము సంభవించియుండెడిది. స్కాచి ప్రభు వేమియు మాటాడక క్రోధారుణనయనుఁడై తన పరిజనులను వీక్షింప, వారు గాల్డీశూరుని మఱియు సమీపించిరి. అంతఁడా విషయముగాంచి, వివేకియై తీవ్రాలాపములుడిగి, మౌనము వహించి, దుర్గద్వారము వంక నడచెను. మత్రేప్రభు వాతనిప్రక్కనే యుండెను. ఆయుధీయులా వెనుక వచ్చిరి.

వా రావగిది సింహద్వార మతిక్రమించి, విశాలాంగణము గడచి, శిలాసోపానపంక్తి నమీపించిన పిదప స్కాచిప్రభు విటులనెను—

"శూరుఁడా! నేఁగొంపోవునటు లరుదెంతువా? లేక, ఇతర జనులు కావలయునా?"

ఇటలీశూరుఁడు నిందాగర్భిత మందహాసమొనరించి యిట్లు బదులాడెను — "ఖడ్గమొసఁగి ప్రశ్నింపుము. నిరాయుధుఁడను గదా — ప్రకృతము నిరోధింపఁజాలను. మదసహాయత్వము తెలుపుటనవసరము."

స్కాచిప్రభువు తద్భావము గ్రహించి సన్న యొనరించెను. ఆయుధీయులు నిలిచిపోయిరి. ఇటలీశూరుఁడు తత్సోపాన పరంపరారోహణ మొనరించెను. మర్రే ప్రభు వావెనుక నడుచుచుండెను. మెట్లపై నొక దీర్ఘతాళ్వార ముండెను. అందొకవంక ననేక గవాక్షములును, రెండవ వంకఁ బెక్కు ద్వారములును నుండెను. గాడ్డీశూరుఁడు ముందుకుఁ బోఁదొడఁగెను.

అట్లు శూరుఁడు నడుచుచుండ, వెనుకనొక కవాటము తెఱచిన సవ్వడి వినవచ్చెను. మర్రేప్రభు వమితాభిమాన పూరితస్వరమున నిట్లు సంబోధించుటకూడ వినవచ్చెను— "ముద్దరాల! నీవా?"

ఇటలీశూరుఁ డప్రయత్నముగా వెనుదిరిగి వీక్షించెను. మర్రేప్రభువు తనప్రేమంపుఁ బలుకుల కనువుగ నావివృతద్వారమునందలి జవరాలి కోమల కపోలము స్పృశియింపుచుండెను. ఆహా! శూరునాశ్చర్యము వర్ణనాతీతము. ఉదయమున నిర్జనకాంతార మధ్యమున శిథిలదేవళ ప్రాంతమున వింతవింతగఁ జరించిన యానవమోహనాంగియే యిపుడు సాక్షాత్కరించెను! ఆకోమలియుఁ దన్ను గుర్తించెనని శూరుఁ డరయఁజాలెను. శూరునిఁ గాంచినంతనే యాభాసురాంగి 'విశాలవినీల నయనము లాశ్చర్యదీపితములాయెను. ఆమె వదనము వర్ణనాతీతముగఁ బరిణమించెను. అదియొక క్షణికము. మఱుక్షణ మామె యదృశ్యురాలయ్యెను. ద్వారము సంవృతమాయెను. "శూరుఁడా! నడువు" మని స్కాచిప్రభువు హెచ్చరించెను.

శూరుని పద్ధ సర్గనాతీతము. చరణములు సాగుచుండినను, అతఁడు కలఁగాంచుచుండనటుల గతస్మారకుఁడాయెను. ఆ నిర్జనవనవిహారిణి యీమార్గమున నేలరావలయు? స్వామిప్రభువట్టి యనురాగము జూపనేల? ఆయింతి వనమట్లు విపరీతపరిణామము నొందనేల? ఆమె స్వామిప్రభు నంపుమనెత్తై యగునా? ఆ తొయ్యలి తొల్లింటిచేష్టలన్నియు నిర్ఝరతరంగములవలె వడివడి మానసమునఁదోఁచ శూరుని శిరస్సు ఘూర్ణిల్లెను.

అంత నీపలుకులు వీనులంబడ, నాతఁడు కృతస్మారకుఁడాయెను— "శూరుఁడా! భవదావాసమియ్యదె. నాయతిథివై కొంతకాల మిందు విడిసియుండుము. ఒక బాలకుఁడు నిన్నుఁగనిపెట్టి నీసహుపాయములరయుచుండును. నీకు వలయునాహారపదార్థములు సకాలమున వలయు విధమున నొసఁగఁగలవు. ఇఁక నీకెట్టి యుపచారములు కావలసినను, ఆజ్ఞాపించి పనిగొమ్ము!" మన్త్రిప్రభు వట్లు పలికి, ప్రత్యుత్తరమున కెదురు చూడక వెనుదిరిగెను. తద్ద్వారి కవాట మాక్షణము మూసికొనెను.

శూరుఁడొక గదియందుండెను. తదపూర్వసుందరీ సందర్శనానంతరము తానెంతదవ్వరిగెనో యెటులేతెంచెనో యేమియు దలంపునకు రాకుండెను. కాని, పరస్పరసందర్శనావసరమున నామె వదనమునఁ దోఁచిన వీక్షణముమాత్ర మాతని మానసమున నాటుకొనెను. స్వర్గసుఖమున దయ్యము పరుగిడినట్టులే యుండెను. ఆ సుందరవదన మాపగిది సంకుచితము కానేల?

తానరణ్యమున నటు లనంబద్ధముగఁ గాన్పించి, మగుడ నిటఁ బ్రత్యక్షమగుటవలన, నామె యాశ్చర్యపరవశయై యుండును. కాని, ఆమె వదనము వివిధభావద్యోతకమై యుండెను. తనచేష్టల నరసిన వానిం గాంచి నిజాపరాధసంస్మరణమున క్రోధలజ్జాపరవశయై యుండునా? శూరుఁడేమియు నిర్ణయింపఁజాలక తుద కిట్లు చింతించెను—

గాఢ్విశూరుఁ డట్లు తీవ్రముగఁ జింతించి, దిగ్గునలేచి యొక గవా-
క్షము దూసెను. అందు నుండి యొక వాతాయనము పఙ్క్తి యుండెను.
అందుండి యీలాయము కనుపించుచుండెను. దీర్ఘదేహులగు బలిష్ఠములగు నశ్వో-
దండము లమరియుండెను. చుట్టును బాహుళ్యమైన వృక్షములు విస్తరించియున్న
కాసారము మనోహరముగా [illegible] గాన్పించుచుండెను. [illegible]
మధ్యమున నాలుగుకీర్తులుండెను. అం దిదుర్గమున్న దియే ప్రధాన
ద్వీపము. కినరాసునగరభవనములు దవ్వులఁ గొంతకొంత కాన్పించు
చుండెను. అపుడు రెండుగంటలై యుండును. సూర్యుఁడింకను ప్రజ్వల
ముగ దీపించుచుండెను. చుట్టుంగల వృక్షములందు సమగ్ర సూర్యా-
తపమున నైశ్యానము [illegible] యుండెను.

శూరుఁడు తన యావాసము బరిశీలించెను. సాధారణోపకరణము
లన్నియు నందుండెను. వేఱొక చిన్నగదియందు శయ్యయుండెను.
శూరుఁడు చింతాక్రాంతుఁడై యుండ, నాలుగైదునిమిషముల కానంగిర
ద్వారము తెఱచిన ధ్వనియాయెను. ఆక్షణము, మనోహరవస్త్రధారి
యగు లేఁత పరిచారకుఁడొకఁడు ప్రవేశించి, శూరునకు సగౌరవముగాఁ
బ్రణుతిఁగావించెను. అతలుపు మగుడ మూయుసందున నాయుధుఁ
డగు భయంకర రక్షకభటుఁడొకఁడు గోచరించెను. పరిచారకుఁడు
రెండవగదిఁజొచ్చి స్నానాచ్ఛాదనాదికృత్యములకు వలయుసామగ్రిని
భాండుపఱచెను. అంతనొక యూహపొడమ, గాఢ్విశూరుఁడు వానిం

జేరి యిట్లనెను — "మహాప్రభువుగాక మఱియెవ్వరీ సుర్గమునసుందురు!"

పరిచారకుఁడు సగౌరవముగా, విస్పష్టముగా నిట్లుబదులాడెను.- "మహారాజ్ఞీ! నావలన నేపనియైనఁగానుము — రెండు తప్పు: నిన్నీ స్థలమునుండి వెడలనీయరాదు : రెండవది నీసమక్షమున నేను మహాప్రభుదాల్చి యుండవలయును. ఇతరాజ్ఞల నవశ్యము పాలింతును. నీ నేమి కోరినను, ప్రభునకు నివేదింపఁగలను. నీతోడఁ బ్రసంగించుటకు మాత్రము వీలులేదు. ఎంతటి యల్పవిషయమైనను బదులాడఁజాలను. నన్ను నిందింపకుము. నేను మూఁగవలెఁ జరింపవలయు."

పరిచారకుఁ డట్లు తెల్లముగఁ దెలిపినను, ఇటలీశూరుఁడొక్క ప్రశ్న యడుగఁబోయెను. ఆకుఱ్ఱఁడు శిరఃకంప మొనరించి వెడలనుండ, శూరుఁడు వానిచేయిఁబట్టి యిటులనెను — "బాలకా! బంధితునిపైఁ గాఠిన్యముఁజూపక సకరుణముగ నొక్కవిషయ మెఱిఁగింపుము, నేఁ డిచ్చటికరుదెంచు మార్గమునఁనొక వనిత కాన్పించెను. ఆమె యెవ్వతె? — నీలంపుఁగుంతలములు — నల్లని మొగములు కంచుకము —"

శూరుఁడామెను వర్ణింపఁదొడఁగెను. కాని, పరిచారకుఁడేమియు విననొల్లక, సగౌరవముగాఁ దనహస్తము విడిపించుకొని, తానంతటఁ జేయవలసినపనులు పూర్తిజేసి వెడలెను. ఆభూరికవాటము సంవృతమాయెను; ఆపై భూరితరమగు గడియయిడఁబడెను.

ఆ సుందరీ రహస్యము తెలియకపోయెను. అల్పుఁడగు పరిచారకుఁ డట్లు నిరాకరించుట వలన, మానవంతుఁ డగు శూరుఁడు చిన్నవోయి వాని నికఁ బ్రశ్నింపరా దని నిశ్చయించుకొనెను. కాని, శూరుని చిత్త మింకను నాసుందరి గుఱించియే తలపోయుచుండెను. తాము వీక్షణ మాత్రమునఁ బరస్పరము గుర్తించుకొనిన విషయమును మహాప్రభువు కనిపెట్టి యుండునా? అట్లే డరసియుండఁ జనిగ్గో శూరుఁడు భావించెను.

కాదు. సత్కార్యసిద్ధిసాధనావసరమగు నట్టి విషయము. మా కవసరము.''

కాని, ఊరుగాని చిత్త మనుమానమునకు కథీనమయ్యెను. ఆమె ద్రోహము తలపెట్టి యున్నదేమో యనుకొని యూహించుకొనసాగించెను. కాని నాతడు సంకోచించక మనస్సున్నైతే యిట్లనెను— "సన్మార్గణ మనవసరము కాని, ప్రస్తుతము సిద్ధాంతముగల సత్కార్యమేమి?''

ఆకాంత తన హృదయమంతయు గదు సాహసమునకు దించి, సావేశముగా నిట్లనెను — "నన్ను నిరోధించక లెస్సగ సాకరింపుము. నీవు సుద్రాక్ష

క్షే మింకఁ గూడ [illegible] నాయుడ
యును [illegible] గలను? [illegible] సంభావించి [illegible]

[illegible] ప్రమదావన
మింకను [illegible] యుండెను.
ఆ తోయ్యాలి మగువ [illegible] — [illegible] సందేశము
గొని వచ్చినాఁడు [illegible]—"

"అట్టివాఁడ [illegible] వెట్టి
పోరాడుకొనో [illegible]"

[illegible]
[illegible] లా
కోమలి హృదయము [illegible] నవిర్వ
చనీయ [illegible] అంత, [illegible]
నయనములు బాష్పజలార్ద్రము లయ్యెను. [illegible] నిజ
హృదయ సంక్షోభానుసరణముగాఁ [illegible] పలికింప
నాయుదార హృదయుఁడు పశ్చాత్తాపానలతప్తుఁ డయ్యెను. [illegible]
మత్ప్రభువు సంఘముకర్త యగుఁగాక!— [illegible] అబలకావా!
శూరధర్మ విరుద్ధముగఁ దాను [illegible] పలికించినందుల కెంతయు
చింతించి కరుణాంతరంగుఁడై [illegible] కరము పట్టి తన [illegible]
రాధము క్షమింపుమని వేడెను. ఆమె [illegible] తనచేయి విడిపించు
కొనక చింతా సంభరిత వీక్షణంబున శూరుని వదనము పట్టి తిలకిం
పుచు నిట్టులనెను— "శూరుఁడా! అకారణముగ నాకిట్టి హృదయ
ఘాత మొనరింతువని తలంపఁజాలను — మీరీ రాణికి సరకుంపు హితులు
డవ్వుఁ కావు కాఁబోలు —"

"కాంతా ! అట్టిసందియమువలదు. నేను సిక్కముగ విశ్వాసబద్ధుఁడను. కాదేని, తనమూల్యలోహనాళిక నేల గొనివత్తును ? — అయ్యది మన్త్రేప్రభునకుఁ జిక్కెనని తప్పక యెఱిఁగియుందువు."

"ఎఱుంగుదును ! ఆకారణముననే యనుమానముడిగి, నీ చెంతకరుదెంచితిని. నీవొక మహత్కార్య మొనరింపవలసియున్నది. కాని, నీ వాక్యావసవ్యముగాంచి విహ్వాలించితినుమా. మన్త్రేప్రభునెడ ద్రోహమాచరింతునని నిష్ఠురముగ నిందించుచుంటివని తలంచితిని. రాజభక్తిం జూపుటకు మన్త్రే ప్రభువంచన మవసరమయ్యెను."

గాల్డిశూరుఁడిటులనెను — "కాంతా ! నీరాకకుఁ గతమెద్దియో యుంకను నెఱుంగను. కావున, నీవు పేర్కొను ద్రోహము నాకు దుర్గ్రాహ్యము —

"శూరుఁడా ! నిజము. చిత్తముద్రేకింప, విషయమెఱుఁగఁ బఱుపనైతిని.

దైవమా ! కాలహరణమగుచున్నదే. శూరుఁడా ! త్వరపడుము. స్వాతంత్ర్యమాకాంక్షింతువా ? — తత్క్షణము పెర్తునగరమునకుఁ బోవలయు — నీవలననొక మహోత్కృష్టకార్యము కావలయు — దౌష్ట్యము శమించుగాక !"

శూరుఁడు గతానుమానహృదయుఁడై యిటులనెను — "కాంతా ! స్వాతంత్ర్యమలవడునంతనే, రాజ్ఞీసన్నిధిని వ్రాలి ప్రణమిల్లి మదీయ కథాభివర్ణన మొనరింతును. మదీయ హృదయారుణ రుధిరము ప్రవహించువఱకు నా యమూల్యనాళికాకర్షణ మొనరించుటకుఁ గృతనిశ్చయుఁడనై యుండ, నయ్యది హేయముగ నెటు లపహరింపఁబడెనో కూడ విన్నవింతును."

ఆ కాంత కాతరస్వరమున నిటులనెను — "వలదు, వలదు: నాకొక వరముఁ బ్రసాదింపుము.— మన్త్రేప్రభువునకుఁ బ్రతికూలముగా నేమియుఁ

జెప్పవలెను."

శూరసేనుడు సంభ్రమాశ్చర్యపరుఁడై యిట్లనెను — "కాంతా! ఏమందువు? అమూల్యనాళికాపహరణము గుఱించి సత్యముపలుకక యసత్యకథాకల్పన మొనరింపవలయునా?"

"వలదు! నా యభిప్రాయమది కాదు. ఆ లోహనాళిక నీకొసంగెదను—" సుందరి యట్లు సోత్సాహముగాఁ బలుక, శూరుఁ డమందానందాశ్చర్యపారవశ్యమున నిట్లనెను — "కాంతా! సాధ్యమా! తొలుత దురభిప్రాయబద్ధుఁడనైతి, క్షమింపుము. నీ వీపగిది రాజ్ఞీసేవాయత్తచిత్తవై యొప్పుదేని, నీ వేమిపంచిన నటు లాచరింతునని బాస చేసెదను."

తోడనే యామెవదన మానందముచే దీపించెను. ఒకగంటకు మగుడ వచ్చెదనని పలికి, యాలోన నంతరాయము కలుగరాదని దైవమును బ్రార్థించి యా కాంతరయమ్మున వెడలెను. ఆ కారాగృహద్వారము యథావిధమున సంవృతమాయెను.

శూరుని యవస్థవర్ణనాతీతము. కొంతకాలము కలయో నిక్కమో తెలియకుండెను. చెఱతప్పి స్వాతంత్ర్యము గాంచుటయేగాక, ప్రాణము కంటె మిన్నయగు పవిత్రలోహనాళిక సహితము తనయధీనముకానున్నదే! కాని, ఆ సుందరి కంతటిసామర్థ్యము గలదాయని యతఁడను మానించెను: ఏమైన విఘాతము ఘటిల్లునేమో యని కొంచెము విచారించెను. కాని, అది క్షణికము. భావిభాగ్యసంస్మరణమున నాతని చిత్తముప్పొంగెను. అదియును క్షణికము. వేఱొకకారణమున నాతఁడు విచారచిత్తుఁడాయెను. ఈ నవమోహనాంగి పతితయగునా? అటుఁగాక, ఆమె సచ్ఛీలయని విశ్వసించుట కాతఁడెంతయుఁ దత్తరపడెను. కాని, యట్లు విశ్వసింపఁజాలుటకు నిదర్శనమెద్ది? ఆ తొయ్యలి పూర్వసమాచార మందులకుఁ బ్రతికూలముగనుండెను. తుదకాతఁ

దీర్ఘముగఁ జింతించెను — "ఈ కాంత యాశిథిలదేవాలయమునందు దాచిన లేఖ ద్రోహపూరితము కాదనియే తోఁచెడిని. రహస్యప్రణయ వ్యాపారమును గాదు. ఈ సుందరియు నాకునూసియు రాజ్యభక్తిపరాయణులై యిట్లు సంకేతమేర్పఱచుకొని యుందురు. గూఢచారులు విద్రోహులతోడఁ గలసిమెలసి విహరింపుచు నాయా రహస్యములు తమ నృపాలునకు నివేదించుట సాధారణకృత్యము. ఈ కాంతయు నట్టి గూఢచారిణి కావలయు. ఎందఱు విద్రోహులు వేశ్యలకు వశంవదులై పట్టువడలేదు !"

ఆ సమయమున నాహారపదార్థములు గొని తొల్లిటి పరిచారకు లిర్వురు మరలఁ బ్రవేశించిరి. శూరుని యాలోచనాప్రవాహము కట్టువడెను. సూర్యుఁడస్తంగతుఁడాయెను. సువర్ణరక్తారుణాది కాంతిలేశములు, వడివడి నరుదెంచు నంధకారమున నంతరింపఁజొచ్చెను. అంత నొకదీపమును వెల్గింప, నిటలీశూరుఁడు సావకాశముగ భోజనమారగించెను. ఒక పరిచారకుఁడు ప్రశ్నపూర్వకముగా దిలకించెను. శూరుఁడు వానిభావము గ్రహించి తనకెద్దియు నవసరములేదని శిరఃకంప మొనరించెను. పరిచారకులంతట నవనతశిరస్కులై వెడలిరి. ఈసారి తలుపు పడుటయేగాక, తాళము వైచినట్లుగూడ ధ్వనియాయెను. "ఈ కాంత తలపెట్టినకార్యమున కంతరాయము ఘటిల్లకుండుఁగాక !" యని శూరుఁడు దైవమును బ్రార్థించెను.

దివాకరుఁడస్తమించి యొకగంట యాయెను. అస్పష్టసంధ్యాకాంతు లంధకారమున లీనమాయెను. చంద్రుఁడింకను నుదయింపలేదు. పరమాత్మవిరచితాద్భుతకృత్యాభివర్ణన మొనరించు నక్షరములవలె నక్షత్రములు మాత్ర మాకసమున దీపించుచుండెను.

తారకాగణములవలన నా విశాలవినిర్మలకాసారము మనోహరముగ భాసురమాయెను. తదాలోకనాపరతంత్రుఁడగు శూరునకు

నవ శీతలమారుతము సోఁక నతఁడిట్లు ప్రశ్నించుకొనెను. "ఈ కాసార మనతికాలమునఁ గడచి స్వాతంత్ర్యసౌఖ్య మనుభవింపఁజాలుదునా ?"

శూరుఁడట్లు ప్రశ్నించుకొనుచుండఁ గవచము చప్పుడు వినవచ్చెను. సర్వాయుధసమన్వితుఁడగు రక్షకభటుఁ డటునిటుఁ దిరుగుచుండ వలయు, తనకిఁక స్వాతంత్ర్యమలవమనా, యని యతఁడు చింతింపఁ దాళము త్రిప్పినట్లును, గడియ సడలినట్లును సవ్వడివినవచ్చెను. ఆ యరుదెంచువా రెవ్వరు ? మూర్తిజూడ, పరిచారకునివలె నుండెను ! హస్తమునఁ గవచంపుఁదునక లుండెను ! మోమున కద్దుగ నొకపక్షి వెంట్రుక వ్రేలాడుచుండెను. ఐనను, ఆమూర్తి స్వాతంత్ర్యప్రదాయిని యగు సుందరియే యని రయమ్మున గుర్తించి యతఁడిటులనెను— "నే నాలించినది యీ కవచంపుఁగణకణలా ! ఆయుధీయుఁడు ద్వారపాలన మొనరించుఁగదా ?"

ఆకాంత యిట్లు బదులాడెను — "భటుఁడిట నిరంతరము కాపుండఁడు; ఈ ద్వారము దుర్భేద్యము; పరిచారకుఁ డరుదెంచునపుడు మాత్రము నీకతమున వాని కపాయము వొరయకుండ, ఆయుధీయుఁ డీప్రాంగణమున వేచియుండును. కాని, కాలహరణ మొనరింపక, సత్వర మీ కవచముఁ దాల్పుము."

తోడనే, శూరుఁడు రెండవగదిలోని కేఁగి తనుత్రాణమును శిరస్త్రాణమునుధరించి యాసుందరియిచ్చిన భారతరఖడ్గమునుగూడ వహించెను. ఆకవచమును ఆ ఖడ్గమును జూడ నతఁడు నిక్కముగ మత్రీ ప్రభుసేవకునివలెఁ దోఁచెను : పరిచారకవేషధారిణి యగు సుందరిసంతుష్టాంతరంగయాయెను. ఇఁకఁ దనవెంట రావలయునని యామె పలుక, నతఁడిటులనెను — "కాంతా ! ఒక్కక్షణమాగుము. నాతత్తరపాటు క్షమించి —"

శూరునిభావము గ్రహించి, "ఆహా ! మఱచితి" ననుచుం

దాను గొనివచ్చిన తగిరపుఁగొట్టు మాతనికి సుందరి యందిచ్చెను. తోడనే శూరునివదన మనంతసంతోషకృతజ్ఞతాసందీపితమాయెను. మత్స్యప్రభు వా నాళికి నొకవంక గోసి యందలి పత్రము బరీక్షించి యుండెను. శూరుఁడా పత్రము వెలికిఁదీసి తాఁగోల్పోయిన దయ్యదే యని సంతసించి, భద్రముగ దాచుకొని, తదనురాగావేశ ప్రకంపిత స్వరమున నిటులనెను — "కాంతా! నేనెంతయుఁ గృతజ్ఞుఁడను. నీఋణ మెన్నఁడు దీర్చుకొనఁజాలను —"

ఆమె గద్గదకంఠియై యిటులనెను — "శూరాగ్రణీ! కేవల ధర్మబద్ధనై యిటులాచరించినాను. ఆహా! నామనోవ్యథ దైవమెఱుఁగు. కాని, ఆలసింపరాదు. శూరుఁడా! ఇచ్చటి సైనికునివలె భారముగ నడుగు వేయుము. అట్టులే, దర్పమొప్పఁ బ్రలాపించుటయు నుచితము."

శూరుఁడు ప్రల్లెయనిపలికి, మందహాస మొనరించెను. ఆకాంతయు నిజారుణాధరాంతర దంతములు దీపింప, మందహాస మొనరించెను. వారిరువురు రయమ్మున నాచెఱవీడిరి. సుందరి యాసుందర తాళమును గడియయును నిశ్శబ్దముగా వైచి, శూరుఁడా దుర్గముఁ బ్రవేశించిన మార్గముననే యాతని నవ్వలకుఁ గొంపోయెను. అందలి విశాలచతురంగణమున ననేకులు తిరుగాడుచుండిరి. కాని, ఆ భవనచ్ఛాయలు గాఢముగ నుండుటచే వారికిఁ గానరాకుండ సుందరి శూరసమేతముగాఁ బోఁజాలెను. ఆకాంత పరిచారకాసహజాహంకారస్వరమున వదరుచుండుటచేత గొందఱుచూచినను పాటింపరైరి. శూరుఁడా వెనుక నాప్రభు సైనికునివలె నిశ్చలముగ గంభీరముగఁ బోవుచుండెను. వారట్లు దుర్గద్వారమును సమీపించిరి. అచట నిరువంకల నినుపగొట్టములందు వెలుఁగు దారుదీపికలచే నాతావు ప్రకాశవంతమై యుండెను. సింహద్వారము బంధీకృతమై యుండెను. రక్షకభటనిలయము లటు నిటుఁ గాన్పించుచుండెను. ఐనను, సంవృత భూరిద్వారాంతర ప్రాన్వక వాటము

కొలువయియుండుటచేత వారందుండి నిరపాయముగా వెలుపడఁజాలిరి.

కాసారఘట్టమునందనేక నౌకలుండెను. వారందొకటి నధిరోహించు సమయమున నొక భటుఁడు దిగ్గునలేచి, శస్త్రము సారింపుచు వారినిఁ బ్రశ్నించెను. సుందరి బయలాడక యొకయంగుళీయకముఁ బ్రదర్శించెను, భటుఁడా ముద్రికాధికార మెఱిఁగి వారినిఁబోనిచ్చెను.

శూరుఁడు తనభుజబలముకొలఁది తెడ్లువైవ నాచిన్ననౌక పదు నైదు నిమిషముల కవ్వలిదరిఁ జేరెను. నౌకారూఢయగు జవ్వని యంతకాలమును శూరునిఁదిలకింపక దుర్గమువిూఁదనే దృష్టినిల్పి యుండెను. తమ్మెవ్వరైన వెన్నాడుదురేమొయని వెఱచియు, దనతోఁడఁ బ్రసంగింపనొల్లకయు నటులామె మార్గమ్ము పెట్టియుండుననిశూరుఁ డును భావించెను.

అశ్వశాల యవ్వలి తటముననే యుండెను. నేలకుదిగ్గి చీఁకటి చాటున నుండవలయునని శూరుని హెచ్చరించి యాకాంత తలుపు తట్టెను. తోడనే, ఘోరాకారుఁడగు భటుఁడొకఁడు తలుపుఁదీయ, నామె తన యుంగరముఁ బ్రదర్శించెను. మధుపానమత్త నిద్రాధీన స్వరమునఁ గఱకుగ వాఁడిట్లు మొఱిఁగెను. “ బాగు. కావలసిన యశ్వ మును గొంపొమ్ము. నానిద్ర భంగమైనది. ఇఁకఁబోయి పరుందును.”

వాఁ డట్లుపలుకుచు నొక తృణరాశిపైఁ బ్రాలెను. శూరుఁ డంత లాయము జొచ్చి హయము నాయత్తపఱచుకొనవలెనని తత్తర పడెను. కాని, సుందరి నన్నచే నాతనివారించి తానే యొక తురంగమునకు జీను మొదలగువాని నమర్చెను. అనంతరము హయము నవ్వలకు నడి పించి తలుపువైచి యుత్సాహప్రకంపిత స్వరమున నిట్లనెను —

“ శూరాగ్రణీ ! అశ్వమారోహింపుము. త్వరపడుము ! ఈయుత్తర మందుకొనుము. పెర్తునగరమున జేరునంతనే, యీ విలాసముగల వాని కీయవలయు. క్షణమైనను నాలసింపక, శీఘ్రముగాఁ గృతకృత్యుఁ

దప్పిగావలయు. నీసందేశము మహత్తరము. మార్గమయ్యదే — పొమ్ము.

ఆకాంత యంతఁ బ్రత్యుత్తరమొసఁగుచుండక, యొక్కక్షణమైన నచట నిలువక, ఛాయవలె రయమ్మున నీరముఁజేరి, పడవయందుటెక్కి, యానదండములు వడివడిఁద్రిప్పెను. ఇటలీకుమారుఁడామెవంకఁ దిలకించి తన దుమాలెగురవైచెను. కాని ప్రత్యుత్తరములేదు. ఆమె తత్తరపాటు నెక్కొనియుండుటచేత శూరుఁడుగూడ నాలసింపక చువ్వవలెఁబాఱెను.

శూరుని హయము శ్రేష్ఠతమము. ఒక్కయూపున నయ్యది చాల దవ్వుపోయెను. చంద్రదర్శనమాయెను. శూరుఁడంతఁ దన యశ్వము సేదదేఱుట కవకాశమిచ్చెను. ఆకాంతయిచ్చినలేఖ యప్పుడు స్మరణకు వచ్చెను. కుతూహలము రేకెత్తెను. అయ్యది పట్టసూత్రబద్ధమై యుండెను. ముఖవిలాసముఁగాంచ, "రిజియోమహాశయునకు ..." అని వ్రాసియుండెను!

౫

స్కాట్లాండుదేశాధీశయగు మేరీరాణి పెర్తునగరమున విడిసియుండెనని తెలిసెఁ గదా. రాణి విడిసిన దుర్గమునందు విశాలారామముగలదు. అందలి మనోహరపుష్పవాటికల నడుమనున్న శిలామార్గములు నదీనదములవలెఁ గుటిలముగ నుండి లతామందిరములకుఁ బోవుచుండెను. ఆసమీపముననున్న 'తే' నది కడచిన తుపానుకారణమున నింకను పొంగియున్నను, వినీలభయదాకృతివీడి, నక్షత్రరంజిత కాంతులతోడఁ బ్రకాశించుచుండెను.

ఆ మనోహరారామమునం దిర్వురు విహరించుచుండిరి. అందొకతె నిరుపమానసౌందర్యవతి. రెండవమూర్తి యువకుఁడు. అతఁడు సమాన సౌందర్యవంతుఁడు. ఇరువురును సమున్నతమూర్తులు, అసదృశమగు వారి సోయగము చిత్రకారునకు, శిల్పికి కవికిని, సమానముగ సమా

చరణీయమైయుండెను.

ఆకాంతామణి వదనము కోలగనుండి కలకలలాడుచుండెను. ఫాలము సువిశాలమై యౌదార్యనిలయమై మేధాసంపన్నమై దయార్ద్రమై యలరారుచుండెను. నాసిక కించిద్దీర్ఘము. వక్త్రము చిన్నది. కాని, పెదవులు భోగలౌల్యమును సూచింపక నిండుగ మనోహరముగ నమరి యుండెను. ఆమె యుదారచిత్తురాలనియు, సదాచారసంపన్నురాలనియు, కేవల నిర్దుష్టస్వభావయనియు, మేధావిని యనియు, సహజగంభీర గుణ సంకలితయనియుఁ గాంచునంతనే తెలియుచుండెను. మందార నీహారామలవర్ణయగు నాసుందరి కుంతలములు సువర్ణభాసురములు. నయనములాకర్ణాంతవిశాలములై, నీలవర్ణాంచితములై, యతి మనోహరములై చేడిసల నీనడించుచుండెను. కనుబొమలు శిరోజములకంటె గాఢవర్ణము గల్గియుండుటచేత, నయ్యవి కడుసన్నములయ్యుఁ జక్కఁగ వంపు దిరిగి, ధనుర్లతికావై భవంబున నలరారి, వివేకనిలయమైన విశాల సరళఫాలమునకు గాంభీర్యమును గూడఁ బ్రసాదించెను. మూర్తి సమున్నతమై, ఆకృతి కేవలము లోపరహితమై యుండెనని చెప్పి యుంటిమి గదా.

ఆసుందరీమణి ప్రాయ మిరువదిమూడు సంవత్సరములు. ఆమె సహచరునిప్రాయము పందొమ్మిది సంవత్సరములు. మూర్తి యాజానుగులు మించి సమున్నతమై యుండెను. వయస్సున జిన్నవాడైనను నడక వికృతముగ నుండక, పురుషోచితముగ గంభీరముగ నుండెను. ఆమనోహరాకారునియందు దోష తీవి యుండెను గాని, పరిశీలించినచో సహంకారము గూడ వ్యక్తమగుచుండెను. అతఁడు వివేకశూన్యుఁడు ! కాఁడని ఫాలము తెలుపుచుండెను. శరీరసౌందర్యము నిర్దుష్టము, నిరుపమానము. శిరోజములు వినీలములై, స్త్రీలవి వోలె నునుపులై, మృదులములై, కుటిలములై యుండెను. వదనము లోపరహిత సౌందర్యమున నలరారుచు

నుండెను. నల్లని నయనములు, ఎఱ్ఱని పెదవులు, తెల్లని చిన్నని పల్వరుసయును దర్శనీయములు. గడ్డములేకున్నను, ఒత్తుగమీసముండుటవలన వానిది స్త్రీసౌందర్యమను నేరమునకుఁ బాల్పడకుండ, గౌరవము దక్కెను. ఉంగరములందలి యమూల్యమణులును, రక్తాంబరోష్ణీషాంచిత ప్రశస్తరత్నరాజియును నక్షత్రములకంటె నుజ్జ్వలముగ రాణిల్లుచుండెను.

ప్రణయవిహారానుకూలమగు నాసమయమున నా ప్రణయినీ ప్రణయులు మనోహరారామము నందు గరము గరము గిరించి సంచార మొనరింపుచుండిరి. వారు ప్రాయికముగా నొండొరులఁ దిలకించుచు, పరస్పరసంభాషణ నిమగ్నులై యుండిరి. తదవసరాసంగాతిశయముచేఁ గావలయు, వారప్పుడపుడు మిన్నకుండిరి. తత్ప్రణయినీ వినీల వీక్షణములు ప్రవిమలధారాళ ప్రేమార్ద్రములు. యువకుని చూడ్కులట్లు గాక, నితాంతకామపూరితములై, విజయగర్వోత్సాహసమన్వితములై, స్వార్థపరములై, కుటిలములునై యుండెను. విస్పష్ట మధురస్వరమున నాయంగనామణి యిటులనెను.

"ఈసాయంకాల మెంత ప్రశాంతముగ నెంత మనోహరముగ నున్నది! గతరాత్రి నౌకలను జీల్చి, ముంచివైచి, బహుజన మరణకారణమై, భయానకముగ నుండిన వాతావరణ మిపుడు నవమధుర సురభిళానిలములను బ్రసరింపఁజేయు టెంతవిపరీతము! హాసక్రోధముల నడుమ నుఱ్ఱూతలూఁగు మానవజీవితమునకును, బ్రకృతికిని ఎంతటి సాదృశ్యము గలదు!—"

యువకుఁడామెను వారించి యిట్టులనెను— "మహానందకరమగు మన ప్రసంగమును విషాదకలుషితము కానీయకుము."

"హెన్రీ! నీసౌఖ్యమే నా సౌఖ్యము. మన ప్రణయమే సుఖప్రదము. కాదేని, యీవిశాల ప్రపంచమున నెందైనను సౌఖ్యముండునా?"

"సుప్రియతమా ! రాజ్ఞీ ! ఎందుకు గానరా" దని యాప్రణయి సోత్సాహముగాఁ బలికి, మఱల నిట్లనెను —

"నాకు సౌఖ్య మొడఁగూర్పఁదలంచి యుంటివిగదా. మన వివాహమునకు పోపు సమ్మతించునంతనే, ఆ సమ్మతి యరుదెంచునంతనే, భవదీయ పాదసేవాపరాయణునకు 'ఎర్లు' బిరుదము నొసంగుదుగదా?"

"హెన్రీ ! సందేహమేమి ? వివాహప్రకటనావసరమున నీవు తప్పక తేదు త్తమ ప్రభుబిరుదధుర్యుఁడవు కాఁగలవు."

"ప్రియసీ ! రాణీ! నీవెంతటి కరుణాత్మవు! నీకోకిలస్వర మెంత మనోహరము!"—హెన్రీ ప్రభువు మనోన్మధోద్రేకపూరిత వీక్షణములు బఱపి యాకాంతామణి నెన్నడుముపై నల్లనఁ దనహస్తముఁజాపి మఱల నిట్లనెను— "ప్రియతమా! ఒక్కమాట జెప్పుము. నీతొలిభర్త యగు ఫ్రెంచియువరాజును వలె నన్నును గాఢముగఁ బ్రేమింతువా?"

"హెన్రీ ! అనుమానీయుని యువరాజు నననేల?-రాజ్యాధిపత్యము వహించియే దివి కేగెనని యెఱుంగవా? మాకిరువురకుఁ దారతమ్యము నిరూపింపఁ దలంచు టసంబద్ధము. గతించిన యామహనీయు నెడ ద్రోహమాచరించిన దాన నగుదును. నేనాతనిఁ బ్రేమించియుంటినని నీకుఁ దెలియుఁగదా. అహా ! ఐదుసంవత్సరములాయెను. నిరంతర వృథా విషాదార్ణవ నిమగ్ననై యట ప్రగ్గుటకంటె, నిట కరుదెంచి. మదధీన రాజ్యభారము వహించి యైహికసుఖానుభవము గాంచుట వాంఛనీయ మని యెంచి వచ్చితి. హెన్రీ! ఇఁక నీ ప్రసంగము వలదు. పలుమాట లేల? నిన్ను మిక్కుటముగఁ బ్రేమింతును:— నాహృదయమున మఱెన్నఁ డిట్టి యనురాగ ముదయింప నేరదు."

మేరీరాణి మంజుల వీణారవమునఁ దనహృదయమట్లు వెల్లడింప, నాప్రణయి కృతజ్ఞుఁడై, సహస్రప్రణతులు జెప్పి, మఱల నిట్లనెను — "ఐనను, క్షమింపవేడెదను. నీ తొలిమగఁడు వివాహసమయమున

'డ్యూకు' బిరుదముధరించి యువరాజై యుండెఁగదా, కాని, నేనో! కాఁగల ద్వితీయభర్తనయ్యు, నల్పమగు 'ఎర్లు' బిరుదము మాత్రము తాల్పఁగలను."

రాణికినుక వహింపక యిటులాతని నల్లన మందలించెను— "ఎర్లు బిరుద మల్పమా? అంతకంటె మహత్తరమెద్ది?"

హిమసన్నిభమగు తత్కోమలీకరాబ్జ మల్లనఁ జుంబించి యా సొగసుకాఁడిటులనెను— "నిక్కమె. ఎర్లు బిరుదము ఘనమైనదె కాని, నాజనకుఁడు ఎర్లు బిరుదాంకితుఁడు గదా? కాన, నీ యభిమానము లేకుండనే, యాబిరుదము నాకు సంక్రమింపఁగలదు. కాని, వనితా ప్రపంచమునకు మేటిరాణివగు నిన్ను బరిణయమాడువాఁ డితరప్రభుల కంటె మిన్నకావలయు. నీ వనన్యసామాన్యురాలవు. నీమగఁడుకూడ ననన్యసామాన్యుఁడు గావలదా?"

రాణి చిత్తము చీకాకు పడెను—"హెన్రీ! నీ భావమేమి? ఏ మందువు?"

"ప్రియతమా! నీ యాజ్ఞ మన్నింతు నాలింపుము. నీకటాక్షమున 'ఎర్లు' బిరుదము దాల్తునుగదా. అంతకంటె ఘనమగు 'డ్యూకు' బిరుదముగూడఁ బ్రసాదింతువేని—"

రాణి యాతనివారించి యిటులనెను—"హెన్రీ! నీవు కోరునపుడు నిరాకరింతునా? 'ఎర్లు, డ్యూకు' పదవులు క్రమముగా వహింతువు గాక!"

హెన్రీ యానందపరవశుఁడై తదావేశమున నాహిమగాత్రి కోమల కరాబ్జము మగుడ ముద్దాడెను. రాణి యిటులనెను —

"హెన్రీ! ప్రేమాభిమానబద్ధనై నీ వాంఛలు చెల్లింతును. నీవును నాయెడ విశుద్ధ ప్రేమానురాగములు నిరంతరము జూపింతువా? దృఢ విశ్వాస బద్ధుఁడవై ప్రియభర్తవలె, దృఢస్నేహితునివలె, రక్షకునివలె

నన్ను నోముదుగదా?”

అనంత ప్రేమాభిమానము లుట్టిపడినట్లు బదులాడి, యతఁడు రాణి నెంతయుఁ దృప్తిపఱచెను. ఆనారీరత్నము తదవసరావేశమున నిజ ప్రణయి భుజపంజరబద్ధ యగుటయేగాక, యామోహనాంగుఁ డధర చుంబన మొనరించినను, వారింపలేదు. వాని యాశ కంతములేదు. తనకు రాజబిరుదముగూడ బ్రసాదింపవలయునని యాతఁడుకోర, రాణి యందులకుంగూడ సమ్మతించెను. హెన్రీ సముచిత భాషణంబులఁ గృతజ్ఞత వెలిబుచ్చి, యంతటితోఁ బోక, తదవసరోత్సాహోద్రేకమున యవివేకియై యథాస్వరమున నిట్టులనుకొనెను — “ ఎర్లుబిరుదము! డ్యూకు పదవి! రాజబిరుదము! కేవల బిరుదమా? రాజునుగానా? కాకేమి?”

భావిభాగ్య సంస్మరణ భవానందాబ్ధి నోలలాడు నాప్రభువు రాణి యునికి మఱచెను. మేరీరాణి ఘూర్ణితచిత్తయై కెవ్వుననఱచి, వాని మనికట్టు గట్టిగఁబట్టి, యనిమిషనయనయై, వానినిఁ దీక్ష్ణముగఁ దిలకించెను. ఆప్రభువంతఁ గృతస్మారకుఁడై భయభ్రాంతుఁడై “ ఏమి! నేనేమియొనరించితి? — ఏమంటిని? — ” అని వడివడిఁ బ్రశ్నించెను.

మేరీరాణి తత్క్షణము తన యారాటమడంచుకొని, స్త్రీసహజమగు గాంభీర్యము వహించి నిశ్చలముగ నిట్టులనెను —

“ హెన్రీ! ఆకర్ణింపుము. ఐదు సంవత్సరముల క్రిందట నాపతినిఁ గోల్పోతిని. ఈదేశమున కరుదెంచి నాలుగు వత్సరములాయెను. అస్మదీయ వంశపరంపరానుగతమగు రాజ్యభారము వహించినదాది నేను మగుడ వివాహమాడవలయునని నలుదెసలనుండియు నొత్తిడి కలుగుచుండెను. రాజ్యపాలనమునందు సహకారి కాఁగలవానినరసి పరిణయ మాడవలయునని యెల్లరు హితమొనఁగఁజొచ్చిరి. కాని, కేవల రాజ్య చింతాపరాయణనై వరాన్వేషణ మొనరించుట హేయము. హృదయమునకు రాని వివాహమాడరాదని ప్రతినదాల్చియుంటిని. ప్రతిజ్ఞా

వంతుఁడగు క్రైస్తవ [illegible] సిఫారసు చేసెను. [illegible] యగు నాంగ్లరాజ్ఞి — ఎలిజబెత్తు మఱికొందఱను [illegible]. [illegible] వారిని తక్కసేయక [illegible] సాధ్యమగునంత [illegible] వివాహకార్యమునకుఁ [illegible] [illegible] కాదు. [illegible] [illegible] పాలించి, [illegible] [illegible] నీవే నా [illegible] [illegible] వలయునా ? ”

కాని, యిట్టి ధోరణి హెన్రీ ప్రభునకు నెగటుగ, [illegible] నుండెను. [illegible] పట్టుదలతో నిట్లనెను — “ మేరీ! ఇది [illegible] నాకుఁ దెలియుఁగదా. ఇప్పుడీ [illegible] మేల ? [illegible] — ”

మనోహర [illegible] [illegible] రదనములు దీపింప నా సుదతి యిట్లనెను —

“హెన్రీ ! నన్ను వాంఛపడ యోచింపుము. నిన్ను వలచియే నిన్ను వివాహమాడనుంటిని. నీవును నన్ను హృదయపూర్వకముగఁ బ్రేమించెదవని విశ్వసించియుంటిని. అట్లుగాక, నీవు స్వార్థపరుఁడవై, [illegible] పరుఁడవై, కల్పితవంతుఁడవై ప్రేమాభినయమును [illegible] యనుమానము తగులునంతనే, యసద్ధాయకమగు నీ కార్యమునుండి మఱలఁగల మనోబలము నాకుఁ గలదని యెఱుంగుము. ”

రాణి యట్లు గంభీరముగఁ బలికెను, ఆ సుస్వరము తద్గృహమునఁ గంపించెను. ఇరుపక్షములనుండియు నొక్కొక్క [illegible] పొడసూపెను. హెన్రీ స్వార్థపరుఁడయ్యు, అవివేకిమై తన గుట్టెల్లాగియు మును బయల్పఱచిన వేలయయ్యు, రాణిహృదయ మెఱయుఁజాలి, భయానుమానములువీడి, మాయాప్రావీణ్యము మెఱయ మోకరించి, మిథ్యాగద్గద స్వరమున నిటులనెను — “ దేవీ ! మన్నింపుము ! రాజ్ఞీ ! క్షమింపుము ! ”

రాణి యీ వగకాని కరదృయమునుబట్టి ప్రసన్నచిత్తయై యిట్లు బలెను — "హెన్రీ ! లెమ్ము. నిన్నపుడే క్షమించితిని."

ఆహూరయాంని యింకనట్లులేయుండి యిటులనెను — "మేరీ ! నీయను మానసము వాయువుఅకు వినమ్రుఁడనై యుందును. నీయెదలో మగుడ విశ్వాసము నెలకొనవలయును. ప్రేమార్ద్రహృదయవై నన్ను నిరవధి కానందమున నోలలాడించిన నీవు నన్ను నధఃపతితునొనరింపఁ జాలవు. రాణీ! మనవంశఁ దిలకించు నాతారకలతోడు ! — నేను జీవించి యుండుట నీకొఱకేసుమా ! మహావైభవ మాశింతునేని, నీకొఱకే గదా !— ప్రాణాధికురాలవగు నిన్ను రక్షింపఁజాలుటకే బలాధికార ములు వలతునని విశ్వసింపుము. కాని, దైవమా ! అపరాధిని ! అభాగ్యుఁడను !"

సరళహృదయయగు రాణి యనుమానమప్పుడే యంతరించెను. కాన, తామిరువురము పొరపడియుందుమనియు, బహుశః తానే పొర పడియుందుననియు తామావిషయమిఁక స్మరింపరాదనియుఁ బలికి రాణి తనప్రియుని లెమ్మని యర్థించెను. ఆతఁడు దిగ్గునలేచి, యమందానంద విరాజమానవదనుఁడై ప్రేమముగ్ధయగు రాణిని గాఢాలింగన మొన రించెను. కొన్ని క్షణములట్లు నిజప్రియభుజపంజరబద్ధయైయుండి, రాణి మానినీసహజవ్రీడాభరమ్మున నల్లన విడిపించుకొనెను. అనంతరము హెన్రీ యిటులనెను. "మేరీ! చెప్పమఱచితిని — నేఁటి యుదయమున దీర్ఘముగ వాహ్యాళివెడలి యరుదెంచునపుడు క్రొత్తనగరతీరమున నొక విదేశశిథిలనౌక కాన్పించెనని వినియుంటివిు — "

"ఔను. అందొక్కఁడు మాత్రము దక్కెననియు వినియుంటిమి. ఆహా ! వాని బంధుజను లెంత విలపింతురో ! కాని, హెన్రీ! ఆవిష యము విమర్శించుటకై నీ పరిచారకు నానగరమున కంపుదునంటివి —"

"హృదయేశ్వరీ ; అన్యథా చరింతునా ? నీచిత్తము దయార్ద్రమైన

కేమోయుంగనా? నా సేవకు లప్పుడే పోయి, ఆయా సమాచారము లరసి యిప్పుడే యేరుదెంచిరి. అంతలో, భవదీయ మధుర సందేశ మాలించి, యీ యారామమున కేతెంచితిని."

"అచటి వార్త లేమి? మన మాలించిన విషాదవార్త యతిశయోక్తి యగునా? దైవమా! అటులే యగుగాక!"

రాణి చిత్తము సహజముగ గరుణార్ద్రము. సామాన్యుఁడవి యగు హెన్రీ ప్రభువు తన చిత్తము గూడ ద్రవీభూత మైనటు లభినయించి యిటుల బదులాడెను — "ఆహా! మన మాలించిన దారుణ వృత్తాంతము యథార్థము. ఒక్కరును దక్క, యందఱును మరణించిరి. ఆ హతశేషుఁడైనను అటుదడయక, యుదయ మగుసంతనే యొందేని పోయెను. కాన, వానికిఁ దోడ్పడుటకు నా పరిచారకుల కవకాశము లేకపోయెను. మధ్యాహ్నమగుతు. నాలుగు మృతకళేబరములు గాన్పించె నట. అందొక్కటి మాత్రము కులీనునిది యట్లు మంచిలక్షణములు గలిగియుండెను."

"నీ సేవకు లా భాగ్యహీనుల కంత్య సంస్కారములు చేయించిరా?"

"చేయించియే యుందురు. కాని, యచటి మఠాధిపతి తత్పూర్వమే యా పుణ్యకార్యములకుఁ బూనుకొనెను. మఱియు నాశవ మెవ్వరిదో తెలియకుండెను. మేల్దుకూలములు, సువర్ణహారాద్యాభరణములుజూడ, నాతఁడు ప్రముఖుఁడు గావలయునని మాత్రము తెలియుచుండెను."

"వారి పవిత్ర సమాధులకుఁ బనదనము లంపుదము. కాని, ఎంత విపరీతము! ఆ హతశేషుఁడు తన యనుచరుల కుచిత సంస్కారములు చేయింపక పోయెనే"

"వాఁడు కార్యాతురుఁడై యుండవలయు. చెప్ప మఱచితి — ఆతఁడును సత్కులీనుఁ డనియు, ఒకలోహపు మందసమునో లోహనాళికనో భద్రముగ దాచియుండె ననియు నచటి జనులు చెప్పుకొని రని

కూడ నాపరిచారకుఁ డెఱిఁగించెను. కాని, ఈ విషయము గుఱించి ప్రసంగించు నపుడు స్వవిషయము కూడ స్మరణకు వచ్చెడిని — ”

“హెన్రీ! నీజనకునితోఁడఁ బ్రసంగించి యుంటిని. మదీయ బాంధవి యగు నాంగ్లరాణి నీజనయిత్రిని ఇంగ్లాండు దేశమున నిర్బంధించి యుంచుట కేవల మధర్మము. కాని, యామె తన ప్రజాకోటిలోని దని యాంగ్లరాణి నిరూపించును.”

“ఔను. నన్నును నాజనకునిఁ గూడ నాంగ్లరాణియగు నెలిజబెత్తు శాసింపఁ జూచును, మేము తన సన్నిధికి రావలయునని తన సామంతులకువోలె నాజ్ఞాపత్రము లంపలేదా? నీవును ఆంగ్లరాజ్ఞియును నాకు బాంధవులె. ఐనను, అహంకార చిత్తురాలగు నామెను వర్జించి నీ చెంతనే యుండువాఁడను. కాని, నాజనని యాంగ్ల కారాగృహమున గ్రుక్కుఁగదా యని చిత్తము ఘూర్ణిల్లెడిని.”

“ప్రియా! ఆకర్ణింపుము. ఆంగ్లరాజ్ఞి చిత్తము మద మాత్సర్య క్రోధక్రౌర్యాది దుర్గుణములకెల్ల నాకరము. అట్టియామె తాను విధించు ప్రియుని నేను వివాహ మాడవలయు నని వాంఛించును. నేనట్టి వానిని నిరాకరించి నిన్ను వివాహ మాడఁదలఁచి యుండుటచేత, నారాణీ పరిభవానలతప్తమై, దురంత క్రోధ ఘూర్ణితమై యున్నది. నీభావి గుఱించి యామె వేఱుగ నాలోచించెనట! ఇఁకఁ జేయునదిలేక, తన దురాగ్రహ మంతయు నీజననిపైఁ జూపుచున్నది. కాన, ఆంగ్లరాణీ యొక్కొక్కయెడ ధైర్య మొనరించున దయ్యు, మొత్తము మీఁద నింగితమెఱిఁగి, సవివేకముగా విమర్శించియే, యేకార్యమున కైనఁ గడంగును. ఇపుడు గూడ నట్టులే యాచరించును. నీజనని యగు “లెనాక్సుప్రభ్వి” కణుమాత్ర మపాయ మొరయనీయదు. నేనామె చర్యల గర్హించుచు లేఖలంపి యుంటిని. వానిని గాంచునంతనే యా పుణ్యవతిని విడిచిపుచ్చు నని విశ్వసింతును.”

"ప్రియతమా! అట్టులే యగుఁగాక. మదీయ గృహావమానములను సహించుచుంటిమి గదా. ఈ సందర్భమున మఱియొకటి చెప్పవలయు. నా తండ్రి సిగ్గుపడి నీ కౌఁగిలింపఁడాయెను. రాణీ! నీవలె నాతఁడును ప్రఖ్యాతమగు 'స్టూవర్టు' వంశసంభవుఁడేగదా. ఆతని శరీరమునందుఁ బ్రవహించునది కూడ పవిత్రరాజవంశరుధిరమే గదా. మఱియు, నాతని కుమారునే గదా, యీ దేశమును బాలించు మహారాణి పరిణయ మాడనున్నది! ఇట్టి మహాపరిస్థితియందు స్వీయదౌర్భాగ్యచింతనము సేయుటంగడు దుస్సహము. స్కాట్లాండునందలి భూఖండములు ఋణదాతలకుఁ జిక్కియున్నవి: ఇంగ్లాండునందలివో! — యాంగ్లరాజ్ఞీహస్తగతములు. నా జనకుఁ డీపగిది రెంటికిం జెడి కేవలము నీ కటాక్షమున్నై యాధారపడియున్నవాఁడు."

కరుణాసక్తియగు రాణి ప్రకంపితస్వరమున నిట్లనెను — "నీజనకుఁ డట్టి దైన్యమునకుఁ బాల్పడెనని యెఱుంగనైతిని. అచిరకాలమున నేను గోడలిని గానుంటిఁ గదా. నాయెదుట మోమోట మేల? ఔను, స్వీయదైన్యాభివర్ణనము దుస్సహము. మన మెల్లుండి రాజధాని చేరఁ గలము. నీ జనకుఁడు నిజక్లిష్టవ్యవహార సముద్రతరణ మొనరించువఱకు, దుర్భరధనాభావము లేకుండ, నుచితమగు వసతి యేర్పఱుతుము."

తదనంతరము రాణి మనోహర ఘటికాయంత్రముం దీసి, పెండ్త్రరమున నిటు లనెను — "పదిగంటలాయెనే! ఇఁకఁ బోవలయు. నా యనుంగు నెచ్చెలులు నాకై నిరీక్షింపుచుందురు. హెన్రీ! అరగంటలో భోజనము సిద్ధమగును — నీవు తప్పక రావలయు సుమీ. నే నిటుఁ బోయెద. నీవటుఁ బోయి సత్వరము రమ్ము!"

హెన్రీప్రభువు మగుడ నామె సుందరకరాబ్జము ముద్దాడెను. రాణి యనతిదూరమున నున్న రహస్యద్వారమునఁ దన మందిరము జొచ్చెను. హెన్రీ యల్లనఁ దన యావాసము జేరఁబోవ, నడుగుల చప్పుడు విన

వచ్చెను. అటుఁ గాంచినంతనే యతని జనకుఁ డగు లెనాక్సుప్రభువు గోచరించెను. కుమారుఁ డిట్టులనెను — "జనకా! నీకై యరుదెంచు చుండ, నీవే వచ్చితివి, బాగు. అనుకూలవార్తా విశేషములు గలవు."

"కుమారా! సంతోషము. కాని, యిందెవ్వరు లేరు గదా?"

"ఎవ్వరు లేరు. మేరీ యిపుడే నన్ను వీడెను."

"ఆమె యెప్పటియట్లు ప్రణయపూర్ణయై, ప్రసన్నచిత్తయై—"

"తండ్రీ! ఆ యంగన యట్లు క్రోధావేశానలతప్తయగునని యెఱుంగను సుమా. నా యాశయము స్వప్నగత మహాభాగ్యసన్నిభముగ సంతరించెనని భయపడితిని."

"కుమారా! నన్ను భయవిహ్వలు నొనరింపకుము. గండము గడచెఁగదా? శీఘ్రముగఁ జెప్పి నా యాందోళన మడంపుము."

"తండ్రీ! మొత్తముమీఁద మన కనుకూలముగఁ బరిణమించెనని ముందే చెప్పియుంటిఁగదా. మంటపమై నెగసిన రాణి యుద్రేకము నెయ్యమ్మునఁ జల్లారెను. తద్రహస్య మిప్పు డవగత మాయెను. ఆమె నడఁచియుంచు బల మలవడువఱకు మెలఁకువగ మెలంగవలయు."

కుటిలాత్ముఁ డగు నా జనకుఁడు విజయోత్సాహియై యిటు లనెను—

"కుమారా! నీవు నేర్పుమెయి కృతకృత్యుఁడవు కాఁగలవు. నే నెఱుంగుదు. కాని, నా హృదయాందోళనము దుర్భరము. నా సంగతి—"

జనకుని వారించి కుమారుఁ డిట్లనెను — "నేను 'ఎర్లు' బిరుదము గాంతు సుమా!"

"సంతోషము. కాని, నా సంగతి—"

"ఆమీఁద 'డ్యూకు' పదవికూడను!"

"మఱియు సంతోషకరము. కాని, నాసంగతి—"

"జనకా! మ్యాకు పదవితోఁ దీపనా? రాజ్ఞీభర్త కుండినను మకుటము ధరించి దీపించుచు నీ దేశమును—"

"పుత్రా! సంతోష పరవశుఁడనైతిని. నాటకము చక్కఁగా నాడితివి. ఇఁక నా యుదంత మాలించుటకుఁ జిత్తము తత్తరపడుచున్నది. ఎఱుంగవా?—"

"కాని, కేవలము రాజ్ఞీభర్తనై యుండుట విశేషగౌరవప్రదము కాదు. రాజునే కావలయు. తొలుత, రాణికిఁ జోడి రాజునై యుందును. ఏమో? కాలపరిణామ మెట్లుండునో — అఖండాధికార సమన్వితుఁడనగు రాజునుగా రాదా?"

"నీవంటివానికి నఖండరాజత్వ మలవడుటేమి?" లీనాక్స్‌ప్రభు వాపగిది భలీ యనెనుగాని యధికమగు నాతని యారాటము దుస్సహమాయెను. అంతఁట మగుడఁ దన విషయము ప్రస్తావింప, నా కుమారుఁడు నిర్లక్ష్యముగ నిట్టులనెను. "జ్ఞప్తికివచ్చినది. నా జనని దురవస్థ గురించి సహస్రాధికముగ వర్ణించితిని. రాణి చిత్తము ద్రవీభూత మాయెను. ఆవిషయము నీతోడ మేరీ సంప్రతించెఁగదా—"

"అవును కుమారా! కాని, నే నా విషయమై తత్తరపడువాఁడఁ గాను. నీ తల్లికి వచ్చిన సంకటము లేదు. ఆమె చెలి నామమాత్రమె. కాని, నా విషయము—"

"నీ విషయమా! మఱచితి జనకా! నా సహాయము లేనియెడల, నీ విట్టులే యీ నికృష్టస్థితియందుఁ బొరలాడుచుందువుసుమా. నీకు సముచితమగు నాదాయము రాణి యేర్పఱచును."

"కాని, కుదువపడియున్న నా యాస్తులగురించియో?" అట్లు, ఆ ప్రభు హృదయము దుర్భరాందోళనముచే వ్రయ్యలగుచుండెను. వినను, వానికుమారుఁడగు హెన్రీ యథానిర్లక్ష్యముగ నిటులనెను— "ఆ విషయమునపిూత మెట్టులోఁ జక్కఁబఱుతునని రాణి యొకవిధముగ

బాపచేసెనని చెప్పవచ్చును. కాని, తండ్రీ! విస్పష్టముగు విషయము దాఁచనేల? నీవు కేవలము నాపై నాధారపడి యున్నావుసుమా!”

“కుమారా! నిక్కమె. కాని, నీజనకు నవమానింపకుము. నీ కీ మహారోగము పట్టుట నాకారణముననే —”

ఆధూర్తతనయుఁడా యాలాపము సహింపక యిటులనెను — “తండ్రీ! నా కీరూపమును, ఈ సభ్యత, ఈ సిరి, సముదాయ సుఖాల ప్రవర్తనమును లేనిచోడల నీవెన్ని శాస్త్రములుపన్నినను, ఎన్ని యుక్తులుపదేశించినను, నిరర్థకముగుఁగదా! కాని, నీ నహంకారమునకై వెలుఁగు దేని, నాకుఁదోచిన సహాయము చేయఁగలనని విశ్వసింపుము.”

తన కుమారుని దుర్గర్వముఁగాంచి లీనాక్సుప్రభువు నిశ్చేష్టుఁ డయ్యెను. తనజనకుని భంగపాటుం గలంపక, రాణిశోక వింధారగించుటకు హెన్రీప్రభువు తన దానిఁబోయెను.

౬

నిశీథము. అవిరళముగ నురుఁగులుగ్రక్కు సత్వముడిగ్గి యొకరౌతు రాజ్ఞీభవనసింహద్వారమునందలి గంట మ్రోగించెను. తోడనే యొక పరిచారకుఁ డరుదెంచి యావారువమును లాయమునకుఁ గొంపోయెను. అశ్వికుఁడు మఱియొక పరిచారకునిఁ గాంచి యిట్టులనెను—

“నేనిపుడు ప్రప్రథమము రిజియోమహాశయునితోడ మాటాడ వలయును.”

“అయ్యా! మాటాడవచ్చును. రిజియోప్రభువింకను నిద్రింపలేదు. అల్లవే — దీపములింకను వెలుగుచున్నవి.

లేఁతప్రాయుఁపు బరిచారకుఁ డట్లుపలికి నూతనాగతునకు మార్గము చూపెను. ఆకుఱ్ఱఁడు ప్రసంగప్రియుఁడు. మఱియు నారౌతు వేష భాషలుగాంచి, యతఁడు విదేశస్థుఁడు, కావలయునని పరిచారకుఁ

డెంచెను. వాని కుతూహల మిటు పడించుట కింకొక కారణమేమనగ, రాతను కులీనుఁడయ్యు ననుచరవిరహితుఁడై యరుదెంచెను. కాన వాఁడిట్లు మెల్లగఁ బ్రశ్నించెను. "అయ్యా! ప్రప్రథమముగ రిజియో మహాశయునిఁ గాంచవలెనంటిరి: అన్యులనుగూడఁ జూడఁగోరకమునుపని గ్రహింపవచ్చును గదా?"

నవీనుఁ డాతని కుతూహలమును గుర్తించి యిట్లనెను — "రిజియో మహాశయునిఁ గాంచిన యనంతర [illegible] నెఱిఁగింతును."

కుఱ్ఱఁడింకను నేమిదో పలుకుచునే యుండెను. ఒక విశాలాంగ ణము గడచి సోపానపరంపరారోహణ మొనరించి, యనంతరమొక గది సమీపించినంతనే, పరిచారకుఁ డిట్లనెను— "అయ్యా! యిట నిలిచి యుండుము. నేఁబోయి నీరాక నెఱిఁగింతును. కాని, నీనామధేయ మెఱుంగనే?"

"నామధేయమున కేమి? నాకార్య మత్యవసరము — తేదేని యీ నిశీథమున నరుదెంతునా!"

ఆతని వేషభాషాకృతులు కడు గంభీరముగ నుండుటచేత నా పరి చారకుఁడు భయాభక్తి వినమ్రుఁడై లోనికిఁ బోయెను.

నూతనాగతుఁడు ఇటలీ దేశపు గాల్డిశూరుఁడే యని పాఠకులు గ్రహించియుందురు. పరిచారకుఁ డరుదెంచు లోపున శూరుఁ డాలో చనాపరుఁ డాయెను. మేరీరాణి సన్నిహిత కార్యదర్శి యగు రిజియో మహానీయుఁడు తన దేశస్థుఁడే. ఆతఁ డనంత మేధావంతుఁ డనియు, రాజ్ఞీసేవాపరాయణుఁ డనియు, సుందరుఁడనియు, తరుణ వయస్కుఁ డనియుఁ బేరుగాంచెను. తాను ఇటలీదేశమునుండి బయలుదేఱునప్పుడే శూరుఁ డాతని ఖ్యాతి వినియుండెను. రాణియు నాతని సాభిమానముగ గౌరవించునని యాతఁ డాలించెను. రాణి యా మంత్రితోడఁ గడుఁ జనవుగ నుండువఁట. కాని, యౌవనవతి యగు రాణి రూపయౌవన

ముల నలరారు సస్యపురుషునియెడ నంతటి చనవు జూపుట తగునా యని యాతఁడు విచారించెను. కాని, రాణి యపవాదు లెఱుఁగని శీలవతి యని తా నాలించుటచేతఁ దన యనుమాన మనుచితమని వితర్కించుకొని శూరుఁడు సంతసించెను. అనంతరము తను నట కంపిన సుందరి స్మృతిపథమునఁ దోఁచెను.

శూరుఁ డట్లు నిజమనోభవాలోచనా నిమగ్నుఁడై యుండ, నా పరిచారకుఁ డరుదెంచి, యాతని లోనికిఁ గొంపోయెను. శూరుఁ డొక గదిఁ బ్రవేశించెను. అందొక బల్లపై ననేక పత్రములు పడియుండెను. కాని, యచట నాసీనులై యున్న వారెవ్వరు? నిర్జనారణ్యమున వాహ్యాళికి వెడలు రాణీ పరివారము నందుఁ గాన్పించిన యా వృద్ధ కురూపియే! అతఁ డేమియు బలుకక, గౌరవాహ్వాన పురస్సరముగా శిరము వాల్చెను.

కాని, విభ్రాంతచిత్తుఁడగు శూరుఁడు తదుచితస్వరమున నిట్టులనెను_

"ఆర్యా! ప్రమాదము కావలయు —"

వృద్ధుఁడు కురూపియయ్యు మధురస్వరమున నిట్లు ప్రశ్నించెను — "నీ వెవ్వరినిఁ జూడఁగోరితివి?"

అతని సభ్యతఁ గాంచినంతనే శూరుఁడు గతానుమానచిత్తుఁడై యిటులనెను — "రిజియో మహాశయునిఁ దత్క్షణము చూడవలయు."

"నేనే!"

శూరుని విస్మయమనంతము; వర్ణనాతీతము. ఐనను, గాంభీర్యము వహించి, యల్లనఁ బ్రణమిల్లి, తత్కాంతావిరచిత మగు లేఖ నాతని కొసంగుచు గాల్డిశూరుఁ డిట్టులనెను — "ఈ కమ్మ నతిరయమున నీ కందఁ జేయవలయునని యాజ్ఞఁగొని యరుదెంచితిని."

ఆ జాబు సముచితముగ ముద్రాభిముద్రితమై యుండెను. కాని, పై నున్న యక్షరపంక్తి గాంచినంతనే విస్మయపరుఁడై శూరుని వాఁడిగఁ

దిలకించి, యేమియుఁ బ్రశ్నింపక, రిజియో మహాశయుఁడు తత్క్షణమా యుత్తరముం జింపి, తద్విషయావగాహన మొనరించెను. శూరుఁడాతని ముఖపరివర్తనము గాంచి యీ సమాచారము ప్రతికూలముగ నుండె నని గ్రహించెను. పిమ్మట, రిజియో మహాశయుఁ డాతని కరముబట్టి యిట్లనెను — "ఆర్యా! నీ వెవ్వఁడవైనను నీ వొనరించిన మహోప కారమున కెంతయుఁ గృతజ్ఞుఁడను."

"నే నెవ్వఁడనో వ్రాయలేదా ?"

"లేదు! సమయమునకు నీవు చిక్కితివనియు, నితరవిషయములు నీవే విశదపఱతువనియు మాత్రము వ్రాసియున్నది."

"మహాశయా! ఇట్లు వ్రాసిన వనిత యెవ్వతె?"

"ఎవ్వతె!—మేరీ డగ్లసును నీ వెఱుఁగవా?"

"మేరీ డగ్లసు ఎవ్వరు?"

"ఎవ్వరా? ఎవ్వరో యెఱుంగక నీ విట్టి యత్యవసర కార్యభార మెట్లువహించితివి? విపక్షుఁడవా?"

గాల్డీశూరుఁ డంతట స్వభావయం బిట్లు బదులాడెను. "ఆర్యా! నీ కనుమానము వలదు. నే నిటలీ దేశమునుండి — రోమునగరమునుండి యరుదెంచువాఁడ. గ్రహింపఁజాలవా ? రాజ్ఞీ రహస్యము నీకుఁ దెలియుఁ గదా?"

రిజియో యనుమానమంతరించెను. ఆతఁడా క్షణమ రాణిసన్నిధికి వెడలఁజూచెను. తానుగూడ రాణిని దర్శించి ప్రాణాధికముగఁ గొని వచ్చిన లోహనాళిక నా వనితారత్నమునకు స్వయముగ సమర్పింప వలెనని శూరుఁడు కుతూహలపడెను. రిజియో సమ్మతించి యిట్లనెను—"ఆర్యా! నీనామధేయ మింతవఱకు నెఱుంగను. నీవు కులీనుఁడ వని వీక్షణమాత్రమున స్ఫురించెడిని. నిన్నొకటి యర్థించెదను — ప్రసాదింపవలయు. ఈ లేఖ నీకిచ్చిన కన్నియ — మేరీడగ్లసు నామ

ధేయురాలు మదీయ గూఢచారిణి. ఈమె రాజ్ఞీ భక్తిపరాయణయై యరాజకులతోడఁ గలసి మెలసియుండి వారి రహస్యములు సకాలమున నాకెఱిఁగించుచుండును. రాణి కీవిషయము తెలుపవలదు. తా నొన రించు భ్రాతృద్రోహము వెల్లడియగుట యామె సహింపదు."

భ్రాతృద్రోహ మనునంతనే శూరుఁడు మింటికెగిసినట్టు లమందా నందాశాపరవశుఁడాయెను.—"ఆమె భ్రాతయా!"

రిజియో యిట్లులనెను— "ఆమె భ్రాతయే మఱ్ఱే ప్రభువు. కాని, నీ కీ విషయమెట్లు తెలియకుండెను!"

"తెలియదు. అసంగతప్రశ్న లడుగనొల్లక రాజ్ఞీ సేవయందు నిమ గ్నుఁడనై యరుదెంచితిని. కాని, నేనెంతదారుణముగఁ బొరపడితిని! ఆమె మఱ్ఱే ప్రభు భోగకాంత యనుకొంటిని."

"అట్టి సుశీల మఱియొకతె లేదు. వారిరువురు నేకోదరులు కారు. మేరీ రాజ్ఞీ జనకుని భోగకాంతా సంజాతుఁడు మఱ్ఱే ప్రభువు. అనం తర మా ప్రభుజనని 'డగ్లసు' నామధేయుఁడగు శూరుని వివాహ మాడి, మేరీడగ్లసు మొదలగు సంతానమును గాంచెను. ఆ సంతాన మందఱిలో మేరీ యొక్కతెయే రాణియం దభిమానము వహించి, తదీయసేవాపరాయణయై యుండు. కాని, నీ వెవ్వఁడవని రాణికి నివే దింతును?"

"నాయభిధానము కావలయునా?" శూరున కా సమయమున మఱ్ఱే ప్రభు సోదరియగు మేరీ నామాక్షరములే జిహ్వాగ్రమున నుండెను. వానిని వారించుకొని, తాను గాల్డినామధేయుఁడ నని శూరుఁడు వచించెను.

మేరీరాణి తన ప్రణయి యగు హెన్రీ ప్రభునితోడ భోజనమార గించి, తన యిష్టసఖులగు మేరీ చతుష్టయముతోడ సల్లాపము లాడు చుండెను. అట్టి సమయమున రిజియో మహాశయుఁ డనుజ్ఞాతుఁడై

ప్రవేశించి, వినమ్రుఁడై ప్రణామ మాచరించి, యొక్కింత దవ్వున నిలిచి యుండెను. అంతట రాణి మందహాసవిరాజిత వదనయై, దయార్ద్ర స్వరమున నిట్టులనెను — "మిత్రమా! నీరాక కేఁ గతంబెద్ది? ఏమైనను చెప్పవలసితివా?"

మహాశయుఁ డిట్లు విన్నవించెను—"మహత్తరమైన విషయము నివేదింపవలయు - అసమయమున నరుదెంచితిని — క్షమింపవేఁడెదను."

"ఆర్యా! మచ్ఛ్రేయోభిలాషికి క్షమాభిక్షయేల? నా యభిమానమును జూఱఁగొను నీ మేరీ చతుష్టయము పెఱవారలు గారు. కాన, నీ సందేశము నిస్సంకోచముగా వచింపుము."

కార్యదర్శి యంత రాణిని సమీపించి, మెల్లగ, గంభీరముగ నిటులనెను — "దేవీ! ఏమని విన్నవింతును. నీ శత్రువర్గము నీస్వాతంత్ర్య మరికట్టఁజూచుటయే గాక, యా దురాత్ములు నీ కత్యంత సన్నిహితులగు —"

అంతదనుక గంభీరముగ నుండిన రాణి వన్నె దోఁచెంగెను. ఐన నది క్షణికము. తదుత్తరనిమేష మామెయు యాగ్రహారుణదీపిత వదనయై నిజహృదయాందోళన మడంచుకొని యథా గాంభీర్యధుర్యయై తక్కుంగల సమాచార మాలింపఁగోరెను. రిజియో యిట్లు వాక్రుచ్చెను —

"భాగ్యవశమున నా దురాత్ముల కుట్రలు నాకుఁ దెలియవచ్చెను. రాణి రేపు పది పదునొకండు గంటలకు బయలుదేఱునని యెఱిఁగి, కినరాసునగర పరిసరమున నిన్నుఁబట్టి మత్త్రే ప్రభుకాసార దుర్గమున బంధించుటకుఁ గృతనిశ్చయులై యున్నారు. భవదీయ పితృకుమారుఁ డగు మత్త్రేప్రభువే యీకుట్రకు సూత్రధారుఁ డని వేఱుగఁ జెప్ప నవసరము లేదు. నీవు భ్రాతృప్రేమార్ద్రచిత్తవై యీ కుటిలభ్రాత చేష్టయము లుపేక్షించుచుంటివి. కాని, యీతఁడు మాయాప్రవీణుఁ డగుటచేతఁ దన నేరము ఋజువు కాకుండ, నేర్పుమెయి జరించువాఁడు:

కుట్ర విఫలమగునేని యితరులు పట్టు వడుదురుగాని తాను మాత్రము నిరపాయముగాఁ దప్పించుకొనఁ గలడు.”

రాజ్ఞీ కార్యదర్శి యంతట మిగిలిన కుట్రదారుల గుఱించి వివరించెను. మేరీరాణిని యావజ్జీవము మత్తే ప్రభు కాసారదుర్గమున బంధించి యుంచవలయు ననియు, ఆమె ప్రణయి యగు హెన్రీప్రభుని సపిత్నీకముగఁ గ్రోధాత్మురాలగు నాంగ్లరాణి కప్పగింపవలయుననియు నా దురాత్ములు దారుణముగ సంకల్పించిరి. రాణి యిటులనెను—

“కాని, మిత్రమా! నీ విట్టి మహారహస్యము లెటు లరయఁ జాలితివి?”

“దేవీ! ఆ రహస్య మిపుడు నివేదింపఁజాలను. భవత్సేవాపరతంత్రుఁడనై, కృతజ్ఞతాపూరితచిత్తుఁడనై యరయఁ జాలితి ననిమాత్రము విన్నవింతును. నా కన్యసాహాయ్యము కూడ లభించెను.”

“ఓయీ! నీ సేవ ప్రశంసనీయము. మేమీయుదయము వాహ్యాళి వెడలినపుడు నీ వొకింతకాల మదృశ్యుఁడవై మగుడ మమ్ముఁ జేరునపుడు చీకాకు పడియుంటివి. విద్రోహుల రహస్య మపుడే యరసి యుందువు.”

“దేవీ! ఉదయమే వారి దుష్టసంకల్ప మస్పష్టముగాఁ దెలియ వచ్చెను. ఇప్పుడు విస్పష్టమయ్యెను. దైవఘటన విచిత్రముగదా. క్రొత్త నగరప్రాంతమునఁ జెలరేఁగిన ప్రచండఝంఝామారుతముచే భగ్నమైన నౌకయందలి హతశేషుఁడే యిపుడీ వార్తం దెచ్చెను. మనమెట్టు నిరీక్షించు మహాపత్రికను రోమునగరమునుండి కొనివచ్చినదియు నీతఁడె ప్రశంసనీయుఁడె!”

“అటులనా!” రాణి విస్మయానందపరవశ రాలయ్యెను — “మానవ జీవితమునందు మంచిచెడ్డ లల్లిబిల్లిగ నల్లుకొని యుండునని చెప్పుచుందురుగదా. కేవలము దుఃఖరహితమగు సుఖము సున్న.”

రిజియో యిట్లనెను — "దేవీ! నేఁ డెంతటి ఘోరప్రమాదము తప్పెనో యెఱుఁగవు. దుష్టసంకల్పులై, బహుసేనాసమేతులై నిరీక్షించు వైరుల మార్గముననే ప్రయాణ మొనరించి యుంటిమి!"

"ఔను. మత్ప్రభు దుర్గ మనతిదూరమునఁ బొడసూపెను. తోడనే యట నిలిచి యాకస్మికముగ నా ప్రభునిఁజూచి, తదాతిథ్యము గాంచ వలయునని వాంఛించితి సుమా! అటు లాచరించి యుంటినేని! —"

రాణి భయకంపిత యయ్యెను. రిజియో యిటు లనెను —

"దేవీ! నీవట్లు లుద్దేశించినను, నేను తప్పక వారించి యుందును. ఈ ప్రమాదము గడిచెను. కాని, మత్ప్రభుని గుఱించి యింకను నుపేక్షించుట తగదు. ఆతని దుష్టసంకల్ప మిప్పుడు విస్పష్టము. ఆతని తోడి ప్రభుకూటస్థులు స్వార్థపరులై నీపై రోసి, స్వీయమతరక్షణమను నెపమున నిన్ను రాజ్యభ్రష్ట నొనరింపనున్నవారు. దేవీ! నీవిఁక నిరపాయముగ నుండఁగల మార్గ మరయఁదగును."

రాజ్ఞీసేవాపరాయణుఁడగు రిజియో హితమెంతయు సమంజసము. ఆమె వెంటనే సురక్షితమార్గమున రాజధాని కేగుట క్షేమకరము. కాని, రాణి నిర్దిష్టవిధమున నామఱునాఁడు "కలందారు" గృహమునకుఁ బోయి తన యిష్టసఖియగు మేరీలివింగుస్టను కన్యకు వివాహము జరిగింపవలయునని కృతనిశ్చయయై యుండెను. కాని, శత్రుజను లా మార్గముననే బలసియున్నవారు. ఆప్రాంత మవశ్యము వర్జనీయము. అకారణమున, కార్యదర్శియగు రిజియో మహాశయుఁడేగాక వధువు సహితము దీనముగ బ్రార్థించెను. మేరీ చతుష్టయమునందలి యొక్కతెయగు మేరీ సేతను ఇటు లనెను — "దేవీ! నీ వట్లు కృతనిశ్చయురాలవై యుందువేని, నాకు సెలవిమ్ము — నేనీక్షణమ పోయి భవద్విధేయులగు నాయకులను హెచ్చరించి రాఁగలను. వారు తమతమ సేనా నివహంబులతో నరుదెంతురు. శత్రుల నాపగిదిఁ దృణీకరింపఁదగును."

కాని, రాణి యిటు లనెను — "చెలీ! నీభక్త్యభిమానములు ప్రశంసనీయములు. కాని, నన్ను రక్షించుట కొఱకు నీవపాయమునం జొరంబడుట నాకు దుస్సహము. వలదు. మిత్రమా! రిజియో! మీ రెవ్వరు వారింపం బ్రయత్నింపకుఁడు. తలపెట్టిన ప్రయాణము యథా విధమున సాగవలయు. ఆహా! నే నవివేకి నని, మూర్ఖచిత్త నని, యున్మాది నని, మీ రందఱు దలంతురు కాఁబోలు. పొరపాటు — నేనొక యుపాయ మాలోచించితి — అలింపుఁడు. మన మిటనుండి రేపటి యుదయము పది పదునొకండు గంటలకు బయలుదేఱుదు మని గదా యరాజకులు ప్రయత్నము లొనరించుకొని యుందురు? కాని, వేకువ నైదుగంటలకే బయలుదేఱి, వారిని వంచింతము. ప్రత్యూష పరి శుభ్రపవనము లుల్లాసప్రదములు — మనము సుఖముగాఁ బ్రయాణ మొనరింపనగును. మీరెల్ల రాసమయమునకుఁ బ్రయాణసన్నద్ధులరై యుండుఁడు. మనమిఁక రోమునగరముండి యరుదెంచిన దూతనుఁ గాంచవలయు."

"రాణి యీ సమయమునఁ గలందార్ధు మందిరమునకుఁ బోరా" దని బుద్ధిమంతుఁడగు రిజియో వాంఛించెను. రాణి యాతని నెంతయు గారవించెను; సాధారణముగ నాతని హితమును దృణీకరించునది కాదు. కాని, తానొక విషయము సంకల్పించునపు డెవరేమి చెప్పినను మఱలుట మేరీరాణి స్వభావము కాదు. ఆమెనైజ మెఱిఁగిన కార్య దర్శి నిరుత్సాహియై, వినమితశిరస్కుఁడై, గాల్డిశూరునిఁ బ్రవేశపెట్టుట కవ్వలి కేగెను.

మేరీరాణి సింహపీఠము నలంకరించెను. ఇరువురు మేరీ లొకవంకను మఱి యిరువురు మేరీలు మఱియొకవంకను సముచిత స్థానములు గొని యుండిరి. రాణి చూచుట కెంతయు గంభీరముగ నుండెను. ఆమె యుల్లాసము కృత్రిమమనియు, సరసప్రసంగ వశమున నిజహృదయ

సంక్షోభము మఱుఁగుపఱచుచుండె ననియు సూక్ష్మగ్రాహిణి యగు మేరీ సేతను గ్రహించెను.

కొన్ని నిమిషము లట్లు గడిచెను. కార్యదర్శి యగు రిజియో యంతట గాల్డీశూరునిఁ బ్రవేశపెట్టెను. శూరుని గంభీర మనోహరాకృతి వనితా జనాకర్షణీయము. మేరీ చతుష్టయము నందలి 'ఫ్లెమింగు' 'బీతను' నామధేయు లాతని సోయగము గాంచినంతనే ఆశ్చ్యపడి, వడి వడి బరస్పరము జూచుకొనిరి. అంత రిజియో మహాశయుఁడు లాంఛన పూర్వకముగా శూరుని మేరీ రాణికిఁ బరిచయ మొనరించెను. శూరుఁడు వినయ గౌరవము లొప్పఁ బ్రణామ మాచరించెను. రాణి యిట్లు ప్రశంసించెను — "గాల్డీశూరుఁడా ! నీకు స్వాగతము. భవదీయ సందేశ శ్రవణ మొనరించుటకు ముందు నిన్నటిరేయి ఘోరాపాయము గడచి వచ్చినందులకు ని న్నభినందింపవలయు. మఱియు, మా కార్యదర్శి యగు రిజియోకు మహత్తర వార్తావిశేషము గొనివచ్చి మాకమితోపకార మొనరించితివి — కృతజ్ఞురాలను."

తదభివందనమునకు గాల్డీశూరుఁ డెంతయుఁ సంతసించి, శిరము వాల్చి, రాణిని సమీపించి యొంటికాలున మోకరించి, రోము నగరమునుండి తాఁ గొనివచ్చిన పవిత్రపత్రిక నామె కందీయఁ బోయెను.

కాని, ఆస్థానమర్యాద ననుసరించి రిజియోమహాశయుఁడే యా లోహనాళికను గైకొని, యథాగౌరవ పురస్సరముగా నద్దానిని రాణికి సమర్పించుటకై వెండిపళ్ళెముకొఱకు నటునిటుఁ జూచెను. రాణి యిటు లనెను —

"రిజియోమహాశయా ! కాలహరణ మొనరింపక సత్వర మా పవిత్రపత్రిక నందీయుము. లోకపాలకుఁ డగు 'పోపు' సంతకము గాంచుట కెంతయుఁ దత్తరపడుచుంటిని."

ఆ లోహనాళిక మత్స్యప్రభునకుఁ జిక్కినపుడొకవంకఁ గోసియుండెఁ

గదా. కాని, రాణి కావార్త తెలియరాదని మఱ్ఱెప్రభు సోదరియగు మేరీడస్లను ఆతని నర్థించియుండెను. కాన, రిజియో తన బాకుఁదీసి యానాళికనుఁ గోయునట్లు నటించి, పత్రముఁదీసి రాణికి సమర్పించెను.

రాణి యానంద కందళిత చిత్తయై పోపు నామాక్షరపంక్తిని నగౌరవముగా ముద్దాడెను. బహుభాషా కోవిదురాలగు మేరీరాణి రోమను భాష సుళువుగాఁ జదువఁజాలెను. రాణి యాపత్రము గొంటకే యమితోత్కంఠయై నిరీక్షించుచుండెను. ఆనారీమణి హెన్రీప్రభుని వివాహమాడనుండెఁగదా. అతఁడు సన్నిహితజ్ఞాతి. అట్టి వివాహమునకు పోపు సమ్మతింపవలయును. గార్డీశూరుఁడు గొనివచ్చిన పత్రమయ్యదే. రాణి యిటులనెను —

" జగద్గురు కరుణాలబ్ధి మహాపత్రికం గొనివచ్చితివి ! — కృతజ్ఞను. భగ్న నౌకయందలి హతశేషుఁ డొక లోహనాళిక నతిజాగరూకతతోడఁ గనిపట్టుచుండెనని వినియుంటిమి. కాని, యందేమియుండెనో యూహింపఁ జాలమైతిమి. మఱియు నాహతశేషుఁడు దయారహితుఁడై యతిత్వరగా బ్రయాణ మొనరించెనని యాలించి దూషించియుంటిమిసుమా, ఈసందేశ నిర్వాహణమే కారణము కావలయును. " రాణి మందహాస మొనరించి మగుడ నిటులనెను — " కాని పంచక్రోశమాత్ర ప్రయాణమునకింతటి కాలమేలాయెనో నీవెఱిఁగింపవలసియున్నది సుమా !"

శూరుఁడిట్లు బదులాడెను. — "నేను త్వరపడుట కదియే కారణము. కాని, నీవు పెర్తునగరమున విడిసియుంటివని యెఱుఁగను. రాజధాని యగు " ఎడింబరో " నగరమున నుందువని భ్రమించి దక్షిణాభిముఖుఁడనైతిని. అపుడు యథార్థము దెలిసికొనుటయేగాక, అసాధారణ విచిత్రఘటనా పరిణామమునఁ గొన్ని మహద్విషయము లరయఁజాలితిని. ఆయా విషయములు లిఖించిన లేఖను రిజియోమహాశయునకందింపఁజాలితిని."

శూరుఁడంత నాప్రసంగము దప్పించి పోపుసందేశము గూర్చి నిట్లు పలికెను. తన సన్నిహితజ్ఞాతియగు హెన్రీని వివాహమాడుట కనుజ్ఞ దయచేయవలయునని మేరీరాణి పోపునకు వ్రాయబారమంపెను. జగ ద్గురువు సమ్మతించి, తదుచితముగు పత్రిక లిఖించి, తన్మహోత్కృష్ట కార్యమునకుఁ దగినట్లు "రిజినీ" నామధేయుఁడగు రోమను రాజన్యుని నాయకత్వమున నొక రాయబారమంపి యాపత్రమును రాణి కందఁజేయ వలయునని సంకల్పించెను. "పోపునకు వేఱొక యుద్దేశముకలదు. ఈదేశమునందలి ప్రభువులు కొందఱు కుటిలులై నీకెగ్గుసేయ సమకట్టి రని విని వారివలన నపాయము రాకుండ నీపత్రము నీకందవలయునని జగద్గురువు సముచిత పరివారముంగూడ నంపెను. అందు నేనొకండను. మేము దేశదేశములు గడచి సముద్రతరణ మొనరించి యీ దేశముం జేరు సమయమున భయంకర ఝంఝామారుతము చెలరేఁగెను; మా నౌక భగ్నమాయెను; నేనొక్కఁడను తక్క నాయనుచరులందఱు నీటఁబడి మరణించిరి."

రాణి యిటులనెను — "శూరుఁడా! విలువగల వలువలు ధరించిన చక్కని యువకుని మృతకళేబర మటఁదోఁచెనఁట — రిజినీ రాజకుమా రుఁడు కావలయు. అచటి మహాధికారులు వలయు సంస్కారములు జరిపించిరనియు వింటిని. ఈయమూల్య లోహనాళిక నీయధీనమైయుంట భాగ్యము కదా."

కాని, ఆమృతకళేబర సమాచార మాలించినంతనే శూరుఁడు చింతా పరుఁడయ్యెను. రాణి యంత వేళగాంచి యిటులనెను — "అర్ధరాత్రము మీరెను. శీఘ్రముగ మేల్కాంచవలయు. రిజియో మహాశయుఁడు నీకు సర్వసదుపాయము లొనరింపఁగలఁడు."

అట్లు పలుకుచు రాణి తనకరాబ్జ మందీయ, శూరుఁడు వినయ గౌరవోత్సాహ ప్రకంపిత హృదయుఁడై యల్లన ముద్దాడి రిజియో మహాశయుని వెంటఁ బోయెను.

మేరీరాణి నిరుపమాన సౌందర్యవతియని గాల్డ్రిశూరుఁడు వినియుండెను. కాని, అయ్యది యతిశయోక్తియగునని యాతఁడనుమానించెను. రాణిని సందర్శించినంతనే యట్టి యనుమాన మంతరించెను. ఆమె రూప లావణ్యములు నిక్కముగ నద్వితీయములు. ఆమె సౌందర్యమే గాక యామె గుణాతిశయముగూడ నాతని నాకర్షించెను. అట్టిరాణి సేవ యందు నిమగ్నుఁడై ప్రాణత్యాగ మొనరించుటకుసహిత మాతఁడు సంసిద్ధుఁడయ్యెను.

మేరీరాణిని బరివేష్టించియుండిన మేరీచతుష్టయము శూరుని తలంపునకు వచ్చెను. చిత్తము రాజ్ఞీసందర్శనజనితానందనిమగ్నమై యుండినను, ఆతఁడాసుందరులను గని పట్టఁజాలెను.

'బేతను' 'ఫ్లెమింగు' కన్యలు తన్నుఁగాంచినంతనే పులకితగాత్రలై హర్షోత్ఫుల్లనయనలై వడివడి నొండొరులఁగాంచుట గాల్డ్రిశూరుఁ డరసియుండెను. మిగిలిన మేరీలిర్వురు నట్టిచాపల్యము జూపలేదు. శూరుఁ డట్లు పరీక్షించుట కాంతావ్యామోహముచేఁ గాదు. స్కాట్లాండు దేశాధీశయగు మేరీరాణి బహుళాపాయపరివృతయై యుండెను. ఆ వనితారత్నమున కెవరివలన నెట్టియాపద ఘటిల్లునో యెఱుంగ రాదు. కాన, శూరుఁడందఱను బరిశీలింపఁ దొడంగెను.

రాజ్ఞీసందర్శనానంతరము గాల్డ్రిశూరుఁడు తన యాగారముఁ జొచ్చి మేరీరాణి గుఱించియుఁ దత్సంబంధవిషయముల గుఱించియుఁ జింతింపుచు నల్లన నిద్రాధీనుఁడాయెను. చిత్తము వివిధాలోచనలతో నిండియుండిన కారణమున నవియన్నియు స్వప్నమున మగుడఁ బ్రత్యక్షమయ్యెను. తాను మేరీరాజ్ఞి కోమలకరాబ్జము చుంబించినట్లు, చపలలగు 'ఫ్లెమింగు' 'బేతను' మేరీలు నర్మగర్భితవీక్షణములు బఱపినట్లు తాను జూచునపుడు 'మేరీలివింగ్స్టను' తననీలంపు నయనములు

మఱలించినట్లు, 'మేరీసేతను' అనిమిషనయనయై నిశ్చలవీక్షణములు పఱపినట్లును శూరుఁడు కలఁగాంచెను. ఆవెంటనే, తనహృదయాపహారిణియగు మత్త్రప్రభ సోదరీదివ్యసుందరవిగ్రహము గాన్పించెను. ఆ మేరీకన్య నిజరాజ్ఞీసేవాపరాయణయై సుస్థిరధైర్యధుర్యయై నిర్జన కాంతారమునఁ బరిభ్రమించుటయు, తాను డాయునంతనే, భయంకరముగఁ గృపాణము ఝళిపించుటయు, అనంతరము వనితాజనసజనిర్మోచిత మధురమందహాసవిరాజితాననయై భాషించుటయు, మొదలగుదృశ్యములాతఁడు తిలకించెను. అంతలో నొక వింతయాకృతి సమీపించెను. శూరుఁడు భయకంపితుఁడాయెను: అంత నెవ్వరో యతని భుజము స్పృశియించిరి. శూరుఁడు మేల్కాంచెను.

అప్పు డుషఃకాలము. శూరుఁడు కనువిచ్చి చూచునంతనే నికటముగ నొక భాసురాంగి గోచరించెను. వెలుఁగు చాలకున్నను, ఆమె 'మేరీసేతను' కావలయునని శూరుఁడు గ్రహింపఁజాలెను. ఆజవ్వని లజ్జారుణకపోలయై నిశ్చలముగ నిటులనెను — "శూరాగ్రణీ! మానినీసమాజమగు మర్యాదనతిక్రమించి యిటు లరుదెంచినందులకు క్షమింపుము — రాజ్ఞీభక్తిపరాయణనై — "

"కాంతా! తెలిసె. రాజ్ఞీభక్తియే యిందులకుఁ గారణము. నేను తోడ్పడఁగలనని విశ్వసించి యరుదెంచి యుందువు!"

"నిజము. శూరాగ్రణీ! నిన్నటిరేయి నీముఖలక్షణము గాంచినంతనే నీ యౌదార్యమును గ్రాహ్యమాయెను."

"కాంతా! మీరాణికొఱకెట్టి సాహసకార్యమైన నొనరింప సంసిద్ధుఁడను. సెలవిమ్ము."

మేరీసేతను కడుంగడు సంతసించి యాతనిఁ గొనియాడి, వడివడి నిటులనెను— "శూరాగ్రణీ! నీవు సత్వర మీమార్గమునఁ బోయి యాయుధాగారమున నుండుము — నేనటఁ గలసికొందును — ఆలసింప

కము — ప్రతిక్షణమును అమూల్యము.”

ఆజవ్వని యిటు లాజ్ఞాపించి రయమ్మున మాయమాయెను. వెలి వెలుఁగని మనశ్శూరుఁ డాజ్ఞఁగొని యటులొనరించుటకు సంసిద్ధుఁడై. కాని, తాఁజేయవలసిన కార్యమెట్టిదో యెఱుంగఁడు. ఆమె— కేవల మపరిచిత- తను నేల నియోగింపవలయు? నియోగింపఁదలఁచిన మానిని కిట్టి రహస్యప్రవర్తనమేల ? శూరునకయ్యది దురవగాహమైనను, తనపై నట్టివిశ్వాసముంచినందున కాతఁడెంతయు సంతసించెను. అతఁడట్లు చింతింపుచు, ముఖప్రక్షాళనాది కాల్యకరణీయము లతిశీఘ్రముగ నొనరించి, వేకువ నాలుగుగంటల సమయమున నాయుధాగారము ప్రవేశించెను.

ఆయుధశాల విశాలముగ నుండెను. అందు వివిధాయుధములును వివిధతనుత్రాణములును లెక్కకు మీఱియుండెను. గాడ్డిశూరుఁడు తద్వీక్షణ మొనరింపుచుండ నా కన్నియ — మేరీసేతను — అల్లనఁ బ్రవేశించి యిటు లనెను — “శూరాగ్రణీ! నే నిటు లరుదెంచితినని యన్యథా తలంపవు గదా ?”

“అసంభవము. కాని కార్య మత్యవసర మంటివి. కాలహరణమేల?”

తోడనే యామె గతానుమానయై యిటు లనెను — “శూరాగ్రణీ! రాణి దారుణాపాయపరివృతయై యున్నదని యెఱుంగుదు గదా ? రాణి యోచించిన యుపాయము గూడ వినియుంటివి !”

“ఔను. రిజియో మహాశయుఁడు విశదపఱచెను. కాని, రాణీ యుపాయ మపాయభూయిష్ఠము. తగు సైన్యమరుదెంచువఱకు వేచి యుండుట క్షేమకరము.”

“నాయభిప్రాయము నయ్యదే. రాణి నిర్దిష్టకాలమునకు ముందుగఁ బ్రయాణ మొనరింపవచ్చునని వైరు లూహించినచో నెంత యపాయ కరము! ఎవ్వ రెఱుఁగుదురు? — శాత్రవగూఢచారు లిందే యుండి

మన రహస్యము ప్రకటింపరాదా? తగు సన్నాహ మొనరింపవలయు నని నే నెంత బ్రతిమాలినను - "

"కుశాగ్రబుద్ధియగు రిజియో మహాశయుఁడు కలఁడుగదా!"

"అతఁడైనను, రాణిని వారింపఁ బ్రయత్నింపఁడు. ఆమె చిత్తమున నొకయభిప్రాయ ముదయించునేని, అమోఘము. ఆత్మవినాశకరముగఁ బరిణమించినను సరె. రిజియో మహాశయుఁ డీ సమయమున మఱియు నసమర్థుఁడు. అతని మాట నిప్పు డేనాయకుఁడు, ఏప్రభువు పాటించును! కొంద ఱాతని నిరసింతురు; కొంద ఱవగింతురు; మఱి కొంద ఱీసుమెయి నాగ్రహపరులై యుందురు - ఆతనిపై గౌరవము గల వారరుదు. అతఁ డేమియు నొనరింపఁజాలఁడు."

"రిజియో మహాశయుఁడు గాకున్నను, రాణి వెంటఁ దిరుగు ప్రభులు వలయు సన్నాహము లొనరింపరాదా?"

"వారు నిరర్థకులు, రాజ్ఞీ ప్రణయియగు హెన్రీప్రభువును ఆతని జనకుఁడును దుర్బలులు. తక్కుంగలవారలైనను, దురహంకారమే గాని, యక్కఱకు వచ్చువారు కారు. శూరాగ్రణీ! పలుమాట లేల? నీవే యీ మహత్కార్యభారము వహింపవలయు. ఒక విషయము విస్మరింపవలదు — నిన్ను రాణి పంపున నియోగించుదానఁ గాను సుమా! ఇది కేవలము స్వయంకృతము. అనంతరము నేను నిందార్హ నగుదునేని —"

"కాంతా! నీ సంకల్ప ముత్కృష్టము. ఇఁక వృథాకాలహరణ మొనరింపక, కార్యము దెల్పుము."

అంత నాకన్నియ యొక కాగిత మందిచ్చి యిట్లనెను —

"ఇందుఁ జుట్టుంగలప్రదేశము వ్రాసియున్నది. ఈ పటమునఁ జూపిన యా ప్రేదునాయకులను గాంచి——"

"కాంతా! గ్రహించితిని. నా కీమార్గము సుపరిచితము. కాని

నాకును విరోధులు గలరు. మన్త్రిప్రభువును ఆతని యనుచరులును నన్ను గుర్తింతురు."

"శూరాగ్రణీ! ఇందొక తనుత్రాణము దాల్చి శిరస్త్రాణమున ముఖము మఱుఁగుపఱచికొని వెడలుదేని, నిన్నెవ్వరు గనిపట్టఁజాలరు."

కాని, శూరు నొక సంశయము బాధించెను. ఆ యోధపరికరము లెవ్వరివో తెలియదు. తెలియకుండ నన్యుల వస్తువులు గ్రహించుట కాతఁడు శంకించెను. ఆ కాంత యాతని భావము గుర్తించి సగర్వముగ నిటు లనెను—"ఆర్యా! ఈ గృహాధిపతి నా జనకుఁడని యెఱుంగవా? అసంబద్ధమగు కార్యమునకు నిన్నుఁ బురికొల్పుదునా? చెప్ప మఱచితిని. నీ యశ్వ ముత్తమమైనది. కాదేని, యిచటి సాహిణమునం దనేకము లున్నవి — నీయిచ్చకు వచ్చినదాని నరసి వెడలుము."

శూరుఁడీక శంకారహితచిత్తుఁడై, వడివడిఁ బరిశీలించి వెండివలె ధవళకాంతులతో దీపించు నుక్కు కవచమును దీసెను. ఎఱ్ఱని పక్షి వెంట్రుకను మాత్రము గలిగి శిరస్త్రాణము నిరాడంబరముగా నుండెను. సేతను కన్య సాయమొనరింప, శూరుఁడు శీఘ్రముగాఁ గవచధారణ మొనరించెను. ఆమె యనంతర మిటు లనెను —

"శూరాగ్రణీ! ఇఁక బయల్వెడలుము. దైవ మనుకూలించుఁగాక! రాణి మైదుగంటలకు బయలుదేఱును సుమా. ఒక్కగంట మాత్రము వ్యవధికలదు. కృతకృత్యుఁడవై సాధ్యము సనంతత్వరలో మమ్ముఁగలసి కొనుము. కినరాసునగర పరిసరములు కడు ప్రమాదకరమైనవి—"

"కాంతా! విశ్వాసబద్ధురాలవై యుండుము. మిమ్ము రయమ్మున జేరఁగలను."

"శూరాగ్రణీ! చెప్పమఱచితి — ఈమందిరమునుండి వెడలుటకు సంకేతపదము — లొరియను — మఱువకుము."

గాల్డిశూరుఁ డంత సెలవుగొని, యాతావు వీడి, సోపానములు డిగ్గి

యశ్వశాలవంకకుఁ బోయెను. అచట నిరువురు మువ్వురు గుఱ్ఱపు వాండ్రుమాత్ర మప్రమత్తులై యుండిరి. ఆప్రదేశమంతయు నిశ్శబ్దముగ నుండెను. శూరుఁడు తన యశ్వమునే స్వారిచేయుట అపాయకరము. ఏమన నా హయము మస్త్రప్రభుసాహిణములోనిదే గదా. కాన, తను నావైరులు గుర్తింపఁగలరు. ఆకారణమున నొక ప్రశస్తాశ్వమును శీఘ్రముగఁ జూచి యద్దాని నాయితము చేయవలయునని యాజ్ఞాపించెను. కాని, హయపాలకుఁ డనుమాన గ్రస్తుఁడై యేమియో గొణగెను. శూరుఁడు తోడనే వానినిడాసి సంకేతపదోచ్చారణ మొనరించెను. వాఁడు వెంటనే యనుమాన ముడిగి యా గుఱ్ఱములకు జీను మొదలగువానిని వైచి సిద్ధపఱచెను. అంతలోఁ దనుఁ గాంచువారు లేరని యాతఁడు తన ముఖత్రాణము దీసెను. అక్షణము రిజియో మహాశయుఁడు ప్రత్యక్షమై యిట్లు పలుకరించెను —

“ఆ! శూరుఁడా! ఇంతశీఘ్రముగఁ బ్రయాణసన్నద్ధుఁడవైతివే! వేళ యెఱిఁగియుండవు.”

“రిజియోమహాశయా! అటుగాదు. రాణి వెడలు మార్గము ముందుగ శోధింపవలయు నని సన్నద్ధుఁడనైతి.”

శూరు నౌదార్యము నాతఁడెంతయుఁ గొనియాడెను. రాణి యొక వేళ తనుగుఱించి ప్రశ్నించునేని తగు సమాధాన మీయవలయు నని శూరుఁడాతని హెచ్చరించెను. రిజియో సమ్మతించి ధ్యానపరుఁ డాయెను. శూరుఁడిట్లు ప్రశ్నించెను — “మహానీయా! నీ కేమి కావలయు?”

“నీవు కినరాసు ప్రాంతమున సంచరింతువు గదా? ఒక యూహా పోడమెడి—”

“ఎద్దియో సెలవిమ్ము.”

“కినరాసు ప్రాంతమున నొక యరణ్యము కలదు—”

"ఎటులుంగుదు."

"అందొక శిథిల దేవాలయము కలదు."

ఎటు గాదు. అదియొక యుద్ధస్మారకచిహ్నము కావలయు."

"ఎటులుంగుదు గదా? — అదృష్టము. మర్త్రేప్రభు నొసగిన యుంగ రీతి నదియైన నందు రహస్యలేఖ నిడుచుందును."

"ఆర్యా! కాలహరణ మొనరింపక, నే జేయువలసిన కార్యము దెల్పుము."

"అట నొక రాతిక్రింద నొక జాబుండవచ్చును — దానిం గొని గావలయు."

శూరుఁడు వల్లెయనిపలికి, సెలవుగొని, యశ్వారూఢుఁడై సంకేతపదప్రభావమున నామందిరమునుండి వెలువడెను.

మర్త్రేప్రభు దుష్టసంకల్పము తెలియవచ్చినను, అతఁడు తన పితృతనూభవుఁడగుటచేత జాలిగొని, నేరము బహిరంగపఱచి యాతని శిక్షించుటకు మేరీరాణి సమ్మతింపకుండెను. ఐనను, మార్గమధ్యమున నపాయము రావచ్చునని యాపరివారమునకుఁ దెలియవచ్చెను. రాణి తనయన్నపైఁ గరుణవహించి యుండుటయేగాక, సూక్ష్మోపాయమున నాయపాయ ముల్లంఘింపవచ్చునని స్త్రీసహజమగు గర్వమున నిబ్బరముగా నుండెను.

తఱువాత నైదుగంటలకు సరిగా మేరీరాణి సపరివారముగా బయలుదేఱెను. రాజ్ఞీప్రణయియగు హెన్రీప్రభువును, ఆతని జనకుఁడగు లీనాక్సుప్రభువును, మేరీపరిచారికాచతుష్టయమును, ఇతరప్రభువులు, ప్రభురాండ్రు, శూరులు, పరిచారికాపరిచారకులును గలసి మొత్తము మీఁద నలుబది యేఁబదిమంది బయలుదేఱిరి. పురుషులందఱు నాఁటి కాలానుగుణముగా నాయుధములు దాల్చియుండిరి.

రాణి కిరుపార్శ్వములందు హెన్రీలీనాక్సు ప్రభుల్లుండిరి. రాజ్ఞీహయ్యు

శిక్షాప్రావీణ్య మద్వితీయమని చెప్పియుంటిమిగదా. ప్రత్యూషమందానిలము లామెకుత్సాహము గొల్పెను. విద్రోహులను గనఁబోవుదు నను తలంపామె యుత్సాహమును ద్విగుణీకృతమొనరించెను. కొంత దవ్వు వాయువేగమున స్వారియొనరించి వడితగ్గింప, రాణితోడ హెన్రీప్రభు విటులనెను — "ఏమి, ఆ దూతశ్రేష్ఠుఁడే మహత్తరమగు పత్రికను గొనివచ్చెనా?"

"అవును. గాల్డిశూరుని నీకింకను బరిచయమొనరింపలేదే!" రాణి యిటులనుచు నాశూరునికొఱకుఁ గలయఁజూచెను. కాని, యతఁడు కానరాలేదు. "ఏమి! ఆ సచ్ఛూరుఁడు ప్రాతఃకాలమునుండియు గానరాకుండెనే! ఇట్టి పరాక్రమవంతుఁడు వెనుక నడఁగియుండఁడే!" రాణివదన మొకక్షణము కోపమేఘావృతమాయెను. ఆమె సన్నయొనరింప, రిజియోమహాశయుఁడు హెన్రీప్రభు పార్శ్వమున కరుదెంచెను. రాణి యిట్లు ప్రశ్నించెను- "రిజియోమహాశయా! గాల్డిశూరునకునతిథిసత్కారములు సముచితముగ సలుపవలయునని సెలవిచ్చియుంటిమిగదా?"

"దేవీ! నేనటులే యొనరించితి. దేవీ! ఆశూరునిఁగానక కినిసియుందువు. అస్మద్దేశస్థుఁడగు నామహానీయుఁడు భవదీయ సేవాపరాయణుఁడై మార్గము శోధించుటకు ముందే ప్రయాణమాయెను."

రాణి యెంతయు సంతసించెను. హెన్రీప్రభు విటులనెను — "కుటిలాత్ముల కుతంత్రములవలన నింతపెందలకడఁ బ్రయాణమొనరింపవలయునని మాత్రము రిజియో తెలిపెఁగాని, యావిషయము విశదపఱుపఁడయ్యెను. ఆ దుష్టప్రభుకూటము నీకెగ్గు దలంచువారా! సంకుచితమనస్కుఁడగు రిజియోపైఁ గూడ నాగ్రహము జనించె—"

రాణి యిటులనెను — "ఆతని ప్రవర్తనము సమంజసము. నీకింతటి యావేశమేల! నేనెఱింగింతుఁగదా — నీవెఱుఁగరాని రహస్యములు లేవే — క్రమముగా సర్వము తెలియఁగలదు."

ఆప్రభువంత నత్యంతక్రోధావేశమున, ఖడ్గముమీఁదఁ జేయివైచి సగర్వముగ నిటులనెను- "ఈదురాత్ములు నాకంటెఁ బదుదురేని, మదీయ బాహుబలము చవిజూతురుగాక !"

మేరీరాణి యానందపరవశయై ప్రణయార్ద్రమధురవీక్షణములు తన ప్రణయిపైఁ బఱపి యిటులనెను— "నీ యాదార్యము శ్లాఘనీయము. హెన్రీ ! నాకై నీవిట్లు క్రోధఘూర్ణమానమానసుఁడవైతివి, నీకొఱకు నాహృదయమెంత యారాటపడునో తెలియునా ?"

"నాకొఱకా !" త్రుల్లిపడెను.

"ప్రియతమా ! నీకొఱకే. విషయమంతయుఁ దెలుపరాదని నేనే యాజ్ఞాపించితిని. మన మచిరకాలమున వివాహమాడ నుంటిమిగదా. ఇట్టి శుభసమయమున నురికంబమునకుఁ బని కల్పింపనొల్లక, వారిని సమాధానపఱుప నెంచితిని."

తోడనే హెన్రీప్రభు గర్వమును గాంభీర్యమును అంతరించెను. ఆతఁడు ప్రశ్నింప, రాణి యిటులనెను— "నీవేకాదు, నీజనకుఁడుగూడ వారి యాగ్రహమునకు గుఱియాయెను. హెన్రీ ! మిమ్మిరువురను ఆంగ్లరాజ్ఞియగు 'ఎలిజబెత్తు' నధీనము చేయుటయే, వారి యాశయము. ఆమె నీజననితోఁబాటు మిమ్ముఁ గారాగృహమునఁ ద్రోయునో, లేక—"

"లేక? " హెన్రీ స్వరము రుద్ధమయ్యెను.

"వచింపఁజాల — అమితభయావహము!"

రాణి భావము తెల్లమాయెను. తోడనే భయావేశమున నా దంభుడు మరణసన్నిభముగ వివర్ణవదనుఁడై యశ్వమునుండి జారునట్లు తోఁచెను రాణి భయకంపితయై "దైవమా ! హెన్రీ! ఏమిది ! వ్యాధి గ్రస్తుఁడవైతివా!" యని యఱచుచు యనిమిషనయనయై యాతనిఁ జూచెను. ఆ శౌర్యభాగ్యుని చూపు మ్రాన్పడెను: గొంతుతడి యారెను;

పెదవులు చలించినను, మాట వెలువడకుండెను. ఎట్టకేల కా ప్రభువు తెగువజేసి ప్రకంపితాస్పష్టస్వరమున నిట్లనెను—

"వ్యాధియా! లేదు, లేదు! లేదు! ఇది క్షణికము. దేవీ! భయపడితివని భ్రమింపవలదు సుమా!" తనపలుకు నిక్క మనుకొనవలయు నని యాప్రభువు శ్రమపడి హాస మొనరించెను. కాని స్వరము వికృతముగ నుండుటచే నయ్యది కృత్రిమమని స్పష్టమయ్యెను. ఆతని చూపుగూడ వికృతముగనే యుండెను.

రాణి చిత్తము వర్ణనాతీతముగ నుండెను. పెనుగువడిన చందమున నామె ప్రమాన్పడెను. రాణి యాతని వివాహమాడఁ దలంచెనుగదా. ఆమధురస్వప్నము ముహూర్తమాత్రమునఁ బటాపంచలగునటు లుండెను. కాని, యట్టిచింతన మంతయు దుస్సహమగుటచేతఁ దన ప్రణయి యట్టి దౌర్భాగ్యుఁడు కాఁడని రాణి సమాధానపఱచుకొనెను. అట్టి నవమోహనాకారుని హృదయము కేవలము నిర్దుష్టముగా నుండక, యన్యథా యెట్లుండునని యూఱటఁగాంచెను. మోహమంధప్రాయము. అంధత్వమే సుఖప్రదము. కావునఁ దనప్రణయి గుఱించి విమర్శించుట నసంబద్ధము. అనుమాన మవివేకము, ప్రణయాంతకము. కాఁబట్టి, తాను కేవలము విశ్వాసబద్ధురాలై యుండవలయు. రాణి యట్లు సమాధానపఱచుకొనఁ జూచినను, హృదయమింకను బాధాకరముగ సంకుచితముగ నుండెను. కంటికినడ్డుగానుండిన యవరోధము రెండవ సారి తొలఁగించి, తాను వలచినవాని యథార్థస్వభావము వ్యక్తమైనటు లయ్యెను. గత సాయంసమయవిహారమున స్వార్థపరత్వము బ్రకటించెను. ఇపుడు భీరుత్వము బ్రకటించెను.

అట్లు సంక్షోభించుచు రాణి యాతనివంకఁ దిలకించెను. అంతలో నాటకక్రీడుఁడు తన చిత్తముం జేరఁదీసుకొని, యథాప్రసన్నాననుఁడై మనోహరముగఁ గాన్పించెను. అతఁడు రాణినిఁగాంచి మృదుమధుర

స్వామినిట్లు ప్రశ్నించెను. "దేవి నీ వాకస్మికముగఁ జింతాపరాయణ వైతివే?"

రాణి వెంటనే గతానుమానహృదయయై, వికసితాననయై, సానందముగా నిట్లనెను.— "హెన్రీ! లేదు, లేదు. కాని, విశ్వాసఘాతుకులు తలపెట్టిన విద్రోహము తలంపునకు వచ్చునంతనే, చీకాకు జనించెను. ఈయధములు దీపాకృష్టకీటకములవలె నాత్మనాశనమునకుఁ గడంగుచున్నారు. హెన్రీ! మనమింక వడివడి బోవలయు."

వారట్లు పెర్తునగరము గడచి కినరాసునగరప్రాంతము సమీపించిరి. ఇంతవఱకు నేయపాయము వారయలేదు. కాని, యాప్రాంతమే శత్రునిలయము. శత్రునాయకుఁడగు మత్త్రేప్రభుని కాసారదుర్గమా సమీపమునసే యుండెను. రిపుయూథ మటనుండి చయ్యన నరుదేవచ్చును. లేదేని, ఎచటనైనను పొంచుండి, యాకస్మికముగఁ బడవచ్చును. అయ్యది యరణ్యప్రాంతము. క్రమముగా నాయడవి దట్టమయ్యెను. ఆప్రక్క నగాధమగు చఱియయుండెను. దుష్టద్రోహాచరణమున కా తావనుకూలముగ నుండెనని స్ఫురించెను. ఆమె తనప్రణయివంకఁ దిలకించెను. ఆతఁడు వివర్ణవదనుఁడై భయకంపితహృదయుఁడై వడివడి నిటునటుఁ జూచుచుండెను.

ఆక్షణమున భయసూచకమగు నొక ధ్వని వెలువడెను. భయకారణముగూడ వెంటనే వ్యక్తమాయెను. సాంద్రతరవృక్షకదంబమునుండి యిరువదిమంది రౌతు లాకస్మికముగా వెలువడిరి. వారందఱు నాపాదమస్తకము కవచముదాల్చి యాయుధహస్తులై యుండిరి. తదాకస్మికపరిణామము జూడ, వృక్షములే మానవాకృతి ధరించి నడచినటులుండెను. ఆ చరియ రెండవదరినుండి తత్సమాన సంఖ్యగల దండు మఱియొకటి యట్టులే ప్రత్యక్షమయ్యెను శత్రువిభాగములు రెండును ఇరుదెసలనుండియు రాజ్ఞీ పరివారమును సమీపించెను.

వైరియూథాశయము స్పష్టము. వారందఱు గూఢవిప్లవ చిహ్నమగు సువర్ణచరణాంకుశములు ధరించియుండిరి. వారందఱు ఘోటకులు కావలయు, ప్రతిపురుషుఁడును నిజకరాంచిత దీర్ఘఖడ్గమును భయానకముగా సారించుచుండెను. వారి వదనములు శిరస్త్రాణాచ్ఛాదితములై నట్టులే కేతనములు లాంఛనసహితములై యుండెను. కాని వారెవ్వరో తెలియకుండెను. అందొక్కని శిరస్త్రాణముమీఁద నల్లనిపక్షి వెంట్రుక లుండెను. అతఁడు నాయకుఁడు కావలయు. అతఁడు మూకీభావము వహించియే సన్న లొనరింప, నితరు లటు లాచరింపుచుండిరి.

రాజ్ఞీ పరివారము లెక్కకు నలుబదియేఁబదిమంది యుండిరి. కాని, యందు సగపాలు కోమలాంగులు, కావున, వైరిసంఖ్య ద్విగుణము. మఱియు నాయిరువదిమంది పురుషులైనను ఆయుధములు ధరించిరి. గాని, కవచము ధరించినవారు కారు. కాన వారు యుద్ధమొనరింపఁ బూనుట యసంబద్ధము.

ఐనను, రిపుయూథ మాచందమున గోచరించినంతనే, రాణి ననుసరించియుండు పురుషులందఱు "ద్రోహము! ద్రోహము!" అని యఱచుచు నిర్భయముగ నాయుధములు సారించిరి. భీరుఁడగు హెన్రీ ప్రభువు సహితము, తదవసరావేశముచేఁ గావలయు — యుద్ధసన్నద్ధుఁడాయెను. కాని, వివేకవతియగు రాణి వైరి బలాధిక్యము గుర్తించి, తన వారల నిట్లు వారించెను —

"ప్రభులారా! మిత్రులారా! తీవ్రపడి మీరుధిర మర్పింపవలదు. మఱలుఁడు! నే నీ దేశమున కంతటికి రాణినిగదా! యథాభక్తిపరాయణులు గావలయునని యీవిద్రోహుల నాజ్ఞాపింతును."

అట్లు పలుకు మేరీరాణి రూపము వర్ణనాతీతముగాఁ బరిణమించెను. ఆమెసుందరాననము కుంఠిత స్థైర్య శౌర్యోద్దీపితమయ్యెను. ఆమె యసదృశకళాపరివేష పరివృతయై దేవతా విగ్రహమువలెఁ గాన్పించెను.

రాణికీవి మెఱియఁ దనజనుల నట్లు వారించి, తనయశ్వమును బది యడుగులు ముందుకు నడిపించి, యుభయ సేనాముఖమున నిలిచి, రజతఘంటికా సమంచిత మధురస్వరమున శాత్రవనాయకు నుద్దేశించి విస్పష్టముగా నిట్లనెను –

"ప్రచ్ఛన్నశూరుఁడా! నీ వెవ్వఁడవైనను నేను నీరాణినని యెఱుంగవా? అబలను దాఁకఁగడంగుట పౌరుషమా? పరాక్రమమా!"

కాని, రాణి మనోహరాకృతియు, గంభీరాలాపములును వ్యర్థములయ్యెను. తమ నడుమనుండు పదార్థమును జూర్ణీకృత మొనరించు నినుపగోడలవలె శత్రుసేనా విభాగములు రెండును రాజ్ఞీపరివారమును భయంకరముగా సమీపింపఁజొచ్చెను. ఇఁక గత్యంతరము లేదు. రాణి సపరివారముగా శాత్రవాధీనమగుట ధ్రువము. కాని, అంతలో నవిరళ హాయరింఖానినదము వినవచ్చెను! ఎవరు కావలయు? వైరిజన సాహాయ్యార్థ మరుదెంచువారా? లేక, రాజ్ఞీభక్తి పరాయణులా? మేరీ చతుష్టయము నందలి సేతనుకన్య వదనము వికసించెను. ఏమన, గాల్డి శూరుని యెఱ్ఱని తురాయియు ధవళకవచమును నేత్రపర్వ మొనరించెను. తదాసన్న సేనాముఖమున నా శూరాగ్రణియే యుండెను. రిజియో కూడ నాతని గుర్తించినవాఁ డగుటచే సహాయ మరుదెంచెనని తన వారలను హెచ్చరించెను.

గాల్డిశూరునితోఁడ నిరువదిమంది యరుదెంచిరి. వారందఱు హయారూఢులై వివిధాయుధములు ధరించియుండిరి. అది యొక్కని సైన్యముకాదు. అందనేక నాయకులుండిరి. వారందఱును గవచ పరిరక్షితులు. ఏకనాయకత్వము శ్రేయస్కరమని యెంచి, వారు గాల్డి శూరునే తమ నాయకునిగా నేర్పఱచుకొనిరి. వారందఱు రాజ్ఞీభక్తి పరాయణులై, శత్రుభంజనోత్సాహులై సింహనాదము లొనరించుచు శరవేగమునఁ బఱతెంచిరి.

శత్రునాయకుఁడు పరిస్థితులు పరికించి, తానుజయించు టసాధ్యమని గ్రహించి వృథాపౌరుషంబునకు దొరఁకొనక తనసైన్యమునకు సన్నయొనరించెను. తోడనే, వారు నేర్పు మెయి వెనుదిరిగి, వాయువేగమునఁ బలాయన మొనరించిరి. అసహాయ [illegible], యట్టులే యంతరించెను!

కాని, యాక్రోశయోధులు శాత్రవవిదళనోత్సాహులై పాఱుఁబోతులను వెన్నాడిరి. ఉత్సాహము గాఢముగనుండినను వారు వెనుకఁబడిరి. గాల్డిశూరుఁడు మాత్రము మనోవేగమునఁ బాఱి వైరులను డాయుచుండెను. కాని, యది ప్రమాదకరము. ఆశూరుఁడు వారిని సమీపించుకొలఁది తన వారలకు దూరమగుచుండెను. ఐనను, తదవసరావేశమున నతఁడు సరకుసేయఁడాయెను. వైరి నాయకుఁడెవ్వఁడో యరయవలయునని గాల్డిశూరుఁడు సంకల్పించెను.

వైరి బలము కొంతదవ్వు బాఱినయనంతర మాకస్మికముగా జనపథముదప్పి కొండొకమార్గమున నరణ్యముఁ జొచ్చి, యదృశ్యమాయెను. శూరుఁడొక్కసారి వెనుదిరిగిచూడఁ దనవారలు పదుగురంది మాత్రము దవ్వున గోచరించిరి. వారాతనిఁ జేరవలయునని యెంతేయుఁ బ్రయత్నించుచుండిరి. గాల్డిశూరుఁడంత నొక్కక్షణము వితర్కించెను. తానొక్కఁడు వైరియోధమును సమీపించుట యపాయకరము, అవివేకము. కాని, యంతలో నసితరోమ విభూషిత శిరస్త్రాణము దృగ్గోచరమయ్యెను. వాఁడే వైరి నాయకుండు! తోడనే, శూరుఁడన్యాలోచన మొనరింపక, చరణాంకుశములం దన తేజిని హెచ్చరించి, మెఱపు మెఱసిన చందమునఁ బాఱెను. వైరి నాయకుఁడాతనిఁగాంచి, నిలిచి, గాల్డిశూరున కభిముఖుఁడాయెను. వైరినాయకుని యశ్వము కడుడస్సి నురుగులు గ్రక్కుచుండెను. శూరుఁడు క్రోధోన్మత్తసింహసన్నిభముగ వైరినిఁ దాఁకెను. ఆతఁడాధాకకుఁ దాళఁజాలక క్షణమాత్రమున విగ

హాస్యుఁడై నేలఁబొరలాడెను. ఇటలీ శూరుఁడు రయమున్నన నేలకూలిన యూపతితుని లేవనీయక, వాని వక్షస్థలిం ద్రొక్కిపట్టెను.

యూపపతితుఁడగు వైరినాయకుఁడు తన ప్రాణము నర్థింపక మొన్క కుండెను. వాఁడెవ్వఁడో యెరయవలయునని శూరుఁడు వాని ముఖ త్రాణము దొలఁగించెను. తోడనే, మత్త్రేప్రభువని తెల్లమాయెను! రాజ్ఞీసోదరుఁడు ఖిన్నుఁడై రుద్ధస్వరమున నిట్లనెను —

“శూరుఁడా! నీ వపరిచితుఁడవు. ఎవ్వఁడవైనను, నీ విజయము సార్థకమగునట్లు నన్నుఁబొలియించి ధన్యుఁడవుగమ్ము.”

ఉదార హృదయుఁడగు గాల్డిశూరుఁడట్టి యకార్యము సహింపక తలపంకించి, వైరివక్షమునఁ దన జానువుమోపి ధ్యానపరుఁడాయెను. వైరినాయకుఁడగు మత్త్రేప్రభు విట్లనెను— “నన్నువధింపవా? చేతి గాని రాణికప్పగింతువుకాఁబోలు! —వలదు! —నాయసువులను నేనే తీసికొందును. —”

అదియు నొల్లనని గాల్డిశూరుఁడు మఱల శిరఃకంప మొనరించెను. మత్త్రేప్రభువు సరభసముగా నిట్లనెను —

“ఏమి! ప్రాణముంగొనక, స్వేచ్ఛను బ్రసాదింతువా? అట్లగునేని, భాగ్యవశమున నాకృతజ్ఞతను జూపునవకాశ మెన్నఁడైనను గలుగు నేని — నీ నామధేయ మెఱిఁగింపుము — ఇట్టి సచ్ఛూరుని, ఇట్టి సచ్చారిత్రవుని మోముఁగాంచవలయు — అసమ్మతమా? కానిమ్ము — ఈ యుంగరముంగొనుము — తఱియగునపుడు నాకృతజ్ఞను జూపఁగలను.”

శూరుఁడొక్కింత శంకించి, యాముద్రికను గ్రహించి, యాపతితు నట్టులే వీడి హయారూఢుఁడై వడివడి వెడలెను.

౮

“వైరులెక్కడ? ఎక్కడ? యని రోఁజుచు గాల్డిశూరుని యనుచరు లాతనిఁ బ్రశ్నించిరి. శూరుఁడు యథార్థము వచింపనొల్లక, వా రతి

దూర మేగిరనియుఁ దామిఁక రాణినిఁ గలిసికొనవలయుననియు బలికెను. రాజ్ఞీసాహాయ్యార్థ మరుదెంచిన నాయకులందఱు దాము వెనుకఁ బడి నందుల కెంతయుఁ జిన్నవోయి, యాతని నెంతయుఁ గొనియాడిరి. శూరుఁడు వారిని సముచితముగా నభినందించెను. గాల్డ్‌శూరుఁ డన్య దేశస్థుఁడు, అపరిచితుఁడు. స్కాటిష్‌శూరులన్ననో! — దేశాభిమానము గల పౌరుషవంతులు. ఐనను, ఇతని నిర్వ్యాజపరాక్రమముఁ గాంచి ముగ్ధులై యాతఁడే తమనాయకుఁడు గావలయుననియు, నాతఁడేమి పంచిన నటులాచరింతు మనియు వా రేకగ్రీవముగఁ దెలిపిరి. గాల్డ్ శూరుఁడు వారి యౌదార్యము గొనియాడి యిటులనెను — "మిత్రులారా! శూరులారా! మీ రిఁక రాణిం గలిసికొనవలయు నని యర్థించువాఁడ. నేనొక్కఁడ నీప్రాంతమునఁ గొంత శోధింపవలయు." కాని, వైరులవలన నతని కాపద కలుగునని వారాతని వీడనొల్ల కుండిరి. అంత, గాల్డ్‌శూరుఁ డిట్లనెను.— "మిత్రులారా! గమనింపుఁడు. ఒకొక్కకయెడ నొక్కఁడే కనిపట్టఁజాలు విద్రోహము పదిమంది కసాధ్యమగు. సందడి యగునంతనే విద్రోహులు ప్రబోధితులై యదృశ్యులు కాఁగలరు. కాన నే నొక్కఁడఁ బోవలయు. నాకు సెలవిండు."

రాజ్ఞీభక్తిపరాయణులగు నాయోధు లట్టులే వెడలిరి. గాల్డ్ శూరుఁడు సంతసించి, హయారూఢుఁడై శిథిల దేవళారణ్యముఁ జొచ్చి, నిజహృదయాపహారిణీ వదన సందర్శన మొకవేళ యగునేమోయని సంభ్రమించుచు, మనోవేగమునఁ బాఱి యా దేవళప్రాంగణమున నవరోహణ మొనరించెను. భాగ్యవశమున నా భాసురహేమగాత్రియో యటఁ బ్రత్యక్షమాయెను!

ఆసుందరి శూరుని గాంచినంతనే విస్మయానంద పరవశయయ్యెను. సహజపాండురోపేతములగు నునుజెక్కులు వడివడి బునఃపున రరుణరంజితము లాయెను. ఆమె వెంటనే భయాక్రాంతయు నాయెను. ఇటలీ

శూరుఁడా కారణ మరసి, మేరీరాణి క్షేమముగనుండెనని తెలిపి యా హరిణేక్షణ కుల్లాసము గల్గించెను. అనంతరము, మన్త్రిప్రభు దుర్న్యయము ఆతని భంగపాటు మొదలగు విషయములు తెలియఁబఱచెను. కాని, రాజ్ఞీక్షేమసమాచార మాలించినను, ఆకన్నియ చిత్త సంక్షోభ మట్టులే యుండెను — "శూరాగ్రణీ! ఒకయపాయము గడచిన నేమాయె: అనతిదూరమున "ఆర్గీలు" నామధేయుఁడగు ప్రభువును, ఆపై "చాటలు" నామధేయుఁడగు మఱియొక ప్రభువును అనేకశత సేనాసమన్వితులై దయ్యములవలెఁ గాచియుందురు. రాణి కెక్కడి క్షేమము! దైవమా! —"

"అట్లైన రుధిరము నీరమువలెఁ బ్రవహింపవలయు. కాంతా! సెలవిమ్ము. కయ్య మవశ్యమని తోఁచెడిని: నాకర్తవ్యము విస్పష్టము. ఈహస్తమున శస్త్రముండుదనుక మీదేవి శాత్రవాధీనము కాదని విశ్వసింపుము. కాని, వైరిబల మతిప్రబలము: పరిణామము భయావహము. నే నొకవేళ ద్రెళ్లుదుఁగాక! — భవదాజ్ఞాబద్ధుఁడనై యెట్టి సాహసకార్యమునకైన వెనుదీయను!"

కాని, యామె రాజ్ఞీరక్షణోపాయ చింతాపరాయణయై యిట్టు లనెను — "శూరాగ్రణీ! ఇదేటి కయ్యము! అవివేకము! ఉన్మత్తము! నీవీ క్షణము పోయి రాణిని హెచ్చరింపుము, పొమ్ము!"

"కాంతా! రాణి సమ్మతించునా? ఆమె మఱలదు. తద్రక్షణార్థ మరుదెంచిన నాయకులును సమ్మతింపరు. మఱియు నన్నుఁ దమ నాయకునిగా గణింతురే! — మఱలుఁడని యెట్లందును! — అసంభవము."

మన్త్రిసోదరి భయాకులిత యాయెను. అంతలో నొక యూహా స్ఫురింప నామె యిట్లనెను — "శూరాగ్రణీ! ఇట్లాచరింపుము. నా యుత్తరీయముం గొనుము. ఇయ్యది మదీయవంశ లాంఛనాంచితము. దీనింగొని రయమ్మునఁబోయి విద్రోహనాయకుఁడగు ఆర్గీలుప్రభునకుఁ

చూపి, సమయము తప్పెననియు, ఇప్పుడేమియుఁ గానరాదనియు, సత్వరము నొంటలపలయుననియుఁ జెప్పుము. అట్టులే చెందవలసినదానిఁ గూడఁ బా లింపుము.”

మేరీకాంత తదవసరావేశమునఁ దాను దాల్చిన యుత్తరీయఖండము దీసి యాతని కీఁబోయెను. కాని, యంతలోనాతఁడు నిరాశాహతుఁడై యిట్టులనెను – “వలదు, వలదు. నీవు మృత్యుముఖముఁ జొరరాదు. మఱియు, మత్ప్రభువిట్టి నికృష్టచిహ్నమంపునా యని వైరినాయకులు శంకింతురు.”

ఇటలీశూరునకపుడు మత్ప్రభువొసంగిన యుంగరము తలంపునకు వచ్చెను. అతఁడిట్టులనెను – “కాంతా! నీ లాంఛనము నికృష్టమని వారు శంకింతురంటివిగదా? ఉత్కృష్టలాంఛనముండిన వారు విశ్వసింతురా? – నీయుపాయము కొనసాగునా?”

“తప్పక కొనసాగును. కాని, నేనెంత యవివేకిని! మద్భ్రాతృ కాంగులీయము గొనిరానైతినే!”

“కాంతా! నీకావంత వలదు. నాచెంతఁగలదు, చూడుము!”

మేరీకన్య యాముద్రిక గాంచెను. కాని, యామె సంతోసింపక, భయావేశమున బ్రమాన్పడెను. కారణమేమన, శూరుఁడు తనయన్నను గడతేర్చి యాయుంగరము గొనియుండునని యామెకు స్ఫురించెను. తోడనే యాతఁడు యథార్థమెఱింగించి యామె భయముడిపెను. “కాంతా! నిన్నుఁదలఁచి నీభ్రాతను విడిచిపుచ్చితినుమా! మఱియు, గతనిశాసమయమున రాజ్ఞీసమక్షమున నావృత్తాంతము దెలుపు సమయమునఁ గూడ నిన్నుఁ దలఁచియే మత్ప్రభువు నాకొసఁగిన దౌష్ట్యమును మఱుగుపఱచితివి.”

గాల్డీశూరుని పలుకులును వీక్షణములును భావగర్భితములై యుండెను. సహజముగఁ బాండురములగు నా కాంత సుస్నిగ్ధకపోలములు సుందర

సంధ్యారుణాభాసురము లాయెను. శూరుఁడు కేవలము మర్యాద ప్రకటిం
చుటలేదని యూహ్యెగ్రహించి యాతనిఁ గాంచఁజాలక తన విశాలవినీల
నయనములు వ్రాల్చెను. అంతలో నామె తెలివొంది, గాంభీర్యము
వహించి ధారాళముగా నాతని వీక్షించి యిటులనెను — "శూరాగ్రణీ!
నేనెంతయుఁ గృతజ్ఞురాలను. విధివశమున నేను భ్రాతృవంచన మొన
రింపవలసి వచ్చెను. కాని, నీవాతని రక్షింతువుగదా యని నేనెంతయు
సంతసింతును."

"కాంతా! నేను రాజ్ఞీప్రజాకోటిలోనివాఁడ నగుదునేని, నాకర్త
వ్యము విస్పష్టము — మంత్రిప్రభునిఁ గరుణింపఁజాలను. కాని, రాణి
కపాయము వొరయకుండ నెటులాచరించుటకును నేను స్వాతంత్ర్యుఁడను."

శూరు నౌదార్యము శ్లాఘనీయము, అపూర్వము. తదాశ్చర్య
చకితనయనయై, యామచ్చెకంటి తత్క్షణము రాజ్ఞీరక్షణార్థము పోవల
యునని యాతని హెచ్చరించెను. శూరుఁ డిటులనెను —

"కాంతా! నేనిపుడు మంత్రిప్రభు దూతనుగదా. తద్రహస్యములు
గొన్ని గ్రహించినఁగాని వైరిని వంచించుట కష్టతరము. వారేమైనఁ
బ్రశ్నించినయెడల సమాధాన మీయవలయు."

"నిక్కము. కాని, నీకేమి కావలయు?"

"నేను కారాగారమందిరము నుండి పలాయన మొనరించుట వ్యక్త
మాయెనా?"

ఆమె మందహాస మొనరించి యిటులనెను — ఇంతవరకుఁ బ్రకటీ
కృతము కాలేదు. కాని, యిఁక నేమగునో దురూహ్యము. ఏమైనను,
శూరాగ్రణీ! నన్నుఁ దలంపకుము. రాజ్ఞీసేవాయత్తచిత్తుఁడవై,
యప్రమత్తుఁడవై చరించి కృతకృత్యుఁడవు గమ్ము."

"పోపు పత్రిక గుఱించి —"

"తత్పత్రికాపహారణము గుఱించియు మంత్రిప్రభు వెఱుంగఁడు. కాని

యీ కాలహరణ మేల ?"

"మఱియొకటి. విద్రోహులు నేఁడంత శీఘ్రముగ సన్నాహము లొనరించియుండుటకుఁ గారణమేమి ?"

"రేయి రెండుమూఁడుగంటల కెవ్వఁడో, యెటనుండియో, యరు దెంచెను. వాఁడు 'పెర్తు'నగరమునుండియే వచ్చియుండును. రాజ్ఞీపరి వారమున నొక స్వామిద్రోహి యుండవలయు: లేదా, శాత్రవగూఢ చారి కావలయు."

"నీయనుమానమునకుఁ గతంబెద్ది ?"

"వాఁడొక చీటిం గొనివచ్చెను — సందేహము లేదు. ఏమన, వాఁడు వెడలినంతనే మత్రేప్రభుని బల్లపై నొక లేఖయుండెను. అందలి యక్క రములు సాధారణలిపి గాదు — రహస్యబింబులిపి. నీవు నిరపాయముగా రాణిని గాంతువో లేదో యని రేయియెల్లఁ దల్లడిల్లుచు జాగరణ మొనరించితిని. కాన నాదూత నిగూఢాగమన మరయఁజాలితిని. అంతవఱకు నిశ్శబ్దముగనుండిన మందిరము తీవ్రముగ సంచలించెను. తాము వెంటనే తమతమ సేనలతోడ బయలుదేఱవలయునని 'ఆర్గిలు' 'చాటెలు' ప్రభులకుఁ దక్షణము మత్రేప్రభువు వర్తమానమంపెను. నేనాప్రకారమంతయుఁ బొంచి యాలించితి. నాభ్రాతయు నాక్షణము తనుత్రాణాదులుదాల్చి నిజసేనాముఖమున బయల్వెడలెను. అతఁడు వెడలినంతనే యాతనిబల్లపై నున్న జాబుఁ గాంచితి. కాని తద్రహస్య భాషాపరిజ్ఞానము లేమింజేసి, యందలివిషయ మెఱుంగనైతి. సంక్షు భిత మనస్కనై యెంతయుఁ జింతించితి. ఏమి చేయుటకుఁ దోఁప కుండెను. ఊరకుండుట దుస్సహమాయెను. కాన నిటువచ్చితి — మేలాయె. కాని, యడుగమఱచితిని — నీవేల వచ్చితివి ?"

"సుందరీ! గ్రహింపఁజాలవా?"

"రిజియోపంపునఁ గావలయు. అమహానీయుఁ డెవరినైన నంపునని,

లేదా, తానే యరుదెంచుసనియు నాకు స్ఫురించెను."

"కాంతా! సామ్రాజ్ఞీ పరివారమున శాత్రవ గూఢచారి యుండవల యును — విశ్వాసఘాతుకుఁ డుండకపోవుఁగాక ! ఈ గండము గడచు నేని, యింక స్వప్రయత్నుఁడనై యాలోచుని గనిపట్టుదును. కాని, వీలగు నేని, యాగూఢలేఖం దీసి యుంచుము — నాకక్కఱకు రాఁగలదు. మనము మగుడ — శీఘ్రముగఁ గలియుదుమని యాశింతును."

ఆమె నునుజెక్కులు మగుడ సంధ్యారుణ భాసురములాయెను. నయనము లవనతములాయెను. ఏమన, శూరుని స్వరము, చూపులును భావగర్భితముగ నుండెను. ఆమె రయమ్మున నాత్మనిగ్రహ మొనరించు కొని, మోమెత్తి యిటులనెను — "నీవు కృతకృత్యుఁడ వగుదేని — రాణి నిరపాయముగా రాజధానిం జేరునేని నిన్నుఁగాంచి యభినందిం తునుగాక." అనంతర మాసుందరి యొకపత్రముదీసి, వైరినిలయములను ఆయా మార్గములను గీచి యిచ్చి సత్వరము వెడలవలయునని యాతని హెచ్చరించెను. శూరుఁడామె యుత్తరీయ మిమ్మని కోరెను. అది యొక ప్రణయ చిహ్నము గాకున్న స్నేహచిహ్నముగనైన, గ్రహింప వలయునని యతఁడాతురపడెను. మేరీకన్య లజ్జారుణవదనయై శిరము వాల్చి పయ్యెద సవరింపుచు, నిటులనెను — "శూరాగ్రణీ! ప్రకృత పరి స్థితులందు నీకియ్యది నిరర్థకము."

శూరుడంతఁ దత్సుందరీ కరాబ్జము చుంబించి, రయమ్మున వెనుదిరిగి హయారూఢుఁడై యాతావు వీడెను.

అశ్వము కొంచెము సేద దేఱుటవలన, మగుడ వాయువేగమునఁ బరుగిడఁజాలెను. శూరుఁడు 'కినరాసు' నగరము ప్రక్కనుండి యొక మైలు వెడలి యచిరకాలమున నరణ్యప్రదేశముఁ జొచ్చెను. అందుఁ బటమున మేరీకన్య సూచించిన గుట్టకాన్పించెను. శిథిలమైన యొక విశాలభవన మాచక్కినుండెను. దుష్టశాత్రవానీకము పొంచియుండుట

[illegible]

[illegible]

“యాదవసామ్రాజ్య [illegible] మత్స్య ప్రభుని దూతను!”

సూరుండట్లు పలుక నాగ్రభువు గంభీరించి యిట్లు ప్రశ్నించెను –

“ఆ పరాక్రమశాలి సందేశమేమి?”

“అశుభము.”

“అశుభమా?” – అట్టిలు ప్రభువు నివ్వెరపడుచు పలికెను – “ఓరీ, శూరుండా! నీ వెవ్వండవు?”

“క్రౌంచి దేశస్థుండను, నామధేయము ‘నాలెన్ను’. [illegible] గాంచుము.”

మత్స్యప్రభు ముద్రికను సూరుండందీయ, నాగ్రభువు తత్పరీక్షగా మొనరించి, సంశయముడిగి, యద్దాని నాతనికిచ్చివేసెను. సూరుండు తత్క్షణమిట్లనెను – “ప్రభూ ! ప్రకృతము సర్వనాశనమ్మునగు. మత్స్య ప్రభు ప్రయత్నము విఫలమాయెను. ఇక నీవు స్వసైన్యముగ నీరాత్రి వీడవలయు. ఇది మత్స్యప్రభు నాజ్ఞ !”

“దౌర్భాగ్యము ! మత్స్యప్రభు ప్రయత్నమేల భగ్నము కావలయు ?

రాణి యుషఃకాలమున బయలుదేఱ లేదా ?"

"రాణి బయల్వెడలినది. కాని, మత్ప్రభు వింతకంటె సూక్ష్మో పాయ మాలోచించెను. అయ్యది నిరపాయము, — ఎవ్వరును పట్టువడి వధ్యులు కానక్కఱలేదు."

"అటులనా ? రాణి బయలుదేఱెనంటివి, పరిజను లెందఱుందురు ?"

"వందకు మీఱియుందురు. అందెనుబదిమంది సకలాయుధధారులు."

"ఏమి ! నేనిపుడు చతుశ్శత సేనాధి నాథుఁడనే !"

ఆర్గీలుప్రభు పరిజనులందఱు గానరాకుండ శిథిలమందిర విభాగముల యందు డాగియుండిరి. ఐనను, గాల్డీశూరుఁడు భయవిరహిత నిశ్చల స్వర మున నిటులనెను. —

"ఏ నింకను జెప్పవలయు. రాజ్ఞీసాహాయ్యార్థము సహస్రసైన్య మాయిత మాయెను. అయ్యది రెండుబలములుగ నేర్పడి, కించిద్దూర మున రాజ్ఞికిరుపార్శ్వముల నడుచును. మఱియు నొక మహాసైన్యమును సమకూర్చుటకు వార్తాహారులు నలుదెసలఁ బొఱిరి. ప్రభూ ! నీవిపుడు కృతకృత్యుఁడ వగుదువుగాక !— రాణి కొన్ని గంటలు మాత్రము బంధీకృతమైయుండు. అనంతరము —"

ఆర్గీలుప్రభువు భయవిహ్వలుఁ డయ్యెను. గాల్డీశూరుఁడు మగుడ నిటులనెను — "మదాజ్ఞాబద్ధుఁడవై సమరప్రయత్నము విరమించి సత్వ రము తరలుదేని, మన సంకల్ప మచిరకాలమున నీడేఱుననియు మత్ప్రభువు సెలవిచ్చెను."

ఆర్గీలుప్రభువు తోడనే యాశిథిలావశేషముల వంకఁ దిలకించి హస్త చాలన మొనరింప నార్గురు యోధులు రయమ్మున నరుదెంచిరి. వారు ప్రముఖులు గావలయు. వారి యాకృతులట్టులే యుండెను. వారందఱు శూరునకు దవ్వుననుండి గుసగుసలాడిరి. ఆయనుచరు లుండుండి సపరి శీలనముగ శూరుని వీక్షింపఁ దొడంగిరి. వా రనుమాన గ్రస్తులగుట

స్పష్టము. శూరుఁడు తలపెట్టిన కార్యము సాధారణమైనదికాదు. ఆతని మహోత్కృష్ట సంకల్పము భగ్నమగుట కెంతటి యల్పకారణ మైనను చాలును. రహస్యభంగమగునంతనే, శూరుఁడు దారుణశత్రు కృపాణ విదారిత శరీరుఁడై తెగటాఱును. తదగోచర సేనానివహంబున నొక్కఁడైన నాతనిఁ గనిపట్టఁజేసి, శూరుఁడాక్షణము మడియుట ధ్రువము. ఆతఁడెంత గంభీరముగ నున్నను ఆతని చిత్తమెట్లు భయసంక్షుభితము కాకపోలేదు. కాని, యామహోపద్రవమునకుఁ దనకై తల్లడిల్లువాఁడు కాఁడు. తన మరణము రాణికనర్థదాయకముగఁ బరిణమించునని యాతఁడెంతయు బెగడువడెను. నూఱుకల్లలాడినైనను సతీరత్న మగు మేరీరాణిని రక్షింపవలయునని యాతఁడు గంభీరముగ నుండెను.

ఆర్గీలు ప్రభుసైన్యమంతయు నాకడ్యస్తంభాదుల చాటున నడఁగి తిలకింపఁ దొడఁగెను. మఱియు, నపుడు సూర్యోదయ మగుటచేత, శూలాగ్రములందందు మెఱయఁజొచ్చెను. ఆయుధముల కణకణ ధ్వానములును హయముల సవ్వడియును వినవచ్చెను. తాను చతుశ్శత సేనాధినాయకుఁడ నని చెప్పిన ప్రభువచనములు బీరములు కావని శూరుఁడు గ్రహింపఁజాలెను.

ఇటలీశూరుఁడు తదాలోచనాధీనుఁడై యుండ నాప్రభు వాతని జూసి యిటులనెను — "అయ్యా! మనమిపుడు పలాయన మొనరింతు మేని, రాజ్ఞీరక్షణాగత సేనావిభాగము నెదుర్కొందుమా?"

"మత్ప్రభు హితవచోబద్ధుఁడవై నీవు తత్క్షణము గృహాభిముఖుఁడవు కావలయు."

"ఆతని ప్రయత్నము భగ్నమగునపుడు నీవుంటివా?"

"ఉంటిని. ఆపాదమస్తకము కవచము ధరించిన యోధులు నలుబది మంది యాకస్మికముగా, నతిశీఘ్రముగాఁ బలాయన మొనరించుట గాంచితిని."

ఆ వచనము లాలించినంతనే, యా ప్రభునకును ఆతని యనుచరులకును సంశయ నివృత్తియయ్యెను. శూరు నిక వారు పూర్తిగ విశ్వసించిరి. ఆర్గీలుప్రభు విటులనెను – "కానిమ్ము! చపలస్త్రీ ప్రభుత్వ మికఁ గొంతకాల మోర్వవలయు. శ్మశ్రురహితుఁడగు రాజ్ఞీప్రణయియు, వికృతహాస్యాంగుఁడగు కార్యదర్శియు నొక్కింతకాల మధికారము చెలాయింతురు."

ఆప్రభువట్లు రాణిని నిరసించినంతనే గాల్డిశూరుఁడు క్రోధానలతప్తుఁడై యరుణవదనుఁ డాయెను. ఆతని హస్త మప్రయత్నముగా ఖడ్గముపై బోఁవలసినదె. కాని, యది క్షణికము. వైరినాయకు లన్యమనస్కులగుట మేలాయెను. ఆర్గీలుప్రభు నాజ్ఞయగుటచేత నాసైనికు లందఱును పలాయనసన్నాహము లొనరింపఁజొచ్చిరి.

అంతట నాకస్మికముగ నొకదెసనుండి సవ్వడివినవచ్చెను. ఆర్గీలు ప్రభువు తదాకర్ణనపరతంత్రుఁడై సన్నయొనరింప, సైనికులు సందడి చేయక నిశ్శబ్దముగనుండిరి. ఆ సవ్వడిస్పష్టతరమాయెను. తోడనే యనేకాశ్వపదధ్వని వినవచ్చెను. అయ్యది రాజ్ఞీయాగమన సూచకమని గుర్తించి నాయకుఁడు మఱుడ సన్నయొనరింప నా సేనయంతయుఁ దొంటియట్లు శిథిలావశేషముల చాటున డాగెను. మేరీరాణి సమీపించుట స్పష్టము: గాల్డిశూరుఁడు భయవిహ్వల హృదయుఁడయ్యెను. ఆర్గీలుప్రభు వొక సువర్ణశబ్దనాళముఁబట్టి శూరుని శ్రవణమున నిటులనెను – "ఇదియొకసారి పూరించినచాలు – ఈ సేనయంతయు మరణమునకు వెనుదీయక నన్ననుగమించును." ఆహా! ఆప్రభుచిత్త మెట్టులుండునో? ఆతఁడు వెనుదిరుగుటకు సంసిద్ధుఁడై యున్నను, రాజ్ఞీదర్శనోద్భవక్రోధావేశమున నాక్రోవి యూఁదునేని రాణి పట్టువడుట నిక్కము. ఆర్గీలుప్రభు సహాయనాయకులనుఁజూడ, వారు దుష్టసంకల్పబద్ధులైనట్లు తోఁచిరి. శూరును వారిప్రభువును పరస్పర హృదయాభిప్రాయముల

గుర్తించినట్లు తీక్ష్ణముగనుండిరి. శూరుని చిత్తమెంతయు సంక్షోభించెను.

అంతలో మేరీరాణి తనపరివారముఖమున సమీపించెను. శూరు నారాట మధికతరమాయెను. రాణి యంతవఱకును వాయువేగమున న్వారిచేయుచుండెను. కాని, తదపాయస్థలము డాసినంతనే, యామె దుష్టవిధివశమున వడితగ్గించెను. శూరుని కలవరము వర్ణనాతీతము. అతఁడు వైరినాయకునిఁ దిలకించెను. శబ్దనాళమతని హస్తమున నుండెను. దైవమా! వానికెట్టిదుర్బుద్ధి కలుగునో! రాణికెట్టి యపాయము వాటిల్లునో! శూరుఁ డీ పగిదిఁ గృతనిశ్చయుఁడయ్యెను. "ఈ ద్రోహి క్రోవిపూరింప సాహసించునేని, తత్క్షణము తెగనఱకి రాణిని హెచ్చరింతును — నేను శాత్రవఖడ్గ విఖండితశరీరుఁడనై మరణింతుఁ గాక!"

శూరుఁడు నిజసంకల్పానుగుణముగ నార్గీలుప్రభుచెంతనుండి యప్రమత్తుఁడై యనిమిషనయనుఁడై యాతని చెయ్దము లరయుచు, నవసరమగునేని యాతని దెగనఱకుటకును, లేదా, యాతఁ డానాళము తన పెదవుల కెత్తులోపున నొక్క యుదుటున గలిసి యా క్రోవిని లాగి వేయుటకును దారుణముగ సంసిద్ధుఁడయ్యెను. వారిరువురిముందు నాఱడుగుల యెత్తును, ముప్పదియడుగులు పొడవునుగల శిథిలకుడ్యముండెను.

వారటులు పొంచియుండ, మేరీరాణి మందహాస విరాజితాననయై తనవారల కుత్సాహము గొలుపుచు సమీపించెను. కుడివంక హెన్రీ ప్రభువును, డాపల నాతనిజనకుఁడును నుండిరి. పరిశ్రమము వలనను, చిత్తముద్రేకించుట వలనను రాణి వదన మెఱ్ఱవాఱెను. రాజ్ఞీప్రణయియగు హెన్రీ యన్ననో! — వివర్ణవదనుఁడై తత్తరంబున నిటునటుఁ దిలకింపుచుండెను. రిజియోకూడ భయసంభ్రమాకుల చిత్తుఁడయ్యె,

సప్రసన్నతృప్తుఁడై గంభీరముగనుండెను. మేరీరాణి యాగోడ సమీపించెను. శూరుని చిత్తసంక్షోభము సహస్రాధికమయ్యెను. అతఁ డనిమిష నయనుఁడై కాంచుచుండ, రాణియు మేరీచాకొష్టయమును, శూరులును క్రమముగాసాగిరి. గాల్డిశూరుఁడు వైరినాయకుఁడగు ఆర్గీలుప్రభునిఁ గనిపెట్టుచునే యుండెను : అతఁడానాళము పూరింపలేదు : చేయి కదల్పలేదు : రాణి నిరపాయముగా నాతావుదాఁటెను : శూరునారాటము చల్లారెను. ఆర్గీలుప్రభు వీఁక నాళము పూరించినను రాణిని హెచ్చరింపవచ్చును: ఆమె శీఘ్రపలాయన మొనరించి యపాయము దాటవచ్చును. అంతనాప్రభువు నిశ్వాసించి హృదయసంక్షోభ మచ్చుపడునటు లిటు లనెను — "ఈనాళము ప్రయోగింపకుండు టెంతయు బాధాకరము."

గాల్డిశూరుఁడు నిజమానసోద్రేక మడంచుకొని యథానిశ్చలస్వరమున నిటులనెను — "ప్రభూ ! నాకీఁక సెలవిమ్ము; నాసందేశము చాటలు ప్రభునకుఁగూడ నివేదించి కృతకృత్యుఁడఁ గావలయు."

"సాధ్యమగునా ? రాజ్ఞీపరివారముకంటె ముందుగ నదినిదాటవలయు. వారినిఁ దప్పించుకొనుటకై దూరతరమార్గమునఁ బోవలయునే."

"ఎటులుంగుదు. ప్రభూ! ఉత్తమ జవనాశ్వము దయసేయుదేని, వాయువేగమునఁబాఱి కృతకృత్యుఁడఁ గాఁగలను."

చిత్తము విగతానుమానమగుటవలన నాప్రభువు శూరుని విశ్వసించి, మఱియొకదానింగాక, ప్రశస్తమగు తన హయరాజమునే యాతనికొసంగెను. గాల్డిశూరు నానందము నిరవధికము. ఐననాతఁడు గాంభీర్యధుర్యుఁడై తదపాయస్థానము వీడనున్న సమయమునఁ గినరాసు నగరమార్గమునుండి యొక రౌతు రయమ్మున నరుదెంచెను. వాఁడు మన్త్రిప్రభు దూత. వానిని దవ్వుననే గుర్తించి గాల్డిశూరుఁడు తన కవచమును మోముపై లాగుకొనెను. ఆర్గీలుప్రభు వుద్రిక్తచిత్తుఁడై యిటులనెను — "పాలెన్సు నామధేయా ! ఒక్కక్షణమాగుము. [illegible]

ప్రభు [illegible] [illegible] నా [illegible]!

[illegible] [illegible] [illegible] [illegible] సాహసము [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] గాడ్జిసరాయుని [illegible]

ప్రభువు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] అనుసర

విన్నవించెను — "[illegible]! ఇతఁడు [illegible] బంధీ

కృతుఁడైన [illegible]! ఎట్లు [illegible]!"

నాఁడు [illegible] గాడ్జిసరాయుని [illegible] [illegible] పరిణాం

కుశములు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. వంచితుఁడైన [illegible] ప్రభువు క్రోధానలతప్తుఁడై నాశము బూరెం చెను. తోడనే, [illegible] [illegible] రక్షించి నిరపాయముగాఁ బాఱిన యా వీరుని వెన్నాడుటకు సేనకులు సంసిద్ధులైరి. కాని, ప్రయో జన మేమి!

గాడ్జిసరాయుఁ డతిఁడయున్న రాజ్ఞీపరివారంబును జూసెను. అతని హాయము క్రొత్తదైనను, అరుణపింఛవిరాజితమై తళతళ దీపించు గవచమును దవ్వునఁ గాంచినంతనే యాతని గుర్తించి తత్పరిజను లెంతయు సంతసించిరి. రాజ్ఞీసాహాయ్యార్థ మాతఁడు పనుపుగొన్న వీరు లాతని నభినందించిరి. అతని నా కార్యమునకు నియోగించిన మేరీ సతను నస్య కృతజ్ఞతాపూరిత వీక్షణముల నాతని నుగ్గడించెను. ఆవీరుఁడంత భావగర్భిత వీక్షణంబులు రిజియోమహాశయునిపై (బఱపి, రాణిని సమీపింపించెను. ఆమెయు నాతనిఁ జేరుమంజెను. ఆవసరమున రాణి కృతజ్ఞతా స్నేహభావబంధుర మందహాస మొనరించి యాతని నుగ్గడింప నారంభింప, వీరుఁడిట్టులనెను — "మహారాణీ! నిన్ను వారింపసాహసించితి, క్షమింపుము. క్షణమాలసింపరాదు. మందగమనమున నీప్రాంతమునఁ బడయక, శీఘ్రముగ వెడలుట క్షేమకరము. నేనన్ననో! తత్క్షణము

[illegible] ”

గాల్డ్రీశూరుఁడు [illegible] నాథుఁడై
రాణి [illegible] ముగ
[illegible] జేసెను.
[illegible] యుండెను.
[illegible]
గాల్డ్రీశూరుఁడు [illegible] నాథుఁడై
యనుండగ [illegible] మర్రే ప్రభు
సోదరియు [illegible] జేసియుండిన [illegible]
సరిపోయెను. కాని, ‘చాటలు’ ప్రభువు [illegible]
మందే యుండవలయు. [illegible] నాపరి
పరమును [illegible] తాత్కాలికముగాఁ బొడచూపి యూతనిం జుట్టి
ప్రశ్నించిరి. [illegible] యాకృతిఁగాంచి,
యాతఁడే నాయకుఁడగు ‘చాటలు’ ప్రభువుగావలయునని శూరుఁడు
గుర్తింపఁజాలెను. ఈ ప్రభువు మేరీరాణి యవ్యక్తరాలై యుండిన
కాలమున రాజ్యభారము వహించి శ్రద్ధాళుఁడై విశ్వాసబద్ధుఁడై మెలఁగి
యుండెను: రాణి యీ కారణమునఁ దాను రాజ్యాధిపత్యమువహించి
నంతనే యాతనికి “డ్యూకు” నాఁబడు నత్యున్నతబిరుదము నొసంగి
బహూకరించెను. అట్టివాఁడిపుడు కృతఘ్నుఁడై రాణిపైఁ గత్తికట్టెను.

గాల్డ్రీశూరుఁడు ఆర్గీల్లుప్రభునాశ్రయము నారోహించి యుండుటచేతను,
మర్రేప్రభు ముద్రికఁ బ్రదర్శించుటచేతను చాటలుప్రభు వనుమానిం
చుట కవకాశము లేకపోయెను. ఆ నాయకుఁడు త్రిశతసేనాధినాథుఁడై
యల్పసేనాపరిరక్షితయగు రాణిం బట్టుటకెంతయుఁ జాలియుండెను.
ఐన నాతఁడు గాల్డ్రీశూరుని మిథ్యాసందేశము విశ్వసించి ససైన్యముగ
నాతావు రయమ్మున వీడి తన యావాసము జేరఁబోయెను. రా

మార్గము నిర్మాపకోపాయమ్మును.

ఆక్రీలు [illegible] మహ్హ్రప్రయాణ్మములు [illegible] కాని, [illegible] రించిన మహా[illegible] [illegible] లగునకి '[illegible]' [illegible] [illegible] తన్ని [illegible] [illegible] మార్గపరి శ్రాంతమున [illegible], మధ్యాహ్నమును [illegible] ననియూ తెలియవచ్చెను. [illegible] కేమియుండో [illegible], నానావిధ తరుగుల్మ[illegible] సమృద్ధము మనోహరోద్యానవనమును విహరింప బోయెను. ఒక [illegible] భ్యంతరమున నొక మిథునమును, గొం డొకమూరమున [illegible] మిథునమును గాన్పించెను. [illegible] లిద్దరును మేరీరాణి చెప్పెలులగు 'చేతను' 'స్మైలింగు' నామధేయాలు. మేరీ చతుష్టయములోని వారలే సందేహములేదు. వారు మార్గపరి శ్రాంతలయ్యు [illegible], ప్రణయిసందర్శనోత్సాహమున నట్టి [illegible] మ్మును సరుదెంచి యుండురు.

౯

'మేరీ చేతను' తోడ సరసాలాపములాడు పురుషుఁడు నలుబదేండ్ల ప్రాయపువాఁడు. వాని మూర్తి సమున్నతము. ఆకృతి మనోహరము. వేషభాషాదు లాకర్ణణీయములు. రెండవసుందరి ప్రాయము ముప్పది యేండ్ల సరసుఁడు మోఁకరించియుండెను. మొదటిపురుషుఁ డటు లర్థియై మోఁకరింపక గంభీరాననుఁడై నిజప్రణయినీ శ్రవణమునఁ బ్రణయ సుధారస మొలికించుచుండెను.

అట్టి ప్రణయంపు దావుల నుండుట తగదని యెంచి, యుదారమన స్కుఁడగు గాల్డిశూరుఁడు వెనుదిరిగి యారామము వీడి మందిరప్రవేశ

సంభాషించునంతలో రిజియో మహాశయుఁ డెదురాయెను — "ఓ మహాశయా! భవదాగారమున కరుదేరనుంటిని: నీవే గాన్పించితివి. కాని, మార్గాయాస మపనయించుకొందు వనుకొంటినుమా."

"శూరాగ్రణీ! వయసుమీఱినవాఁడ నయ్యుఁ బ్రకృత క్లిష్టపరిస్థితు లనుబట్టి యువకునివలెఁ బనిసేయఁగలను సుమా, కాని, నీవు కినరాస ప్రాంతమున పొంచునట్లు వడివడి డాసినపుడు నా వంక భావగర్భితముగఁ దిలకించితివి. కాన, శిథిల దేవళ ప్రయాణము ఫలప్రదమయ్యెనని గ్రహించితిని. తదభిప్రాయ మెఱిఁగింపుము."

"నిక్కము. మఱ్ఱేప్రభు సోదరియగు మేరీ కన్య నటుఁగాంచితిని. ఆమె యెఱింగించిన రహస్య మమూల్యము. మహాశయా! తుఱియొకటి: కినరాసనగర ప్రాంతమున రాణిని బట్ట నరుదెంచిన మాయావి మఱ్ఱే ప్రభువే! వాని వెంట నరుదెంచిన శూరులు పలాయన మొనరించిరి గదా. నేను మాత్ర మా ప్రచ్ఛన్ననాయకుని వెన్నాడి, దంద్వయుద్ధమునకుఁ దలపడి, వానిని నేలఁబడవైచితిని. ఆ ద్రోహి మఱ్ఱేప్రభువని వ్యక్తమాయెను. నేనాతని ప్రాణముం గొనమి, యాతఁడు కృతజ్ఞుఁడై తనముద్రిక నొసంగెను."

అనంతర మా శూరుఁడు బహుసేనా సమన్వితులై దుష్టసంకల్ప ధురీణులై వేచియుండిన 'యార్గీలు, చాటలు' ప్రభులను దాను వంచించిన తెఱఁగంతయుఁ దెలియఁబఱచెను. రిజియో మహాశయుఁడు విస్మయ విస్ఫారితనయనుఁడై యాలించి యామహోదారశూరశిఖామణి కరం బందుకొని సావేశముగా నిట్లనెను — "శూరాగ్రణీ! నీవీదేశము జొచ్చిన ముహూర్తము కడుశుభావహము. కేవలము దైవికము! నీవు ప్రచండమారుతో ద్ధూతభయంకర జలరాశిం బడియు మడియకుండ దైవముచే రక్షింపబడుట పరసేవాపరత్వమునకే గావలయు! నీవస్మ ద్దేశస్థుఁడవగుటవలన నేను ధన్యుఁడను!"

రిజియో మహాశయుఁ డటు లనేకవిధముల నాతనినభినందింప, గార్డి శూరుఁడు సముచితముగ బదులాడి మఱియు నిటులనెను — "మహా శయా! మహారాణి ప్రశ్నించునెడ నే నెట్టి సమాధాన మీయవల యునో సెలవిమ్ము." రిజియో మహాశయుఁ డిట్లుబదులాడెను.—

"చెప్పితిఁగదా! — రాజ్ఞీసేవాపరాయణయగు మస్త్రీసోదరినిఁ బలంచి మస్త్రీప్రభుని సాధ్యమగునంతవఱకు మఱుఁగు సేయవలయు. కాని, యుపాయపరిష్కృతయై యుండిన రాణిని నీ వెట్లు తప్పించితివో మాత్రము తప్పక విశదీకరింపవలయు."

అంత గార్డిశూరుఁడిట్లనెను —

"రిజియోమహాశయా! ఒక్కవిషయము చెప్పమఱచితి. నేనిట్టి కార్యభారము వహించుట మేరీ సేతను ప్రేరణమునసుమా."

"మిత్రమా! మేరీ సేతనునంటి మేధావంతురాలును రాజ్ఞీభక్తిపరా యణయు నింకొక తెకానరాదు. ఏకన్నియ వివాహార్థము మహోపాయ ముల కోహటింపక మేరీరాణి యిటులరుదెంచెనో యామేరీకన్నియ— లివింగుస్టను నామధేయురాలును తత్సమానగుణవంతురాలు. ఆ యున్న మిన్న శూరబిరుదాంకితుఁడగు 'జానుబెల్ట్రీసు' ను బరిణయమాడ నున్నది. తన్మహోత్సవ దర్శనాగత ప్రముఖులనుఁ గాంతువుగాక. ఎర్లు బిరుదాంకితుఁడగు మేరీఫ్లెమింగు జనకుఁడు, తద్బిరుదధుర్యుఁడగు మేరీ సేతను జనకుఁడు, శూరబిరుదధారియగు తామసు రండల్ఫును—"

"ఆంగ్ల రాయబారియా?"

"అగును: ఆతంత్రజ్ఞుఁడే. వాని సహచరుఁడగు హెన్రీశూరుఁడును అరుదెంతురు."

"జగత్ప్రసిద్ధులగు నాంగ్లతంత్రజ్ఞులను గాంతునుగాక. కాని, మహా శయా! ఈవివాహకారణమున మేరీ చతుష్టయము కొఱఁతవడుగదా, ఇఁక మేరీత్రయమే దక్కియుండును."

"రాణి యాశ యంత దీర్ఘముగలది. నిన్నటిదినము పెద్దనగరమునం దాయమ యీవిషయము ప్రసంగించెను. మిత్రమా! నీవద్ద దాప నేల? ఆబాలగోపాల ప్రఖ్యాతమగు మేరీచతుష్టయము శుభావహ మని రాణి విశ్వసించును. కాన మఱియొక కన్యను రయమున్న నరసి యాలోటు పూరింపఁగలదు. ఏమి! ఘంటానినాదము వినవచ్చెడినే — మనమిఁక విందునకు సిద్ధముగావలయు."

"మహాశయా! ఈశుభసమయమున కనువగు దుస్తులులేవే!"

"మిత్రమా! చెప్పమఱచితి — క్షమింపుము. కన్యాదాతయగు లివింగుస్టనుప్రభువు నీకై నీమందిరమున నాయితపఱచియేయుంచెను. నీవన్యథా తలంపవలదు."

అనంతరము వారిరువురు పరస్పరము సెలవుగైకొను సమయమున రిజియోమహాశయుఁ డిటులనెను — "శూరాగ్రణీ! మఱియొకమాట తెలుపవలయు — క్షమింపుము — ఏకదేశస్థులము — మిత్రులముగదా. ఘోర నౌకాప్రమాదకారణమున ధనహీనుఁడవైయుందువు: వలయు ధనము గైకొనుము —"

"మహాశయా! అవసరమగునేని తప్పక పరిగ్రహింతును. నీచిత్తము కరుణార్ద్రము. ఆ ఘోరాపాయము సంభవించినపుడు, కొంత ద్రవ్యమును వెలగల యాభరణములను దక్కించుకొంటిని. కావున, నాకు ధనాభావములేదు. మనము మిత్రులమంటివి. ధన్యులము."

తోడనే, చిత్తము కలంగ, నయనముల నశ్రువు దీపింప, నామంత్రి పుంగవుఁడు కంపితస్వరంబున సావేశముగా నిట్లనెను — "ఈ దేశమున నాకు మిత్రులరుదు. సవివేకముగా నాస్వభావమరసి, నాపై గౌరవాభిమానములు గలవారి సంఖ్య యత్యల్పము. మిత్రమా! నే నేకార్య మొనరించినను, కేవలధర్మైకచిత్తుఁడనై యుందునని నీవు కనిపట్టుచుంటివి గదా. ఇంకను గనిపట్టఁగలవు. రాజ్ఞీక్షేమమునకై నాప్రాణమైన

నర్పించెదను. ఏమందువా? చూడుము! నా కుయూప మనస్వ్యాకరము. చాలకాలమునుండి క్రూరమైన ప్రజాదూషణ హేళనములకుఁ బాత్రుఁడనై యుంటిని. ఉత్తమప్రభువులును అల్పసేవకులునుగూడ నన్ను మిక్కిలి యవమానించుచుండిరి. ఒకనాఁడు నాబాధ యతిమిక్కుటమై దుస్సహమయ్యెను. దుర్భరదూషణ తిరస్కారభరమ్మునఁ గ్రుంగి, కుమిలి, కన్నీటిచే హృదయానలమార్పి యూఱటగాంచవలయునని నిర్జనమైన మూలకుఁ బోవుచుండ, మధుర మందహాస చంద్రికలు వెదచల్లు దేవత సాక్షాత్కరించి, యనునయించి, నాకు ధైర్యముగఱపెను. నాదైవము రాణియే యని చెప్పవలెనా? అట్టిమహారాజ్ఞియెడల నామరణము కృతజ్ఞుఁడనై యుండవలదా? ఎన్నడైనను వెనుకటిబాధలు గృధ్రవ్రాతమువలె నా మానసముఁ బర్విడునేని, అనలఝరివలె నాహృదయమునఁ బ్రవహించునేని, రాణిచూపు దయాభిమానములను దలంచుకొని యూఱడిల్లుదును. పరమోపకారప్రదాయినియగు మహారాణికై యీప్రాణము ధారపోయవలదా? నాహృదయమునఁ గృతజ్ఞత తప్ప వేఱుభావములేదు. రాజ్ఞీసేవయే నాకు లక్ష్యము, నాజీవితాశయము!"

రిజయోమహాశయుఁ డట్లు తనహృదయము వెల్లడించి, శూరుని కరంబందుకొని సావేశముగా, సాభిమానముగాఁ బీడించి వడివడి వెడలెను. తదీయ సుజనహృదయ నిర్గతవాగ్ఝరీ కారణమునఁ జిత్తము కలంగ నాతని నట్టెతిలకింపుచు గాల్డిశూరుఁడును నాదెసఁబోయెను.

శూరుఁడు తనయాగారము జొచ్చెను. తనకు రిజయోమహాశయు దర్శనము చేయించిన యాతోల్లిటి కుఱ్ఱఁడే యట బహువిధములగు దుస్తుల నాయితపఱచి శూరునికొఱకు నిరీక్షించుచుండెను. శూరుఁడు తదవసరోచితముగ వస్త్రధారణ మొనరించెను.

అంతలో నాహ్వానఘంటారవము వినవచ్చెను. తోడనే తద్భవనాం

[illegible] భోజనాగారము [illegible] సంకీర్ణమయ్యెను. [illegible] లివింగుస్టనుప్రభువు [illegible] సమేతో. సుస్వా గత [illegible] బంధాలంకారములు [illegible] — [illegible] స్వీయ జనసమూహముగా మందిరము ప్రవేశించెను.

[illegible] నెన్నని మొంగపులు [illegible] సమర్పిన [illegible] మేరీరాణి యలంకరించెను. [illegible] పుష్పగుచ్ఛములును [illegible] వివిధ [illegible] సమృద్ధములగు [illegible] సుభోజ [illegible]. అపూర్వవైభవ సమన్వితమగు [illegible]

రాణితోనెంతో గార్యదర్శియగు రిజియోమహాశయుండును, ఆప్రక్కను గాల్బ్రెయిత్‌దంపతులుగూడ నుండిరి. రిజియోమహాశయుఁ డల్లన నాతని శ్రోత్రమున నిట్లనెను — "నేఁటి యుభయ వార్తావిశేషములు రాణి కెటిఁగించుట కవకాశము లేకపోయెను. ఐనను, ఈపెండ్లిసందడి యగు నంతలనె నీకుఁ బ్రత్యేకదర్శన మొసంగెదనని రాణియే సెలవిచ్చెను. నీ వొనరించిన సేవ మహారాణి విస్మరింపఁ జాలదు."

"ఈ వివాహమహోత్సవ మెప్పుడగును?"

"మూఁడుగంటలకు. రాణి పదిగంటలకే బయలు దేఱెనేని, యీమందిరము నాలుగైదు గంటలకుఁ జేరియుండును. పెండ్లి పెద్ద సర్వసన్నా హము లొనరించి సిద్ధముగా నుండియుండును: ఆవెంటనే వివాహము శోభాయమానముగా జరిగెడిది. అట్లుగాక, రాణి ప్రభాతముననే ప్రయాణ మొనరించి, పదిగంటలకే ప్రత్యక్షమగుటవలన లివింగుస్టను ప్రభు వాశ్చర్య సంభ్రమాకులుఁడై పెందత్తరమున స్వాగతమిచ్చెను. కల్యాణము మూఁడుగంటలకు కాఁగలదు. శూరాగ్రణీ! అడుగ మఱచితి — నీకు వరునితోడఁ బరిచయమయ్యెనా?"

"ఈమందిరముఁ జొచ్చు సమయమున నిప్పుడే పరిచయమయ్యెను. శూరబిరుదాంకితుఁడును, బెల్ట్రీసు నామధేయుఁడునునగు వరుఁ డుదార

హృదయుఁడని స్ఫురించెడిని. ఈవివాహము శుభప్రదము కాఁగలదు."

వధూవరు లొకపల్లె చెంత సుఖాసీనులై యుండిరి. మేరీచతుష్టయము నందలి సేతనుకన్యయును నచటనే కాన్పించెను. ఆప్రక్క నాసీనుఁడై యుండిన కులీనుఁ డామెజనకుఁడు. ఆమె రెండవప్రక్క నుపవిష్టుఁడై యుండినవాఁడు తదీయ వివాహకలాపమునకు సూత్రధారుఁడగు నాచార్యుఁడు. ఆయా విషయములను రిజయోమహాశయుఁడు తెలుప, గాల్డిశూరుఁ డిటు లనెను. —

"విద్యారూప విభ్రాజితయగు సేతనుకన్య తదుచిత యువజనుని యండనుండక వృద్ధజన మధ్యమున నుండనేల ?"

"ఈమేరీకన్య జ్ఞాని, వివేకవతి: వృథావినోదాదులకు దొరఁకొను నదికాదు. ఇట్టి భక్తిపరాయణురాం డ్రనేకు లుందురుగాక !"

రిజయోపలుకులు భావగర్భితముగ నుండెను. అంత, శూరున కొద్దియో స్ఫురణకు వచ్చెను. తోడనే యాతఁ డిటునటుఁ బరికించెను. తా నుద్యానవనమునఁ గాంచిన మేరీద్వయ మొకబల్లముందు శూరునకు నయనగోచరమాయెను. కాని, శూరుఁడు తన్మందిర ప్రవేశ మొనరించునరికి వారందులేరు. కాన, వారిపుడటఁ దోఁచినంతనే యాతఁడు విస్మయ విభ్రాంత చేతస్కుఁడాయెను. ఆరామాంతర లతానికుంజ ములపొంత సరసాలాప పరాయణులై యామచ్చెకంటులతోడ విహార మొనరించిన యాంగ్ల రాయబారులు వారిప్రక్కనే సుఖాసీనులై యుండిరి! గాల్డిశూరుఁడు వారిగుఱించి ప్రశ్నింప, రిజయోమహాశయుఁ డిట్టు లనెను —

"శూరాగ్రణీ! మేరీ సేతనుకన్య చెంతనున్నవాని నెఱుంగవా? [illegible]రులతోడ సరసప్రసంగ మొనరింపుచు, వికావికహాస మొనరింపుచునే హృదయభేదన మొనరింపఁజాలు నా మాయాప్రవీణుఁడు — ఆకుటి[illegible] [illegible] డాంగ్లరాయబారి, శూరబిరుదాంకితుఁడు. రెండవవాఁ[illegible]

హేస్ట్రీనామధేయుఁడు ; ఆతఁడును నాంగ్లరాజకుటుంబీకులకు సన్నిహితుఁడే.''

గాడ్డిన్‌కాంపుఁడు చింతాపరుఁడాయెను. ఛాయాసన్నిభముగ నిరంతరము రాణి పంటనుండు నెచ్చెలులు బద్ధవైరులగు నాంగ్లరాయబారులను కలసియుండుట విపరీతముగ, నసంబద్ధముగ నుండెను. కనను, జన్నీసులు తదనురూపసంతతుల చేత ప్రేమింపరాదని ఊహించుకొని యాతఁ డిట్లు ప్రశ్నించెను -- "మహాశయా ! రాణి మత్తియొకవ్వరు మేరీ సఖులను గొల్చువు గాంబోలు!"

"అట్లు తలంపవలదు. ఆకన్నియ లట్లు చెవియొగ్గి తత్ప్రణయసంభాషణ నిమగ్నలైనటు లున్నను, దృఢమనస్కలు. అబలలగుటచేతఁ దత్సహజచాంచల్యమునకు లోనైనను, కేవలము తాత్కాలికము, ప్రమాదరహితము.''

కాని, యారామమున వారి ప్రణయవిహారము కనులారఁగాంచిన కారుఁడానృద్ధుని గాదసఁజాలక మిన్నకుండెను. పిదప మూఁడుగంటలకుఁ బూర్వమె హాయిగ జాగినెను. తదనంతరము, వివాహసమయ సముచిత వస్త్రధారణ మొనరించుటకు యతిథులందఱు వెడలిరి.

మూఁడుగంట లగునంతనే మనోహర గానారవము వినవచ్చెను. తోడనే యతిథులందఱుఁ దదనుకూల విశాలభవనమున కరుదెంచిరి. మేరీరాణి యిప్పుడు మేరీత్రయపరివృతయై యుండెను. వధూరత్నమగు నాల్గవ మేరీ సముచితాలంకారవిరాజితయై నిర్దిష్టసఖీజనమధ్యస్థయై వేఱొకమందిరమున వేచియుండెను. సుముహూర్తమైనంతనే వధువు సకలజననయనానందకరముగఁ బ్రవేశించెను. మేరీరాణి చారుతర సింహాసనాసీనయై యుండ, మంగళవాద్యములు శ్రవణానంద మొనరింప, నాచార్యుఁడు మంత్రోచ్చారణ మొనరింపుచు యథావిధమున నాశుభకార్యము గావించెను. వరుఁడగు బెల్ట్రీసునామధేయునకు నమేయ

నగు భార్యాలాభమును, మేరీరాణికిఁ బ్రియతమసఖీనష్టమును నొక్క ముహూర్తమునఁ బ్రాపించెను.

తదాగత మహాజనులందఱు నా దంపతుల నభినందించిరి. మేరీరాణి బాష్పనయనయై తన యనుంగునెచ్చెలిని డాసి సాభిమానముగ నాలింగన మొనరించి ప్రకంపితగాత్రయై యిట్లనెను —"నెచ్చెలీ! బాల్యము నుండియుఁ గలసిమెలసి యుంటిమి. నిశ్చలప్రేమాభిమానములతోడ నన్ను సేవించితివి. ఇట్టి స్నేహపాత్రవు పత్నీధర్మనిర్వాహణము చక్కఁగ నొనరింపఁగలవు." అంత నానూతనవధువు రుద్ధకంఠయై సముచితముగాఁ బదులాడెను. మంగళగానారవము మఱల వెలువడినంతనే యాయా జనులందఱు నాభవనమునుండి సక్రమముగా వెడలిరి.

గాల్ట్‌శూరుఁడును దనమందిరమునకుఁ బోయి రాజ్ఞీసందర్శనచింతాపరాయణుఁడై యిటునటుఁ బరికింపఁ బ్రశస్తవినీలవర్ణాంచితమగు చిన్నమందస మాతనిబల్లపై గోచరించెను. దానిచుట్టు నొక పట్టుదారమును, ఆకొనయందు ముద్రవైచిన చీటియు నుండెను. శూరుని విలాసమే యందుండెను. అతఁ డాముద్ర విప్పి, యందలి తాళముదీసి, తదపూర్వపేటికం దెఱచినంతనే, యందు మనోహరమగు పట్టుచేలాంచలము నేత్రపర్వ మొనరించెను. శూరుఁడు విస్మయానందపరవశుఁ డయ్యెను. అందుఁ గాన్పించిన పత్రికయం దిట్లుండెను — "నిరుపమాన సత్యౌదార్యమేధాగుణ విరాజమానుఁడగు శూరశిఖామణికి స్నేహ పూర్వకముగా సమర్పించు బహుమానము." — నిజమనోహారిణియు, మత్ప్రభు సోదరియు నగు మేరీకన్యయే కావలయునని యెంచి యుప్పొంగి తదవసరావేశమున శూరుఁ డా రుమాలును ముద్దాడెను. కాని, ఆ యమూల్యబహుమాన మచటి కెట్లు వచ్చెను? మేరీకన్య యెట్లు పంపఁజాలెను? దురవగాహము. అంతలో నెవ్వరో తలుపుఁదట్టిరి. శూరుఁడు వడివడి నాప్రియలాంఛనము మడిచి పెట్టెయందిడి తాళము వైచి ద్వారముం దీసెను. రజియో యరుదెంచెను.

రాజ్ఞీదర్శన మొనరించుటకు శూరుఁడు సంసిద్ధుఁడయ్యెను. వారిరువురు రాజ్ఞీమందిరము జేరబోయిరి. రిజియో మహాశయుఁ డిటులనెను. "మహారాజ్ఞీ! మత్ప్రభు నుదంతము మఱుగుపఱచవలసిన యవసరము తీరిపోయినది. ఏమన, పరిస్థితులు విషమించుటచేత నాప్రభువు నిస్పృహాజెంది 'స్టర్లింగు' దుర్గమునకుఁ బాఱిపోయెను. తనతోఁబాటు విద్రోహుల నటఁగూర్చి—"

"ఏమి! ఆరహస్యకుతంత్రరచనాప్రవీణుఁ డీక రాణితోడ బహిరంగముగాఁ బోరాడఁ గడంగునా? కాని, నీ కీ సమాచార మింత శీఘ్రముగ నెట్లు తెలిసెను?"

వారంతలో రాజ్ఞీమందిరము సమీపించిరి. కాన, రిజియో ప్రత్యుత్తర మీయలేదు. వారు కక్ష్యాంతరములు గడచి, మేరీత్రయ పరివృతయై, సుఖాసీనయై యుండిన మహారాణిని సందర్శించిరి. గాల్డీశూరుఁడు సగౌరవముగాఁ బ్రణామమాచరింప, నాదయాస్వరూపిణి యవిరళమణిదీపితమగు తనకోమలకరాబ్జ మాతనికందిచ్చి యిటులనెను —

"గాల్డీశూరాగ్రణీ! నేఁటి కార్యపరంపరాయాస మధికముగనున్నను, నీ వొనరించిన యపారసేవకు నభినందింపవలయునని నిన్ను రప్పించితి, ఆ సమచారమంతయు నాకిపుడే తెలియవచ్చెను. నిన్ను నుషఃప్రయాణమునకుఁ బురికొల్పినది మేరీసేతనుకన్య యనియుఁ దెలియవచ్చెను. నినుఁబోలు, నిర్వ్యాజోపకారపరాయణుని బహూకరించెద ననుట హాస్యాస్పదము, యగౌరవప్రదము కూడను. ఈ స్కాట్లాండు దేశాధీశ్వరి నీ కప్పుపడి యున్నది!"

"దేవీ! భవదీయ కరుణామయసంభావనయే నాకుఁ దగిన బహుమానము. మఱియు, నీమేరీసేతనుకన్య నెంతయుఁ గొనియాడవలయు. ఆమె హెచ్చరించుటవలననే నేను సేనలఁ బ్రోవుసేయఁ జాలితిని. దేవీ తాదృశవిశ్వాసబద్ధురాండ్రు నిరంతరము నీచుట్టు నుండుదురుగాక!"

రాణి తన కృతజ్ఞతం దెలిపి, రిజియోతోడ నిట్లనెను — "ఆర్యా! మేరీచతుష్టయమునకుం బోకచో నొకతె లోపించెను గదా. ఆ లోప మిప్పుడే తీర్చివేయుదము."

తోడనే మహామంత్రిపుంగవుడు వెడలెను. రాణి తన మేరీచతుష్టయమును గుఱించి శూరునితోడం బ్రస్తావించుచుండ, రిజియోమహాశయుడు చతుర్థమేరీ సహితముగా నరుదెంచెను. రాణి యామె నాహ్వానించెను. శూరుండెవ్వనో! విపరీతసంభ్రమాశ్చర్య పరవశుడాయెను. ఆతని హృదయమందిరమున నాసనమేర్పఱచికొనియున్న మేరి దర్శనకన్యయో చతుర్థమేరి!

౧౦

ప్రభాతమున దూరశిథిల దేవాలయ ప్రాంతమున గోచరించిన యాదివ్య మోహనవిగ్రహ మిచటి కెట్లరుదెంచెను? వివాహమాడిన మేరీస్థాన మున సత్త్రప్రభు సోదరినే రాణి రావించెగా! శూరునకు మహాశ్చర్య ముగ నుండెను. ఇంద్రజాలమువలె వింతగ, విపరీతముగ, నాశ్చర్యకర ముగ నుండెను. సుందరాంగి యగు నా మేరీకన్య రోజారుణారంజిత కపోలయై, యపార భయభక్తి సంభ్రమ వినమ్రతలొప్ప, నా మహా రాణికిం బ్రణామ మాచరించెను. శూరుం డానందపరవశుండయ్యెను. చిత్తమెంత యుద్రేకించినను, సమయజ్ఞుండగు శూరుడు రాజ్ఞీసమక్ష మున గంభీరముగ నుండెను. ఆ వనితామణి మందహాసవిరాజిత వద నయై, క్రొత్తనెచ్చెలికి సాదరముగాం దన కరాబ్జ మందిచ్చెను. రిజియో మహాశయుండు శూరుని శ్రవణమున నిట్లు చెప్పెను —

"మిత్రమా! సత్త్రప్రభు సోదరీచరిత్రయంతయు రాణికిపుడు తెల్లమై నది. ఈ కన్నియ రాజ్ఞీ భక్తిపరాయణయై భ్రాతృవంచన మొనరించె ననియుం దెలియవచ్చెను. పరిస్థితు లిట్టి పరిణామము గాంచెను. సత్త్ర సోదరి స్వయముగ నీకీ విషయము విశదీకరింపంగలదు."

తుద పలుకు శూరున కెంతయు నుల్లాసము గలిగించెను. అంతలో రాణి సన్నయొనరింప, రిజియో యాగదిని విడెను. సత్త్రే సోదరినంటి భక్తిపరాయణను, స్వార్థత్యాగినిని నరసింహుల తానెంతో యభినందించు, గాల్డ్రి శూరుని మఱియొకసారి కొనియాడి, రాణి నిజశయనగృహాభిముఖయై యా మందిరము విడెను.

రాణి వెడలినంతనే గాల్డ్రిశూరుఁ డిట్లనెను — "రిజియో మహాశయా ! పరిస్థితులు విషమించె నంటివే — "

"శూరాగ్రణీ ! తాళు, తాళు. మీ రిపువు రచించిన సాహస కృత్యము లనేకములు గలవు. మీ రిపువునుగలసి పరస్పరసంభాషణమునఁ దృష్టిగాంచనగును. ఒకక్షణ మాగుము — ఇదే యరుదెంచువాఁడను."

రిజియో నిష్క్రమించెను. గాల్డ్రిశూరుఁ డిట్లు తలపోసెను — "ఈ మేరీకన్య నా కనాదరణీయురాలు కాదని యీ మహాశయుఁ డెఱుంగఁడు గాఁబోలు. మఱియు నా పేటి నీతఁడు తప్ప మఱియెవరు నా గది యందుంచఁగలరు? కాని, యెంత పొరపడితిని ! తత్కరుణాకటాక్షలబ్ధమగు నా మనోహర చేలాంచలముఁ దాల్చియుండినచో నీమహాశయుఁడు సంతసించుఁగదా."

అంతలో రిజియోమహాశయుఁ డరుదెంచి, యరగంటలో నా రానుమున మేరీకన్యను గాంచవచ్చునని తెల్పెను. శూరుఁ డెంతయు సంతోసించి యిట్లు ప్రశ్నించెను — "తన సోదరి తను వంచించెనని మర్రే ప్రభువు కనుఁగొనెనా?"

"కనుఁగొనెను. ఆ కారణముననే యామె తన బంధుజనంబుల వీడి యిటు రావలసివచ్చెను. కాని, యా కన్నియ రాజ్ఞీ నిరంతర సాన్నిధ్యముకొఱకుఁ జిరకాలమునుండియుఁ బరితపించుచుండెను. నేఁటికి సిద్ధించెను. శూరాగ్రణీ ! నే నిక రాణిసన్నిధికిఁ బోవలయు."

గాల్డిశూరుఁ డంతఁ దన యావాసమునకుఁ బోయి యాపట్టుదుమాలును సగర్వముగ ధరించి నిజమనోహారిణీ సందర్శనమునకు సంసిద్ధుఁ డాయెను. అపు డాఱుగంట లగుటచేత, నతిథులందఱుఁ దండోపదండములుగ నారామవిహారార్థ మటు వెడలుచుండిరి. మనశూరుఁడు వారి నందఱను దప్పించుకొని, మంత్రి సోదరికొఱకు సంకేతస్థలమున వేచి యుండ, నా మేరీకన్య యొకద్వారమునుండి యరుదెంచెను.

మేరీకన్య సుందరమందహాసవిరాజిత ప్రసన్నవదనయై యుండి నట్టులె తోఁచి, తత్క్షణము తద్విరుద్ధాకృతిం దాల్చెను. శూరుని జూచి నంతనే యామె సగౌరవముగాఁ దన కరం బందిచ్చెనుగాని, తొంటి చనవు జూపకుండెను. శూరుఁ డా కోమలహస్తాబ్జము నుదయము నందు వలె సానందముగఁ జుంబన మొనరింపఁ గడంగ, నా మానవతి వదల్చుకొని, సగౌరవముగ, సగర్వముగ, నిరాదరణసూచకముగ నొడలు విఱిచెను. శూరుఁడు కారణ మరయఁజాలక భ్రాన్తుఁడెను. అయ్యది యబలాజన సహజ చాంచల్యము గావలయునని భావించి యాతఁ డిట్టు లనెను — "మానినీ! భవదీయ సందర్శనభాగ్యము కలిగినందులకుఁ గృతజ్ఞతం దెలుపునంతమాత్రమునఁ గినియుదు వేని క్షమింపు —"

"అంతమాత్రమునఁ గినియుదానఁగాను, కులీనయగు కన్య యొక సామాన్య విషయమును బాటించి యాగ్రహాయత్త యగు నని భ్రమింపకుము."

ఆమె గంభీరవచనము దుర్గ్రాహ్యముగనుండెను. శూరుఁ డనిమిష నయనుఁడై తత్సుందరీవదన పరిశీలన మెంతయొనరించినను, నిరర్థక మాయెను. ఆమె నునుజెక్కులు పాండురములై యుండెను. మూర్తి నిరాదరణసూచితమును, మానినీ సహజ గర్వ గాంభీర్య విస్ఫురితమును నై యుండెను —

అంతలో నొకయూహ పొడమ, శూరుఁడిటులనెను — "సుందరీ!

ఇప్పు డీ యుత్తరీయము ధరించుట పాడిగాదని యాగ్రహింతువు ? — ”

“ శూరాగ్రణీ ! నా రాకకు ముఖ్యకారణ మెఱింగించెద — ఉపోద్ఘాత మనవసరము — ఆలింపుము. మహారాణికి నీవు మఱియొక మహోపకారి మొనరింపఁగలవని విశ్వసించి, గౌరవాగౌరవములు విమర్శింపక నిన్నిటఁ గాంచుటకు సాహసించితిని. మత్ప్రభుని బల్లమీఁద రహస్యలేఖయుండెనని యుదయము జెప్పియుంటిఁగదా ! అద్దానిని నీవు తెమ్మంటివి. ఇయ్యదె — కైకొనుము. ”

ఆ కాంత యొకపత్ర మందిచ్చెను. తద్గ్రహణసందర్భమునఁ దత్కోమలీకరస్పర్శన సుఖ మనుభవింపవలయునని శూరుఁడాసించెను. కాని, యా మెఱుఁగుబోఁడి చయ్యనఁ దనహస్తము లాగికొని యథాగౌరవాంచిత నిరాదరణస్వరమున నిటులనెను —

“ శూరాగ్రణీ ! ఈపత్రము రిజియోచేతఁగాని, మఱియొకనిచేఁగాని నీకందఁజేయరాదాయని తలంతువు కాఁబోలు ! ధారాళముగఁ జెప్పెద నాలింపుము. — ఆమె స్వర మొక్క క్షణము కంపించెను — “ రాజ్ఞీ భక్తిపరాయణనై భ్రాతృవంచనమునకు దొరఁకొని యీజాబు దొంగిలించితిని. ఈ హీనకార్యము రిజియోమహాశయునకుఁ దెలియఁజేయుటకు లజ్జించి యరుదెంచితిని. ”

“ సుందరీ! నాపై విశ్వాసముంచితివి — ధన్యుఁడను. నిన్ను వంచింతు నని కలనైనఁ దలంపకుము. ”

ఆ ముహూర్తమున నామె విశాలవినీలనయనములనుండి వెలువడిన వీక్షణము వింతగ, దుర్గ్రాహ్యముగనుండెను — “శూరాగ్రణీ ! భవదీయ ధైర్యస్థైర్యములవలె భక్తి విశ్వాసములును నమోఘములని యెఱుంగుదు. కాన, నీకీరహస్య పత్ర మొసంగుటకు సంశయింపను. విద్రోహులను బ్రతిఘటించుట కియ్యది తోడ్పడవచ్చును.”

"సుందరీ! నాపై మాకుడ విశ్వాసముంచినందులకుఁ గృతజ్ఞుఁడను. కాని, నీయందిట్టి పరివర్తన మెట్లు కలిగెనో!"

"చెప్పెద నాలింపుము. మదీయపూర్వచారిత్ర మెఱుఁగుదువుగదా. ఉదయమున నాశిక్షలదేవళ ప్రాంతమున నను వీడి మద్భ్రాతృభవనమునకుఁబోతిని. కాని, యట నెంతయుఁ గల్లోలముగనుండెను. నాసోదరుఁ డరుదెంచెను — నీదు పలాయనము తెలిసిపోయెను — నీవు రోమునగరమునుండి కొనివచ్చి నా సోదరుని వశ మొనరించిన యాపవిత్రనాళిక యాతనికిఁ గానరాకపోయెను! నాపై ననుమానము తగిలెను. తుదకు నాదు వంచన తెల్లమాయెను. నేనట్టి సమయమున గృహమును జొచ్చితి. తోడనే, నాజననియు, సమస్త బంధుజనులును నన్నెంతయు నిందించిరి. నాసోదరుఁ డున్నాఁడో! తదవసర దుర్వార మహాగ్రహావేశమున నొడలెఱుంగక నన్ను నానావిధముల దూషించుటయేగాక తాడనమునకుఁ గూడ వెనుదీయని వాఁడాయెను."

"తాడనమా?" శూరుఁడు మర్భశాగ్రహానల తప్తుఁ డయ్యెను. ఆమె మగుడ నిట్లు చెప్పఁదొడఁగెను—

"ఆతఁ డటు లాచరింపనిచో నేనిట్టి హేయమంపుఁ జౌర్యమునకుఁ గడంగి యుండను. అటఁ దడయుదు నేని నన్నొక చీఁకటి కోణమున బంధింతురని వెఱచితిని. దుర్గమంతయుఁ గల్లోలముగ నుండెనని చెప్పితిఁ గదా. నాసోదరుఁడు 'స్టర్లింగు' దుర్గమునకుఁ బాఱిపోవుటకు వడి వడి సన్నద్ధుఁడగుచుండెను. నేను తఱిఁజూచి యీలేఖను సంగ్రహించి యల్లన నాభయంకర కారాగారదుర్గమునుండి పాఱివచ్చితిని."

"భవదీయ భ్రాతృపలాయనము గుఱించి రిజియోమహాశయునకుఁ దెల్పినదానవు నీవా? కాని, యొక విషయము నా కెఱిఁగింపవలయు. చిత్తమున నాశాంకురము మొలకెత్తియున్నది. ఆపవిత్రలాంఛనము — [illegible]."

ఆతని వారించి యాకన్నియ సక్రోధముగ, సనాతనముగ నిట్టు లనెను — "అట్టి యల్ప ప్రసంగము చేయుటకు నే నరుదెంచినదానను గాను! నీవిట్టి కాలహరణ మొనరింపక, రాజ్ఞీపరివారముననో, తత్పరిసరములనో తారుమారు ద్రోహినగుదును. ఈరహస్య లేఖ నాఁడే వ్రాసియుందును."

"కాంతా! ఈలేఖ విన్నది. కాని, దీనిని భేదించుటకొకపరిభాష కలదు. తత్ప్రభావమున నిందలి మర్మ మెఱుఁగఁగలను. తొల్లి యొకసారి 'పోపు' నన్నాజ్ఞ పఱసి నే నాంగ్లస్థానమున రాయబారిగ నుంటిని."

"అట్లైన నీవాంగ్లరాజ్ఞినిఁ గాంచి యుండవలయు."

పలుసారులు గాంచియుంటిని. ఆమెను గాంచినంతనే యసూయా పరురాలగు నాతి యని తెలియఁగలను. ఆమె దయారహితయై మీరాణి మీఁద బగసాధింపఁగలదు."

"ఆహా! మదీయదేశస్థు లందఱు రాజ్ఞీ సేవా పరాయణులై చరింతురేని, యాంగ్లరాణి యెంత బలవంతురాలైనను దృణీకరింప నగును. కాని, యాంగ్లరాయబారు లిందు విడిసి యున్నారని విందును. నీవు వారి నెఱింగియుందువు."

"ఎఱుంగను. వారా సమయమున నితర దేశములందు రాయబారములు నడుపుచుండిరి. కాని, సుందరీ! వారిం గుఱించి ప్రత్యేకముగాఁ బ్రశ్నింపనేల?"

"చెప్పెద. మత్ప్రభువు తనుబోలు విద్రోహులతోడ మంతన మొనరించునపు డీయాంగ్ల రాయబారుల నామములు తఱచుగ వినుచుంటిని. వారేమి ప్రసంగించిరో యాలించుటకు మాత్ర మవకాశము లేకపోయెను. నీవు వారినిఁ గనిపట్టవలయు. వా రాంగ్లరాయబారు లగుటయే చాలు."

శూరుఁడు వల్లెయని పలికి, తన హృదయమును గలంచు విషయము

గుఱించి మఱుపఁ బ్రసంగింపఁబోయెను. ఆమె యథాపూర్వముగ నాతని వారించి యిట్లనెను —

"శూరాగ్రణీ! రాజ్ఞీ క్షేమసంబంధ విషయము మాత్రము మనకుఁ బ్రసంగింపఁదగును. నేఁ జెప్పవలసిన యంతయు నాలించితివి. ఇఁక నీ సమాచార మెఱిఁగింపుము. రిజియోమహాశయుఁడు నవి స్థిరముగఁ దెల్పుట కవకాశము లేకపోయెను."

ఆమె వైఖరి శూరునకు బాధాకరముగ నుండెను. ఐనను, ఆమెతోడి సంభాషణ మానందప్రదముగ నుండెను. బహుసేనా సమేతులై, దుష్టసంకల్పులై, భయంకరముగ మార్గావరోధ మొనరించి, రాణినిఁ బట్టఁబోయిన వైరినాయకులను దానెట్లు వంచించెనో శూరుఁడు విశదపఱచెను. మేరీకన్య యమేయమగు గాంభీర్యము వహించి, నయనములు వాల్చి యా వృత్తాంత మాలించిన యనంతర మిటులనెను —

"శూరాగ్రణీ! విపద్గ్రస్తయగు నబలకుఁ దోడ్పడి శూరత్వము సార్థకపఱచుకొంటివి. మనము సమావేశమైన యవసరము తీఱినది. నేనిఁకఁ బోవలయు."

అంతనామె సగౌరవముగ నౌదలవాల్చి వెడలనుండెను. శూరుఁ డుద్రిక్తచిత్తుఁడై తత్తరంబున నిటులనెను.—

"ఒక్కపలుకు! ఆలింపవలయు. ఈ చేలాంచలము నిక్కముగ స్నేహచిహ్నమేయగు — ఐనను, ప్రేమలాంఛనముగ ధరించుటకు, సాహసించితిని."

"శూరాగ్రణీ! నాసమక్షమున నిట్లు ప్రలాపింతువా? నీపలుకు లవమానకరములు. నన్నువీడిపొమ్ము — ఇది నాయాజ్ఞ!"

అట్లు శాసించు నా యన్నుమిన్న తీక్ష్ణానలోజ్జ్వల నయనయై భయంకరముగఁ దోఁచెను. శూరుఁడు జిచ్చవడి యప్రయత్నముగా రెండడుగులు వెనుకకు వైచెను. మేరీకన్య యచటిద్వారముం జొచ్చి

యంతర్హితయయ్యెను. శూరుఁడిట్లు చింతించెను "ఇదేటి ప్రారబ్ధము! ప్రియపూర్వకముగఁ దన చేలాంచల మందిన శూరాగ్రణిని చపలచిత్తయై యెంగ మాటుఁగని యన్యునివలెఁ జూడనేల?—"

గాల్ద్రిశూరుఁ డాగ్రహాయత్తచిత్తుఁడై యేమియో నాలోచించుచుండి సాయం సమయ భోజనమున కాహ్వానించు నిస్సాణము విననయ్యెను. తోడనే యాతఁడు తన గదింజొచ్చి, తదనుకూల చేలాంచలము విడనాడఁబోయెను — "ఛీ! వలదు. ఆమెవలె నేనును చపలచిత్తుఁడను, అభిమానశూన్యుఁడను గావలయునా? వలదు. ఈలాంఛనముతోడనే విందునకుఁ బోయెదను. నేను క్రోధవిరహితుఁడననియు, స్థిరచిత్తుఁడననియు నా యుద్దియ యెఱుంగుఁగాక. మఱియు నా నవమోహానాంగి నెట్లు విస్మరింపఁగలను? సహనము వహించి యింకను బరిశీలింపవలయు. ఆమె ప్రవర్తనము రహస్యగర్భితమగునేని తద్భేదన మొనరింపవలయు."

గాల్ద్రిశూరుఁ డట్లు కృతనిశ్చయుఁడై యారుమాలు ధరించియే తన యావాసము వీడెను. ఆతఁడు కక్ష్యాంతరములు గడచి యొక శాలాద్వారముం జొచ్చినంతనే మేరీసేతను కన్య తారసిల్లెను. ఆ జవ్వని సముచితాలంకార విరాజితయై రాణికి సపర్యలొనరించుటకు వెడలుచునుండెను. శూరుఁడు ప్రణామపురస్సరముగాఁ దన శిరోవేష్టనము దీసెను. ఆ పూఁబోఁడి మందహాస మొనరించి యిటులనెను — "శూరాగ్రణీ! నా ప్రేరణముననే రాజ్ఞీరక్షణార్థము సేనాసంచయ మొనరించితివని రిజియోమహాశయునకుఁ దెల్పుట పాడికాదునుమా!"

"సుందరీ! నీ కతంబుననే గదా. రాణి సురక్షితముగ నిటు వచ్చుటకు వీలాయెను! రాణి యెఱుంగవలదా?"

"శూరాగ్రణీ! అట్లుకాదు. రాణి యభిప్రాయమునకు విరుద్ధముగ, తదాజ్ఞోల్లంఘన మొనరించి కదా, నిన్ను హెచ్చరించుట! రాణి యెట్టి యవిధేయతయు సహింపదు. కాని, ఈయవిధేయత కడుంగడు క్షేమ

కరముగఁ బరిణమించెను. మహారాణి సంతసించి నన్ను మన్నింపఁ గలదు. కాని, భవదీయనిరుపమాన సాహసకార్యకలాపము మాదేశ మంతయు నెఱుంగవలయు. అప్పుడు మాదేశస్థు లందఱు నావలె స్నేహాభిమానబద్ధులై నిన్నుఁ గొనియాడెదరు. శూరాగ్రణీ! నేనంపిన స్నేహచిహ్నముసు నిరసింపక, ధరించి యరుదెంచితివి. శూరాగ్రణీ! మీ సంప్రదాయము మాకుఁ దెలియదు. కాని, ఇంగ్లాండు, స్కాట్లాండు, ఫ్రాన్సు దేశములందు సేవాపరాయణులగు శూరులను గాంతలు స్నేహపూర్వకముగా నిట్లు బహూకరించుట ధర్మవిహితము."

శూరునియవస్థ వర్ణనాతీతము. సిగ్గుపడిన చందమున నాతఁడు ప్రూన్పడి నిరుత్తరుఁడై యుండ, నామె మరల నిట్లనెను — "నిన్నొక మహత్కార్యమునకు నియోగించితిని. నీవు కృతకృత్యుఁడవైతివి. భవదీయములగు నిరుపమానధైర్య వివేకౌదార్యములు సువ్యక్తములైనవి. నేను మదీయకులగౌరవానుగుణముగ మావంశలాంఛనముగల రుమాలును బహుమానముగా నీ కంపితిని."

ఇతి కర్తవ్యతా విమూఢుఁడైన శూరుఁ డెట్టకేల కిట్లులనెను — "మానినీ! కృతజ్ఞుఁడను. కాని, నేను విపరీతముగ భ్రమపడి, వేఱు విధమున నాశాబద్ధుఁడనై — "

ఆ సుందరి శూరుని హృదయ మరయనేరక, యొక్కింత కినిసి, యాతని వారించి, గంభీరముగా నిట్లులనెను — "శూరాగ్రణీ! నేను ధారాళ చిత్తముతో నొసరించిన కృత్యము నీ వన్యథా భావించు టసంగతము. ఇయ్యది కేవలము స్నేహపురస్కృతమని యిప్పుడైన గ్రహింపుము!"

తొట్రుపడిన చిత్త మంతలోఁ గుదుటఁబడ, శూరుఁడిట్లులనెను — "మానినీ! నేనన్యథా భావించువాఁడఁగాను. మదీయహృదయాందో ళనకుఁ గతంబెద్దియన — ఈబహుమాన మెవరంపిరో యెఱుంగనైతి."

"శూరాగ్రణీ! తెలిసె, ఆ కారణమునచే నీ మనస్సులో చింతాధీనుఁడవైతివి. సంతసమొందెదనిక నీకా బాలప్రేమ పొరపాటు. మదీయ నామాక్షరము లందు గోచరించెనేని ప్రఖ్యాత నేతనుప్రభు పుత్రిక చెయిదము నన్యథా భావించియుండవు."

శూరుఁడు సమంజసముగ బదులాడెను. ఆ ముహూర్తమున నెవ్వతెయో తలుపువైచి వడివడి వెడలిన సవ్వడి వినవచ్చెను. ఎవ్వరో పొంచి, తమ సంభాషణమాలించి యుందురని యెంచి, యాతఁడు రయమ్మున నవ్వలికేగి పరికించెను. కాని యా ప్రాంతమంతయు నంధకార బంధురము. ఏమియు గోచరింపకుండెను. నేతను కన్య యిట్లనెను — "శూరాగ్రణీ! ఎవ్వరాలించిననేమి? నేతను ప్రభు పుత్రి స్థిరచిత్త యనియు గౌరవనీయ యనియు నెల్ల రెఱుఁగుదురు. కాన, నీకా భయమువలదు. అవ్వలి గదులయం దనేక స్త్రీజనంబు లుందురు. అందొక్కతె పొంచి, భయాతురయై పాఱియుండును. లేదేని, యొక భీరువిట నేతెంచుచు మన మాటలసవ్వడి విని భయపడి యుండును. ఏమైనను, మనము పాటింపనవసరము లేదు.

తదనంతర మా కన్య స్నేహగౌరవమార్దవము లుట్టిపడునట్లు లఘు వందన పూర్వకముగా శిరమువాల్చి నిష్క్రమించెను. అంతలోఁ దత్స మయఘంటికా నినాదము వినవచ్చుటచేత శూరుఁడు వడివడి భోజన మందిరమునకుఁ బోయెను.

శూరుని చిత్త మిపు డెట్లుండునో పాఠకులు గ్రహింపఁగలరు. నిజ హృదయాపహారిణి యగు మత్స్యె సోదరి యసంగతప్రవర్తనమునకుఁ గల కారణమిపుడు గ్రాహ్యమయ్యెను. తాను దాల్చిన చేలాంచల మామెయే పంపెనని శూరుఁడు విశ్వసించెను. ఆమెయో! అన్యకాంతా లాంఛ నముఁగాంచి సహజముగ నీర్ష్యానలతప్తయయ్యెను. ఆయిరువురి చేలాం చలములు శూరుని కొక్కవిధముగనే గాన్పించెను. నేతను కన్య యందలి

నది తద్వంశలాంఛ నాంకితమై యుండినను, శూరుఁడు గుర్తింపఁజాలకి పోయెను. చిత్రము డగ్లసు కన్యమీఁద లగ్నమైయుండిన కారణమున నాచేలాంచల మామెయే పంపెనని యాతఁడు భావించెను. ఆ విషయము గుఱించి సందేహమే లేకపోయెను. దాని నెంతటిప్రసాదము వాటిల్లెను. ఇఁక నామె నొక్కసారి కాంచి, సమాధాన పఱుప వలయునని యుప్పొంగారుచు నాతఁడు భోజనాగారము బ్రవేశించెను.

అందు నందఱు గాన్పించిరి గాని, డగ్లసు కన్యమాత్రము తోఁప కుండెను. ఆమె రాకుండుటకుఁ గతం బేమైయుండును? ఇఁకనైన నరుదెంచునా? దేహము స్వస్థతఁదప్పియుండునా? ఆ విషయ మరయవల యునని రిజియో మహాశయుని కొఱకు నిటుఁ నటుఁ బరికింప నాతఁడును గానరాకుండెను. శూరుఁడెంతయుఁ జీకాకుపడెను. ఆతఁడు నీతన్ప్రభు పార్శ్వమున నాసీనుఁడై యాతనితో నేమియోభాషించుచు విందార గించెను. తదనంతర మాయా జనులందఱు నా మందిరము వీడిరి. శూరుఁడును లేచి యుద్యానవనముఁజొచ్చెను.

తారలు మనోహరముగఁ బ్రకాశించుచుండెను. శీతలమందానిల ములు కడుంగడు బ్రీతికరముగ నుండెను. గాఢ్ణిశూరుఁ డల్లన నడచి డగ్లసుకన్యనుఁ గాంచిన తావున కేపోయెను. ఆమెను సమాధాన పఱచి యథాప్రసన్న మనస్కురాలి నొనరింపవలయునని యాతఁ డెంతయుఁ దత్తరపడుచుండెను. తొలుత నాజవ్వని మందహాసవిరాజిత వదనయై యరుదెంచుటయుఁ దాను ధరించిన యన్యకాంతాలాంఛన దర్శనమున నీసుజెంది విముఖతవహించుటయు, ఆ మర్మ మెఱుంగక తానెంతయు విహ్వాలించుటయు మొదలగువిషయములు ముప్పిరిగొని మనంబునఁ దోఁప, నా కాంతారత్న మపుడు గాన్పించిన నెంత బాగుండునని శూరుఁ డప్రయత్నముగాఁ బిగ్గరగా ననుకొనెను. తోడనే, కాంతాధర నిర్గతాలాపామృత మాతని వీనులంబడెను— "శూరాగ్రణీ!

ఆపె, యిందున్నదానను! ”

సెన్నిధిఁగాంచిన పేదచందమున శూరుఁ డానందపరవశుఁడయ్యెను. తన కన్నెదుట సాక్షాత్కరించిన మత్స్యేసోదరీ కరాబ్జమందుకొని యా తఁడు సావేశముగా ముద్దాడెను. ఆకాంత యిట్లనెను — “శూరా గ్రణీ! నేతను కన్యతోడి సంభాషణ మాలించితిని — నేనావంక రావలసి వచ్చెను — వచ్చిన తరువాత వెంటనే వెడలలేక పోతిని. ”

“సుందరీ! ధన్యుఁడను! యథార్థము తెలిసెఁగదా!” శూరుఁడు తత్తరపాటునఁ దత్కోమలీకర చుంబనమొనరించి, తన ప్రణయము వ్యక్తీకరింపఁబోయెను. ఆజవ్వని యాతని వారించి యిట్లనెను — “శూరాగ్రణీ! తీవ్రపడకుము. మన పరిచయము నవీనము. మఱియుఁ బ్రకృతపరిస్థితు లెటులున్నవో యెఱుంగుదు గదా. కాన నీవిషయ మధికము చెప్పవలదు. ”

“సుందరీ! నాప్రణయము నిరాకరింపవు గదా? నాదు కుల గౌర వములగుఱించి శంకింతువేని —”

“శూరాగ్రణీ! అట్టిపలుకులు వలదు. నన్ను సరిగ గ్రహింప వైతివి. నీవన్యకాంతాలాంఛనము ధరించుట దుస్సహ మాయెను. మీరు పరస్పర సంభాషణ మాలించినంతనే హృదయము యథా సౌఖ్యము గాంచెను. ఇఁక నేమి చెప్పవలయు? ”

శూరుఁ డెంతయుసంతసించి యిటులనెను — “సుందరీ! ఇఁక నీకు విధేయుఁడను. ఆజ్ఞాపించి పనిగొమ్ము. ”

“ఆజ్ఞాపించుదానఁ గాను. ప్రకృతము మనము మిత్రులవలె మెలఁగ వలయు. రాణి కష్టసాగరమును గడచువఱకు మన కన్యభావము వలదు. ఇదె నే నర్థించునది. మనము తత్కార్య దీక్షాపరులమై పాటు పడవలయు. అనంతరము —”

“అనంతరము నిశ్చయముగా నీపాణి గ్రహింపఁగలను గదా? ”

ఆకోమలి యంగీకారము సూచించెను. పురుషుఁడు ముగుద నామె కరము ముద్దాడెను. డగ్లసుకన్య వారాతావు వీడెను.

పురుషుని హృదయము నావరించిన సంతోష పాండోళనములు పటాపంచలాయెను. అతఁడమందానందపూరిత హృదయుఁడై తన్మందిరాంతర్గతుఁ డయ్యెను.

ఆమఱునాఁడు మేరీరాణి తన రాజధాని యగు నెడింబరోనగరముం జేరెను. ఆమె ప్రణయి యగు హెన్రీప్రభు నాశలు ఫలించెను. ప్రభు బిరుదము కంటె మిన్నయగు "ఎర్లు" బిరుదమును, అనంతరము "డ్యూకు" పదమును ఆతనికి రాణి యొసంగెను. తుదకాతఁడు రాజబిరుదము గూడ సాడంబరముగా ధరించెను. మఱుచటి యుదయమున వివాహము సమీహితమాయెను. కుటిలాత్ముఁడగు హెన్రీప్రభుని యాశలన్నియు సిద్ధించెను. సర్వానర్థదాయక మగు నావివాహము గుఱించి ముందు ప్రకరణమున నరయుదము.

౧౧

రాజ్ఞీవివాహము భానువారమునఁ గావలసియుండెను. అంతవఱకు శోభాదరిద్రాణమై యుండిన భవనము సకలవైభవ సమన్వితమై శోభాయమానముగ నొప్పెను.

నాఁటి ప్రభాతమున నైదుగంటలకు మర్రేప్రభుసోదరియగు డగ్లసుకన్య రాణిని దర్శింపఁబోయెను. మేరీరాణి యంతకుఁ బూర్వమే మేల్కాంచి యొక మురిపెంపు బీరువ తెరచి ధ్యాననిమగ్నయై యుండెను. పరిచారి కాగమన మాయమ గమనింపలేదు. రాణికి ధ్యానభంగ మగునను భయమున డగ్లసుకన్య యామందిరద్వారము మాత్రము దాటి యట నిలిచిపోయెను. బాలసూర్యాతప విరాజితములగు సువర్ణ చికుర జాలములు భుజములపై మనోహరముగఁ జీరాడ, తనకోమల

పాణి తలంబున పుస్తకముంచి, రెండవహస్తముతోడ నెద్దియో పరీ
క్షింపుచు రాణి బాహ్యప్రపంచము మఱచియుండెను. ఆమె యంతలో
నడిగొని, "నెచ్చెలీ! యరుదెంచితివా?" యని పరిచారికను, బలుక
రించి, చకితయై తాను పరీక్షించుచున్నవస్తువు నతిరయమున దాఁపఁ బ్రయ
త్నించెను. దగ్గను కన్య సవినయముగ నిట్లు పలికెను — "దేవీ! వేళకాక
మున్నె యరుదెంచి యుండును —"

"నెచ్చెలీ! సరిగా వేళకే యరుదెంచితివి. ఐదుగంటలకు రావలయు
నంటిఁ గదా, ఇదె యాలింపుము."

రాణి యటులనుచుండగనే గంటలు వినవచ్చెను. అమ్ముహూర్తము
ననే మేరీనేతనుకన్యయు నరుదెంచెను. ఆపరిచారికను ప్రేమారఁ బలుక
రించి, ఆయిరువురితోడ నిట్లనెను —

"చెలులారా! ఈవస్తువులను యథాస్థానమున దాచివేయు సమ
యమున నరుదెంచితిరి వీని నెన్నఁడు గాంచియుండరు."

ఆవస్తువులను గాంచినంతనే పరిచారికలు భయభ్రాంతలైరి. అం
దొకటి యల్పస్ఫటిక ఘటికాయంత్రము. కాని, గడియారము
శవపేకాకృతి నుండెను. రెండవది మఱియు భయావహము — శిరస్త్రాణ
సహితమగు రజితకపాలము, అదియునొక చిన్నగడియారమే! రాణి
యిటులనెను —

"చెలులార! ఇట్టి భయంకరచిహ్నములతోడ నాకేటిపనియని
మీరు భీతిల్లియుందురు. శుభావసరమున నిట్టి చింతన మొనరించుట
తగదనియు భావింతురు. నిక్కువమే. భానుఁ డుజ్జ్వలముగ దీపింప, పుష్ప
సౌరభములు కమ్మగవీవ, ప్రకృతియంతయు శోభాయమానముగ
నొప్పార, దినమెంతయు మోదావహమై యుండునప్పుడే జీవిత కష్ట
సుఖములను సంస్మరించుట సముచితముగాని, నిరాశానిస్పృహ లావే
శించునపుడు కాదు. ఒకవిపత్తు ఘటిల్లునేని, అయ్యది దైవికమని

గ్రహింపనలయు. అన్యథా తలంపకోఁడు. నాచిత్త [illegible] [illegible]
పరవశమగును. కాని, విశాల ధరణీరాజ్యభా [illegible] నేను
మీవలె మర్త్యమాత్రనే యని ప్రబోధము గావించుకొందును. అట్టులే
పరమానందదాయకమగు నీ దినమున [illegible] వరాదని [illegible]
లింపుచుంటిని."

రాణిచేఁ జిరకాలము నుండియు నెఱింగిన సేవకుడట్టి సహోదరము
విస్మయము జెందెను. దుర్గముకన్య యున్నదో భయభ్రాంతయై గ్రాం
పిత హృదయ యయ్యెను. అదియొక యపశకున మని యెంచి [illegible]
మిక్కిలి తల్లడిల్లెను. రాణియుఁ నిట్లనెను —

"నాభర్తయగు ఫ్రెంచి నృపాలుఁ డై దేండ్ల క్రిందట లేఁ[illegible]
మ్మున మరణించెను. నాకిఁక సుఖము సున్నయని యెంచి తదనంతర
నిరాశావేశమున నీభయద మృత్యుచిహ్నములు రహస్యముగ భద్ర
పఱచికొంటిని. నామిత్రులు సహింపరని వీనిని మఱుగు పఱచితిని.
అనంతముగ, నగాధముగ నుండిన విషాదము క్రమముగా సంతరించెను.
ఈ భీషణ మృత్యుచిహ్నములనుఁ దిలకించి చాలకాల మాయెను."

తదనంతరము మనోహర దంతవినిర్మిత మగు *జగద్రక్షకలాంఛ
నమునుఁ దీసి సభక్తికముగ ముద్దాడి వాని నన్నింటిని యథాస్థాన
మున భద్రపఱచి, "ఇఁక మీ సన్నాహము లొనరింపుఁ" డని రాణి
తన పరిచారికలను హెచ్చరించెను. అంతలో, దక్కుంగల మేరీ
ద్వయము — 'బేతను' 'ఫ్లెమింగు' నామధేయులు నరుదెంచిరి. కాని,
వారు నిర్దిష్టసమయమునకు రాక పదినిమిషము లాలసించుటచే భయపడు
చుండ, నాకరుణాస్వరూపిణి వారిని వెంటనే క్షమించెను. అంత నా మేరీ
చతుష్టయము తమరాణిని శృంగారించుటకు నాయిత్తపడిరి. రాణి యిటు
లనెను — "నేను ధరింపవలసినదుకూలము లేర్చియుంటిని : కొనిరండు."

---

* క్రీస్తు సిలువ

అంతఃపురిలోఁ జిన్నదియగు పద్మసుకన్య యావసనములం దేఁ బోయెను. అది యొక గదియందు సోఫామీఁద నుండెను. కాని, పద్మసుకన్య దానినిఁ గాంచినంతనే భయకంపితయై యట నిలిచిపోయెను. కారణ మేమి? వివాహసమయోచిత దివ్యాంబరములకు బదులు విషాద నీలాంబరములు దారుణముగ గోచరించెను!

వివాహ వస్త్రములు దేఁబోయిన నెచ్చెలి యింకను రాకుండెను. అనుభవజ్ఞయగు సేతనుకన్య యా కారణము గ్రహించి, యామెను జూచి యిట్లనెను — "చెలీ! త్వరపడుము. పెండ్లివస్త్రముల కొఱకు రాణి నిరీక్షించుచున్నది."

"ఎచట నున్నవి?"

"అల్లదె!"

"శుభ సమయమునకుఁ దగునా?"

కాని, రాణి ధరింపవలసిన వసనమయ్యదె. అప్పటికే కాలహరణ మగుటచేత నామె యట సమాధాన మీయఁజాలక పోయెను: రాణియే యావిషయము విశదీకరించునని పల్కి యామె నా నీలాంబరముతోడ సేతనుకన్య కొనిపోయెను. ఆమె తలంచినట్టులే రాణి యిటులనెను —

"నాభర్త మరణించినపు డీవసనము దాల్చితి. రాణులు పునర్వివాహ సమయమునఁ దొలుత నీవిషాదాంబరము ధరించుట సాంప్రదాయ సిద్ధము. ఎంత సమంజసము! కాని వివాహకర్మ యగుసంతనే మేలు దుకూలములు దాల్పవచ్చును, — అయితేపఱచి యుంచుఁడు."

రాజ్ఞీ వివాహమాయెను. పేదల దరిద్రము తీఱునట్లు ధనవృష్టి కురిసెను. విందులు వినోదములును మెండుగ జరిగెను. నాఁటి సాయంకాలపు విందు సమయమున రాజదంపతులు శోభాయమానముగ నృత్యమొనరించిరి. వారినిఁ బురస్కరించుకొని యనేక మిథునములు

సానందముగా నొక్కటైనా పరవస్తువైన. దగ్గుసుకన్యయు గాల్ఫీశూరుఁడును నందరొక పక్షుననని పేరుగఁ జెప్పవలయునా?

ఇట్లు మూఁడుమాసములు గడచిన యనంతరము రాజప్రాసాదాం [illegible] సంభవించిన విశేషమునయుదము: నానావిధ [illegible] సమృద్ధమై మనోహరమై యుండు నాయుద్యాన. వన [illegible] ఘూతీలవృగ్గములు రాజ్ఞి వినోదార్థము [illegible] కోత్సాలకులు వానినిఁ జక్కఁగ [illegible]

సూర్యాస్తమయ మడఁగి వాతావరణము చల్లఁబడు సమయమున రిజియో మహాశయుఁ డా యూద్యానమున విహరించుచుండెను. అతఁ డమిత విషాదపూర్ణమానమానసుఁడై యుండెనని స్పష్టముగఁ దెలియుచుండెను. అందుకు సాక్షిగా నాతఁడు వేడినిట్టూర్పులు విడుచుచుండెను. ఆతఁ డిటు లనుకొనెను —

"ఇట్లు పరిణమించునా? అతని నైజ మరయఁజాలకపోతినే! ఇంత పొరపడి యుందునా! అత్యున్నతపదవీసంప్రాప్తమున మదాంధుఁ డగునా? ఆ! ఎవ్వరో యరుదెంచుచున్నటు లున్నది!"

తనిన్కటలతానికుంజమునుండి హెన్రీప్రభువు వెలువడెను— ఇఁక నాతని హెన్రీనృపాలుఁడనవలయు— ఆతనిగుఱించియే రిజియో మహాశయుఁడు చింతింపుచుండెను. హెన్రీనృపాలుఁ డుజ్జ్వలవస్త్రధారణ మొనరించి, మూర్తీభవించిన డంభమువలె, మిన్నుమన్నుఁ గానక యరుదెంచుచుండెను. మధుపానమత్తుఁడై, రక్తారుణనేత్రుఁడై సమీపించు నా ప్రభునిం దప్పించుకొనవలయునని మహాశయుఁడు ప్రయత్నించెను. కాని, నృపాలుఁ డాతని సగర్వముగఁ జీరెను —

"రిజియో మహాశయా! ఇందుఁ గలసికొంటిమా? ఇయ్యది యుత్తమోత్తమజనవిహారణస్థలము; ఐనను, అప్పుడపుడు నీ విందుదిరిగినను

ప్రమాదము లేదు."

మహాశయుఁడు చిన్నవోయి యిటు లనెను — "ప్రభూ! నా కెందు ప్రవేశము లేదేని మఱి యిటఁ జరింపను."

"మా సెలవైనది — నీ వెప్పుడైన రావచ్చును — చాలు. ఓజనో మహాశయా! నీ వొక విషయము విస్మరింపవలదు. నీ యంతర మెఱింగి మెలఁగవలయు. నీ వొనరించిన యుపకారమునకుఁ గృతజ్ఞుఁడనై యుండవలయునని — ప్రత్యుపకార మొనరింపవలయు ననియు భావింతువు కాఁబోలు? మాటాడవేమి?"

మధుపానమత్తుఁడైన నృపాలుఁ డాగ్రహపరవశుఁ డాయెను. మహాశయుఁడు సవినయముగా నిట్లు బదులాడెను — "ప్రభూ! ఏమందును? తమరు మహారాజ్యాధిపతులైరి. నేను కీటక ప్రాయుఁడను—"

"ఏమి! అట్టి నీచోపమానమును బురస్కరించుకొనియే నన్ను మందలింతువా? నే నెవ్వఁడనో యెఱుంగవా? మహారాజ్యధురంధురుఁడను గానా? నీవో! అల్పుఁడవు! అన్యదేశస్థుడవు!"

"ప్రభూ! ఎఱుంగుదును. నా కెంత చనవున్నను, ఎన్నఁడు నహంకార మెఱుంగను. సదా కృతజ్ఞుఁడనై యుంటిని."

"ఓరీ! అహంకార మెఱుంగవా! మనమిందుఁగలయుట మేలాయె. నాచిత్త మాలింపుము. కొన్నిదినములనుండి నావైపు వింతవింత చూడ్కులు నిగిడించుచుంటివి. లేదనకు! జాతమువలన, పదవివలన, ధీశక్తివలనను నేను తప్పక రాజ్యార్హుఁడను. నీవు నన్ను వంచింపఁజాలవు.

"వంచనమా! వంచకుఁడనుగా నే!"

"కానేని, నాపై విపరీతవీక్షణములు ప్రసరింపనేల? ఓరీ! మాటాడుము! నాయాజ్ఞ!"

అంతవఱకు మహాశయుఁడు వినయవినమ్రుఁడై యుండెను. కాని, యిఁకఁ బట్టఁజాలక యా సత్పురుషుఁ డుజ్జ్వలనయనుఁడై యిటులనెను—

“దేవరయాజ్ఞ యొసఁగుటచేతఁ జెప్పెదఁ జిత్తగింపుము. నేను క్షుద్రుఁడనే
గాను, ఒకప్పుడు స్నేహపాత్రుఁడనై యుంటిని. ప్రభూ! నీవు రాణిని
ప్రేమించిన సంగతి తొలుదొల్త నాకే యెఱింగించితివి: రాజ్ఞీహృదయ
మారయుటకు నే నియ్యకొంటిని. శక్తివంచనలేకుండ పాటుపడితిఁగదా,
కారణమేమి? రాజ్ఞీ పాణిని గ్రహించుటకు నీవు తగుదువనికాదే? అట్లు
స్పష్టముగ విశ్వసించితిని. నీవు నన్ను సకరుణముగఁ జూచుచుంటివి.
కాన, మీ యిరువురకు సుఖప్రదమగు కార్యము సంధించుటకు
దొరఁకొంటిని. వివాహపాశబద్ధులై మీరు హాయిగాంతురని విశ్వసిం
చితిని. ప్రభూ! రాజ్ఞి కీ వివాహము సౌఖ్యావహము కాదని యప్పుడు
స్ఫురించెనేని, నేనా ప్రయత్నము విడనాడియుండెడివాఁడను. అంత
కంటె మరణమాకాంక్షించియుందును. ప్రభూ! నిన్ను వింతగఁదిలకింపు
చుంటినని దూషింతువా? అంతకంటె నెక్కుడు సాహసము జూపు
దును. చెప్పవలయునని యాజ్ఞగదా! చిత్తగింపుము. ప్రభూ! నిన్ను
నిరసించువాఁడఁగానుసుమా! బ్రతిమాలెద — ప్రార్థించెద — మన్నిం
పుము. వివాహము జరిగి మూఁడువారములు కాలేదు. నిరంతరాను
రాగబద్ధుఁడవై యుందువని యా పవిత్రశుభావసరమున సర్వజన
సాక్షిగా, దైవసాక్షిగా శపథముచేసియుంటివి. కాని, నీ సతీతిలకము
నిప్పుడే యుపేక్షించుచుంటివి. ప్రభూ! నీ క్షేమము దలంచియైనను,
దుర్వ్యసనములను బరిత్యజింపుము. ఈదీనుని హితము మన్నింపుము.”

హెన్రీనృపాలునాగ్రహము వర్ణనాతీతము. లతానికుంజమార్గమున
నడిచి వారా చివరకువచ్చిరి. ఆగ్రహము దుర్భరమగుటవలన నృపా
లుఁడు రక్తారుణనేత్రుఁడై భీషణస్వరమున నిట్లు గర్జించెను —
“ఓరోరి తులువా! ఉపన్యాసము ముగిసెనా? నాయెదుటనా, యిట్టి
దుష్టదీర్ఘోపన్యాసము? ఓరీ! కీటకమా! ఇంతకుమున్నే నిన్ననుమా
నించితిని. ఇఁక సంశయింప నవసరములేదు. ఇంతవఱకును నడఁగియుండిన

ని సుస్పష్టనె జమిస్పుడు బహిర్గతమైనది. ఎంతటి యూగడము! నాకుఁ దోడ్పడి, నాకు రాజత్వమలవడినంతనే సన్నొక్క కీలుబొమ్మనువలె నాడింపఁదలఁచితివికాబోలు ! కుబ్జా ! నేను బాలుఁడనని, యవ్యక్తుఁడనని భ్రమించితివికాబోలు ! ద్రోహీ ! కృతఘ్నా ! వంచకా ! కీటకమువలె నలిపివేయనైతి. పాదక్రాంతుఁడవై బ్రతికిపొమ్ము ! ”

ఆ దృశమురంత దురాలాపబాధితుఁడయ్యు రిజియోమహాశయుఁడు నిష్కలంకచిత్తుఁడగుటచేత గాంభీర్యము వహించి సవినయముగ నిట్టులనెను — “దేవా మదీయహృదయ మరయుదేని నేను దూషణపాత్రుఁడను గానని తెలియఁగలదు — హా ! హా ! దైవమా ! ఏమీయుపద్రవము !”

రిజియోమహాశయుఁ డాకస్మికముగా భయవిహ్వలుఁడై నిశ్చేష్టుఁడాయెను. తత్సమీపముననే సింహాది వన్యమృగములు పంజరబంధితములైయుండెను. ఒక్కొక్క మృగ మొక్కొక్క బోనునం దుండెను. పంజరము ద్విఖండయుతము; ఒక భాగమునందు జంతువుండగనే రెండవభాగమును శుభ్రపఱచుట కనుకూలముగనుండెను. రెండుభాగముల నడుమ నొక కవాటముండెను. కాఁపరి పైకివచ్చుటకు మఱియొక కవాటముండెను. ఇఁకఁ గథాంశ మరయుదము. సింహపంజరకవాటము వేయుట మఱచుటచేఁగావలయుఁ దెఱచియే యుండెను. రిజియోమహాశయుఁ డది కాంచియే భయవిహ్వలుఁడాయెను. అంత నృపాలుఁ డావంకఁ గాంచెను. కాంచినంతనే వాని ప్రాణము లెగిరిపోయెను. అంతవఱకు దుష్టనిష్ఠురాలాపంబులచే నామహాశయునిఁ గారించుచుండిన హెన్రీ నృపాలుఁడు భయాధిక్యమున మేనువడఁక, మోకాళ్ళఁబడి, తను రక్షింపవలెనని దీనాతిదీనస్వరమున నాతనినే యర్థించుచు నాలింగన మొనరించెను ! సింగమంతలో ఛంగున లంఘించుటకు నాయితపడుచుండెను. దైవవశమున నచ్చటి పంజర మొకటి తెఱచియుండెను. ఏ మృగమును

అందులేదు. స్థిరచిత్తుఁడగు రిజియోమహాశయుఁ డా విశేషము గుర్తించి, తన క్షేమముదలంపక, నృపాలుఁడు రయమ్మున నందుఁ జొరవలయునని హెచ్చరించెను. హతాశుఁడగు నాభీరునకు జీవితాశవలన జవసత్త్వములు కలిగెను. తోడనే యతఁడు విద్యుద్వేగమున నాపంజరము జొచ్చి కేవలస్వార్థపరుఁడై రయమ్మునఁదలుపు వైచుకొనెను. హర్యక్షు మాశబ్దమాలించినంతనే పంజరమునుండి నేలకుఱికి, మహాశయుని మీఁదికి లంఘించెను. ఆ పరోపకారపరాయణుఁడు సింహనఖవిదారితుఁడై మరణింపవలసినదే. కాని, దైవవశమునఁ గవచధారియగు గాల్డిశూరుఁడు విచ్చుకత్తినిఁబూని యచ్చటఁ బ్రత్యక్షమయ్యెను! తోడనే, సింహమావృద్ధునివీడి, భయంకరముగ గర్జించి, శూరునిపై నుఱుకఁబోయెను.

౧౨

సంధ్యారుణాతపమున శూరునికవచ ముజ్జ్వలముగ దీపించెను: ఖడ్గము మెఱుపువలె మిఱుమిట్లు గొలిపెను. రిజయోను గవిసినసింహము భయభ్రాంతులుజెంది, రోదసీకుహరమదరునట్లు గర్జించి, శూరునిపై నుఱుకఁబోయెను. కాని, తద్విద్యుత్ప్రభావిభ్రమంబున మృగరాజు రెండడుగులు వెనుకకువైచి, శంకాహంకారములుదోఁప మందస్వరమున గూండ్రించెను. పంచాస్యము వెనుదీయుటఁగాంచి, శూరుఁడు కృతనిశ్చయుఁడై తన ఖడ్గముష్టిచే నద్దానిశిరంబునుఁ దీవ్రముగఁ బ్రహరించెను. ఆ వనసత్త్వము డిల్లపడి క్రుంగిపోయెను. ధీరుఁడును ధీమంతుఁడును నగు గాల్డిశూరుఁడు తోడనే కేసరములుబట్టి, సింహమును బోనులోని కీడ్చుకొనిపోయి, కవాటము బంధించెను. ఆసమయమున వృక్షములచాటున సవ్వడియయ్యెను. కాని, యెవ్వరు గోచరింపలేదు.

రిజయోమహాశయుఁడు తోడనేలేచి కృతజ్ఞతా బాష్పపూరిత

నయనుఁడై తన ప్రాణదాతనెంతయు నభినందించెను. మహాశయుఁడు సింహపాదములక్రిందఁ బడియు దెబ్బతినకుండు టాశ్చర్యకరము. శూరుఁ డెంతయు సంతసించి, నృపాలుని గుఱించి ప్రశ్నించెను. నిజ ప్రాణరక్షణాతురుఁడును, అన్యచింతావిదూరుఁడును నగు నాపంద సురక్షితముగఁ బంజరముననుండి యంతయుఁగాంచెను. భయకారణమగు సింగము పంజరబంధితమగుటచేత నాతఁడు రయమ్మున వెలికివచ్చి యిటులనెను —

" శూరాగ్రణీ! నాకుఁగుశలము. నీవరుదెంచుట మిక్కిలిమేలాయె. మిత్రమా! మహాశయా! నీవుగూడ నావెంటనరుదెంతువనియే తలంచితి. పంజరకవాట మప్రయత్నముగాఁ బడిపోయెను — నేను వేయ లేదు సుమా — "

రిజియోమహాశయుఁ డిట్లు బదులాడెను —

" ప్రభూ! నేను మరణించిన నేమి? నీవు క్షేమముగ నుండవలయు ననియే నా యాశయము. "

మహాశయుని యౌదార్యము కడుంగడుశ్లాఘనీయము. కాని, నృపాలునిచిత్త మనేకవిధములఁ కలగుండువడెను. భయముచే సగము చచ్చిన మహానీయుఁ డిపుడు లజ్జచే ఘూర్ణిల్లుచుండెను. తన భీరుత్వము హీనత్వము శూరునకుఁ గూడఁ దెల్లమాయెను. దాన నెంతయుఁ బరితపించి, తెంపరియై యతఁడిట్టులనెను — " శూరాగ్రణీ! ఈవిషయ మన్యులకుఁదెలియకుండుటమేలు. రాణికిఁ దెలియునేని, నాకును మహాశయునకునురానుండిన మహోపద్రవము దలఁచి యాశ్చర్యములవ్వారదయ కడుంగడుబెగడువడును — "

వాని ప్రవర్తనము కడునసహ్యకరముగ నుండెను. ఐనను, యానాటి విషయ మెవ్వరికిఁదెలుపనని గాల్డిశూరుఁడు సగౌరవముగా వక్కాణించెను. నృపాలుఁడంతఁ గృత్రిమాభిమానోత్సాహములుదోఁప నాతని కరంబందుకొని యిటులనెను — " శూరాగ్రణీ! నన్ను మిత్రునిగఁ

దలంపుము." కాని, హేయమగు తన భీరుత్వముగాంచుచు యోహా నెపోరాక్షా-
గ్రేసరునిపై నృపాలుఁడెంతయుఁ గినుక వహించియుండెను. శూరుఁడంతట
రిజియోనుగాంచి యిట్లనెను — "మహాశయా ! నీవిప్పుడెంతయుఁ
గలంగియుందువు. ద్రాక్షరసముగొని సేద దేఱుము."

తోడనే, నృపాలుఁడు తత్తరపాటున వారినువురనుఁ దనమందిర
మున కాహ్వానించెను. శూరుఁడిట్లు బదులాడెను — "ముందీ నృగ
పాలకు నరయువలయు. వాఁడు ప్రమత్తుఁడగుటచేత నేగదా, యింతటి
ప్రమాద ముప్పతిల్లెను! అట్టి మందబుద్ధి నిటనుంచుట తగదు."

నృపాలుఁడిట్లనెను — "శూరాగ్రణీ! వాఁడీ విషయ మెఱుఁగరాదు
సుమా! వాని నధికముగా మందలించుటయు ననుచితము. ఏమందువా?-
గొప్పయుపద్రవము సంభవించెనని యనుమానింపఁగలఁడు."

గాల్డ్‌శూరుఁడందుల కియ్యకొని, తన దారినిబోయెను. అనంతరము
నృపాలుఁడిట్లనెను — "మిత్రమా! రిజియోమహాశయా ! నిన్ను దూషించి
నందులకెంతయుఁ జింతింతును, దాఁపటికమేల? మధుపానము శ్రుతి
మించుటచే నిచటిశీతలానిల మనుభవింప నరుదెంచితిని. చిత్తము చీకాకు
పడియుండెను. నీవు గోచరించితివి. నిన్న కారణముగ—"

"ప్రభూ ! చాలు. నేను విశ్వాసబద్ధుఁడనని యిఁకనైన గ్రహిం
పుము. అన్యథా తలంపకుము."

కాని, యాకుటిలాత్మున కట్టి సరళాలాపములు సహింతము దుస్సహ
మాయెను. రిజియోమహాశయుని యుత్కృష్ట స్వార్థరాహిత్యమును
గాంచునంతనే తన నికృష్టస్వార్థపరత్వము చుఱుక్కున స్మరణకు
వచ్చుచుండెను. ఆనృపాలుఁడెట్టులో తన యాగ్రహము దిగమ్రింగి
యభిమాన ముట్టిపడునటు లిట్లనెను — "రిజియో మహాశయా!
మనము మిత్రులము. రాణికీవిషయము దెలుపరాదుసుమా! — అణు
మాత్రమైనను — "

"ప్రభూ! మాటయిచ్చితి: అన్యథా ప్రవర్తింపనాఁజాలను ... అంతకంటె నాకు మరణము వాంఛనీయము ..."

"మహాశయా! నీయౌదార్యమెఱుంగనా! మిత్రమా! గాల్ట్రి శోరుని గుఱించి యేమందువు? వాఁడు రాణికిఁ జెప్పఁడుగదా!"

"ప్రభూ! అతఁడు విశ్వసనీయుఁడు. ఆడితప్పఁడు."

"మంచిది. కాని యాశోరుఁడు నన్నుగూర్చి యన్యథాతలంపఁ గాఁబోలు? నిన్ను వీడి సేనాపంజరమున దాగియుండుట తగదని తలంపఁ గాఁబోలు? నేనేమిచేయఁగలను? — నీ కంతయుఁ దెలియుఁగదా! అతని మఱియొకసారి నీవు హెచ్చరింపవలయు — సూక్ష్మబుద్ధివి - ఏమి చెప్ప వలయునో నీవే యెఱుంగుదు—"

మహాశయుఁడు వల్లెయని పలుక, నృపాలుఁడు సంతసించి మఱల నిట్లనెను — "మిత్రమా! నీ ప్రవర్తనము నిక్కముగ శ్లాఘనీయము. నిన్ను సముచితముగ బహూకరింపవలయు—"

వెనుకటి నిష్ఠురోక్తులవలె నీ తేనె లొలుకుపలుకులును సహ్యాకర ముగ నుండెను. తనకు బహుమానము వలదని మహాశయుఁడు వారింప, నృపాలుఁ డిటులనెను — "నిన్నుఁ దప్పక బహూకరింపవలయు. కాని, నీకుఁదగు పసదనమెద్ది? ఈ మనోహరాంగుళీయములన్నియు రాణి యిచ్చినవిగదా — ఇవి వీడరానివి—"

"ప్రభూ! నీ విచ్చినను—"

"మిత్రమా! నన్ను వారింపకుము. నాకొక సువర్ణహార ముండ వలెను. దానిం దేఁగలనేమో చూచెదను. మఱచితి! — నవరత్న స్థగితమగు బాకు కలదుగదా? — ఒకసారి నీ వెంతయుఁ గొనియాడి యుంటివి. వలదనకుము — వారింపకుము — నీవంటి మిత్రవర్యునకుఁ బారి తోషికమీయవలయు. కాని, యిఁక నిందుఁ దడయఁజాలను. రాణి నాకొఱకు వేచియుండును. ఈలోన గాల్ట్రిశూర్షుఁడు కంటఁబడునేని,

గాఢనిద్రాముద్రిత తనదారిని బోవుచున్నదా తరుషండమధ్యమున నిజ మనోహరాకృతిని స్వప్నసుందరవిగ్రహము సాక్షాత్కరించెను. ఆమె వదనము ఒక్కసారి వెలవెలఁబోయి యుండెను. కాని, వెంటనే యాకోమలి సుందరారుణ రంజితకపోలయై, సముజ్జ్వలనయనయై, నితాంతసంభ్రమానంద సంభరితాంతఃకరణయై తనప్రియుని సంట్టితిలకించెను శూరుఁడా పరివర్తనముం గనిపెట్టి, యామె గరమందుకొని, సావేశముగ ముద్దాడి, యామెను బిగికౌఁగిలించెను. దక్షసుకన్య యిట్టులనెను— "శూరశిఖామణీ! భవదద్భుతప్రతాపమునుగాంచి భయసంభ్రమాశ్చర్య పరవశనైతి. ఆహా! నీ యసామాన్యసాహసకార్యమాయము. మదేభకుంభవిదారణక్రియా దక్షమగు భయంకరసింహమును శునకప్రాయముగా శాసించియు, నన్యులకుఁ దెలుపనని సమయబద్ధుఁడవైతివే!"

"సుందరీ! నీవు కాంచియుంటివా? అది స్వల్పము."

"స్వల్పమా! భయంకరమగు మృగరాజు నిన్నుఁగాంచి, భయభ్రాంతులు జెంది, పిల్లివలెఁ బ్రాకి పంజరము జొచ్చెనే! ఆ కవాటము పడిన శబ్దమాలించిగదా, నాహృదయ మూఱటఁగాంచెను! నృపాల మహాశయుల సంభాషణగూడ నాలించితి —"

ఆసుందరాంగి యట్లు సుధామధురభాషణంబుల నా శూరవరేణ్యు

నభినందింప, నతఁ డానందపరవశుఁ డాయెను. నిజమునకుపకారిణీ ప్రశంసా పాత్రుఁ డగుటకంటె ఘనంబెద్ది? తుదకు శూరుఁడిట్లనెను— "సుందరీ! నా మాట కాదనక యరుదెంచితివి. ధన్యుఁడను. నాహృదయము మెఱుంగుదు — నన్నుఁ బ్రేమింతువా?"

డగ్లసుకన్య లజ్జారుణకపోలయై, తనహృదయమును సముచితముగ వెల్లడించెను. శూరుఁడు తదవసరావేశమున నా లజ్జావతిని గాఢాలింగన మొనరించి, మనసారముద్దాడి మహానంద మనుభవించెను. అంత నాజవ్వని యల్లన విడిపించుకొని యిట్లనెను — "శూరాగ్రణీ! విపత్సాగరనిర్మగ్నయగు రాణి దరిగాంచువఱకు మనము సుఖము దలఁపరాదని చెప్పితిఁగదా! విస్మరింపవలదు."

"సుందరీ! రాజ్ఞీసేవాపరాయణుఁడనై శత్రునివారణ మొనరించుట కుత్సహింతునని యెఱుంగుదు గదా."

"ఎఱుంగుదును: విద్రోహులు దినదినాభివృద్ధిఁ గాంచుచున్నారు—"

ఆమెను వారించి శూరుఁడిట్లనెను — "రాజ్ఞీప్రకటన వెలువడు నంతనే రాజభక్తులు వేనవేలు పాఱివత్తురు. కాని, రాణి యేల యుపేక్షింపవలయునో తెలియకున్నది. నూతనముగ వివాహమగుటచే —"

"శూరాగ్రణీ! రాణి రాజకార్యము లుపేక్షించునని తలంపకుము. విద్రోహుల నడంపవలయునని యామె కడుఁ దత్తరపడుచున్నది. అన్యచింతన మెఱుంగదు. కాని, విధివశమున నయ్యది సాధ్యముకాదాయెను. సేనాసంచయ మొనరింపవలయు. అందులకు ధనము కావలయు. కాని, కోశమిపుడు శూన్యము. పన్నులు విధించి కోశము బూరింతమన్న, పార్లమెంటు సభ్యులను రావింపవలయు. కాని, యీ విషమపరిస్థితులందు నాసభ కూడుట హానికరము, అంత వ్యవధియును లేదు. ఏమిచెప్పుదు! విశాల రాజ్యాధినాథకు నాలుగైదువేలపౌనులు కఱవయ్యెనే!"

"నాలుగైదువేలా ?"

"అంతమాత్రమె. తదభావమున సహాసంచయ సామర్థ్యహానియును. రాణి పరాక్రమవంతురాలగుటచేతను, లోపము వెల్లడియగుచో నేని శత్రువులు విజృంభింతురని భావించుటచేతను, నింతవఱకుం గుప్తగంభీరముగనున్నది. నేఁటియుదయమున కోశాధ్యక్షుండరుదెంచి యామొత్తముఁ బ్రసంగించుచుండ, నీరహస్యము నా వీనులంబడెను.

దగ్గనుకన్య చింతాక్రాంతచిత్తయై యట్లుపలుక, శూరుండానందదీపితవదనుండై సోత్సాహముగ నిట్లనెను — "ఎంతవిపరీతము! అదృష్టమిట్లు కలసిరావలయు!" ఆతొయ్యలి సంభ్రమించెను. శూరుండు మఱుఁడి నిట్లనెను — "కుటిలులగు విద్రోహులను తదుచితముగ నే భంగపఱుపవలయు. ఒకానొక కార్యము దలపెట్టి యీ సాయంసమయమున బయలుదేఱితిని: నీయుందత మాలించితిని. ఒక్క వ్రేటున రెండు కార్యములును జక్కఁబడునని సంతసింపుచుంటిని."

"శూరాగ్రణీ! నీవు తలపెట్టినకార్యమెద్ది? అందులకా, ఈ తను త్రాణాదులు ధరించితివి !"

"ఔను. నాఁడు నీవొసఁగిన గూఢలేఖను బఠించి బఠించి, తుద కందలిరహస్య మరయఁ జాలితిని."

"అరయఁ జాలితివా ?"

"అందలి సమాచారమాలింపుము — 'గంట మూర్చిగి : రాణీ యుదయమైదుగంటలకు బయలుదేఱును: అంతే పరివార' — వ్రాలు లేదని వేఱుగఁ జెప్పనక్కరలేదు గదా." 'రాజ్ఞీపరివారమున స్వామిద్రోహి యుండవలయు: లేదా, శాత్రవగూఢచారి యథేచ్ఛగాఁ దిరుగుచుండవలయు' నని యెంచి దగ్గనుకన్య యాగ్రహానలతప్త యయ్యెను. శూరు డిట్లనెను —

"సుందరీ! నేనిట్లు బయలుదేఱవలసిన కారణముందేల్పెద నాలిం

ప్రభువు. సన్నటిచేయి నృపాలుఁడు దుష్టజనపరివృతుఁడై తప్పఁద్రావి జూదమాడెను. అంతఁ బెక్కండ్రు ప్రభువులు శూరులు నాంగ్లరాయబారులును గలరు. నాపరిచారకుఁడు రాజసేవకులతోడఁ జనవుగ నుండుటచే, నాఁడు జూదసమాచారమంతయు సవిస్తరముగ నెఱింగించెను. నృపాలుఁడు మధుపానమత్తుఁడై మిక్కుటముగనొడ్డి సువర్ణహారము, రత్నఖచితమగు బాకు మొదలగువాని నాంగ్లేయరాయబారులకు సమర్పించుకొనెను. మేరీ! ఉదయవిహారమొనరింపుచు నేనావంకఁ బోయి, గతనిశాసమయ మధుసేవాభీభత్స చిహ్నములుగాంచి, రోసి, వెనుదిరుగుచుండ నలిగిన చిన్నపొత్తమొకటి కంటఁబడెను. అది యెవ్వారిదో యరసి, వారి కందఁజేయవలెనని పుటలు ద్రిప్పితిని. ఎంత విపరీతము! నాచెంతఁగల గూఢలేఖల సాంకేతికము లందుండెను."

డగ్లసుకన్య సంభ్రమాశ్చర్యచకితచిత్తయై యాపొత్త మెవ్వారిదని ప్రశ్నింప, నాతఁ డిట్లనెను — "సుందరీ! రహస్యాక్షరవిలిఖితపత్రములం దెన్నియేని కలవు. తత్కర్త నెఱుంగుదునుగాని యింకను గొంత పరిశీలింపకుండ నిశ్చయింపరాదు. దురాత్ముల ప్రయత్న మెంతదారుణముగ నున్నది! ఐనను వారిని భంగపఱచి నేఁగృతకృత్యుఁడను గాఁగల నని విశ్వసింతును."

డగ్లసుకన్య భయాక్రాంతచిత్తయై యిట్లనెను — "శూరాగ్రణీ! నీవీ కార్యమునకుఁ బూనుట దైవికము. బహుళాపాయపరివృతయగు రాణి నుద్ధరింతువు గదా?"

"సుందరీ! ప్రాణమొడ్డి ప్రయత్నింతును. ఆపొత్తమునందలి రహస్య మరసియే యిపుడు బయలుదేఱితిని. కాని యెనిమిదిగంటలు కావలయు — పరిచారకుఁడు వేచియుండు — రాణితోడ వాహ్యాళి వెడలునపుడే నీకుఁ జెప్పఁ జూచితిని — అవకాశముగానక నిన్నిచటికి రప్పించితిని —"

శూరుఁడిట్లు పలుకుచుండఁ దూర్యారవము వినవచ్చెను. డగ్లసు కన్య యిఁకఁ దడయరాదు. రాణికి భోజనసమయమాయెను. ఆమె నాయితపఱచుటకుఁ జెలులందఱుఁ బోవలయు. కార్యాతురుఁడగు గాల్డిశూరుఁడు నిలువరాదు. కాని, ప్రణయినీప్రణయులు కలయు నప్పుడు కాలమెంతశీఘ్రముగఁ బర్విడును! శూరుఁ డిట్లనెను — "భోజన సమయమున రాణిని దర్శింపవలసియుందును. రహస్యసోపానమార్గమున రాఁగలను. విస్మయపడకుము. కార్యావసరమట్టిది. భద్రముగనుండుము."

శూరుఁ డట్లు పలికి, నిజకామినీపరిష్వంగన మొనరించి రయమ్మున వెడలెను. డగ్లసుకన్య రాజ్ఞీమందిరము జేరెను.

గాల్డిశూరుని పరిచారకుఁ డశ్వశాలచెంత నిరీక్షించుచుండెను. వాఁడును కవచధారియై యుద్ధసన్నద్ధుఁడై యుండెను. అంతలో శూరుఁ డరుదేఱ, వారిరువురు నశ్వారూఢులై రయమ్మున బయల్వెడలిరి. మార్గమధ్యమున శూరుఁ డిట్లనెను — "పరిచారకా! ఖడ్గము సారింపవలసిన సమయము వచ్చెను. వైరు లధికసంఖ్యాకులై యున్నను వెనుదీయవు గదా?"

"శూరాగ్రణీ! దంభములాడఁ జాలను. పదుగురైనను వెనుదీయక పోరాడఁగలను."

తన యనుచరుఁ డట్లు పలుక, శూరుఁడు సంతసించెను. వారట్లు కొంతద వ్వరగినంతనే హయరింఖానినదము వినవచ్చెను. శూరుఁ డప్రమత్తుఁడై తనయనుచరుని హెచ్చరించెను. ముందొక రౌతును, వెనుక నిరువురును వడివడి నేతెంచుచుండిరి. వారు మువ్వురు దృఢగాత్రులు, వివిధాయుధధారులు, యుద్ధసన్నద్ధులు, ఆంగ్లేయులు. వారు సమీపించునంతనే శూరుఁడు మార్గావరోధ మొనరించి, యటనిలువ వలయునని యాజ్ఞాపించెను. వాఁడొక తెరువాటుకాఁడు కావలయునని యెంచి, యాంగ్లనాయకుఁడు రయమ్మునఁ జేతుపాకిందీసి, గుఱిచూచి పేల్చెను.

అనుభజ్ఞుఁడగు గార్డ్నరుఁడు నేర్పుమెయి శిరమువాల్చి, నవ్వించుకొని యాయోధునిఁ గనిసెను. ఆంగ్లానుచరుఁడు తోడనే తననాయకునకుఁ దోడ్పడెను. గార్డ్నరానుచరుఁడు రెండవవానిని దాఁకెను.

నాఁటి పోరాటమటుంచి రాణి సమాచార మరయుచును. మేరీరాణి నిజపరిచారికాసమస్థితయై భోజనాగారమున సుఖాసీనయై యుండెను. కోశాధ్యక్షుఁడును, మఱియొక ప్రభువును, నాప్రభ్వియుఁ గూడ నుండిరి. హెన్రీనృపాలుఁడు మాత్రము కానరాఁడు. సహజగంభీరహృదయ యగు రాణి చింతానలతప్తచిత్తయై మ్లానవదనయై యుండెను. బేతను, ఫ్లెమింగుకన్య లేచింతయు నెఱుంగక యుల్లాసముగ నుండిరి. సేతనుకన్య రాజ్ఞీవదనపరిశీలన మొనరింపుచు వివర్ణవదనయై యుండెను. డగ్లసుకన్యయన్ననో! — గార్డ్నరుఁ డెప్పుడరుదెంచునో, యాతఁడు తలపెట్టిన కార్యమెద్దియో యని విచారింపుచుండెను. కోశాధ్యక్షుఁడగు మోర్టనుప్రభునిఁ గాంచి రాణి యిట్లనెను — "ప్రభూ! నృపాలుఁడు నాతోడ భోజనమారగింతునని బాసచేసెను. దినదినము క్లిష్టతరమగు రాజ్యపరిస్థితుల గుఱించి మనము మంతన మొనరించునప్పుడు నృపాలుఁడుగూడఁ బాల్గొనవలయునని వాంఛింతును."

నృపాలుఁడు తన నుపేక్షించుచుండినను, రాణి తదుపేక్షాసంక్షోభ మడంచికొని గాంభీర్యము వహింపఁ బ్రయత్నించుచుండెను. కోశాధ్యక్షుఁ డిట్లనెను —

"దేవీ! నీవు సెలవిచ్చినట్లు పరిస్థితులు క్లిష్టతరమగుచున్నవి. రణదుందుభి మ్రోగునంతనే పరుగుపరుగున వచ్చి తమ సేవాపరాయణత్వము జూపవలయునని వేనవేలుసైనికులు యుద్ధాతురులై యున్నారు."

"ప్రభూ! ధనమున్నఁగదా, రణదుందుభి మ్రోగించుట? ఐనను సేనాసంచయ మత్యవసరము. మదీయాభరణము లొడ్డియైనను ధనము గూర్పు—"

కోశాధ్యక్షుఁడట్టి పలుకులు వినఁజాలక, "దైవమట్టి యాపదను వారించుఁగాక!" యని యనునంతలో ద్వారము విస్పృతమాయెను. తన మనోహరుఁడే కావలయునని దస్సుకన్య తర్కించెను. నృపాలుని మూర్తి గోచరించెను.

నృపాలుఁడెటులుండెను? మధుపానమున మోము జేవురింప, నయనములు రుధిరారుణములై దీపింపఁ దూలుచుఁ బ్రవేశించి, సోఫా యాసనమునఁ గూలబడి, తమచితస్వరమున నతఁడిట్లు ప్రశ్నించెను — "రాణీ! అపుడే భోజనమొనరించిరా?"

"హెన్రీ! నీకొఱకు నిరీక్షించితిమి. నీవు రాకుంటివి. ఇతరావసర కార్యానిమగ్నుఁడవై యుందువని భావించితిమి. ఇప్పుడు తొమ్మిదిన్నర గంటలైనది."

సంక్షుభితమానసయగు రాణియట్లు సమాధానమొసఁగ, నృపాలుఁడు ఘూర్ణస్వరమున నిట్లనెను — "ఈ గడియారములు తప్పు. నేను వీనిని దిద్దింతును."

రాణి యంత నిశ్చలస్వరమున నల్లననిట్టులనెను — "హెన్రీ! ఘటికాయంత్రసవరణ మనవసరము. భోజనసమయమున భవదీయ సాంగత్య భాగ్యమీయఁజాలవేని, యట్లు వక్కాణించిరఁజాలు. ఇప్పు డాలస్యముగనైన నరుదెంచితివి — ఎంతయుఁ బ్రీతికరము. దేశపరిస్థితు లెటులున్నవో తెలియుఁగదా? తత్సమాలోచనార్థము కోశాధ్యక్షుఁ డరుదెంచి యున్నవాఁడు."

తోడనే, మధుపానజనిత గర్వాతిరేకమున నాతఁడిట్లు హుంకరించి పల్కెను — "సేనలు సమకూర్పుఁడు: విద్రోహులను దండింపుఁడు!"

అంత నాకోశాధ్యక్షుఁడిట్లు బదులాడెను — "రాణి సెలవగుసంతనే, తత్సేవాపరాయణులందఱు యుద్ధసన్నద్ధులై రాఁగలరు. కాని —"

"ఇఁక నాలస్యమేల?"

"దేవా! ధనము కావలయుఁగదా —"

"ధనమా! ధనాభావము నిత్యపారాయణమైనది! దుస్సహము! ప్రాణాంతకమగుచున్నది. ధనము నాకును గావలయు. ఈ యసంబద్ధ కాలహరణమేల? తత్క్షణము పన్నుల విధింపవలయు..."

నృపాలుఁ డట్లాడ లెఱుంగక యేమియో పలుక, నట్టి యాచరణము క్రమవిరుద్ధమని కోశాధ్యక్షుఁడు తెల్పెను. అంత నానృపాలుఁ డుగ్రుఁడై యిట్లనెను — "క్రమవిరుద్ధమా! మేమును మహారాణియు నాజ్ఞాపించునపుడు క్రమవిహితము గావలయు."

అంత రాణి యిట్లనెను — "హెన్రీ! శాంతింపుము. మనము క్రమ విరుద్ధముగ నాచరింతుమేని, విద్రోహులకు దోహదమొసంగిన వారల మగుదుము. మన యవస్థ కడువిషమము. ఎట్లైన నైదువేలు నను కూర్పవలయు."

అంతలో రిజియో మహాశయుఁ డరుదెంచి భయాతురస్వరమున నిట్లనెను — "దేవీ! ఏమని విన్నవింతును! విద్రోహులు గంటమిట్టి రాజధాని నాక్రమింప నుద్యుక్తులై యున్నారు!"

గర్వాసంబద్ధాలాప పరాయణుండగు నృపాలుఁ డా సమాచార మాలించినంతనే, భయాక్రాంతచిత్తుఁడై, వివర్ణవదనుఁడాయెను. దగ్గను కన్య యపారసంభ్రమంబున గడియారమువంకను రహస్యద్వారము వంకను వడివడిఁ దిలకించెను. రాణి ధీరోదాత్తచిత్తయై కృతనిశ్చయయై యిటులనెను —

"ఇఁక నాలసింపరాదు. రిజియో! నీ విపుడేపోయి ధనవంతులగు మహాజనులనరయుము. మదీయాభరణములు గుదువబెట్టి ధనముఁ గూర్ప వలయు. రిజియో! ఆలసింపకుము."

మహాశయుఁడు దీనాననుఁడై యిట్లు పలికెను — "దేవీ! అసాధ్యము అట్లు ఋణమిచ్చువాఁడు రాజద్రోహియగును."

"ప్రభువులారా! ఇఁక దైవమే శరణ్యము!" రాణి గాంభీర్యమంతయుఁ బటాపంచలాయెను. ఉద్దిష్టమైన ధనసంపాదన మసాధ్యమగునేని, విజాతీయుల విధానమునఁ గార్యసాధన మొనరింపనగునని నిబ్బరముగ నుండిన యా స్వాతంత్ర్య శక్తి భగ్నమై నిరాశాబాధిత చిత్తయాయెను. రాజ్ఞి దీనత్వమునుండి [illegible] యశ్రుబిందువులు జారనయ్యెను. అంతఁ బది గంటలు [illegible] నాశోత్కంఠనై ద్వారముదెస [illegible] దగ్గఱకున్న నిరాశాహత [illegible] ఘంటానినదము [illegible] విస్మృతమాయెను: విస్మృతమైన [illegible] ప్రవేశించిరి! దగ్గఱకున్న యానంద పరవశయయ్యెను.

[illegible] పాశబద్ధుఁడున్న, దీన ముగనుండెను. [illegible] శూరుఁడు! అతఁడు రాణింగాంచి [illegible] సగర్వముగ నిట్లనెను— "దేవీ! తమకుఁ బంచ సహస్ర ధనం [illegible]!" తదనసర విస్మయానంద పారవశ్యమున [illegible] సరింప, నా జగదేకవీరుఁడు మగుడ నిట్లనెను — "[illegible] విశేషము. ఆంగ్లధనసహాయము వనే వైరుల [illegible]. [illegible] యగు నాంగ్లరాణి యిచటి విద్రోహులకుఁ [illegible] కొల్లఁగొని, యరుదెంచితిని! ఓయీ 'తాప వర్తి' నామధేయ! స్వాతంత్ర్య [illegible] దేశాధీశను మోఁకరించి, కృపాభిక్ష యర్థింపుము!"

నిజాలాపానుగుణముగ శూరుఁడా యాంగ్లోద్యోగిని ముందుకుఁ ద్రోయ, నాతఁడు ప్రాణార్థియై నేలఁబడెను.

౧౩

మేరీరాణిపైఁ బగగొనియున్న మత్తే ప్రభువు మొదలగు విద్రోహు లను నాంగ్లరాణి తోడ్పడుచుండెను. ఆకాలమున నైదువేలపౌను

లన్న సామాన్యముకాదు. ఆధనము వారి కందెనేని, విద్రోహ మెంత యేని విజృంభింతురు. వారిని వారించు టసాధ్యము. అట్టి మహోప ద్రవ మిపుడు తప్పెను. విద్రోహ విజృంభణ కారణ మడంగుటయు, నిరాశానిర్భిన్నహృదయ యగు రాణికి ధనములభించుటయు నొక్క-కార్యమున సిద్ధించెను. గార్డిశూరుఁ డొనరించిన సేవ యమోఘము, అనంతము.

ఆంగ్లోద్యోగి భయవిహ్వలుఁడై, తన్ను రక్షింపవలయునని దీనముగ నర్థించెను. అంతనృపాలుఁడు దిగ్గునలేచి కఠినముగ నిట్టులనెను— "ఓరీ! నిన్ను క్షమింపరాదు. మదీయవైరిజన విరచితవిద్రోహమునకు సహ కారివిగదా!"— నృపాలుఁ డంతటితో నూఱకుండక తదావేశమున ఖడ్గ ముదీసి హుంకరించి యాయసహాయుని ఖండింపఁబోయెను. ఆ చెంత నున్న రిజియో మహాశయుఁడు ధైర్యమూని, 'వలదువల' దని హెచ్చరించి, యాఖడ్గమును బైకెగురగొట్టని యెడల, నా హతభాగ్యుఁడు రాజ్ఞీ సమక్షమునఁ దెగటారవలసినదే: ఆమె శాశ్వతదుర్యశోమగ్న కావ లసినదే. నృపాలుఁడు దురంత క్రోధఘూర్ణమాన మానసుఁడై రిజియో మహాశయు ననంబద్ధనిష్ఠురవచోఘాతంబులఁ గారించెను.

రాణి యంత నెవ్వరు వినఁ జాలని మందస్వరమునఁ దనప్రియుని బ్రతి మాలి భుజముం బట్టి వెనుకకు మఱల్చి, యాసీను నొనరించెను. త దనంతర మాయమ రిజియోను గాంచి యిటులనెను — "మహాశయా! నృపాలుఁడు కృతజ్ఞుఁడు. కాని, యిట్టియెడఁ జిత్తము క్రోధోన్మత్త మగుట సహజముగదా? ఐనను, తెలారి యొనరింపవలసిన కృత్యము దాని యొనరింపఁబూనుట వాంఛనీయము కాదు."

మేరీరాణి చాతుర్యము శ్లాఘనీయము. ఒక వేళ మహాశయుఁ డా మూర్ఖనృపాలుని వారింపకపోయెనేని, తా నాతనిపై నుఱికి వారించు టకు గార్డిశూరుఁడు సంసిద్ధుఁడై యుండెను. మహాశయుఁ డొనరించిన

సాహసకార్యోచితసాహసము గాంచి యాశ్చర్యమంతయు నంతర్గతమందెను. నృపాలుం డన్ననో! కృతజ్ఞుండై, నిజాపరాధమునకుం బశ్చాత్తాపయుక్తుండై, చిన్న వోయెను. రాణి యంత గార్డినరును గాంచి యిట్లనెను —

“ శూరాగ్రణీ! నీవు మఱుడ మాకృతజ్ఞతకుం బాత్రుండవైతివి. ఈ విషయము మఱువ నాయూహ్యము. మమ్మెల్లర విస్మయవిభ్రాంతచిత్తుల నొనరించిన యుపాయాంతము సవిస్తరముగ నెఱిఁగింపుము. ”

శూరుండంత నిజకథాకథన మొనరించెను. —

“ దేవి! సంగ్రహముగ విన్నవింతు, జిత్తగింపుము. ఆంగ్లేయులు మువ్వురు పంచసహస్రధనముంగొని యీసాయంసమయమున రాజ ధానిం బ్రవేశింతురనియు, నా ధనము విద్రోహుల కందవలసియుండె ననియుఁ దెలిసికొంటిని. తోడనే వారి నడ్డగింపవలయునని సంకల్పించి తిని. పర్యవసాన మీయాంగ్లేయుఁ డెఱిఁగింపఁగలడు. మదార్జిత సువర్ణమియ్యదె, పరిగ్రహింపుము. ”

గార్డినరుఁడా తలుపు తెఱచెను. తోడనే తదనుచరుఁడు కాంచన భారధరంధరుఁడై యరుదెంచెను. ఆంగ్లేయుఁడొక్కొక్కఁడు రెండు సంచుల వంతున జీనునందు భద్రపఱచికొని యుండెను. ‘ఆలివర్టు’ నామ ధేయుఁడగు గార్డినరానుచరుఁ డా యాఱుసంచులను రాజ్ఞీచరణ సన్నిధినుంచెను. ధనము గాంచినంతనే హెన్రీనృపాలుఁ డుత్సాహ పూరితహృదయుఁడై, వికసితవదనుఁ డాయెను : అనిమిషనయనుఁడై యట్టె తిలకించెను. రాజకార్యము లెటులున్నను తన వ్యసనములకుఁ గొంతధనము చిక్కునని యాదౌర్భాగ్యుఁ డాసించియుండును!

రాణియంత నాశూరానుచరునిఁ గూడ నభినందించి, యంతలోఁ జకిత చిత్తయై, యిటులనెను — “నీవస్త్రము రక్తసిక్తము! క్షతగాత్రుండవా?”

“ దేవీ! ఈ గాయమల్పము: అనల్పమైనను భవత్సేవాపరాయ ణుండనై క్షతిఁగాంచుట గౌరవప్రదము. ”

ఆంగ్లో సైనికయువకుని విన్నవింప, రాణి యిటులనెను — "బాలకా! నీ యనుచరులెవ్వరో పేర్కొనుము. మిమ్మెల్లర బహూకరింపవలయు."

ఇంతకును పాశబద్ధుఁడై యుండిన యాంగ్లోద్యోగి యిట్లు పల్కెను —

"దేవి! చిత్తగింపుము. ఈశూరునకీ బాలకుఁడు తప్ప వేఱు సాయము లేదు. వీని బలపరాక్రమము లనన్యసామాన్యములు. వైరియైనను పరాక్రమశాలియగునేని నాకు గౌరవనీయుఁడు. వీరు మానవాతీత బలసాహసములు జూపనియెడల, నేనిట్టి దైన్యమునకుఁ బాల్పడి యుండను."

తత్సమాచార మాలించిన రాణియు నితరులును విస్మయాభినందన పూర్వక వీక్షణంబుల నాయోధద్వయమును బహూకరించిరి. నృపాలుని దృష్టిమాత్ర మా హేమకోశముల మీఁదనే యుండెను. చేతను [illegible] ధ్యానపరులై గుసగుసలాడిరి.

అంత, ససదృశపరాక్రమశాలి యగు గాల్టీశూరుఁడే యాంగ్లోద్యోగిని విముక్తింపవచ్చునని, రాణి యుదారమతియై సెలవిచ్చెను. తోడనే, యాతఁడు కృతజ్ఞతా వినయపురస్సరముగా శిరమువాల్చి తన యనుచరునిఁ గాంచి యిటులనెను — "ఆలిపర్తు! ఈయుద్యోగినిం దత్క్షణము బంధవిముక్తు నొనరింపుము. కృతకృత్యుఁడు కాకపోయెనని యాంగ్లరాణియే వానిని శిక్షింపఁగలదు."

ఆంగ్లోద్యోగి బంధవిముక్తుఁడాయెను. తోడనే యాతఁడు వినయ వినమితోత్తమాంగుఁడై యిటులనెను — "దేవీ! రాజసేవకులు కేవలాజ్ఞాబద్ధులై నిజహృదయవిరుద్ధకార్యము లొనరింపవలసినవా రగుదురు. నాయవస్థ యట్టిది. దేవి! భవదీయకరుణామృతముం జవి గాంచితిని; ధన్యుఁడను. నా కార్యము భగ్నమైననేమి! భవదద్భుతౌదార్య సంస్మరణ పరాయణుఁడనై నిశ్చల స్వాంతుఁడనై మనఁగలను... గాల్టీశూరాగ్రణీ! ఔదార్యమూర్తివి! ఈ ప్రాణము నీయది!"

ఆంగ్లోద్యోగి యాజ్ఞజేసిన తంత్రజ్ఞుఁడైనను నాచార్యశూన్యుఁడు కాఁడు. మేరీరాణిపైఁ బగఁబూనియున్న యరాజకులకు సాయపడు వారివలెనే, వధార్హుఁడు. కాని, యుదారహృదయయగు రాణి వానిని విడిచిపుచ్చెను. కాన నతఁడామెను, ఆమెతోఁబాటు గాల్డిశూరుని మగుడ నుగ్గడించి వెడలనుండిన సమయమున నృపాలుఁడు చిడిముడి పడుచు సాహంకారముగ నిట్లనెను — "ఓరీ! నిలునిలు. నాప్రశ్నలకుత్తర మొసఁగి మఱియుఁ బొమ్ము. ఈధనరాశి నెవ్వరికందఁజేయ నుద్దేశించితివి! రాజధానియందు నీకుఁ బరిచయులెవ్వరు? సత్వరము సమాధాన మిమ్ము!"

నృపాలు నభిప్రాయము స్పష్టము. ఆ యవివేకి, గాల్డిశూరుని యవివేకమును, తన వివేకమును, వ్యక్తీకరింపవలయునని యట్లు ప్రశ్నించెను. కాని, వివేకనిధియగు శూరుఁడావిషయము లరసియే యుండెను. కాన నాంగ్లరాణి హస్తచాలనమున సెలవీయ, నా యాంగ్లోద్యోగి నిష్క్రమించెను. గాల్డిపరిచారకుఁడును వెడలెను. శూరుఁ డంత ననుజ్ఞాతుఁడై మధురసముద్రావి సేదదేఱి యిట్లు వక్కాణించెను — "దేవీ! ఆంగ్లరాజ్ఞీకుతంత్రము నాకెట్లు తెలిసెనో విశదీకరింతును. నేఁడు ప్రత్యూష విహారమొనరింపుచు నెట్టులో యీచిన్ని పాత్రము గాంచితి." ఆపాత్రమును గాంచినంతనే సేతనుకన్య విహ్వాలించెను. ఫ్లెమింగుకన్య యామె శ్రవణమున నేమియో పలికెను. శూరుఁడు మగుడ నిట్లు చెప్పఁదొడంగెను —

"రహస్య బిందులిపి విలిఖితపత్రము లిందెన్నియో గలవు. అధిక పరిశ్రమమునఁ బ్రధానపత్రములను బఠించి యాయావిషయములను వ్రాసికొంటిని. ప్రకృతసంబంధముగల పత్రమియ్యది, గమనింపుఁడు :

లేఖకుఁ డాంగ్లరాజ్ఞీ కార్యదర్శి —

"10 — 8 — 1565

మన్త్రిప్రభ్వాదుల ప్రయత్నము శ్లాఘనీయము. క్యాథలిక్కుమతస్థురాలగు మేరీరాణి యామతస్థునే వివాహమాడుట గర్హ్యము. మన్త్రి ప్రభ్వాదు లంతమాత్రమున నోర్వఁగాటింపక, స్వీయమతాభిమానులై, దేశాభిమానులై, తమరాణిని బ్రతిఘటింపఁ గృతనిశ్చయులై యుండుట మేలు. ప్రొటెస్టెంటు మతోద్ధారిణియగు మా యెలిజబెత్తురాణి తమయుత్సాహముల నాదరించును. మన్త్రి ప్రభ్వాదుల ప్రార్థన మన్నించి వలయు ధనసాహాయ్య మొసఁగింపఁ గలదు. తామనస్తు నామధేయుఁడైన వేంపౌను లచటకుఁ దేఁగలఁడు. ఈకార్య మతిరహస్యముగాన, నిరుపురుమాత్ర మాతనివెంట నరుదెంతురు. నేఁటి కిరువదియవనాఁటి రేయి తొమ్మిదిగంటలకుఁ బురప్రవేశ మొనరించి, నూటిగా నీ యూంచాసమునకే రాఁగలను. మేరీరాజ్ఞీ ప్రభుత్వవిముఖులగు ప్రభులలో శాఘ్యతగలవాని నరసి వానికీ ధన మందఁ జేయుము. నీకీజాబు మూడు నాలుగు దినములు ముందే చేరఁగలదు. అప్రమత్తుఁడవై తదుచిత ప్రయత్నము లొనరించి కృతకృత్యుఁడవు గావలయు.

ఇట్లు,

వి. సె., కార్యదర్శి"

మేరీరాణి యాంగ్లరాణి స్వభావమెఱింగి యుండెను. ఆమె తన విరోధినియని మేరీరాణి యెఱుంగక పోలేదు. కాని, యెలిజబెత్తు, అంతటి దౌష్ట్యమునకు దొరఁకొనునని మాత్ర మామె యెఱుంగదు. మేరీరాణి మంత్రు లాగ్రహపరవశులైరి. హెన్రీనృపాలుఁడు భయసంభ్రమాకులుఁ డాయెను. సేతనుకన్య భయాతురయై రాణిం గాంచెను. డగ్లసుకన్య విశ్వాసబద్ధయై, వీక్షణపరంపరలచేఁ దనప్రియు నభినందించుచు, నిశ్చలచిత్తయై యుండెను. శేతను, ఫ్లెమింగుకన్యలు విపరీత వక్రవీక్షణములఁ బరస్పరము తిలకించిరి. రిజియోమహాశయుఁడు నిజ మనోభవాలోచనా నిమగ్నుఁడై నిశ్చలముగఁ దోఁచెను.

ఒక్క నిమిషమట్లు కడచిన పిమ్మట రాణి యిట్లనెను — "ఆంగ్ల రాణి ప్రబలవిరోధినియగుట తథ్యము. తత్కారణము నారాజు యుద్ధ మొనరింపనొల్లక, యామె తన ధనప్రభావమున నన్ను భంగపఱుపఁ జూచుచున్నది."

"కాని, యీలేఖ యెవ్వరిది?"

నృపాలుఁడట్లు ప్రశ్నింప గాల్డిశూరుఁడిట్లు ప్రత్యుత్తర మొసగెను — "విలాసము కానరాదు. ఐనను, భావము విస్పష్టము. సుపథీయుఁడైన యాంగ్లేయుఁడు నా యనుమానమును స్థిరపఱచెను."

అంత రాణి యిటులనెను — "శూరాగ్రణీ! నాకును స్ఫూర్తియగు చున్నది. రాజ్యతంత్రమెంతటి హైన్యమునకుఁ బాల్పడెను!"

నృపాలుఁడంతఁ జీకాకుపడి సక్రోధముగ నిట్లనెను — "మీ ప్రసంగము నాకు దుర్గ్రాహ్యము. ఈలేఖ యెవ్వనిదో స్పష్టీకరింపక యేమియో — ఆ! తెలిసె — ఈపత్త్రము రేయిగాంచితి —"

"నృపాలా! ఈపత్త్ర మిందేయుండెను. శూరబిరుదాంకితుఁడును నాంగ్లరాయబారియు నగు 'రండల్ఫు' నకీ జాబు చేరవలసియుండెను. ధనముగొనివచ్చిన తామవర్తు నామధేయుఁడు నట్లే తెల్పెను."

గాల్డిశూరుఁడట్లుపలుక, బేతనుకన్య మగుడఁదన నెచ్చెలితో గుసగుస లాడెను. నృపాలుడిట్లనెను — "బోనియ్యాది రండల్ఫునదే. రాఁగల డేగపందెముగుఱించి యొడ్డిన పణమిందతఁడు వ్రాసెను. నాదు వజ్రాంగుళీయమున కిరువది పౌనులు పందెము —"

"నృపాలా! ఇందట్లే లిఖింపఁబడియున్నది. చూడు" మని గాల్డిశూరుఁడు పల్కెను.

మేరీరాణి మంత్రులు నితాంతకుపితస్వాంతులై యా యాంగ్ల రాయబారి వధార్హుఁడని పేర్కొనిరి. రాజాస్థానముననుండు రాయబారి తదుచితకార్యచింతాపరాయణుఁడై చరింపవలయుఁగాని తద్రాజ్య

[illegible] గంభీర[illegible] [illegible] [illegible] [illegible] యున్నారు. హెన్రీ[illegible] [illegible] [illegible] గదా. ఆ మెకిప్పుడు చేతనొక్క [illegible] [illegible] [illegible], యెద్ది[illegible] [illegible] నా తొప్పుపిడి తన ప్రియ[illegible] [illegible] యును తత్తరపడెను. ఆమె చెలి యిట్లు గుసగుసలాడెను — ' [illegible]ధ్యము! [illegible] మనస్సై నిశిత వీక్షణ[illegible] [illegible]న్న వాఁడు. [illegible]. సిద్ధ్యులముగనుండును. [illegible], దేశ[illegible] [illegible]చున్నది. ”

కాని, రాజ్ఞి వచనామృత వృష్టిచేత నా పదుచులూరటఁ గొంచెను —

“ హెన్రీ ! ధార్త్యముసలడు. ఆంగ్ల[illegible] క్రోధోన్మత్తతనొందించి, యూహావమునకుఁ బురికొల్పుదువా ? పృత్తచరిత్రయగు భవదీయ జనయిత్రి యాంగ్లరాజ్ఞి వశంవదయై యున్నదని యెఱుంగవా ! ఆంగ్లదేశముననున్న భవత్పిత్రు భూఖండమాసింతువో ? ప్రబలవిరోధినియగు

నాంగ్లరాణి నిరంతరము రంధ్రాన్వేషణా పరాయణురాలై యుండుఁగదా. యథేచ్ఛాసంచారస్వాతంత్ర్యము రాజనీతివిరుద్ధము. నీజనని బంధవిముక్తిఁగాంచ వలయు, నీజనకుని భూసంపదను రాఁబట్టవలయు. కాని, సర్వానర్థ కారణమగు [illegible] కెడమీయరాదు. తదాదర్శబద్ధులమై, యప్రమత్తులమై యుండినచో, యాంగ్లరాణి యితరదేశములకు వెలఁచి [illegible] సోదరీ! నేనును నీవలెఁ దద్రాష్ట్రకృతావమానానలతప్తహృదయ [illegible]. కాని, కర్తవ్యమేమి? దేశమరాజక ప్రజావిప్లవము [illegible], యాంగ్లరాణిని రమ్మనుచుఁ బురికొల్పుట [illegible]?”

[illegible] సోదరుచే ప్రబోధితుఁడై యిట్లనెను — “మేరీ! నాజననియ్రిలించవలసినది [illegible] నిరగుచున్నది. దుష్టాత్ములగు నాంగ్లరాయబారులను దండింపరాదు. కాని, యంతమాత్రమున నాంగ్లరాణి శాంతించునా? ధనము పోయెనని యీసు వహింపకుండునా?”

“సోదరీ! వివేకవతియగు నాంగ్లరాణి యంతమాత్రమునఁ దీవ్రపడునది కాదు. తన కౌటిల్యము ప్రకటీకృతమగునని యెంచి మిన్నకుండును. చిఱుమోమహాశయా! ఏమందువు?”

రాణి యట్లు ప్రశ్నింప, నా కార్యదర్శి యిట్లు బదులాడెను —

“దేవీ! నీయూహ సమంజసము. తన కౌటిల్యము బయల్పడరాదని యెంచి తోమసర్థునామధేయుఁడు తన దూతకాఁడనును. కాని, యాంగ్లరాయబారులవిషయ మట్టిదికాదు. వారిని వధింతుమేని యాంగ్లరాణి తప్పక రణమాచరించును.”

మేరీరాణి మంత్రులును నాయభిప్రాయముతో నేకీభవించిరి. గాల్డ్‌శూరుఁడుగూడ సమ్మతించెను. కాని, భంగపడిన యాంగ్లదూత యీలోన నాంగ్లరాయబారులను హెచ్చరింపఁగలఁడు: వారు భయాతిరేకమునఁ బలాయన మొనరింపఁగలరు; దాన ననర్థము వాటిల్లఁ

గలదు. కాన నాంగ్లరాయబారులను దయముఁ జూపంగాచి, వారిని భయ రహితుల నొనరించు టావశ్యకము. ఆ కార్యభారము సకలశాస్త్రజ్ఞుఁడగు నా శౌరునిపైఁ బడెను. ఆతఁడు రాణి సెలవుఁ బడసికొనుచు నిట్లనెను — "నేను కార్యభారము వహింతుఁగాని వారికీ సమాచార మెట్లులో సత్యము తప్పక తెలియునని విశ్వసింతును." ఆతని సునిశితవీక్షణము జేసెను, శైమింగుకన్యలపైఁ బడెను. వారు విహ్వలించిరి. ఇతరు లా రహస్యమరయఁ జాలక పోయినను వెఱగంది యూరకొనంగాంచి నాతఁడిట్లనెను — "మఱేమియుఁగాదు. గోడలకు వీనులుండుఁగదా! మఱియుం దక్షులగు నాంగ్లరాయబారులు సహస్రాక్షులై సర్వమరయఁ గలరు."

శౌరుఁడు రహస్యము ప్రకటింపకుండుటచేత నాకాంక్షలూరటఁ గాంచిరి. ఆతఁడు సూటిగా నాంగ్లరాయబారులను గాంచుటకు నడిచెను. వారి యావాసము పెద్దభవనము. రేయి పవలొకంటకు గంట లగుట చేత ద్వారము మూసియున్నను ప్రఖ్యాతుఁడగు గార్డ్ఫరాయుఁడు తన్మందిరాంతర్గతుఁడయ్యెను. తామువర్తు నామధేయుఁడగు నాంగ్లదూత వారిని దర్శించి, జరిగిన యుదంతము సమగ్రముగా నివేదించియుండు ననియు, ఆ కారణమున రాజ్ఞీదూత తప్పక యరుదెంచుననియు నూహించి, యాంగ్లరాయబారు లప్రమత్తులై గాంభీర్యము వహించియుందురనియు శౌరుఁడు తలపోసి యుండెను.

నానావిధ రుచిరాహార మధురస సమృద్ధములగు బల్లకెదురుగ నమర్చిన కుర్చీలమీఁద నాంగ్లరాయబారులు సుఖాసీనులై యుండిరి. వారి చేతులందుఁ జేకముక్కలుండెను. శౌరుని గాంచినంతనే యాంగ్లేయు లా ముక్కలనటుంచి, యాతని నాహ్వానించిరి. కార్యభారధురీణుఁడై కృతనిశ్చయుఁడై యరుదెంచిన శౌరుఁడా తంత్రజ్ఞులొసఁగు నాసనము గొన నొల్లక విస్పష్టముగ నిట్టులనెను— "అయ్యలారా! నేనిటఁ దడయఁజాలను. ఉపోద్ఘాతమనవసరము. నేఁ జెప్పవలసినవి నాలుగువిషయ

[illegible] గాంధాంగ్లేయులు మిథ్యాపహాస పరాయ
[illegible], గాఢ్జీశూరుఁడింకను నిట్టులనెను—

“ఓ క్వ్యాసాస్త్రుఁడగు నయాజకనాయకున, క్రైస్తవుదు వేలధన మంద జేయ
[illegible] యాజ్ఞఁగొనియుంటివి: వాఁడిం దేయుండవలయు: వానిని
సేఁగొంచవలయు — వాని కపాయము వారయదని బాసచేయుదు
నుగాక. ఏమి? మీ యాగడము! ఇంకను వృథాగాంభీర్యము
[illegible]? కాని, మీరదు ఘాతుక విద్రోహము ప్రకటీ
కృతము కా[illegible] యీ పరిచారికలు రాజద్రోహశిక్షకుఁ బాల్పడ
కుండ నా[illegible] తప్పింపుదును.”

ఈయుంగ్య బాణ ము మోఘముగఁబని చేసెను. వారి మిథ్యాగాంభీ
ర్యాడంబరము లంతరించెను. ఆకుటిలులు విహ్వలహృదయులై
యనిమిషనయనులై పరస్పరాలోకనపరులై మిన్నకుండిరి. అంత నందుఁ
బెద్దయగు రండల్బు యథాగాంభీర్యము దాల్చి యింకను దర్కించ,
గాఢ్జీశూరుఁడు క్రుద్ధుఁడై యిట్లనెను — “ఏమి! ఆ పరిచారిక లెవ్వరో!

భవదీయ మాయావాగురులంజిక్కి, మోహవిభ్రాంతులై మాతృసమాన యగు రాణిని వంచించు మేరీద్వయము — చేతను, క్షమింగు నామ ధేయులు ! ”

ఇఁక నా రాయబారులు నిక్కముగ భయవిహ్వలులైరి. శూరుఁడు మగుడ నిట్లనెను— “పెర్తు నగరమునుండి పదిగంటలకు బ్రయాణ మొనరింప వలసిన రాణి యుదయమైదుగంటలకే బయలుదేఱునని మీకెవరు తెల్పిరి ? రాజ్ఞీరహస్యప్రకటన మొనరించినదెవరు ? ఆ మేరీద్వయము కాదా ? రండల్ఫునామధేయా ! నీవు ప్రచ్ఛన్నముగఁ దన్నికటమునఁ దిరుగాడుచు, రాజ్ఞీరహస్య విచారణ పరాయణుఁడవై, తత్తద్విషయ ములం దత్క్షణము విద్రోహులను హెచ్చరించుటలేదా ? మన్త్రిప్రభునకు రహస్యలిపీవిలిఖితమగు లేఖనంపినది నీవుగావా ? ఓయీ ! నీవు కేవల గౌరవహీనుఁడవుగా వేని, స్వయంకృతాపరాధానలమున మ్రగ్గకుండ నా కన్యల నాసేవనుండి తప్పించి యుద్ధరింపుము. ”

ఆంగ్లరాయబారు లంత దుష్టసంకల్పులై వడివడి నొకరినొకరు తిల కింప, శూరుఁడు తదభిప్రాయము గ్రహించి, యాపొత్తమును భద్ర పఱచి జలధరగంభీర స్వరమున నిట్లనెను — “ఇంకను ద్రోహవర్జితులు గారా ? ఒక్కయడుగు ముందువైచువాఁడు మదీయఖడ్గధారా విఖం డితుఁడుకాఁగలఁడు — భద్రము ! ”

రాయబారులిఁక నధీరులై శూరునాజ్ఞఁదలఁదాల్చి, యాంగ్లథన గ్రహణార్థమరుదెంచిన విప్లవనాయకునిచెంత కతనిఁ గొంపోయిరి. గాల్డి శూరుఁడావ్యక్తినిఁగాంచినంతనే, నిజమనోహారిణీ సంస్మరణమున భయ సంభ్రమాకులుఁడాయెను. నాఁడాతఁడు కాసారదుర్గమున బంధితుఁడై యుండునపుడా కరుణాస్వరూపిణి పరిచారక వేషధారణ మొనరించి యెటు లుండెనో, యీవ్యక్తియు నట్టులేయుండెను. కాన నాతఁడు వెఱగం దెను. కాని, యా పూతచరిత, ఆ యకలంక రాజభక్తు యిట్టి దౌష్ట్య

మునకేల దొరకొనును ? శూరుఁ డట్లు వితర్కించుకొనుచుండ, నా వ్యక్తితోడ నాంగ్లరాయబారి యిట్లనెను — “ డగ్లసు మహనీయా ! ఈశూరాగ్రణి నిన్ను దర్శింపనరుదెంచెను. నీకపకార మాచరింపనని యీమహనీయుఁడు బాసచేసెను. ”

రాయబారి యట్లు పరిచయ మొనరించి నిజానుచర సమేతముగా వెనుకకు మఱలెను.

౧౪

ఆవ్యక్తి మేరీకన్యాసోదరుఁడని స్పష్టమాయెను. అతఁ డిరువదియొక సంవత్సరముల ప్రాయపువాఁడయ్యు శ్మశ్రు విరహితుఁడై యబలా జనోచిత సౌందర్యసౌకుమార్యముల నలరారుచుండెను. అతఁడు మత్ప్రభునకు సవతితల్లిపుత్త్రుఁడు: తత్సంతానమున జ్యేష్ఠుఁడు: 'జార్జిడగ్లసు' నామధేయుఁడు. గాల్డిశూరుఁడు తననామధేయ మెఱిఁగించి నంతనే యాయువకుఁడు దుర్దాంత క్రోధాతిరేకమున — “గాల్డిశూరుఁ డవా! కటారిందీసి రక్షించుకొమ్ము!” యని యఱచి తన ఖడ్గమును మెఱపువలెఁ దీసెను.

గాల్డిశూరుఁడన్ననో! నిశ్చలచిత్తుఁడై యొక్కయుఱుకున జార్జిని డాసి, వానియస్త్రము నెగురఁగొట్టి తన వశమొనరించుకొని యిటు లనెను - “ఆర్యా ! నీవు కవచవిరహితుఁడవు. నీతోడిది సమయుద్ధము కాదు: ఇదె నీ యస్త్రము. ఆగ్రహకారణ మెఱిఁగింతువేని, తదాయి తుఁడవై సముచితసంకేత ప్రదేశమున నన్నుఁదాఁకుము. కాని శాంత చిత్తుఁడవై, మదీయవృత్తాంత మాలింతువేని, మనము మిత్రులము కాఁ గలము సుమా.”

మేరీసోదరుఁడగు జార్జియవస్థ వర్ణనాతీతము. తదవసరజనిత క్రోధా వేశమున శత్రువిదారణ మొనరింప లంఘించిన యావీరుఁ డసహాయుఁడై

“జార్జిమహాశయా! నేన్నెదినములనుండి [illegible]
నీసోదరి గౌరవహీనముగ చెఱసాలను [illegible]. [illegible]
నిర్దుష్టము. నిష్కళంకము. ఆమె [illegible]
మీ రెండుగల [illegible]
సోదరీహృదయము పరాత్పరభ్రాతృప్రేమ ప్రపూర్ణము. కాని, [illegible]
కీయపరిస్థితి కను [illegible]. ఒకవంక రాజభక్తి: [illegible]
హిత బంధుప్రేమ. రెండును గణనీయములె. [illegible]
మేరీరాణి సోదరియగుఁ గదా. అగ్రజుఁపు [illegible]
యుద్ధసన్నద్ధుఁడాయెను. నీ వటుఁజేసిన [illegible]: నీ సోద
రికి రాజ్ఞిసేవ సంభావ్యమాయెను. నీ వలె నీ సోదరి [illegible]
ముగఁ జరింపరాదా? మేరీరాణి నిరుపమ సౌందర్యనిధి: [illegible]
రాశి: అనంతభక్తిశాలిని: ఇంచి యీ దేశము [illegible]
మీ రందఱుఁ గూడ సేవింపవలదా?”

జార్జియవస్థ వర్ణనాతీతము. నయనములు [illegible]
జలింప, తీవ్రతరోచ్ఛ్వాసపరంపరచే వక్షము పొంగ, మేను వణఁక నిజ
ముష్టిఘటితోరుఁడై సావేశముగా నాతఁ డిట్లనెను — “[illegible]గ్రణీ!
నిజము - నిజము! నీపలుకు లమోఘములు — [illegible].
నీమాట లొక్కొక్క కఱకుటమ్ములవలె హృదయచ్ఛేదన మొనరించె

చిని. ఇంక నాటకమును — చిత్త మున్మత్తముగానున్నది — [illegible] అసాధ్యము—"

గాల్డిస్మోరుండు విరమింపక యింకను నుపన్యసించెను. అయినవాండు నిజకవిత్వాదిత [illegible] మూసనమునం గాలంబసి యుబలసినది [illegible] వినిపించెను. గాల్డిస్మోరుండు నిస్స్వరపడి చూచుచుండ, [illegible] బాష్పబిందువులను బోంద్రోసి సావేశముగ [illegible] స్వీయకథాకథన మొనరించెను —

"శూరాగ్రణీ! నా మనోవ్యథ నీకు దురవగాహము. కేంకితి [illegible] సంవత్సరములాయెను. రాజధానియందలి మదీయభ్రాతృసంబంధమున నాతల్లి విడిసియుండెను. నేనును నాసోదరి మేరీయును నాయొద్ద నే యుంటిమి. మేము ప్రాయికముగా రాజ్ఞీసందర్శన మొనరింపుచుం దదాతిథ్యము గాంచుచుంటిమని వేఱుగం జెప్పవలయునా? అప్పుడింకను రిజియోమహాశయుండు కార్యదర్శి కాండు: అతండు దేవళాధ్యక్షపదవి మాత్రము వహించియుండెను. రిజియోమహాశయుండు గానకళావిశారదుండు. నా సోదరి సంగీతప్రియయగుట గాంచి, యామె మహాశయుని వద్ద నేర్వనలయునని రాణి సెలవిచ్చెను. నాసోదరి యట్లొనరించుచుండెను. ఇతరాస్థానసభ్యులవలె నేనును నిరంతరము రాజ్ఞీసందర్శన మొనరింపుచుంటిని. తన్మనోహరవదన మీక్షింపుచు, తత్పల్లవాధర నిర్గతమంజులాలాపము లాలింపుచు, తద్వచోనైపుణ్యమున కలరుచుం గొంత కాలము మహదానంద మనుభవించితిని. నాకుం గవిత్వముపై మక్కువ. రాణి యది గనిపట్టి, నిజేష్టకవితారచనలను నాచేం జది వింపుచుండెను. ఆమె నా పఠన సామర్థ్యమును గొనియాడెను. ఆర్యా! తాదృశవినయ పరంపరాసంస్మరణమున మోహాంధుండనై, రాణి నన్నుం బ్రేమించెనని విశ్వసించితిని. చిత్తము మోహపరవశమై యుండినను, అణుమాత్రమైనం బ్రకటింపక కడుగంభీరముగ నుంటిని. నీ

కిప్రుడు తెలిసెఁగాని, నా రహస్య మన్యులెఱుఁగరు. అట్లు కొంతకాల మగుడు, మేము మత్త్రేప్రభు కాసారదుర్గమున కరుదెంచితిమి. రాణి దూరగయైనను మోహామట్టులే యగ్గలముగ నుండెను. తుదకేమాయె? నిద్రాక్షీణుఁడు భయదజలధరధ్వానమునఁ ద్రుళ్ళి మేల్కాంచు చందమునఁ నేను దారుణప్రబోధము గాంచితిని. మేరీరాణి హెన్రీప్రభుని వివాహమాడునని తెలియవచ్చెను. నా యాశాసౌధము కూలిపోయెను. ప్రపంచము శూన్యముగఁ దోఁచెను. బ్రదుకు దుర్భరమాయెను. చిత్త మున్మాదసంతప్తమై క్రోధపరవశమాయెను. మత్త్రేప్రభువాసమయమునసే రహస్యవిప్లవప్రయత్నము లొనరించుచుండెను, తోడనే, నే నాపక్షముం జేరి దయాభిమానశూన్యుఁడనై పగసాధింప బాటుపడుచుంటిని. శూరాగ్రణీ! భవదీయసదుపదేశ ప్రభావమున, నన్ను ధర్మపథమునకు మఱలించితివి. ఎంతయుఁ గృతజ్ఞుఁడను. కాని, యీరహస్యమితరులకుఁ దెలుపరాదని ప్రార్థింతును.”

తాను రాజ్ఞీక్షేమమునకు విరుద్ధముగఁ బ్రవర్తింపనని తనసోదరికిఁ దెలుపుటకు హెన్రీడగ్లసుఁ డంగీకరించెను. అనంతరము, గాల్డీశూరుఁ డాంగ్లధనము గొనివచ్చిన దూతను గుఱించి ప్రశ్నింప, నాతఁడిట్లు బదులాడెను — “శూరాగ్రణీ! నీయూహ సమంజసము. ఆంగ్లదూత యిచ్చటికే యరుదెంచి తనభంగపాటుం దెలియఁబఱచెను. కాని, యా యభాగ్యుఁ డాకస్మికముగా వ్యాధిగ్రస్తుఁడాయెను. రాజ్ఞీప్రయత్నము లరసికొని పోవలయునని నేనిచ్చట వేచియుంటిని.”

“నేనటు లూహించియే నిన్నుఁ గాంచ నరుదెంచితిని. కాని నాకిచట మేరీసోదరుఁడు ప్రత్యక్షమగునని యెఱుంగనుసుమా!”

“కాని శూరాగ్రణీ! ఆంగ్లరాయబారులు పూర్తిగ నీ కధీనులై యుండవలయు. లేదేని నాయునికి దెలుపరు: తమ యపరాధ మొప్పుకొనరు. మఱియు నీవు నన్నుఁ గాంచవలసిన యవసర మెఱుంగఁ

గోరెదను."

అంత, శూరుఁడిట్లు బదులాడెను – "నేను మస్త్రేప్రభుని పత్స్వరము గాంచవలయు. ఆంగ్లధనము బరిగ్రహించుట కరుదెంచునాఁడా నాయకుని యునికిం దెలిసియుందుఁ గదా!"

"మస్త్రేప్రభువా?"

"ఔను. రాణి విజయముగాంచుట తథ్యము. విద్రోహనాయకత్వము వహించిన నీభ్రాత తత్ఫల మనుభవింపకుండ నాతనిబుద్ధి మఱల్పవలయునని సంకల్పించితిని."

"శూరాగ్రణీ! నీయౌదార్యము కడుశ్లాఘనీయము. కాని, పరిభవానల తప్తుఁడగు నాయన్న నిన్ను సైరింపఁడుసుమా. నీవొనరించిన యపచారమనంతము. చెఱనుండి తప్పించుకొంటివి: రాణిసిఁబట్టనున్న సమయమున నీవడ్డుపడి యామెనుఁదప్పించి మస్త్రేప్రభుని భంగపఱచితివి. ఐనను దత్సహాయులు ఆర్థీలు, చాటలుప్రభు లామె నాక్రమింపఁజాలియుండిరి. వారును నీచే వంచితులై తదవకాశమును బోనిచ్చిరి. ఇపుడో! మస్త్రేప్రభువునకందవలసిన యాంగ్లధనమడ్డగించి రాణి యధీనమొనరించి మహోపకార మొనరించితివికదా!"

శూరుఁడిట్లు బదులాడెను – "మిత్రమా! నీసోదరుఁడు కృతజ్ఞతాపూర్వకముగా నొసంగిన యుంగరమిదియే. కులీనుఁడవ్యథా ప్రవర్తింపనేరఁడు. కాన నేబోయెద."

గాడ్లీశూరుఁడు కృతనిశ్చయుఁడగుటఁగాంచి జాగ్డడగ్లసుఁ డియ్యకొనెను. కాని, తాను రాజభక్తియుతుఁడైనను, భ్రాతృవంచన మొనరింపనని యాతఁడు విస్పష్టముగఁ దెలుప, శూరుడిట్లనెను –

"నీవట్టియకార్య మొనరింపవలదు. నేనొక సేనాముఖమున నరుదెంతును. నీవట్లు శంకింపనగు. అన్యసాహాయ్యవిరహితుఁడనై, యొక్కఁడ నరుదెంతును."

సుందరావరుఁ డంత శంకాసహితుఁ డాయెను. రాణిఖాని జేయుబడుచుండెను
ప్రాంతమునందున్న జేసశ్రాంతమున సాయినాయని నిజసాంత సాయంగంట
లకుఁ గలియుటకు వారు సంకేతించుకొనిరి. శూరుఁ డంత సలుపుగాని
యానాయుమ వేసినంతనే యాంగ్ల రాయబారులు జాగ్రత్తపడి ప్రశ్నిం
చిరి. అతఁ డిట్లు బదులాడెను —

"అయ్యలారా! గాడ్డీశూరుని గుఱించి ప్రశ్నింపకుఁడు. నేనాతని
సధీనుఁడనైతి. నన్నతఁడు బంధించి రాణి తప్పింపఁజాలియు, సుదార
మతియై, మన్నించి విడిచిపుచ్చెను. మాసంభాషణ మన్యులకుఁ దెలుప
నని, సమయ మొనరించితిని. అన్యథా చరింపఁజాలను."

సుజునాఁ డుదయమొదుగంట లైనంతనే గాడ్డీశూరుఁడు కవచ
ధారియై, వివిధాయుధ సమన్వితుఁడై హయారూఢుఁడై ప్రయాణ
సన్నద్ధుఁడాయెను. ఆతని పరిచారకుఁడు గూడ గవచముధరించి సాయు
ధుఁడై యశ్వము నధిరోహించి శూరుననుగమించెను. వారు కొంత
దవ్వరిగినంతనే, రాజధానీపరిపాలకు నారామము గాన్పించెను. ఆప్రాం
తము నిర్మానుష్యముగ నుండెను. మార్గమున కిరుదెసల దట్టముగు
పొదలుండెను. తదారామప్రాకారము దాటినంతనే భూగర్భమునుండి
వెలువడినట్లు నలుగురు ముష్కరు లాకస్మికముగాఁదోఁచి, గాడ్డీశూరునిఁ
జుట్టి తాఁకిరి. ఆ వెనుకనున్న శూరానుచరునిఁగూడ నట్లులే మఱి
నల్గురు కలసిరి.

మహాశూరుఁడగు గాడ్డీశూరుఁడు వెఱగందక విద్యుద్దీపితముగు
ఖడ్గముదీసి, శూలాగ్రమున నశ్వమునుఁ బొడువనున్న తులుపను దొలు
దొల్తఁబరిమార్చెను. రెండవహంతకుఁడుగూడ నట్టులే తెగటారెను.
కాని, మఱియిరువురు మిగిలియుండిరిగదా. మూడవవాఁ డాతనితోఁడఁ
బోరాడుచుండ, నాల్గవవాఁడు దుష్టమతియై, వెనుకనుండి శూరునిఁ
బొడిచి పొలియింపసమకట్టెను. ప్రత్యక్షవిరోధి సంహారణోత్సాహియగు

శూరుఁడు నా ఘోరప్రమాదము గాంచఁజాలకపోయెను. అతఁడా దొంగ పోటును కొరకై మరణింపవలసినదె. అంతలో నొకమెఱుఁగుబోఁడి మెఱుపుఁదీఁగవలె సాక్షాత్కరించి, బాకుపోటు నాహంతకుని ఱొమ్మునఁ గ్రుచ్చెను. తోడనే వాఁడు కెవ్వున నఱచి నేలఁగూలెను. మూఁడవ వాఁడు శూరునిఁ దప్పించుకొని పలాయన మొనరించెను.

౧౫

శూరుఁడు విభ్రాంతచిత్తుఁడై వెనుదిరిగి చూడఁ దనకుఁదప్పిన దారుణ ప్రమాదమును, నిజమనోహారిణి దివ్యాకృతియును గోచరమాయెను. మత్ప్రేమసోదరియగు మేరీకన్యయే! ఆకసమునుండి యుట్టిపడెనా? శూరుఁడు విస్మయానంద పరవశుఁడాయెను. కాని, యటఁ దడయుట కవకాశము లేదు. కానఁ దన ప్రియాంగనను సాభిమానముగఁ బలుకరించి, తన యనుచరు నరయఁబోయెను.

శూరానుచరునిఁగూడ నలుగురు మొఱకులు తాఁకియుండిరి. అందొకఁడు వికృతముగ నేలఁబడియుండెను. శూరానుచరుఁడు మేటి యోధుఁడైనను దక్కుంగల చెనటులనుఁ బరిమార్చి నిజప్రాణరక్షణ మొనరించుకొనుట యసంభవము. ఒకఁడాతనితోఁ దలపడి పోరాడుచుండ నింకొకఁడాతని హయమునుండి లాగివేయుచుండెను. శూరుఁ డరుదెంచునరికి వాని యవస్థ యట్లుప్రమాదకరముగ నుండెను. తోడనే యాతఁ డావదరుబోతును ఖండించెను. శూరానుచరుఁడు బలిమి కోలఁదిఁ బెనఁగి స్వతంత్రుఁడాయెను. సాయుధుఁడగు ముష్కరుని విగతాయుధు నొనరించి శూరుఁడు బంధించెను. నాల్గవవాఁ డంతలోఁ బలాయన మొనరింప శూరానుచరుఁడు వెనుదగిలి వానిని బంధించెను.

నిరాయుధులగు హంతకులు చేతులుజోడించి ముందు నడవ, శూరుఁడు నిజానుచరసమేతముగాఁ దొంటితావున కరుదెంచెను. అట

నుండిన మేరీకన్యను గాంచి శూరానుచరుఁడు విస్మయవిస్ఫారిత నయనుఁ డాయెను. ఆ వీరాంగన యేమి చేయుచుండెను? హంతకవక్ష విచ్ఛేదన మొనరించిన తన బాకుం దీసి మానవరుధిరపాన మొనరించిన యా చిహ్నమింకఁ గొనవోల్లక నిర్భర జుగుప్సాతిరేకమునఁ బాఱవైచి, వాని గాయమునుండి వెలువడు రక్తస్రావమును గట్టుచుండెను! ఆహా! స్త్రీ హృదయము దురవగాహము; కడుగంభీరము. శాత్రవహృదయచ్ఛేదన దక్షమగు హస్తముతోడనే తత్ప్రాణరక్షణ పరతంత్రురాలయ్యెను! నిజప్రాణప్రియునిరక్షణార్థము నిర్దయతర పౌరుషోద్దీపితయై శత్రుమారణ మునకు దొరఁకొనెను: ప్రియుఁ డపాయరహితుఁ డై నంతనే, కోమల నారీజన సహజకరుణార్ద్రహృదయయై యాహంతకునకే ధాత్రీకృత్య మొనరించెను!

గాల్డిశూరుఁడామెను వారించి, హంతకుఁడు బ్రతుకవచ్చునని యెంచి త దవసరోచితమగు నుపచర్య తానే యొనరించెను. తదనంతరము తన యనుచరునిఁ గాంచి యిటులనెను —

“ నీవీ యిరువురను దవ్వునకుఁ గొంపోయి వారి యుదంత మరయుము. నేను వీనిని బ్రశ్నింతును. వీరి వాఙ్మూలములు భిన్నముగ నుండునేని, ప్రభుత్వాధీనులు కాఁగలరు: నిజమాడుదు రేని క్షంతవ్యు లగుదురు. ”

తదనంతరము మేరీకన్య నిజాగమన సమాధానపూర్వకముగా నిట్లు వక్కాణించెను — “గత నిశాసమయమున నీవు రాణి సెలవుగొని యాంగ్లరాయబారులను గాంచుటకు వెడలియుంటివిగదా. అప్పుడు పదునొకండుగంటలాయెను. రాణి యంత సహజమగు నుత్సాహాతి రేకమున నొక విపరీతాలోచన చేసెను. సేనాసంచయ మొనరించు టకు ధనము కలదు గదా. వేకువయగు నంతనే యుద్ధభటులకొఱకు రాజధానియందలి ప్రధానస్థలములందుఁ జాటింపవలయునని రాణి నగ

రాధిపతికిఁ దత్క్షణము వర్తమానమంపెను. కాని, ఆ యుద్యోగి నగరమున కనతిదూరమున నున్న తన యారామభవనమున బంధుజనుల కాతిథ్యమొసంగుచుండెనని తెలియవచ్చెను. వానికి వర్తమాన మంపకయే, యా నిశీథమునఁ దాను పాదచారిణియై యాతనిఁ గాంచవలయునని రాణి విపరీతముగ సంకల్పించెను. రాణి తనంత దా నరుదెంచుట మహాభాగ్యము : రాజభక్తియుతుఁ డగు నా నగరాధిపతి తదనూన గౌరవాతిశయమునుచేఁ జరితార్థుఁడై ద్విగుణీకృత సేవాపరతంత్రుఁ డగుట తథ్యము. కాని, తానట్లు వెడలుట యవివేకమని, ప్రమాదకరమని యామె తలంపదాయెను : తాను కృతనిశ్చయ యగునప్పు డొకరి హితమాలించుట యామె స్వభావము కాదు. తోడనే, నృపాలుఁడు 'ఎరసైను' దంపతులు, మేరీసేతను కన్య, నేనును, మఱియొకరును వెంబడింప, రాణి బయలుదేఱెను.''

"పాదచారిణియై వెడలెనా ?"

"ఔను. రాణి విపరీతచేష్టితము లిట్టులే యుండును. కాని దూరమరమైలు మాత్రమె. మేమందఱము ముసుఁగులు దాల్చియుంటిమి. విశాల రాజ్యపాలనాధురంధరయగు రాణి నిర్వ్యాజాభిమానహృదయయై యట సాక్షాత్కరించినంతనే, నగరాధిపతి యనిర్వచనీయ విస్మయానందపరవశుఁ డాయెనని వేఱుగఁ జెప్పనక్కరలేదు గదా. రాణి తన యాగమనకారణముం దెలిపి, సభర్తృకముగ సపరివారముగ నాతని యాతిథ్యముంగాంచి, యాతని ధన్యునొనరించెను. మధుసేవాపరాయణుఁ డగు నృపాలుఁడు త్రావిత్రావి గతస్మారకుఁడాయెను. కాన నాతఁ డచట విశ్రమించుట కర్తవ్యమాయెను. ఆ కారణమున రాణియు మేమునుగూడ నట నిలిచిపోతిమి. నేను ప్రాతఃకాలమున లేచి యారామముజొచ్చి యొకింత విహరించినంతనే సాయుధులగు నాశ్వికులు కాన్పించిరి. నే నొక లతాగృహమున నక్కి పరికింప, వా రటనిలిచి

యొకటి రెండునిమిషములు మౌనము వహించి 'రెండునోట్లులుగ' వీరి యదృశ్యులైరి. రాణి కపాయము వారయునని వెంటనే, రాణి సహాయము బ్రయత్నించితిని. ఇంతలో నే హాయుధులు పాదములు వినవచ్చెను. అటు పరికించినంతనే మహా సంతోషము లోక యాత్రికులనిద్దరిని. ఎంత విపరీతము ! ఏమి దౌర్భాగ్యము ! తదనంతరావేశములు నాకు తెలియవు ... నీకు సర్వము తెలియునుగదా.”

శూరుని యానంద మనిర్వచనీయము. అతఁడిటులనెను — “మా హంతకుల నాంగ్లరాయబారులే నియోగించి యుందురు. ఆ రాయబారు లను మేరీరాణి మన్నించుచున్నట్లులే నే నీయుత్తరములను జూపించితిని. కాని, రాయబారు లత్యంతదుష్టచిత్తులై మత్ప్రాణాపహరణ మొనరింపనేల సమకట్టవలయు ? ఆకారణము నిన్ననే నీకెఱింగింపవలయునని నమ్మితిని గాని, యంతలో భోజనావసర తూర్యారవము వినవచ్చుటచే నవకా శము లేకపోయెను. మదధీనమగు నాంగ్లరాయబారుల లేఖాసంపుటియం దెన్నియేని రహస్యములు గలవు. అందొక లేఖ భవనీయాప్తభార్యా విలిఖితము : రాణి పెర్తునగరమునుండి కలందాపుగృహమున కరుదెంచిన పదివంద్రెండు దినములవెనుక వ్రాసినది. అందలి రహస్యము నాకుఁ గేవలమపరిచితముకాదు. రాజ్ఞీప్రియసఖు లిర్వు రాంగ్లరాయబారులను బ్రేమించిరని తత్పూర్వమే యెఱింగి యుంటిని. ఒకవేళ ననుమాన మనుమాత్రమైన నుండినను, నిన్నటిరేయి యామేరీద్వయము బలిపిన యపరాధభీతవీక్షణమును స్థిరపఱచెను. ప్రియతమా ! భయానుమాన విరహితవుగమ్ము. బేతను, ఫ్లెమింగు నామధేయులు రాజద్రోహిణులు. ఆకోమలులహృదయములు దుష్టాంగ్లరాయబారుల కారణముననే కలుషితములయ్యెను. ఆపత్రమిపుడు నాయొద్ద లేకున్ననేమి ? మత్ప్రభువిరచిత మగులేఖ నాకుఁ గంఠస్థము, — చెప్పెద నాలింపుము — 'నీలేఖ నాకం దినది; కృతజ్ఞుఁడను. నీమపరిశ్రమ శ్లాఘనీయము. ఆచార్యవేషము

ధరించి నీవు పెర్తునగరమున కేగుట కనుచితము. నీవును నీ సహా చరుఁడును తన్మేరీహృదయమాక్రమించి రాజ్ఞీరహస్యభేదన మొనరించుటుత్తమోత్సవము. ఆ జవరాండ్రకు గూఢాక్షరపరిజ్ఞానము నొసఁగితిరే! — సెబాస్! రాణి విడిసిన భవనములోని యారామమునందు నీవు కాచుకొనియుండ, జేతనుకన్య తన పాదాంతరపాదుకలనుండి పారవైచిన రహస్యలేఖ నాకంపి పరమోపకార మొనరించితివి."

నిజమనోహారిణియగు మేరీకన్య భ్రమాస్పదియుండ, శూరుఁడు మగుడ నిటులనెను — "జేతనుకన్యవ్రాసిన లేఖావిషయము లాలింపుము— 'ప్రయాణకాలము కొంచెము మాఱినది. ఉదయమైదు గంటలకే రాణి బయలుదేఱును. అంతే పరివారము, అధికములేదు.' ఆకన్నియ లట్లు దుష్టులగు వైరులకు వశంవదలై మాతృసమానయగు రాణిని వంచింపఁదలఁచుట ఘోరము. ఐనను, మోహపారవశ్యమున వారటు లొనరించియుందురని యెంచి, తమ దారుణ విద్రోహము ప్రకటీకృతమై దుర్భరదుర్యశోమగ్నలు గాక మున్నె వారిని రాజ్ఞీసేవనుండి తొలఁగింపవలయునని సంకల్పించి, యీ కార్యభార మీ యాంగ్లరాయబారుల మీఁదనే వైచివచ్చితిని. ప్రియతమా! ఆంగ్లోద్యోగులు మద్వ్యధోపాయమరయుట విపరీతము కాదుగదా."

తదవసరావేశమున మేరీకన్య బాష్పజలార్ద్రనయన యయ్యెను. శూరుఁడామెను సముచితముగ బుజ్జగించి వెండియు నిటులనెను — "ప్రేయసీ! నీవాలింపవలసిన విషయమింకను గలదు. జార్జి నామధేయుఁడగు నీ ప్రియసోదరునిఁ గాంచితిని. ఆ గుణవంతుఁడు విద్రోహులను విడనాడెనని విని యానందింతువుగాక!"

మేరీ యానందోత్సాహము లనంతములు. చిత్తము వేగిరింప, వదనము వికసింప నామె యిటులనెను — "ఈవార్త కడుమోదావహము. కాని, నాసోదరునెచటఁ గాంచితివి?—"

"అనంతరము తెలుపఁగలను. ఆతనిఁ గాంచుటకే యింతశీఘ్రముగ బయలుదేఱితిని. మేమిప్పుడు సన్నహాబద్ధులమగుదుము. ఇఁక రెండవ ప్రయత్నముగూడఁ గొనసాగునేని—"

"ఇంకొక ప్రయత్నమా! విన్నవారింపరాదు. దైవమా! కాల మింతశీఘ్రముగఁ బర్విడెను. నేనిఁకఁ బోవలయును. రాణి నాకొఱకు వేచియుండును."

కార్యార్థుఁడగు శూరుఁడుగూడఁ ద్వరపడుచుండెను. హంతకుల వలనఁ గొంతకాలహరణమయ్యెను. కాన నాప్రణయినీ ప్రణయు లాలింగన మొనరించుకొని తమ తమ దారులం బోయిరి. శూరానుచరుఁ డాతని కొఱకనతిదూరమున వేచియుండెను. హంతకులు యథార్థము విన్నవించిరి. వారు మద్యశాలలో నుండ, నా పాదమస్తకము ముసుగులు దాల్చిన సమున్నతమూర్తులిర్వు రరుదెంచి, వారిం జేరి యవ్వలకుఁ గొంపోయి, మఱునాఁటి వేకువ నావంక నరుదెంచు శూరుని జంపి వాని జేబులంగల పత్రముల దేవలయునని నియోగించి, విశేషధనమిత్తుమని హెచ్చరించిరి. ఆముష్కరులను నియోగించినవార లాంగ్లరాయబారులే యని స్పష్టమాయెను. తెగటారిన హంతకుల కంత్యసంస్కారములు జరుపవలయునని శాసించి శూరుఁడు వారిని విడిచివైచెను.

అంత శూరానుచరు లిర్వురును వడివడి వెడలి, కొండొకప్రవాహము కడ నిరీక్షించుచుండిన మేరీసోదరుని — జార్జి నామధేయునిఁ గలసికొనిరి. ఆతనితోడ నిరువురు సేవకులుండిరి. శూరునియుదంత మాలించినంతనే మేరీసోదరుఁ డుగ్రుఁడై యాంగ్లరాయబారులపని పట్టవలయునని సంకల్పించెను. కాని, వారికెట్టి ప్రమాదము వాటిల్లినను, ఆఁకొన్న యాంగ్లరాణి యుద్ధమున కుఱుకునని శూరుఁడు వివరపఱచి మాటిమాటి కిట్లనెను — "మిత్రమా! నీ వింతదనుక విప్లవమునఁ బాల్గొని

యుంటివిగదా. నీవు నిరపాయముగా [illegible] నెట్లు [illegible]
గలవు? నీయన్నయగు మత్త్రేప్రభువు నేనెంత [illegible] [illegible]
విప్లవదీక్షాపరతంత్రుఁడై యుండు నేని, నీకుఁ గర్తవ్యమేది?"

అంత మేరీసోదరుఁ డిట్లు ప్రత్యుత్తర మొసఁగెను — "నేనిం కే విప్ల
వమున కెడముగ నుండుమని చెప్పియుంటిఁగదా. కాని, ముక్తి జయా
పజయనిర్ణయమహాసమయమున [illegible] నాకు
వారయకుండ నొకయుపాయ మాలోచించితిని. కాని, నీవు మత్త్రేప్రభు
దర్శన మొనరించుటకే నిశ్చయించితివా?"

"నేను కృతనిశ్చయుఁడను!"

"మత్త్రేప్రభు ముద్రికాప్రభావము విశ్వసించి యాతనిఁ జూడఁ
బోవుట వివేకము కాదుసుమా. మఱియు, భవదీయహితోపదేశమున
నాతఁడు చలించునా? మిత్రమా! నాభ్రాతృహృదయము నాకుఁ దెలియు.
ముద్రిక నిరర్థకము. నీకపాయము వారయుని యుపాయమాలోచించితి."

గాల్డీశూరుఁడంతఁ దనకృతజ్ఞతం దెలిపి తదుపాయము గుఱించి
ప్రశ్నింప, నాతఁడు రహస్యముగ నేమియో శూరునకుఁ దెల్పెను. పరి
చారకు లొక్కింత దవ్వున నరుదెంచుచుండిరి. వారట్లు ప్రయాణ మొన
రించి యొనరించి మధ్యాహ్నసమయమునకు 'సన్యాసిబిల' మని ప్రసిద్ధిఁ
జెందిన నిర్మానుష్యప్రదేశమున కరుదెంచిరి. చూచుటకొక పెద్దపాషా
ణమును, అందొక వివరము మాత్రము గాన్పించును. ఆ రంధ్ర మొకింతో
యొత్తుగనుండి మనుష్యుఁడు ప్రాఁకి యందుఁ బ్రవేశించుటకుమాత్రము
చాలియుండెను. ఆ క్రిందఁ బదిపండ్రెండు సోపానములు గలవు. అం
దేర్పడియున్న గుహ పదియడుగులు వెడల్పును పండ్రెండడుగులు పొడ
వును నుండెను. అందు హిమసన్నిభ శీతలాంబువులు ప్రవహించు
చుండెను. ఆ సలిలమెట్లు ప్రభవించెనో తెలియదు; అట్టులే వింతగ నదృశ్య
మగుచుండెను. గుహాయని యంధకారబంధురమై యుండక, చిన్న

రంధ్రములనుండి రాఁగల గాలివెలుతురుల కాకరమై నివాసయోగ్య ముగ నుండెను. తన్మనోహర నిర్మలోదకములు పానయోగ్యములగు టయే గాక, మోక్షప్రభావముం గూడఁ గలిగియుండెను. దాహార్తులే గాక యాత్రోన్ నరుదెంచు పాంథులా నీరము త్రాగినచో ధన్యులగుదు రనియు, త్రావనివారు శాపగ్రస్తులగుదురనియు విశ్వసింతురు. మేరీ సోదరుఁడగు జార్జి యీ విషయములను గాల్డిశూరున కెఱుకపఱచెను. అట్టి మూఢవిశ్వాసముగల యీ సేవకులు భయభక్తులతోడ నానీరము త్రావుట తథ్యము. అతని యుపాయపరిణామమున కదియే యాధారము.

తన యనచరు లరుదెంచినంతనే జార్జి యశ్వావరోహణ మొనరించి వారి నుద్దేశించి యిటులనెను — "మీరీ గుహాంతరనీరము గ్రోలి దాహము దీర్చుకొందురు గాదా. నేనును ఈపవిత్రజలపాన మొనరింప కుండ ప్రయాణ మొనరించు వాఁడగాను. శూరాగ్రణీ! నీవును రా వలయు." శూరుఁడిట్లు బదులాడెను — "మిత్రమా! నా కిట్టి మూఢ విశ్వాసములు లేవు. క్షమింపుము. నా యనుచరుఁడు రాఁగలఁడు."

మేరీసోదరుఁడు వల్లెయని తన యనుచరులనుఁ జీరి ప్రాఁకి యందుఁ బ్రవేశించెను. ఆ సేవకులు నట్టులే యందుఁజొచ్చిరి. గాల్డిశూరుఁడంతఁ దన యనుచరుని హెచ్చరించి, బిలముఁడాసి బిగ్గరగ నిటులనెను.—

"జార్జినామధేయా! పరిస్థితుల ననుసరించి నేఁజరింపవలయు అన్యథా తలంపవలదు : మీరు నా బందీలు—"

మర్మమెఱుఁగని జార్జిసేవకులు "మేము బంధితులమా?" యని సక్రోధముగ నఱచి, శూరు నెంతేని నిందించిరి. జార్జి వారిని వారించి ప్రశ్నింప, శూరుఁడు విస్పష్టకఠినస్వరమున నిటులనెను — "జార్జి మహా శయా! నీవు భ్రాతయగు మత్తేప్రభుని దర్శించుటకే గదా, నీతోడ నరుదెంచితివి? అతఁడీ ప్రాంతమున నుండునంటివి. ఆ విప్లవనాయకుఁడు వసించియున్న తావును వివరించి తెల్పుము. అధూర్తప్రభు వెట్లు ప్రవ

ప్రాణమునో మెఱుంగరాదు. నాకపాయము రాకుండ ప్రాటకాఁవుగ నె పిందుండవలయు. మీయం దెవ్వఁడైన నిప్పుల కురుదేఁ సాహసించు నేని, మదనుచరు ఖడ్గధారావిఖండితుఁడై తెగటారఁగలఁడు. భానుఁ డపరాంబుధిఁ గ్రుంకక మున్నె నేను నిరపాయముగా భవదీయభ్రాతృ సందర్శన మొనరించి యీ తావునకు రాఁజాలనేని, నేను మరణించితి నని యెంచి నా యనుచరుఁడు ప్రతిహింసాతత్పరుఁడై మిమ్మిందు దహించి వేయఁగలఁడు.'' — శూరుఁడంతఁ దన యనచరు నుద్దేశించి తదనుగుణముగా నిటు లాజ్ఞాపించెను — "ఓరీ! ఎండినకాష్ఠముల నేరి యిట సిద్ధపఱుపుము.''

జార్జి సేవకులు సహజముగఁ గ్రోధోన్మత్తులై పంజరబంధిత వన్య మృగముల భాతి నఱచిరి — "సేవకులారా! వృథాహంకార మేల? ఈ నిర్దయుఁ డేమనునో యాలింపవలయు.'' — జార్జి వారినట్లు వారింప శూరుఁడు మగుడ నిట్టులనెను — "నీకుఁ గర్తవ్యమియ్యది. నీ వున్న తావు తెలుపకుండ, నీవు నాకుఁ బ్రతిభుఁడవనియు, నేనిటకు నిరపాయ ముగా సూర్యాస్తమయపూర్వము తిరిగి రానియెడల నీ విచట మరణింతువనియు నీయన్నకు లిఖించియిమ్ము. పత్రము లేనియెడల నే నిచ్చెద.''

జార్జి యిట్లు బదులాడెను — "పత్రముగలదు. అట్లే లిఖించి యిచ్చెద. ఇచటకు నాలుగుమైళ్ళ దూరముననున్న 'డన్సలే' దుర్గము నందు మత్ప్రభువు విడిసియుండును. ఆ మార్గము పటమున వ్రాసి యిచ్చెదను.'' అతఁ డట్టులే మత్ప్రభున కొక లేఖను, ఆ త్రోవపటమును వ్రాసియిచ్చెను. శూరుఁ డా లేఖ పఠించి సంతసించి యాతని సెలవు గొని హయారూఢుఁడై తన యనుచరు నిట్లు హెచ్చరించెను— "ఓయీ! విచ్చుకత్తిఁబూని యప్రమత్తుఁడవై యిటనిలిచి మదాజ్ఞాపాలన మొన రింపుము.''

వాఁడట్లు సాయుధుఁడై గుహాభిముఖుఁడై నిలిచిన యనంతరము శూరుఁ డా తావు విడెను.

౧౬

హయారూఢుఁడై వెడలుచుండిన శూరునిచిత్తము వివిధాలోచనాధీనమై యుండెను. ఐనను, నిజహృదయాపహారిణి సుందరాననము హృదయదర్పణమున గోచరించుచు ననిర్వచనీయానందోత్సాహములు గల్గించుచుండెను. సుందరాంగియు సుగుణరాశియునగు మేరీరాజ్ఞికి సేవ యొనరించు భాగ్యమబ్బెనుగదా యనికూడ నానిర్వ్యాజపరోపకార పరాయణుఁడు, ఆ యుదారహృదయుఁడు, ఆ శూరశిఖామణి యానందపరవశుఁడాయెను.

డన్నలేదుర్గము నాలుగుమైళ్ళదూరమునసుండెను. శూరుఁడు మూఁడు మైళ్ళు గడచిన యనంతరము నానావిధోన్నత విశాలవృక్షకదంబ మధ్యమున నంబరచుంబితములగు దుర్గశిఖరములు దృగ్గోచరము కాఁజొచ్చెను. శూరుఁడటు గాంచుచుండఁ దనుత్రాణశిరస్త్రాణములు దాల్చి, సాయుధులై, యశ్వారూఢులై యరుదెంచు యోధవరు లిర్వురు గోచరించిరి. వారి ముఖములు మఱుగుపడి యుండుటచేత గుర్తించుట కవకాశము లేక పోయెను. ఐనను, ఆ ప్రశస్తకవచములను, శస్త్రములను, ఉత్తమాలంకార విరాజమానములగు నశ్వములను గాంచినంత నే వారు కులీనులు గావలయునని స్పష్టముగఁ దెలియుచుండెను. ఆవీరు లిర్వురు సమున్నతమూర్తులు: ఒకఁడు దృఢకాయుఁడు : రెండవవానిశరీర మల్పము.

భయంకరశత్రు దుర్గమును బ్రవేశింపనుండిన గాఢ్లీశూరునకు వీర ద్వయదర్శనమాత్రమున వెఱపేల ? కాన నాతఁడు నిర్భయముగాఁ దన ముఖత్రాణముందీసి తను నెఱింగించుకొనఁబోయెను. అంతలో,

"అరె! ఇటులే మానవాధముఁడా!" యని వైకుట్మ్బోరు నిందాగర్భితముగ నేకకంఠమున నఱచి, యేకాభిప్రాయప్రేరితులై కరవాలములందీసి, హయములను గ్రుచ్చి శూరునిఁ దత్క్షణముదాకిరి. అనుభవజ్ఞుఁడగు శూరుఁడు నిశ్చలచిత్తుఁడై త్రుటిలో ముఖత్రాణము నవరించుకొని తన యమోఘ శస్త్రమును మెఱపువలెఁదీసి యుద్ధమునకు సిద్ధపడెను.

శూరునిఁదాకిన జోదు తాదార్ఢ్యశూన్యులుకారు. వారాతని సంహరించుట కుద్యమింపక, విగతాస్త్రునొనరింపవలయునని ప్రయత్నించిరి. శూరుఁడంతఁ దన యసాధారణబలకౌశలంబులఁజూపవడ, నయనపర్వముగ రణమాచరించెను. ఆతనిఖడ్గమును దన్ముష్టిభ్రష్టమొనరింప నుంకించిన దృఢకాయుఁడు విఖండితశస్త్రుఁడై, నిర్భిన్నశిరస్త్రుఁడై త్రుళ్లి, గతస్మారకుఁడై, దవ్వునఁ బొరలాడెను. శూరుఁడనంతరము తన వామముష్టిచే బలముకొలఁదిఁ బ్రహరించి, రెండవ వీరుని భూపతను నొనరించెను. వాఁడంతమాత్రమున లోఁబడక యుక్కు దక్కియుండుటచేత, శూరుఁడు విద్యుత్సన్నిభముగ వానింగలసి కవచమర్మస్థలంబుల భయంకరముగ ఖడ్గవృష్టిగురియింపఁ, దుదకావీరుఁడు విచ్ఛిన్నముఖత్రాణుఁడై, ప్రకటీకృతవదనుఁడై వినరున నేలఁబడెను. ఆ భాగ్యహీనుఁడు నిజాజ్ఞానువర్తియై చరించుటకియ్యకొన, నాతని ఖడ్గమును దునియలొనరించి, గాల్డిశూరుఁడు మొదటిశూరునిఁ బరామర్శించెను. అతని ముఖత్రాణముందొలగించినంతనే, నాఁడా శిథిలకుడ్యావకుంఠితుఁడై రాణింబట్టఁబోయిన యార్గీలుప్రభువే యని తెల్లమాయెను: ఆ దీర్ఘకాయుఁడాతని సహకారియగు చాటలుప్రభువు! ఆర్గీలుప్రభువిపుడు మృతప్రాయుఁడై పడియుండెను. కాని, నిదానించి పరీక్షింపఁ గొనయూపి రాడుచుండెను. ఔదార్యశీలుఁడగు శూరుఁడు సంతసించి, వాని శిరస్త్రమును బిరాన గొంపోయి, తత్సమీపవనినిర్మల శీతలాంబువులు గొనితెచ్చి మోమునఁ జల్లినంతనే చైతన్యము కలిగెను: అచిర

కాలమున నా నిమీలితశిథిలనయనములు విరిసెను : పిదపనతఁడు, ప్రశాంత
ముగా మాంద్యమువోలెను, యథార్థవైశ్చల్య నైర్మల్యములు పొడసూపెను.
అతఁడట్లు కృతస్మారకుఁడై విజయుఁడగు శూరుఁడేమియుపయోగింపక పోవు దాని
రింతునని సమయమొనరించి, నిర్మలసత్యమును గ్రహింపఁ జేయనెంచెను.
శూరుఁడీలోనఁ జింతించి, కృతనిశ్చయుఁడై, స్పష్టముగ నిట్లనెను :
"ప్రభులారా ! నాకిప్పించు షరతులు గనుపించుచున్నవి. మొదటిది రాజ
ద్రోహపరిత్యాగ మొనరించి, రాజభక్తులగు కావలయును. రెండవ షరతు
లకు రయమ్మున వెడలి మీయభిప్రాయములు లిఖించి, మహారాజ్ఞిగారి స్థా
నకు వెంటనే పంపవలయు. మీకు గౌరవాభావము గల్గించి, మిమ్ముఁ
బరిభవించుట నాపనికాదు. అన్యమైన యేకారణమైనను నిరూపించి,
రాజద్రోహమునుండి తొలంగుఁడు."

అందులకు వారు సమ్మతించి, యిట్లు ప్రశ్నించిరి — "శూరా
గ్రణీ ! రాణి మమ్ము క్షమించునని యభయమిత్తువా ?"

"లేశమైనను, అభయమీయను. దుష్టమతులై రాజద్రోహ మొన
రించితిరిగదా ? మీరే యాయమకాళ్లపైఁబడి, కృపాభిక్ష నర్థింపుఁడు.
అట్లుగాక, మీరు క్షంతవ్యులరుకారని ద్రోహకళంకితమగు మీ యంత
రాత్మ హెచ్చరించునేని, యాత్మరక్షణోపాయ మరసికొండు. నా
యాదేశముపూర్తిగ నాలింపుడు. మీరు రాజద్రోహపరాఙ్ముఖులగుట
కే కారణమైన నిరూపింప వచ్చునని చెప్పియుంటిగదా — యథా
ర్థము బ్రకటించి మిమ్మవమానించుట నాకుఁ బనికాదు. నేనిదె మాస్ట్రో
ప్రభుదర్శనార్థము, డన్సలేదుర్గమునకుఁ బోయెద. రెండు గంటల
లోపున మీయుత్తరము లానాయకున కందవలయు. తత్కాలాతిక్రమణ
మగునేని మీరు విశ్వాసఘాతుకులని గ్రహించి, మీరు శూరధర్మ
విరుద్ధముగ నిరువురు నన్నుఁదాకి పరాభూతులైన యుదంత మాసభ
యందుఁబ్రకటించెదను : విచ్ఛిన్నములైన మీఖడ్గపు రత్నంపుఁబిడులే

నాపలుకులను దృఢపఱుపఁగలవు." శూరుఁడట్లుపలికి సంతోష[illegible] ముగ వానిందీసి తనసంచియందు భద్రపఱచెను.

ఆ యోధులు ముగ్ధులై సగౌరవముగా శూరుని సెలవుగొని సత్వర ముదృశ్యులైరి. శూరుఁడంత డన్సులేదుర్గమునకుఁ బోయెను.

నిర్జనారణ్యమధ్యముననున్న యాదుర్గము 'అంగసుడన్సులో' నామధేయుండగు శూరునకుఁ జెందియుండెను. ఆశూరుఁడమేయ ధైర్య సాహసోత్సాహసమన్వితుఁడై మత్తప్రభువున కెంతయు బాసటయై యుండెను. డన్సులేశూరునిభార్య గతించెను. ఆతనికి ముగ్గురు పుత్రులు గలరు. వారును, దండ్రివలె నత్యంతబలపరాక్రమోద్ధతులు. రాణిపై విప్లవధ్వజమెత్తిన నాయకులవలె వారును 'ప్రొటస్టెంటు' మతస్థులు కాని, వంశక్రమానుగతమగు తొల్లిటి 'క్యాతలిక్కు' మతవిశ్వాసము లను విడనాడిన వారు కారు.

నాఁడానసమయమున విప్లవనాయకులందఱు నాదుర్గమునఁగూడి యందలి భూగర్భస్థశిలామందిరమున సభతీర్చిరి. రాణిపై గత్తిగట్టిన యానాయకులందఱు నాత్మచింతావిదూరులై, కార్యదీక్షాపరులై, ప్రాణము వాయువఱకు సంఘసమయబద్ధులై యుండవలయునని యాలోచించుటకొఱకు నందు సమావేశమైయుండిరి. ఏనాయకుఁడేసమ యమున స్వార్థపరుఁడై ప్రభుత్వము నాశ్రయించునో యని వారందఱు దిగులొందుచుండిరి. అట్టిప్రమాదము వాటిల్ల కుండ నందఱు నొక ఘోరప్రమాణ మొనరింపవలసి యుండెను. విప్లవకారు లట్లు సమయ బద్ధులగుట సహజముగదా.

మధ్యాహ్నముననే యంధకారబంధురమై, సమాధిప్రాయముగ నుండిన యారహస్యమందిరమున నాల్గు కరదీపములు వెలుగ, నిరువది మంది నాయకులు తమతమ పీఠముల నాసీనులై యుండిరి. ప్రముఖుఁడగు మత్తప్రభు వగ్రాసనమలంకరించి కార్యక్రమమున కుపక్రమింప నుండిన

సమయమున నొకసభ్యుడు లేచి యిట్లనెను — "ప్రభూ! సభ్యు లందఱు రాలేదు. ఆర్గీలు, చాటలు ప్రభువులు కానరారు."

"ఆర్యా! వారును రాఁగలరు. కాని, మత్ప్రియభ్రాత జార్జిరాకకై కడునిరీక్షించుచువాఁడ. ఆతఁడు మహత్తరకార్యభారము వహించి రాజధానికి వెడలిన విషయము మీయందఱకుఁ దెలియును: తక్కుంగలవారలకు నిర్దిష్టకరింపవలయును. మన భాగ్యవశమున నాంగ్లరాజ్ఞి స్నేహము ఫలవడెను. ఆమహారాణి యుభయానందపూరితచిత్తయై, మన యుద్యమము ఫలింపవలయునని యైదువేలపౌనులు విరాళమంపెను."

మన్త్రిప్రభువట్లు తెలిపినంతనే, సభ్యులానంద పారవశ్యమున హాహాకారము లొనరించి, యాంగ్లరాజ్ఞి నెంతయుఁ గొనియాడిరి. సభాధ్యక్షుఁడు మఱుఁడ నిట్లనెను— "ఆంగ్లరాజ్ఞి కరుణాలబ్ధమగు భూరి విరాళముం గొనసేగిన మదీయసోదరు నెమర్కొని తారు మువ్వురుఁ గలసి రావలయునని మనమిత్రులు ఆర్గీలు, చాటలు ప్రభువులు వెడలిరి. వారిఁక రావలయు. వారీసమయమునకు రాఁగలరనియే మిమ్మిప్పు డాహ్వానించితిని. ఉదారహృదయయగు నాంగ్లరాజ్ఞికిఁగల సానుభూతిని, పంచసహస్రసువర్ణమును గాంతురుగాక. మఱియు, మీరీ ప్రమాణ పత్రము చిత్తగించి, దైవచింతాపరాయణులరై సంతకముల చేయఁ గోరెదను. ఆర్గీలు చాటలు ప్రభు లిందుల కొడఁబడియే యున్నారు. వా రరుదెంచునంతనే వారును జేవ్రాలు చేయఁగలరు: వారి కొఱకు మనము నిరీక్షింప నవసరములేదు."

తదనంతరము డస్సలేశూరుఁ డిట్లనెను — "మనము తలపెట్టిన కార్య ముత్కృష్టము. మన యుద్యమమువలె నీ తావును మహత్తర మైనది. ఈస్థలమాహాత్మ్యము మీ కందఱకుఁ దెలియకపోవచ్చును. మదీయవంశమూలపురుషుఁ డొకఁడు ప్రపంచము త్యజించి, యీ యేకాంతావాసము నిర్మించుకొని, దైవచింతాపరాయణుఁడై పరమ

పదించెను. ఆ మహామారియందు సంకటించినచో, నాదివ్యాస్త్రము కఠినశిక్ష లరయఁగలదు. కాన, మీరెందు మిథ్యాప్రమాణము నాచరింపరాదు. మీరు తత్సమయవిరుద్ధముగఁ జరింతురేని శాపగ్రస్తులరు కాఁగలరు: దుర్భరరోగపీడితులరై ఘోరమరణమునకుఁ బాల్పడఁగలరు.”

ఆ నుడు లాలించినంతనే. తత్సమాగత సభ్యులందఱు భయభ్రాంతులైరి. ధీరుఁడగు మన్త్రిప్రభువు సహితము చకితుఁడాయెను. అతఁడంత నా ప్రమాణపత్రముదీసి, యొక్కొక్క వాక్యము విస్పష్టముగఁ జదువఁ దొడఁగెను. సంఘక్షేమమే సంఘస్థులెల్లరకుఁ బరమావధి: వ్యక్తులు స్వీయక్షేమపరాయణులై తద్విరుద్ధముగ వర్తింపరాదు: సంఘస్థుఁ డెవ్వఁడేని ప్రత్యక్షముననో పరోక్షముననో సంఘమున కణుమాత్ర మైన నాపద ఘటింపఁజూచు నేని వాఁడు దండ్యుఁడు, అవశ్యము వధ్యుఁడు: సంఘమునందలి యధికసంఖ్యాకు లామోదించు దానిని సంఘస్థులెల్లరు శిరసావహింపవలయు. తాదృశనియమబద్ధులమైయుందు మని యీ నాయకులందఱు నిర్దిష్టవిధంబున ఘోరప్రమాణము లొనరించిరి. మన్త్రిప్రభువు రెండవసారి యాపత్రముం జదువ, నాయకు లందఱుఁ దమఖడ్గములం దీసి వానిం జుంబించి మగుడఁ బ్రమాణ మాచరించిరి.

విప్లవనాయకు లట్లు ఘోరప్రమాణ బద్ధులైరి. తత్క్షణమె యొక చారకుఁడు ప్రవేశించి, మన్త్రిప్రభునిఁగాంచి, యొకశూరుఁ డరుదెంచె ననియు, వెంటనే తత్ప్రభుదర్శన మొనరింపఁగోరెననియు విన్నవించెను. తదాగతుఁడు గాఢ్రీశూరుఁడే యని పాఠకులు గ్రహించి యుందురు. కాని, యీ నామధేయ మాలించినంతనే, సభయందు హాహాకారము లుదయించెను. గాఢ్రీశూరుఁ డపరిచితుఁడు కాఁడు. ధూర్తుఁడగు డన్సలే కుమారుఁడు క్రోధోన్మత్తుఁడై హుంకరించి యిటులనెను— “గాఢ్రీ శూరుఁడా! అదృష్టమిట్లు కలసిరావలయు: మనవిరోధి మనకుఁజిక్కెను!

మన యుద్ధ్యమారంభము వీనివధతో నగు."

వారి సోదరులా దారుణాభిప్రాయమును దృఢపఱచిరి. అంత మత్రే ప్రభు విటులనెను — "మిత్రులారా! శాంతింపుఁడు. ఈవిషయము విచారణీయము. గాల్డీశూరుని రాకకుఁ గతం బరయవలయు."

"కతంబేమైన నేమి! వాఁడు మనవిరోధి — శత్రుమారణము వాంఛనీయము. మన మిప్పుడిప్పుడు కావించిన ప్రమాణములే వాఁ డవశ్యము వధ్యుఁడని శాసింపుచున్నవి."

డన్నులే శూరులట్లు శివమెత్తినట్లు గర్జింప, మత్రేప్రభువు కాదనఁ జాలక గాల్డీశూరునిఁ బ్రవేశపెట్టవలయునని పరిచారకు నాజ్ఞాపించెను.

౧౭

గాల్డీశూరు నా భయంకరశిలామందిరమునఁ బ్రవేశపెట్టుటకు ముందాతఁడు డన్నులే దుర్గమెట్లు ప్రవేశించెనో యరయఁదగును. ఆర్గీలు చాటలుప్రభులు తమతమ దారులఁబోయిన యనంతరము శూరుఁడు డన్నులె దుర్గముడాసి, మత్రేప్రభువందుఁ గలఁడాయని ప్రశ్నించి, యాతనిఁ దత్క్షణము గాంచవలయునని యచటి దౌవారికులకుఁ దెలియఁ బఱచెను. వా రాతని నామధేయముం బ్రశ్నింప, నాతఁడిటులనెను— "గాల్డీశూరుఁడు — ఇటలీశూరుఁ డరుదెంచెనని నివేదింపుము — మత్రే ప్రభున కపరిచితుఁడఁగాను."

ఆదీయునా మాత్సరములు వీనులఁ బడినంతనే ద్వారపాలకులు విస్మయాగ్రహపరవశులైరి. ఆతని కారణముననే గదా, మేరీరాణి యార్గీలు చాటలుప్రభులకుఁ జిక్కకుండ, నిరపాయముగఁ బ్రయాణ మొనరింపఁ జాలెను! కాని, శూరుఁడు వారి యాగ్రహావీక్షణములను సరకుగొనక సహజనిర్లక్ష్యభావమునఁ దనయశ్వముమీఁదనే యుండి వారిచెయ్దము లను నూక్ష్మముగఁ గని పట్టుచుండ, నచటి యుద్యోగి యాతనిం జూర

గుంcజూచుచు నిట్టులనెను — "శూరాగ్రణీ! మా ప్రభువగు డన్సలే శూరునకు నీ సందేశము నివేదింతురు, — నీవీ ప్రాంగణమునకు దయ చేయుము."

శూరుcడందుc బ్రవేశించి యశ్వావరోహణ మొనరించి యిటు లనెను — "ఈదుర్గాధిపతితోడc నాకుc బనిలేదు. మత్ప్రభు విందుc గలcడని చెప్పనొల్లవు గాcబోలు: నాకుcదెలియు: ఐనను, నీకుcదోcచు విధముననే కానిమ్ము: కాలహరణ మొనరింపకుము."

దుర్గపాలకుc డొకకుఱ్ఱనిc జీరి వాని వీనులనేమియో పలుక, వాcడు రయమ్మున లోనికిcబోయెను. శూరుcడంత నాయుద్యోగితోడ నిటు లనెను — "ఓయీ! ఈయశ్వము నలుబదిమైళ్లు ప్రయాణ మొనరించి కడుడస్సియున్నది: దయగొని లాయము జూపుదేని సంతసింతును. మీకు శ్రమవలదు. నాయశ్వమును నేనే మందురమునcజేర్చి, త దుచితకార్యము లొనరించుకొనc గలను."

శూరుని నిరాడంబర గాంభీర్యమును ధారాళప్రవర్తనమునుగాంచి, యాధూర్తోద్యోగి చకితుcడై యొక గుఱ్ఱపువానినిc బిలిచెను. శూరుcడు తన హయమువెంటనె యుండcగోరెను. దుర్గపాలకుcడాతని వారిం చెను — "శూరాగ్రణీ! నీసందేశమున కుత్తర మరుదెంచువఱకు నీ విచటనే యుండcగోరెదెను."

"అటులనే కానిమ్ము. నావారువము చెద్దయము లన్యులకు దుస్సహ ములు. కళ్లెముదీసినc గఱచును; వెనుకనిలిచినc దన్నును. ఇచటి పరిజనుల కట్టి ప్రమాదము కలుగరాదనియే, నేనును లాయమునకుc బోcజూచితిని. నన్నుc గాంచునంతనే నా యశ్వము మేకవలె మెత్త పడును. అంతే."

శూరుcడట్లు యుక్తియుక్తముగc బలికినంతనే యా యుద్యోగి చేయునదిలేక, "ఈమహానీయుని కారణమున మాయుద్యమమెంతేని

భంగపడెను: మాయశ్వపాలకులు తదీయ శూరహయఖురతాడనంబులఁ దలపగిలి చావనేల!" యని గోణఁగి సమ్మతించెను.

విశాలమగు నశ్వశాలయందు ముప్పదిగుఱ్ఱములు విడిసి యుండెను. తత్సమీపకుడ్యములందు వేలాది విలువగల యశ్వోపకరణములను గాంచినంతనే, విప్లవనాయకు లాసుర్గమునఁ గూడియుండవలయునని శూరుఁడు గ్రహించెను. అంతలో సాహిణివచ్చి యశ్వమును లాయమునఁ జేర్చి యిటులనెను— "శూరాగ్రణీ! జంతువు కుటిలమైనదని యంటివి: నేను కాటులు తాఁపులు దినకుండ చేరువనుండుము."

"ఓరీ నీవప్రమత్తుఁడవు గావలసినదె. ఖలీనము నేనె తీయుదు: నీ వీలోన ఖాణాదులు తెమ్ము."

శూరుఁడట్లు పలికి పగ్గముగొని వారువమునుగట్టి, ఖలీనమును గోడకుఁ దగిలించెను. మందురకుఁడంతలోఁ దృణమును నీరమును గొని వచ్చెను. శూరుఁడు గుఱ్ఱపుజీను దీయలేదు. ఆర్గీలు చాటలు ప్రభులను భంజించి యేరిన వారిఖడ్గంపుఁ బిడులతునియలు జీనుక్రిందనే యుండెను. అశ్వసంరక్షణము గుఱ్ఱపువానిపైఁ బెట్టినచోఁ దన రహస్యము బయల్పడగలదు. మఱియుఁ దాను మత్త్రేప్రభునితోడఁ బ్రసంగించుసమయమున నచటి యుద్యోగి వానిని సవరించి గుర్తించి తన ప్రభునకుఁ దెలుపఁగలఁడు. కాన నేప్రమాదము సంభవింపరాదని యెంచియే, తన ప్రశస్తహయమునకుఁ గుటిలత్వమారోపించి, తత్పరిజనులను వెలిపించి శూరుఁడు నిజాశ్వసంరక్షణమునకుఁ గడంగెను. తదనంతర మాతఁడు తొల్లింటి వాకిలిలోనికిఁ బోయెను. అతనికొఱకు వేచియున్న కుఱ్ఱఁ డిట్లు సగౌరముగాఁ బలికెను — "శూరాగ్రణీ! నాతోడ రమ్ము. మత్త్రే ప్రభుని శిలామందిరమున దర్శింప గలవు."

మార్గదర్శకుఁడగు పరిచారకుఁడు చూచుటకు గంభీరముగ నుండినను, శూరునియెడ గౌరవమును చనవును జూపెను. కారణమేమన,

శూరుని రాక దెలుపుటకు వాఁడు శిలామందిరమునకుఁ జనియుండెఁ గదా. తత్ప్రభ్యాంతర భయంకరసంరంభము వాఁడు గాంచియుండెను. కాన, శూరున కాయువు తీఱెనని యెఱింగి, యాబాలుఁడు కరుణార్ద్రచిత్తుఁడయ్యెను. శూరుఁడు వానివెంట నరుగుచు, సహజనిర్లక్ష్యస్వరమున నిట్లు ప్రశ్నించెను — "ఓయీ! ఈదుర్గమంతయు శిలానిర్మితమైయుండ నామందిరమునే శిలామందిర మననేలనో దయయుంచి చెప్పెదవా?"

"శూరాగ్రణీ! నీకీప్రాంతము కేవల మపరిచితము గావలయు; లేదేని, నీ విట్లు ప్రశ్నింపవు. నేఁటికి 'మూఁడునూర్లు' ఱశతాబ్దులు కావలయు; — నాఁటి యీదుర్గాధిపతి పాలనాస్థానము నందలి క్రైస్తవ మతయుద్ధమున (సిలువ) బాల్గొని తదనంతరము ప్రపంచముపై రోసి, భూగర్భస్థమగు గదియందు నివాసమేర్పఱచుకొనెను. నాఁటినుండియు నయ్యది శిలామందిరమని పేరుగాంచెను."

"అతఁడందే మరణించెఁగాబోలు?"

"లేదు. నిస్సంగున కిచటి యావాసము తగదని యెంచి, 'సన్యాసి బిలము' నాబడు నరణ్యగుహకుం దరలి, యందే మరణించెను. ఐనను, ఇచటి శిలామందిమునఁ జిరకాలముండిన కారణమున నాతని యాత్మ యిందే యంటి పెట్టుకొని యుండునని విశ్వసింతురు."

పరిచారకుఁ డట్లు శిలామందిరము గుఱించియు సన్యాసిబిలము గుఱించియుఁ దెలియఁబఱచి శూరునకు రాఁగల మహాపదఁదలంచి, లోలోనదుఃఖించెను. వారట్లు రెండుమూఁడు వక్రమార్గము లతిక్రమించిన యనంతరము శిలాసోపానములు డిగ్గి యామందిరము సమీపించిరి. సంవృతమగు నాద్వారము దృఢ తమ లోహార్గళపరిరక్షితమై దుర్భేద్యముగ నుండెను. తదంతరమగు చిన్నవాతాయనము నుండి కరదీపముల వెలుంగున విప్లవనాయకుల భయంకరవదనములు గోచరించెను. పరిచారకుఁడు శూరునిరాకం దెలిపి, యా భూరి కవాటము

దెఱచి, యాతని నందుఁ బ్రవేశపెట్టి తాను వెనుకకు మరలెను.

శూరుఁడు తన్మందిరాంతర్గతుఁడై నంతనే యూద్యానము యథా విధమున సంవృతమాయెను. అతఁడు తత్సమాగత యోధజన కఠిన వీక్షణములకు గుఱియాయెను. కొందఱు గంభీరోదార సహాస్యాత్మ మూర్తినిఁ గాంచి లోలోన నాశ్చర్యమునకుఁ గూడఁ బాల్పడిరి. కొందఱ అన్ననో! ఆ మహనీయుని భస్మీభూత మొనరింపఁజాలు ననుపతి క్రోధానల తీక్ష్ణవీక్షణములు బఱపిరి. మన్త్రిప్రభువు మాత్రము తన హృదయ మెఱుకపడనీక, నిర్వికారముగ, నిశ్చలముగఁ జూచెను. గాల్డి శూరుఁడు వీక్షణమాత్రమున సర్వమరసియు నరయని వానివలె నిశ్చలముగ సగౌరవముగ నా సభ్యుల కభివందనమాచరించెను. అంత మన్త్రిప్రభువు ప్రశ్నింప, నాతఁడిట్లు బదులాడెను—"ప్రభూ! నిన్ను దర్శించుటకే యరుదెంచితిని: రహస్యముగ భాషింపవలయు."

రహస్యసంభాషణ వీలుపడదని ధూర్తులగు డన్నలేశూరుఁడు లేక కంఠమున నఱచిరి. గాల్డిశూరుఁ డంత యథానిశ్చలస్వరమున నిట్లనెను — "కానిండు మీ యుందఱ సమక్షముననే మదీయసందేశ మెఱిఁగించెద — "ప్రభువులారా! ధీరతరశూరులారా! కులీనులారా! మీరెల్లరు నిగళాస్త్రులరై మీ రాణి నాశ్రయింపుడు! —"

రాజ్ఞీసేవా పరాఙ్ముఖులై ముష్కరులై విప్లవధ్వజమెత్తిన విప్లవ నాయకు లట్టియుపదేశ మెట్లు సహింతురు? కాన, వారు దురంతక్రోధ ఘూర్ణమానమానసులై హుంకరించిరి. మన్త్రిప్రభువు వారిని వారించి, శూరుని సందేశమాలింపఁగోరెను. ఆతఁడిట్లు వక్కాణించెను — "మీ ప్రయత్న మప్పుడే భగ్నమాయెనని యెఱుంగరు. దేశమును నిష్కారణముగ మానవరుధిర ప్లావిత మొనరింపక, నా హితమాలింపుఁడు. అదను మించకుండ రాణిపాదము లాశ్రయింపుఁడు!"

గాల్డిశూర విరచితాద్భుతకృత్యము లెఱుంగని విప్లవనాయకు లాతని

హిత మెట్లు లాదరింపఁగలదు! డన్నలేశూరుఁ డిట్టులనెను “మాప్రయత్నము భగ్నమాయెనా? నీ వింకను గొంతకాలము బ్రతికి యుందువేని, మా యుద్యమము సఫలమగుసాధనము గాంచఁగలవు.”

“ఆ లోపముననే నికృష్టపూర్వాచార పరాయణయగు మేరీరాణి పతనము గాంచుట తథ్యము.”

ఆ విధమున మఱియొక విప్లవనాయకుఁడు పలుక, వారట్లు రహస్య ప్రకటన మొనరింపరాదని, మత్ప్రభువు హెచ్చరించెను. అంత ధూర్తుఁడగు డన్నలే శూరుఁడిట్లనెను— “ఈ ధూర్తశూరున కేమి చెప్పిననేమి? వీఁడు మృతప్రాయుఁడు. వీఁడు సజీవముగా నీ దుర్గము దాటినఁ గదా, రహస్యభంగమగునని వెఱవవలయు! మన స్నేహ మవిచ్ఛిన్నమని, మనము కార్యైకతత్పరులమని యాలించి వీఁడు విహ్వలించుఁగాక! అల్లదె ప్రమాణపత్రము! — ”

“శత్రుసంహార మొనరించుటకు దారుణఖడ్గప్రమాణము లొనరించి యుంటిమని కూడ వీఁడెఱుంగుఁగాక!”

“ఈబల్ల యిఁకఁ గొలది నిమేషములలో యనంతస్వర్ణరాశితో దీపించుననియు నెఱుఁగుఁగాక!”

ధూర్తులగు డన్నలే కుమారు లట్లు వరుసగాఁ బలుక, శూరుఁడు తదుచితముగ నిట్లు బదులాడెను — “మీ స్నేహము రిత్తపోయెనని తెలిసికొని మీరే భయవిహ్వలు లగుదురుగాక! మీ సమయములు, ప్రమాణములు నిరర్థకములు. రాజద్రోహులారా! మిథ్యాశూరులారా! ఆంగ్లధనము చిక్కెనని గర్వింపకుఁడు. మీ దుష్టప్రయత్నములు భగ్నమాయెను: మీ రహస్యము బయల్పడెను: ఆంగ్లధనము మేరీరాణి కోశమును బూరించియున్నది.”

విప్లవనాయకుల హృదయములు కంపించెను. కాని, డన్నలేసోదరాది ధూర్తవ్రాతముమాత్రము శూరుని నిందింప, నా మహనీయుఁడు

వారెల్లరు చకితు లగునట్లు, జలధరముభాతి మగుడ నిటు లనెను —
“నన్ను విశ్వసింపరా? గమనింపుఁడు. మన్త్రిప్రభూ! ఆంగ్లసువర్ణముం
గొన్ని నిన్నటిరేయి రాజధానిం బ్రవేశింపవలసినవాఁడు తామవర్తు
నామధేయుఁడు గదా? వానికి స్వాగత మొసఁగుటకు నీ సోదరుఁడు
జార్జి నామధేయుఁడు నియోగింపఁబడెఁ గదా? ఆ! ఇఁక నీ యవిశ్వా
సము తొలఁగును. ఆంగ్లదూతను నిరోధించి, యీ ధనము గ్రహించి,
రాణి యిప్పుడే సేనాసంచయము నొనరించుచున్నది.”

మన్త్రిప్రభువు వివర్ణవదనుఁడై, గాల్డిశూరు ననుమానించుట కవకా
శము లేదని తనవారలకుఁ దెలియఁబఱచెను. తోడనే, సభయందు
హాహాకారము లుదయించెను. తాము ఘోరవంచనకుఁ బాల్పడితిమని
డన్సలేశూరుఁ డఱచెను. “జార్జియెక్కడ! ఎక్కడ?” యని పెక్కండ్రు
నాయకులు క్రోధానుమాన ప్రకంపిత స్వరమున గర్జించిరి. కారణ మేమన
నాంగ్లధనముం దే నేగిన యాతఁడే తమ్ము వంచించి యుండవలయునని
వారు సహజముగ ననుమానించిరి. అంత మన్త్రిప్రభువు కనలి యిటు
లనెను — “మిత్రులారా! నా సోదరుఁడు మిమ్ము వంచించెనని తలం
తురా? అసంబద్ధము. అతఁడు విశ్వాసబద్ధుఁడని దృఢముగఁ జెప్పఁ
గలను. వలయునేని నాప్రాణ మొడ్డెద. గాల్డిశూరాగ్రణీ! సత్యా
సత్యము లెఱిఁగింపవేమి?”

శూరుఁ డంత నా సభాసదులను గలయఁజూచి యిటు లనెను —
“జార్జి విశ్వాసబద్ధుఁడు: ఆ నచ్ఛీలుఁడు రహస్యభంగ మొనరింపలేదు:
ఆంగ్లదూతాగమన మెట్టులో తెలిసిపోయెను: పట్టువడిన యాంగ్లే
యుఁడు సర్వము దెలిపి ప్రాణము దక్కించుకొనెను. ఆంగ్లధన సాహా
య్యమున మేరీరాణి సేనాసంచయ మొనరించుచున్నదనియు, విప్లవ
మును త్రుటిలో నణచివేయు ననియు నెఱుంగుఁడు.”

ఇఁక నేమి చెప్పిన నేమి? బధిరశంఖారావమువలె నిరర్థకము,

దురహంకారులగు డన్నలేశూరు లాతని ప్రాణము గాపాడుటకుఁ గృత
నిశ్చయులై యుండిరి. అనంతర మేమైన నగుఁగాక — తమకుఁ బరమ
విరోధి యగు గాల్డ్రీశూరుఁడు వధ్యుఁడనియుఁ దా మన్యథా చరించు
టకుఁ దమ ప్రమాణము లొప్పవనియు, వారు నిరూపించి, సభాపతి
యగు మత్తేప్రభు నన్నుజ్ఞను గోరిరి. శూరుఁడంత నిర్వికారముగ గంభీర
ముగ నిట్లు లనెను — "నేను మీ కధీనుఁడఁ గదా. తీవ్రపడక యొక
పలు కాలింపుఁడు. జార్జి యేమాయెనో మీకుఁ దెలియవలదా? మీ
వలన నా కపాయము కలుగకుండ, తన ప్రాణ మాతఁడు కుదువ
యుంచెను."

విప్లవనాయకులు నివ్వెరపడి చూచుచుండ, శూరుఁడొక లేఖను
మత్తేప్రభున కందిచ్చెను. సూక్ష్మగ్రాహి యగు గాల్డ్రీశూరుఁ డాబల్లపై
నున్న ప్రమాణపత్రము గాంచి, విప్లవసమయబద్ధులైన యానా
నాయకుల నామధేయము లన్నిఁటిని వీక్షణమాత్రమున గ్రహించెను.
మత్తేప్రభు వాలేఖను బఠించి, యయ్యది నిజభ్రాతృవిలిఖితమే యని
తెలిపి, సభ్యుల కిట్లు వినిపించెను — "ప్రియసోదరా! నా దౌత్యము
భగ్నమాయెనని గాల్డ్రీశూరుఁడు తెలుపఁగలఁడు. దైవమే మేరీపక్ష
పాతి యయ్యెఁ గావలయు! నేనో! శాత్రవాధీనుఁడనై, యీశూరా
గ్రణి నిన్నుఁ గాంచి నిరపాయముగా మగిడి రాగలుగుటకు నిటఁ
బ్రతిభూఁడనై యున్నవాఁడను. నా యునికిఁ దెలుపరాదు. కాని, శూరుఁ
డస్తంగతుఁడు కాకమున్నె యాతఁడు తిరిగి రాఁడేని నీ సోదరుని
యాత్మశాంతికి భగవంతునిఁ బ్రార్థింపుము."

సభామందిరము నిశ్శబ్దమాయెను. శూరుఁ డా బల్ల చెంగటనే
నిశ్చలముగ, గంభీరముగ, ఆత్మవిశ్వాసము గదుర, సగర్వముగ నిలు
చుండెను. మత్తేప్రభుఁడంత, నాయకులం జూచి కర్తవ్యము నిర్ణయింపుఁ
డని కోరెను. ఇంకను సభ్యులెల్లరు నిరుత్తరులై నిశ్చేష్టితులై యుండ,

దుర్గాధిపతి [illegible] ప్రమాణపత్ర [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సమానించెను. ఆ [illegible] [illegible] [illegible] బనిచేసి : దయాదాక్షిణ్యములకు [illegible] [illegible] [illegible] [illegible] నాని [illegible] [illegible] నట్టులే [illegible] [illegible] మన్త్రిప్రభు విట్టు లనెను — "మిత్రులారా ! [illegible] [illegible] ప్రాణ [illegible] [illegible] నాధారపడి యున్నదని తలంపరా ?"

"ఆర్యా ! మన ముందఱను [illegible]. మన ప్రతిన లనూహ్యములు. తత్పరిణామ విచారణ [illegible]. నేఁడిక్కడ విరోధిం జిక్కకుండునో మనకుఁ గర్తవ్యము. ధూర్జ్యుఁడగు [illegible] యాత్మకుఁ దాపలమగు నీ తాపుసి వృథాసమయము [illegible] ? — సమయవిరుద్ధముగఁ జరింతురేని, శాపదగ్ధులగు కాఁగలరు. బహుబళాప చారమొనరించిన ప్రబలవిరోధి మనకుఁ జిక్కినప్పుడు, జాగ్రత్తనరణించు నని చలింపరాదు. మనజార్జి యపాయగ్రస్తుఁ డగుట సంతాపకరము. ఐనను, మన మీపాటి త్యాగమున కోర్చి, వీనినిఁ జంపవలయు. మఱియు నీ దురాత్ముఁడు మన రహస్యము లన్నియు నెఱసెనే ! వీని నెట్లు పోనీయఁగలము ? "

దుర్గాధిపతి యీపగిది దారుణముగఁ గ్రోధసిక్తుఁడై యుండెను. అంతట, సహజోదారహృదయుఁడును, నిజభ్రాతృరక్షణోపాయపరాయ ణుఁడును నగు మన్త్రిప్రభు విట్టులనెను — "మిత్రులారా ! మన రహ స్యము వెల్లడియగునని భయపడరాదు. తాను రహస్యభంగ మొనరింప నని యీసచ్ఛారుఁడు ప్రమాణ మొనరించునేని మన్నింపరాదా ? "

"అధ్యక్షా ! ప్రమాణముకంటె సమాధియే క్షేమకరము. వీఁడవ శ్యము వధ్యుఁడు."

అన్నలేశోరుఁ డట్లు కచ్చితముగఁ దెలుప, మన్త్రిప్రభువు చేయునది

లేక, గార్గీశూరప్రభృతిగాయకులు తమతమసన్నాహములు తెలుపవలయునని కోరెను. తోడనే, యున్నట్టి సంన్యాసులు తమ హస్తముల త్రిప్పిరి. గార్గీశూరుఁడేల మరణింపవలసివచ్చెనో. ఘూర్ణ్యంగు దశ్వత్తే సుపుత్రాయులు వివసజీన జాగిల ములవలెఁ క్రూరముగ వారిని నాక్రమింపఁ బోయిరి. జనకుఁడు వారిని వారింప, గార్గీశూరుఁడు మహాగాంభీర్యము వహించి స్పష్టముగ నిట్లనెను—

"అమాత్యులారా! మృత్యుదేవతాధీనుఁడను గానున్న నాదు పలుకులు, సమాధివిస్తారములో యున్న శ్రద్ధమెయి నాలింపుఁడు. ఈ తావెట్టిది! పవిత్ర మహాయుద్ధదీక్షాపరుఁడై, దుష్టశాత్రవసంహారక్రియాదక్షుఁడై, ప్రతిష్ఠాగరిష్ఠుఁడై, పాలస్థానమునుండి తిరిగి వచ్చిన మహనీయుని చిరతరావాసమునఁ బవిత్రీభూతమైనది! ఆతని యాత్మ యింకను నిందుఁ బరిభ్రమించునే! భవదీయ రహస్య సమావేశమునకును, దారుణ ప్రమాణస్వీకారమునకును, ఈ తావెంతయు ననుకూలము గాదే! అమాత్యులారా! మీ యుద్యమ ముత్కృష్టమేని, నిర్దుష్టమేని, శుభ శకునములు పొడమవలయు. దుశ్శకునములు దుష్టత్వమును సూచించును. మీయుద్యమము దుష్టమనియే స్ఫురించెడి — చూడుఁడు! — దీపములు కాంతిహీనము లాయెనే. అరెరె! — మందిర మంధకార బంధుర మగుచున్నదే! ఏమి! దైవమా! ఆ తెఱచాటునఁ దొంగి చూచినది దయ్యము కావలయు!"

విప్లవనాయకులు మూఢవిశ్వాసబద్ధులు. అఖండచాతురీధురీణుఁడగు శూరుఁడా రహస్యమరసి, వారు వివేకించుటకవకాశమీయక, తానును భయపడినట్లు సావేశముగ వడివడిఁ బలుకుచు నావంకఁ జూపెను. తోడనే, వారు భయావేశులై, యన్యచింతావిదూరులై, తన్మిథ్యాభూత సందర్శన పరాయణులైయుండ, శూరుఁ డతిలాఘవమున నచటి ప్రమాణపత్ర మందుకొని, నిజఖడ్గధారణ మొనరించుటకు వీలుగాక, చేతికందిన శస్త్రమొండు రెండవకరంబునఁబట్టి, మెఱుపువలె ద్వారమును

డాసెను. డస్సలేశూరు లంతలోఁ దెలివొంది, ద్విగుణీకృతక్రోధ ఘూర్ణిత మనస్కులై వ్యాఘ్రములవలె నాతనిపై నుఱికి వారింపఁ బోయిరి. కాని నిరుపమాన బలపరాక్రమోద్ధతుఁడగు గాల్డ్రీశూరుఁడా ముగ్వురను బ్రహరించి, తక్కుంగలయోధజనము వారికిఁ దోడ్పడు నంతలో, గుభాలునఁ దలుపువైచి, దృఢముగ బంధించి యాఖడ్గమచటనే విడిచెను. అదృష్టవశమున నచట నెవ్వరు లేరు. భటు లటనుండవలసిన యవసరమును లేదు. మఱియుఁ బరిజనులందఱు దవ్వున నుండుటచేత, భంగపడిన నాయకు లెంత యఱచినను వినరాదు. శూరున కంతవఱకు ననుకూలముగ నుండెను. కాని, ప్రథమాంగణమునను సింహద్వారమునను గల భటు లనుమానించుట కవకాశమీయకుండ నతఁ డాదుర్గము వీడవలయు. శూరుఁడు కొంతద వ్వరిగినంతనే, తొంటికుబ్జుఁడు కాన్పించెను. మరణింపవలసిన యా మహనీయుఁడు కాన్పించినంతనే ప్రాన్పడియు, వాఁడు సంతసించెను. శూరుఁడిటులనెను —

“ఓయీ! నేను సజీవముగ నెటు లరుదెంచితినని యక్కజపడుచుంటివా! నాయకులు మదీయసందేశ మెఱుంగక తీవ్రపడియు, నన్ను నిరపాయముగాఁ బోనిచ్చిరి.”

ఆ పరిజనుఁ డెంతయు సంతసించి శూరునకుఁ బలాహార మొసఁగఁ బోయెను. కాని, తనకుఁ జాల పనికలదని బొంకి, యశ్వశాలకుఁబోయి యాతఁడు తన తేజిని శీఘ్రముగ సిద్ధపఱచికొనెను. తనసాయము నెవ్వరు తాఁకలేదని గ్రహించి, సంతసించి, యా కుబ్జుని బహూకరించి, దౌవారికులు విభ్రాంతులై చూచుచుండ, గాల్డ్రీశూరుఁడు హయారూఢుఁడై యుఢేచ్ఛంబోయెను.

ఇఁక విప్లవనాయకుల యవస్థవర్ణనాతీతము. తన తమ్ముఁడెటులైన జీవించఁగదా యని, మత్తప్రభుఁ డొక్కఁడుమాత్రము లోలోన సంతోషించెను. చేఁ జిక్కినవైరి వారినందఱను ఘోరముగ వంచించి, డస్సలే

శూరులను క్షతగాత్రుల నొనరించి, విప్లవనాయకుల సందే బంధించి నిరపాయముగఁ బోయెను. భటులు సమయము చూచుకొని తమంతఁ దాము కార్యావసరమున నటువచ్చి శిలామందిరద్వారమును దీయవల యుఁగాని, నాయకు లెంతయఱచినను వారికి వినరాదు. ఆ గహ్వార మున కితర కవాటములుగాని, గవాక్షములుగాని లేవు. కాన వారు కడుంగడు దైన్యమునకుఁ బాల్పడిరి. క్షతగాత్రులైన డన్సలే కుమా రుల రుధిరస్రావము గట్టవలయు కాన, నా వృద్ధశూరుని క్రోధము నిర వధికము. పాప మా జనకుఁడు తన యసహాయతఁ దలఁచుకొని దుఃఖా క్రాంతుఁడయ్యెను. తక్కుంగల నాయకులు కర్తవ్యము విచారింపఁ దొడఁగిరి. తమకెంతయు సహకారి కావలసిన యాంగ్లధనముచే, రాణి యిప్పుడు సేనాసంచయ మొనరించుచుండెను: తమ నామధేయములు గల ప్రమాణపత్రము శూరునకుఁ జిక్కెను. విప్లవనాయకు లాయా విషమవిషయములు చర్చింపుచుఁ గర్తవ్యము నిర్ణయింపఁగడంగిరి. మర్త్రేప్రభు విటులనెను — "ఆర్గీలు చాటలుప్రభు లింకను రాలేదు. ఇట్టి మహాసంకటసమయమున వారి హితమెంతయు నవసరముగదా."

"జార్జికోటకు నిరీక్షింపుచుండవలయు."

"ఇఁక నాతఁడును రాఁగలఁడు."

"కాని మనమాసించిన యాంగ్లధనము శాత్రవాధీనమాయెనే ! మనకిఁక గర్తవ్యమెద్ది ?"

నాయకులు తాదృశాలాపపరాయణులై యుండ, మర్త్రేప్రభు విటు లనెను — "మనము కాలహరణ మొనరింపరాదు. మేరీరాణి విశేష సేనానివహంబులను బ్రోవుసేయకమున్నె రయమ్మున రాజధానిపైఁబడి యాక్రమింపవలయు. ఆర్గీలు చాటలుప్రభులు తమతమ బలంబులు జేకూ ర్చుకొని మనలను సత్వరము రాజధానీపరిసములం గలియవలయు."

అంతలోఁ దొల్లింటి కుఱ్ఱఁడు ద్వారము తెఱచి లోనఁబ్రవేశించి,

రొకయుత్తరము మత్త్రైప్రభుని కందిచ్చెను. [illegible] ప్రవర్తనము వ్రాసిపంపుము తెల్పవలయును. [illegible] వశుఁడై యుండ మత్త్రైప్రభు వా లేఖనుజదివెను, [illegible] స్కులగు నా నాయకుల [illegible]! [illegible] చాటలు ప్రభు[illegible] [illegible] తొలఁగిపోయెనట. [illegible] సంతసింపక, ప్రమాణముగా [illegible] టాతఁడు సహింపఁడట."

అంతలో మఱియొక పరిచారకుఁ డరుదెంచి మఱియొక జా బందిచ్చెను. మత్త్రైప్రభువు క్రోధావేశపరవశుఁడై యిట్లనెను — "మిత్రు లారా! ఈ పత్రి మార్గీలు ప్రభుఁ డంపినది. తానును మాననంఘము నుండి తొలంగెనట. చాటలుప్రభు సమూహావమునలె నీతనిదియు నిరా ధారము, హాస్యాస్పదము. ఏమి! ఈ ప్రభుద్వయము భీరులా? ద్రోహులా!"

శిలామందిరము దుర్దాంతక్రోధప్రలాప ముఖరితమాయెను. వృద్ధుఁ డగు డన్నలేనరాజుఁడు మాత్రము నిశ్శబ్దితుఁడై, మానముద్రాభి ముద్రితుఁడై యాలోచనాపరుఁడై యుండెను. గాల్డ్రెసూరిఖడ్గకృతిం దూలిన డన్నలే కుమారులు వారిమందిరములకుఁ దరలింపఁబడిరి.

ఆర్గీలుచాటలు ప్రభువులు మహాబలపరాక్రమ సంపన్నులు. వారు విప్లవవిముఖు లగుట యరిష్టదాయకము. నాయకు లావిషయమును గుఱించి చర్చింపుచుండ వివర్ణవదనుఁడగు జార్జి — మత్త్రైసోదరుఁడల్లన నరుదెంచి యిటులనెను —

"ప్రభులారా! శూరులారా! నేను సజీవముగ మిమ్ముఁగాంచుట భవదీయకృపావిశేషముచే గాదు. ఆహా! ఎంతటిదారుణోద్యోగము నకుఁ గడంగిరి! మిమ్ము నమ్మివచ్చిన ధీరోదాత్తచిత్తుని వధింపఁ

బోయితే! నన్నుదలంచితిమేని, గాల్డీశూరుని మన్నింపక తీరి.”

“సోదరా! నేను నిరపరాధిని. సంఘనియమబద్ధుఁడనై యధికజన సమ్మతమగు కార్యమున తోడఁబడవలసినవాఁడనై తిని. నీ రాక యెంతయుఁ బ్రీతి దాయకము. ఆర్గీలు, చాటలు ప్రభులవలెఁ గాక, మనుష్యనాశ్రేమంకరుఁడవై యరుదెంచిన నీకు స్వాగతము!”

మర్రేప్రభువిట్లు పలుక, జార్జి శిరఃకంప మొనరించి యిటులనెను.— “మీవిప్లవోద్యమముతో నాకుఁ బనిలేదు. మీకాపిషయు మెఱిఁగించుటకే యరుదెంచితిని.”

“ఏమి! నీవును మమ్ము విడనాడెదవా? యని నాయకులందఱు క్రోధప్రకంపిత స్వరమున నఱచిరి. జార్జి యిట్లుబదులాడెను.—“అయ్యలారా! గమనింపుడు. గాల్డీశూరుఁడు నన్నుఁ జెఱఁగొనెను. నన్ను వధింపఁజాలియు నామహనీయుఁడు మన్నించెను. నేనును నాయనుచరులును సన్యాసిబిలమునఁ జిక్కియుంటిమి. గాల్డీశూరుఁడు మిమ్ము గాంచి నిరపాయముగా నాగహ్వరమున కరుదెంచిన యనంతరము, నాచే నిట్లు ప్రమాణముచేయించి, నన్ను విడిచి పుచ్చెను.”

అంతవఱకు మౌనము దాల్చియుండిన డన్సలేశూరుఁడు సన్యాసిబిలమనినంతనే ప్రబోధితుఁడై దిగ్గునలేచి, “సన్యాసిబిలమా? సన్యాసిబిలముననే యియ్యది సంభవించెనా?” యని పెంద త్తరంబునఁ బ్రశ్నించెను. జార్జి యిట్లు బదులాడెను — “ఔను. నేను సన్యాసిగహ్వరముననే గాల్డీశూరునకుఁ గుదువయుంటిని. విప్లవపరిత్యాగ మొనరించుటకుఁగూడ నందే యొడంబడితిని.”

అంత నావృద్ధశూరుడు విపరీతావేశ ప్రకంపమానస్వరమున నిట్లు పలికెను — “నేనును విప్లవత్యాగ మొనరించితిని — మీవిప్లవోద్యమముతోడ నాకుఁబనిలేదు. అట్లా సన్యాసిబిలముననను, ఇట్లే శిలామందిరముననను సంభవించిన శకునములు తప్పక మహారిష్టమును సూచించు

చున్నవి. నేను దశసహస్రప్రమాణము లొసగించియున్నను, మీ యుద్యమమునం దెట్టి బాధ్యతాభాగను.”

వృద్ధసేనాపతి చివ్వున నా మందిరము నుండి లేచిపోయెను. జాగ్రి యాతని ననుగమించెను. జనసరసముద్భవభయావేశమునఁ బెక్కండ్రు నాయకులు గూడ, తమ సమయములను బ్రమాణములను విస్మరించి, దిగ్గున లేచి, యాభయాంకిత భూతానాసనమునుండి వెడలిరి. సుక్షత్రప్రభువును మఱి దైవాగ్గుణ నాటికొలుసూత్ర మసిగులుగాక, యందుండిరి.

౧౮

ఇఁక మేరీరాణి నరయువలయు. ఆయమ నిజభర్తృసమేతముగాఁ బురపాలకు నాతిథ్యము గాంచి, యట విశ్రమించెగదా. గాఢ్తీకారు హృదయాపహారిణియగు డగ్గుసుకన్య తన ప్రాణప్రియు నావిధమునఁ బ్రోచిన విచిత్ర భయంకరోదంతమును, తానెఱింగిన యితర విషయములను నెవ్వరికిఁ దెలుపక తన హృదయమున నడఁచియుంచెను.

అప్రయత్నముగా లభించిన సారాయి తెగఁద్రావి, మత్తెక్కి, మేను మఱచిన పౌరస్త్రీపాలు నామందిరమునుండి కదల్చుట కవకాశము లేకపోయెను. ఆ మధుసేవాపరాయణుఁడు కనువిచ్చి చూచుసరికి, నుదయ మేడుగంటలాయెను. రాణి తత్పూర్వమే మేల్కాంచి మేల్పు కూలములు ధరించి తత్సమీపమున నాసీనయైయుండెను. తన సుందరాననమునఁ గించిద్వికారముతోఁప, నొక్కింత నిందాగర్భితమగు స్వరమున రాణి యాతనిఁ బరామర్శించెను. నృపాలునకు నిశాగత వృత్తాంతము స్మరణకు వచ్చెను. వినయ గౌరవ వినమ్రుఁడై యాతిథ్య మొసఁగిన పురపాలకునియెడఁ దా నసభ్యముగ, నతిహేయముగ మెలఁగితినని తెలిసికొని, రాణిమందలించు నని యాతఁడు గ్రహించెను. ఆ కుటిలుఁ డట్టియవకాశమున కెడమీయనొల్లక తానే ధార్ష్ట్యమునకు

దూరఁద్రోసి, కుసుమకోమల హృదయయగు రాణిని తన యసంబద్ధ నిష్ఠుర ప్రలాపంబులఁ గారించెను. రాణిహృదయము నిర్విణ్ణమాయెను. సుందర సుస్నిగ్ధకపోలములపై బాష్పములు ముత్యాలవలె గాల్వలుకట్టి ప్రవహింప, రాణి విలపించెను. అట్టి దృశ్యము గాంచినంతనే యెట్టి దయారహితుండైనను, కిరాతుండైనను, దయార్ద్రీభూతహృదయుండై యట్టి భార్యారత్నమును జేరఁదీసి యాలింగనమొనరించి యాదరించును. నవమోహనాకృతి ధరించిన యాదుష్టుండన్ననో! అట్టి దయాభిమానము లెఱుంగఁడాయెను. రాణిని వశపఱచుకొనుట కట్టి క్రూర ప్రవర్తనమే తగునని యాతఁడు భావించి యాసాధ్వీమతల్లి హృదయమును వ్రయ్యలొనరించెను.

'సేతను' 'డగ్లసు' మేరీకన్యలును తదితరులును నెంబడింప, రాణి తన రాజధాని కరుదెంచెను. మధుసేవా పరాయణుండగు నృపాలుండు తదనుకూలావాసముననె యుండిపోయెను. రాణి విషణ్ణవదన యయ్యుండెను. ఆమె చిత్తము నీరగుచుండెను. ఐనను, అభిమానవతియగు రాణి వెల్లివిరియు బాష్పధారను వారించి, వీచీపరంపరగా నుబికివచ్చు గాఢశోకపు వెక్కుల నడంచికొని, గాంభీర్యము వహించెను. పాపమా నవనీత కోమలహృదయ, వాని మనోహరాకారమువలెనే, వాని హృదయముగూడ నిర్దుష్టమని భ్రమించి, వానిని వరించెను. పెర్తునగరమున నాఁటి యారామవిహారముననే యతఁడు స్వార్థరహితుఁడు కాఁడను ననుమానము పొడమెను. ఇపుడాతని స్వార్థపరత్వమును, కౌటిల్యమును దారుణముగ, దుస్సహముగఁ బూర్తిగ వ్యక్తమాయెను. రాజధానికిఁ బోవుమార్గమున నొక ప్రేతభూమి కాన్పించెను. జీవితమనెడు నుగ్ర సమరమునుండి తొలఁగి, యా శీతల విశాల మహీరుహచ్ఛాయలందు శాశ్వతనిద్రఁ గాంచు వారిందలంచి, హతభాగ్యురాలగు రాణి యీసు వహించు దైన్యమునకుఁ బాల్పడెను! తాదృశవిషాద సంక్షుభిత హృదయ

నై యామె యెట్టులెటులో తన యంతఃపురము జేరినంతనే, యంత
వఱకు నడఁగియుండిన దుర్భరదుఃఖము పెల్లుబుక, రాణి పనవి పనవి
విలపించెను.

రాణి యట్లొకగంట గభీర విచారసాగర నిర్మగ్నయై బాహ్య
ప్రపంచము మఱచియుండ, భేరీభాంకారములు వినవచ్చెను. తోడనే
యామె తెలివొంది యథాగాంభీర్యము దాల్చెను. అంతఁ జెలికత్తె
లరుదెంచి, రాణిని యథోచితముగ నలంకరించిరి. సమరాహ్వాన మొన
రించు దుందుభులు మ్రోఁగుకొలఁది పాండురములైన యామెచెక్కులు
యథాసుంద రారుణ భాసురము లాయెను. నయనములు దీపించెను.
భర్తృప్రేమకు వెలియైన రాణి కుత్సాహము నశించెను. ఇఁకఁ బ్రజా
ప్రేమయే యామెజీవితమున కాధారమయ్యెను.

నృపాలుఁడు సాయంసమయమువఱకుఁ బురపాలకు నాతిథ్యము
గాంచుచునే యుండెను. ఆమహనీయుఁ డుదయ మేడుగంటలకుఁ గను
విచ్చినను, గత నిశాపానభవ శిరోవేదన పీడకుండుటచేత, మధ్యాహ్న
మువఱకును శయ్యాగతుఁడై యుండెను. అనంతరము, గృహమేధి
యరుదెంచి యాతని సగౌరవముగ నాహ్వానింప, నృపాలుఁడు భోజనా
తురుఁడై లేచెను. నిరంతర సౌఖ్యప్రదాయినియగు మధువు సిద్ధముగనే
యుండెను. గృహమేధియు మధుర మధుసేవా పరాయణుఁడగుటచేత,
నృపాలుఁడు నిశ్చింతగఁ దెగఁద్రావి, సాయంసమయమున రాజధానికిఁ
బోయెను.

మేరీ రాణి మేరీ పరిచారికాద్వయ సమేతయై యారామమున విహ
రించుచుండెను. మిగిలిన చెలులిర్వురును దమప్రియుల హితమాలించి,
వేఱొకనెపమున సెలవుగొనిరి. నృపాలుఁడుగూడ నాయుద్యానవనముఁ
బ్రవేశించెను. మధుపాన లక్షణములు దవ్వుననే తోఁచెను. రాణి కడు
లజ్జించి తన పరిచారికలను బంపివైచెను. నృపాలుఁడామెను డాసి యిటు

లనెను — "నీచెలులను బొమ్మంట మేలు: రహస్యముగ మాటాడవలసి యున్నది."

నృపాలుఁడు తన యుదయంపు ధూర్త ప్రవర్తనమునకు క్షమార్పణ యొనఁగునని యాసాధ్వీమతల్లి యాశించెను. ఆతఁడా ప్రస్తావన యొనరించునంతనే క్షమించి,యొంతయు నాదరింపవలయునని యామె యువ్విళులూరుచుండెను. కాని, నృపాలుఁడు నయనములు రక్తిమవహింప, మోము జేవురింప, ఇటునటు కురులు చెదర, అడుగులు తడబడ, హేయముగనుండెను. ఐనను, ఆ సాధ్వీమతల్లి ప్రేమబంధురస్వాంతయై యాశోత్కంఠయైయుండెను. నృపాలుఁడు మనసార నొక్క పలుకాడునేని, రాణి యాతని దుర్గుణములు విస్మరించి, తదీయ మనోహరాకార వీక్షణమునఁ బరవశయై హాయిఁగాంచెడిది. కాని, వాని కుటిలధూర్తవదనము గాంచినంతనే, యామె హతాశయయ్యెను. నృపాలుఁడిట్లనెను —

"నేను దినమెల్ల నిచ్చటకు రాకుండుట విపరీతముగ నుండవచ్చును. కారణ మాలింపుము. నీయుపన్యాసములు, ఉపాలంభనములు నాకు దుస్సహములు."

రాణి బాష్ప జలార్ద్రనయనయై యిట్లనెను — "హెన్రీ! ఇటులందువా? ఉదయమునఁ గూడ నిట్టులే క్రూర వచోఘాతముల నన్నునొప్పించితివే! — మఱచితివా?"

"నీవు నాపైఁ గినిసియుంటివి —"

రాణి యాతనివారించి బాష్పములు బోఁద్రోసి మృదుల మంజుల స్వరమున నిట్లనెను — "హెన్రీ! అటు లాడకుము. నిన్నుఁగాంచి యాందోళిత మనస్కనైతి — నీవంత దీనముగ నుంటివి. పురపాలకాది జనసమక్షమున నీవు దైన్యపడుట సహింపనైతిని. మదీయరాజ్ఞీత్వమటుంచుము — నన్నొక సాధారణస్త్రీనివలె, భార్యనువలె —"

"చాలు! ఇట్టి విరసోక్తులే నాకు దుస్సహములు. భవదాజ్ఞాబంధి

తోడ నగుటకు ఖానిన నమ్మొందితివు కాంబోలు! నన్ను వివాహ మాడుట స్వాతంత్ర్యరాహిత్యమునకా? నేను భర్తనుగానా? నీపై నా కధికారము లేదా?—"

రాణి చిత్తము నీరాయెను. ఆమె నృపాలుని కంఠమును బిగ్గ బట్టి, ముద్దాడి ప్రతిమాలుకొనెను — "హెన్రీ! ప్రాణప్రియా! ఆగ్రహింపకుము. ఉదయము నిష్కారణముగ దూషించితిని. హెన్రీ! ఆ విషయమిఁక స్మరణీయము కాదు. హెన్రీ! నిన్నెంత గాఢముగఁ బ్రేమింతునో యెఱుంగవు. మందహాసవిరాజమానవదనుఁడవై ప్రసన్నుఁడవు గమ్ము. గతము విస్మరింతును."

మాయావి యగు నృపాలుఁడంత నాగ్రహధౌర్త్యములు వీడి, మందహాసదీపిత మనోహరాననుఁడై, రాణి కౌనుపైఁ జేయివైచి యిటు లనెను — "మేరీ! మనకాచింతవలదు. ఎఱుంగుదుగదా నిన్నెంతయుఁ బ్రేమింతునని. కాన, నా వినోదముల నేవగింపకుము. ఉత్తమోత్తమ పురుషులు సహితము మధు సేవాపరాయణు లగుదురు. మేరీ! పూర్వగాథా పారంగతవు, నీకు జెప్పవలయునా? మనపూర్వులు మధు దేవత నారాధించిరి గాదె? చిత్తమిపుడు విచారభార విన్రమమైయున్నది గాని, యిట్టి సాదృశ్యము లెన్నియేని చెప్పఁగలను —"

ధూర్తనృపాలుఁ డట్లు ప్రసన్నుఁడగుటకుఁ గారణము లేకపోలేదు. వాఁ డొకకార్యార్థియై యరుదెంచెను. ధౌర్త్యమువలనఁ గార్యసాఫల్యము కాదని యెంచి, యా టక్కరీఁడు నిష్కల్మషహృదయ యగు రాణిని బుజ్జగింప నారంభించెను. రాణి సంతోషపరవశయయ్యెను. కాని, నృపాలుఁడు తనహృదయము విచారభార విన్రమమయ్యెనని చెప్పుటవలన రాణి భీతిల్లి ప్రశ్నింప, నృపాలుఁడిట్లనెను — "మేరీ! ఏమి చెప్పుదు. నిర్ధనత్వము దుర్భరము; ఋణవిముక్తుఁడనైనఁ గాని గౌరవముదక్కదు."

"జూదంపు టప్పులు గావలయు."

"ఏమి, యానిష్ఠురవీక్షణములు? పలుకు మధురము, చూపు కఠినము. నాచిత్తము ప్రేమార్ద్రమగునపుడు నీ విట్టులే బాధింతువు."

నృపాలుఁ డట్లు భీకరకఠోరస్వరముగ గర్జింప, నా నవనీత కోమల హృదయ భయాక్రాంతయై, యాతని మగుడ బుజ్జగించి, యిటులనెను — "హెన్రీ! ధనాభావవిచారము నీకొక్కఁడ కేగాదు—"

"ఏమి! కోశమిపుడు పంచసహస్ర సువర్ణపూరితమై యుండ, నీ కేటి ధనాభావము?"

"దైవవశమునఁ బ్రాపించిన ధనము నత్యావసరమగు సేనాసంచయమునకు వినియోగింపక, యన్యథా వ్యయ మొనరింపరాదు. అల్లవె, రణదుందుభిధ్వానములు; — సైనికులు వందలకొలఁది నరుదెంచువారు. వారములోపున బహుసహస్రసైన్య మాయితమగును: ధనమెంత యేని కావలయు."

రాణి సమ్మతింపక పోయెను. సేనలు సమకూర్చుటకు ధనము లేక నిస్పృహఁ జెందిన సమయమున, దైవికముగ గాల్డిశూరుఁడు గడించిన ధనమును సమరకార్యమునకుఁ గాక, రాణి యెట్లు దుర్వినియోగింపఁ గలఁడు? అంత, దుష్టాత్ముఁడగు నృపాలుఁడు దురంతకోప కలుషిత స్వాంతుఁడై యిట్లు గర్జించెను.—"ఏమి! నేను కిరీటముధరించిన ఛాయామాత్రుఁడ ననుకొంటివా? ఇంత లాఘవ పలుతువా? ఆ హాస్యవక్రాంగుఁడు—రిజియో పాటి నన్ను మన్నింపవే!"

"రిజియో మన శ్రేయాభిలాషి, మిత్రుఁడు—"

నృపాలుఁడు మఱియుఁ గుపితుఁడాయెను — "నాకు మిత్రులెవ్వరు? రిజియో గర్వాంధుఁడు — నన్నుఁ దృణీకరించును. భార్యయే తిరస్కరించు నపు డన్యులిపైఁ గినియనేల? పంచసహస్రసువర్ణములు గల్గియు, బంచశతము లీయకుంటివే! నాయది రాజత్వోపహాసముగాని, రాజత్వముగాదు. నన్ను బ్రేమింతువా? మిథ్య! నేనింక సహింపను. రాజ

ధానియందు — ఈ దేశమునందే నిలువఁజాలను: ఫ్రాన్సు దేశమునకుఁ బోవఁజాలను: లేదేని, యింగ్లాండునకే పోయి, యారాణి యనుగ్రహమైన సహింతుఁగాని యుండఁజాలను — నా మనస్తాపము మిన్నహము: తదుపశమనము కొఱకు మధుపాత్ర మాకాంక్షించెదను — ఇకపుడు జూదమాడుదును—"

రాణి మనోధైర్యము వటాపంచలాయెను. ప్రేమార్ద్రచిత్తయగు నా సాధ్వి తనమగఁడు ఋణవిముక్తి గాంచునంతనే, వ్యసనములు విసర్జించునని భ్రమించి, నృపాలుఁడు కోరిన ధనమిచ్చుట కియ్యకొనెను. నృపాలుఁడు విజయగర్వాతిరేకమున మందహాసమొనరించి, తన భార్యను గాఢాలింగన మొనరించి, యాదరించెను; రాణి యుప్పొంగెను. రాణిని వెఱపించియో లాలించియో కార్యము సాధింపవచ్చునని యా కుటిలుఁ డెఱింగియే తదనుగుణముగ వర్తించెను. రాణి యట్లు ప్రేమపరవశయై ప్రసన్నయై యున్నపుడే ధనము లాగవలయు. కాన నాతఁడు రాణినిఁ దత్క్షణము ధనాగారమునకుఁ గొంపోయెను. కాని, తాళము రిజియో యధీనమునందుండెను. తోడనే నృపాలుఁడు కోపోద్రిక్తుఁడాయెను. గుణవంతుఁడగు రిజియోమహాశయుఁడు నృపాలుని దుష్ప్రవర్తన మెఱిఁగియుండిన కారణమున నాతనికిఁ గంటకుఁ డాయెను. కాని తీవ్రపడినచో ధనము చిక్కదని కోపము దిగ మ్రింగి, నృపాలుఁడు నిశ్చలముగఁ దోఁచెను. రాణి యంతఁ గబురంప, మహాశయుఁ డరుదెంచెను. కాని, నృపాలున కైదువందలు సువర్ణము లీయవలయునని యెఱిఁగినంతనే, యా సాధుపురుషుఁడు మ్రాన్పడి, వినయ విరహితము గాని నిండా గర్భితస్వరమున "పంచశతసువర్ణమా!" యని ప్రశ్నించెను.

రాణిచిత్తము చలించునేమో యనుభయమున నృపాలుఁడే యిట్లు బదులాడెను— "మిత్రమా! మహాశయా! ఔను. ఐదువందలె: తత్క్షణము కావలయు, నా రాణి ప్రేమయు, నౌదార్యమును శ్లాఘనీయ

ములు. ప్రియమిత్రమా! ఆలసింపకుము. మనము దృఢతరుల స్నేహాను బంధితులమని రాణితోఁ జెప్పుచుండ, నీవరుదెంచితివి."

నృపాలుఁడెంతటి కిల్బిషవంతుఁడు! రిజియో మహాశయు నాతఁడు నేవగించియు, ప్రకృతావసరము దలంచి యట్లు ముఖస్తుతి నొనరించెను. కాని నాగని నీచ కుటిల ప్రవర్తనము రాణికెంతయు దుస్సహమయి యుండెను. మహాశయుఁడట నుండుటచే, నామాటలపై మనస్కరింపక మానసములచే మఱియుఁ గ్రాఁగెను. అట్టియసహ్యాలాపములు వినఁ జాలక, ధనము నెంటనే చెల్లింపవలయునని రాణి మహాశయుని హెచ్చరించెను. కేవల స్వార్థపరుఁడగు నృపాలుఁడు ధనముగొని, యస్థలింబా విదూరుఁడై, యానందపరవశుఁడై తత్క్షణ మాకొంప వీడెను.

కాని, రిజియోమహాశయునిఁ దలంచిన నృపాలుని చిత్తము భగ్నమగుచుండెను. కాని కౌటిల్య భీరుత్వాది దుర్గుణములా మహాశయుఁ డెఱిఁగియుండుటయే కారణము. కాన నాతని సముఖమున నిచ్చకము లాడిన యాకల్లరీఁడు పరోక్షమున నిట్లు గొణిఁగెను — "ఏమీ వగ్రాంగుని యాగడము! మమ్మే ధిక్కరించునే! — వీఁడు నశింపవలయు..."

'మోర్టను' ప్రభువనెడు మంత్రి యాసమయమున నృపాలున కెదు రాయెను. అతఁడును రిజియోమహాశయునిపైఁ బగగొనియుండెను. ఆతఁడా పలుకు లాలించి యిటులనెను — "నృపాలా! అభివందనము. నీచిత్త మెవ్వనిఁదలంచియో క్రోధాయత్తమైయున్నది."

నృపాలుఁడు తనలోననుకొనినది యప్రయత్నముగా బహిర్గత మయ్యెను. అన్యులరుదెంచి, యాలించి ప్రశ్నింతురని యాతఁడెఱుఁగఁడు. కాన నతఁడు మ్రాన్పడి బదులాడఁ జాలకపోయెను. అంత మోర్టను మంత్రి మగుడనిట్లనెను— "నృపవతంసమా! నాసాహసము మన్నింతువేని, రిజియో మహాశయుఁడే కావలయు."

తత్ప్రభువైఖరిజూడ విశ్వసనీయుఁడని నృపాలునకు స్ఫురించెను.

కాన నాతఁడు యథార్థము తెలియఁబఱచెను. మోర్టనుప్రభువు పోత్సా హముగనిట్టులనెను - "నృపాలా! ఈ రిజియో నీయొక్కని యాగ్ర హమునకై పాత్రుఁడుకాఁడు. ఇటలీదేశమునుండి యుద్ధిపడిన యీ నిరూపితోలుత నొక యల్పమతో ద్యోగి: ఇచ్చకము లాడియాడి, రాణికి సన్నిహిత కార్యదర్శియై సర్వము శాసింపఁజూచును. వీనినిఁక నడంప వలయు: లేదేని, నాపదవియే యాక్రమింపఁ గలఁడు."

నృపాలుఁడు విగతానుమానుఁడై, మహాశయుని నిందించి, తన హృదయ సంక్షోభము బ్రకటించెను. మోర్టనుప్రభుఁడంత భయం కరాననుఁడై యిటులనెను - "నృపాలా! ఈక్షుద్రుఁడు నిన్నుఁగూడఁ దృణీకరించునే! వీని యాగడము దుర్భరము. మన దేశస్థుఁడు కాఁడు గదా. సెలవగునేని, ఈ యాగంతకుఁడు నామమాత్రావశిష్టుఁడు కాఁగలఁడు."

క్రోధఘూర్ణమానమానసుఁడగు నృపాలుఁడు తోడనే నిర్భరానంద సంభరితుఁడై భయంకరవికటాట్టహాస మొనరించెను. సమయమఱసి యాతఁడు సన్నయొనరించుటకును, మోర్టనుమంత్రి రిజియోమహా శయుని మడియించుటకును ఆదుష్టులిర్వురు నేర్పచికొని నిష్క్రమించిరి.

రాణి యవస్థ వర్ణనాతీతము. ఎంతధనమైనను సేనాసంచయమునకుఁ గడు నవసరమైయుండ, దుర్వ్యసనలోలుఁడగు తన భర్తకందుఁ బా లిచ్చుట యవివేకము, నింద్యము. నిజమనోదౌర్బల్య నంస్మరణమున నా సాధ్వీమతల్లి మహాశయుని జూడఁజాలకపోయెను. తాను రాణి యగుటచేతఁ దన పశ్చాత్తాపమును బ్రకటింపనొల్లక, యామె దిగ్గున లేచి, తన మందిరమునకుఁబోయి, తొల్లింటి సంతాపకర మృత్యు చిహ్నములందీసి తదీయచింతన మొనరించెను. కాని, చిత్తము భయా క్రాంతమయ్యెను: తోడనే వానినిఁ దటాలున యథావిధమున మఱుగు పఱచి, యందుఁదానొక్కతెయుండఁజాలక, రజతఘంటికం గొట్టెను.

మేరీపరిచారికాద్వయము — సేతను డగ్లసునామధేయలు రయమ్మున నరుదెంచిరి. డగ్లసుకన్య తత్సమయానుకూలమగు ప్రియతమపద్యకావ్య మొకటితీసి యందిచ్చెను. తదీయపద్యసారళ్యముతో మేళవించు మృదుల మోహన మాధురీకిన్నెరస్వరమున రాణి పఠన మొనరించెను. తదనంతరము మానముదాల్చి, యామె శిరమువాల్చి, చేతిపై నాను కొని, చింతాపరాయణ యయ్యెను.

సేతనుకన్య సాలభంజికవలె రాణిచెంత నిలుచుండెను. వైభవోజ్జ్వల మగు సూర్యాస్తమయముగాంచుచు డగ్లసుకన్య వాతాయనముచెంత నిలుచుండెను. అంతలో బేతనునామధేయయగు మేరీకన్య నిశ్శబ్దముగఁ బ్రవేశించి, రాణియాలోచనాధీనయై యుండుటఁగాంచి, యొక్కక్షణ మట్టెనిలిచి, యాకస్మికముగ మోఁకరించెను. ఆ వైపరీత్యముఁగాంచి సేతనుకన్య విస్మయపడెను. ఆవెనుకనే, యట్టులే, నిశ్శబ్దముగ నరుదెంచిన చతుర్థమేరీకన్య — ప్లెమింగునామధేయ భయానుమానకంపితయై వెలవెలఁబోవుచు చేతులుజోడించి రాణివెనుక దీనముగ నిలుచుండెను. సేతనుకన్య ద్విగుణీకృతాశ్చర్య కౌతుహలాందోళిత మానస యయ్యెను. తత్పరిచారికాధర నిర్గతాశ్చర్యార్థకముచేత నిజమనోభవ గభీరవిషాదార్ణవ నిర్మగ్నయైన రాణి ప్రబోధముగాంచెను. ప్రకృతి సందర్శనలాలసయగు డగ్లసుకన్య వెనుదిరిగెను.

మేరీరాణి యథామందహాసవిరాజితవదనయై కరుణార్ద్రస్వరమున బేతనుకన్య నిట్లు పరామర్శించెను — "చెలీ! యరుదెంచితివా! నీ బంధుగులకుఁ గుశలమేకద. ప్రియసఖీ! ఈ దైన్యమేల? ఏల మోఁకరించెదు? చూపులు భయవిహ్వలములే! దైవమా! ఏమిసంభవించెను? ప్లెమింగుకన్య యెక్కడ?"

"దేవీ! ఇదే యరుదెంచితి" నని రుద్ధస్వరమున దీనముగ బదు లాడి, యాచెలికత్తె తనహితురాలిచెంత మోఁకరించెను. అంత నా

చేమోడ్చుకొన్న యిట్లనెను — "దేవీ! కరుణామయీ! భవదీయసేవా భాగ్యము మాకిఁకఁదీఱెను. సెలవుగొనుటకై వచ్చితి—" ఇఁక నా పరిచారిక మాటాడనేరక వెక్కివెక్కి విలపించెను.

రాణి శోకాలాపములు విశ్వసింపఁజాలక నివ్వెరపడెను. తత్ప్రాగ్ [illegible] వృత్తాంతము గార్డినరుని ప్రియురాలగు [illegible]కన్యకు మాత్రము తెలియును. రాణియు నేతనుకన్యయు నెఱుంగరుగదా. కాని పరిచారికయు విభ్రాంతచిత్తురాలయ్యెను. లివింగుకన్యయుఁ దన హితురాలివనె పలుక, రాణి వారి రహస్యము గ్రహించినదాని వోలె స్మితాననయై యిట్లనెను — "నెచ్చెలులారా! మీ ప్రవర్తనము నాకు దెలిసె. మీరును 'లివింగు'కన్యవలె నుద్వాహమాడఁదలంతురా! కానిండు! అనురాగరంజితములగు మీ నునుఁజెక్కులే చెప్పక చెప్పుచున్నవి. మమ్మొడఁబాయుట దుస్సహము: ఐనను, నిమ్ము వారించుటకు స్వార్థపరురాలఁగాను."

తదవసరహృదయావేగమున రాణి నయనములందు బాష్పములు క్రమ్మెను. ఆమె యౌదార్య మెంతశ్లాఘనీయము! కాని, మహాప రాధ మొనరించి యుండిన యాపరిచారికాద్వయమున కట్టి మహౌదార్యము దుస్సహముగ నుండెను. ఆయబల లాంగ్లరాయబారుల మిథ్యా ప్రణయములకు భ్రమపడి యట్లు తప్పి చరించిరేగాని, వారికి విశ్వాస ఘాతుకత్వమును స్వామిద్రోహమును సహజగుణములు గావు. కాన, వారు పశ్చాత్తాపతప్తహృదయలై, బాష్పవిగళితకపోలలై, రుద్ధ కంఠలై, యధీరలై యుండ, రాణి తనకు సత్యము స్ఫురించెనని విశ్వ సించి, సగర్వముగ హసించి, తదీయ హృదయాపహరణదక్షులగు వన్నె కాండ్ర నెఱిఁగింపవలయునని కోరెను.

కృతాపరాధలగు నా పరిచారికల దురవస్థ వర్ణనాతీతము. తమ యుద్యోగపరిత్యాగమున కద్దియైన సాకు చెప్పవలయునని వారంత

పలుకఁ బ్రయత్నింపుచుండిరి. కాని, రాణి యథార్థ మెఱుంగకుండు టయో గాక, కేవలము తద్విరుద్ధాలోచన మొనరించి, హర్షోత్ఫుల్ల హృదయయయ్యె, వెక్కసక్కెములాడఁ దొడంగెను. వారు పూర్తిగ సధీరలై యధరములు గదల్పఁజాలక బొమ్మలవలె మిన్నకుండ, నాప్రేమ స్వరూపిణి మగుడ నిటులనెను — "ఏమిది? మాటాడరేల? ఈ వినమ్ర భావము వలదు. క్షమించుట కేమున్నది? ఓహో! మీ ప్రణయ మింకను రహస్యమా; నాకును దెలియరాదు కాఁబోలు. కానిండు, నేనెన్నఁడు మీహితురాలనె!—"

నేరస్థులగు నా పరిచారికలు లేచి యా దయాస్వరూపిణిని మోమెత్తి చూడఁజాలక తమ యాననములు మఱుగుపఱచి, "దేవీ! ఇటు లెడఁ బాయవలసివచ్చెనే!" యని వెక్కి వెక్కి విలపించిరి. రాణి యిటు లనెను—"చెలులారా! నాకై మీరు ప్రఖ్యసుఖ విదూరలు గావలయు నని వాంఛింపను. నాపై గల దృఢతమ భక్త్యభిమానములచేత మీరిట్లు పరితపింతురు. మీరు సంపూర్ణసౌఖ్యము నిరంతర మనుభ వింతురుగాక! ప్రియసఖులారా! ఈ వియోగదృశ్యము బాధాకరము. ఇఁక వెడలుఁడు. దేవతలెల్లరు మిమ్ము నోముదురు గాత!"

రాణియు సేతనుకన్యయు వారిని నాలింగన మొనరించిరి. డగ్లసు కన్య తన చేయి మాత్ర మందిచ్చెను. అనంతరము, దుర్భర లజ్జాను తాపసంక్షుభితమనస్కలగు బేతను ప్లెమింగుకన్యలు వడివడి వెడలిరి. రాణి యిటులనెను —

"జీవితపరిస్థితు లిట్టులే విపరీతవియోగము గల్గించును. ఉత్తమ హితురాండ్ర నొక్కత్రుటిలోఁ గోల్పోతిని. మేరీ చతుష్టయము పోయె: ఇక మేరీ ద్వయమాత్ర సాహాయ్యనైతి." ఆయమ మగుడ వినమ్రశిరస్కయై గాఢచింతాసాగరనిర్మగ్న యయ్యెను.

మఱునాఁటి యుదయము దన మనోహారిణియగు డగ్లసుకన్యను గాల్డీ శూరుఁడు గాంచెను. ఆతఁడు గత నిశీథముననే రాజమందిరమున కరు దెంచియుండెను. చేతను ఫ్లెమింగుకన్యలు రాణిని సందర్శించి యుద్యోగ పరిత్యాగ మొనరించిన విషయ మామె శూరునకు సవిస్తరముగా నెఱిఁగించెను. అనంతర మామె యిటు లనెను — "మహానీయా! నీవొక యుగ్రకార్యము సాధించుటకు వెడలియుంటివి. సురక్షితముగా, నిరపాయముగాఁ దిరిగి వచ్చితివి. పరాత్పరుఁడు దయామయుఁడు!"

ఆ తొయ్యలి సుందర వినీలనయనములు తదీయహృదయాంతరప్రేమ విద్యోతకము లయ్యెను. గాల్డీశూరుఁ డిట్లు బదులాడెను — "ప్రియ తమా! నీసోదరుని — మత్రేప్రభుని గాంచుటకే వెడలియుంటిని. దుష్ట రాజద్రోహోద్యమమునుండి యాతని మఱల్పవలయునని యెంతయుఁ బ్రయత్నించితిని. స్వయంకృతాపరాధదారుణఫల మనుభవింపకుండ నాతని నుద్ధరింపఁ జాలుదునని భ్రమపడి—"

"శూరాగ్రణీ! నీ యౌదార్య మెంతయు శ్లాఘనీయము. ఆహా! తెలిసె! నాకై మహాపదకుఁ బాల్పడితివే! నీచేత ననేక విధంబుల బరాభూతుఁడై మండిపడు నాయన్న నిన్ను సైరింపఁడు. కాని, ఏమామెనో వచింపుము. మత్రేప్రభువు నీహిత మాలించెనా?"

మత్రేసోదరి యిట్లు ప్రశ్నింప, శూరుఁడిట్లు పలికెను — "మత్రే ప్రభునితోడ నేకాంతముగ మాటాడుట కవకాశము లేకపోయెను. ఐనను, నాప్రయత్నము కేవలము నిష్ఫలము కాలేదు. మన కవసర మగు రాజకీయ రహస్యములు కొన్ని తెలిసికొంటిని. బలవంతులగు ఆర్గీలు చాటలు ప్రభువులు విప్లవమునుండి తొలంగిరి. మఱికొందఱు నాయకులు గూడఁ దప్పక వారి ననుసరింతురు."

"మహానీయా! ఈవిషయములు రాణికి సత్వర మెఱిఁగింపుము."

రిజయోమహాశయుఁడప్పుడే నివేదించియుందును. నే నరుదెంచి నంతనే యాతనికిఁ దెలిపియుంటిని. ”

“ఆహా! ఏమి యౌదార్యము! మహాసేవ లొనరింతువు; తత్ప్రతి ష్ఠకు మాత్ర మించుకంతయు నాసింపవు! ఆసింపకుండుటయే కాదు; గౌరవాక్రాంతుఁడవు గాకుండఁ దప్పించుకొందువు!”

శూరుఁ డంత మనోహరముగ మందహాస మొనరించి యిటులనెను — “ప్రేయసీ! నేనన్యదేశస్థుఁడఁగదా. .తదుచితముగ మెలంగవలయు. నేను రాజసన్మానములుగాంచి ప్రతిష్ఠాగరిష్ఠుఁడ నగుదునేని, యిచటి యాస్థానసభ్యులు మొదలగు ప్రభువు లసూయాపరులై న న్నేవగింతురు. కాన, నాకుఁ గీర్తివలదు. కాని, సుందరీ! యథార్థ మొకటిఁగింప వలయు. భవదనూన లావణ్యముగాంచి, విభ్రాంతచిత్తుఁడనై, యీదేశ మున నిలచితినిగాని, లేదేని, యింతకుఁబూర్వమే నాదేశమునకుఁ బోయియుందును. నీ లేనవ్వులు మంత్రములై నన్నిచటఁ గట్టివైచెను.

శూరుఁడామె సుందర కరపల్లవ మందుకొని, మగుడనిట్లనెను — “ప్రేయసీ! ఆర్గీలు చాటలు ప్రభువుల సాహాయ్యము లేకపోవుటవలన, విప్లవము మెడవిఱిగెనని చెప్పవచ్చును. నీ సోదరుఁడగు మర్రేప్రభు వింకను చలమువహించునేని, యున్మత్తుఁడు కావలయును. దేశమును స్వీయజన రక్తసిక్త మొనరించుట పాపావహామని యాతఁడు గ్రహింప వలయు.”

తనసోదరుని నైజము దెలిసిన మేరీకన్య ఖిన్నురాలయ్యెను. అంతట శూరుఁడామె యేకోదరుఁడగు జార్జి యుదంతమును దెలిపి, యామె కుల్లాసము గలిగించెను. కాని, యామె తల్లియుఁ దక్కుంగల బందుగు లందఱును రాణిపైఁ గత్తికట్టియుండిరి. ఆ కారణమున డగ్లసుకన్య తన యన్నయగు జార్జికొఱకు దురపిల్లెను. కాని, యాతఁడు విప్లవంపుటురుల నుండి నిర్బాధకముగాఁ దప్పించుకొనిన చమత్కార విధమును

శూరుఁడు విశదపఱచి యామెచిత్తమున కూఱట గల్గించెను. తదనంత
రము వారు రాజకీయ విషయములగూర్చి కొంతప్రసంగించి, పరస్పరా
శ్లేషసుఖం బనుభవించి విడిరి.

ఐదుదినములు గడిచెను. మేరీరాణి పంచసహస్ర సైన్యాధినాథయై
యుద్ధసన్నద్ధురాలయ్యెను. (26 — 8 — 1565) మోర్టనుప్రభువు పురో
భాగమునుఁ బాలింప, హెన్రీనృపాలుని జనకుఁడగు లెనాక్సుప్రభువును,
రాణియును సేనామధ్యమునసుండిరి. మూఁడవ విభాగమును [illegible]
శూరుఁడు పాలింపవలయునని రాణి వాంఛించెను కాని, యింతలో [illegible]
శతయోధ వ్రాతమునే కైకొనెను. హెన్రీనృపాలుఁడును మంత్రులును,
తదితర ప్రభువులును రాణినిఁ బరివేష్టించియుండిరి. [illegible] గవ
చము ధరించి, ఉజ్జ్వల రత్నఖచిత కృపాణము నడుమున వ్రేలాడ, నిజ
దేశలాంఛన విరాజితమగు కేడెము నొక పరిచారకుఁడు వహింప,
నుత్తమాంగము నలంకరించిన నల్లని మొగమలు టోపీమీఁద దీర్ఘమైన
యుష్ట్రపక్షి స్వేతపక్షము గాలికి నల్లలాడ, మేరీరాజ్ఞి దర్శనీయముగ
నుండెను.

ఇరువురు మేరీలుద్యోగ పరిత్యాగ మొనరించిరిగదా. వారి స్థాన
మున మఱియిరువురు — మేరీలిండ్సే, మేరీరాసు అను కన్యలు ప్రవేశించిరి.
ఆ మేరీ చతుష్టముగూడఁ గవచములు ధరించి, ఖడ్గములు దాల్చి,
పరిజనులు డాలులుబట్టఁ రాణి నంటియుండిరి.

హెన్రీనృపాలుఁడు గూడ యోధాలంకృతుఁడయ్యెను. అతఁడు
దాల్చిన మెఱుంగుఁగవచము సూర్యాతపంబున మిఱుమిట్లు గొల్పు
చుండెను. ఆతని ఖేటకముగూడ నసదృశవైభవ సముద్దీపితమైయుండెను.
అయ్యవి రాజునకుఁ దగియున్నను, వైరుల నాకర్షింపఁగలవు. కాని,
కేవల యోధవేషధారియగు నృపాలుఁడట్టి యుపాయమునకుఁ బాల్పడ
నొల్లక, యుద్ధ మారంభమగునంతనే వానిని వర్జించి, ధరించుటకు

సేవకుఁడొకఁడు పోవూస్త్ర కవచమును, సిరాడంబరమైన డాలును సిద్ధపఱచి, వెనువెంట నేయుండెను. రిజియోమహాశయుఁడు గూడ నావటి వారమునం దుండెను. కాని, ఏకలాంగుఁడును జరాభార వినమ్రుఁడును నగు నామంత్రిపుంగవుఁడు రణమాచరింపవలసినవాఁడు కాఁడు. ఐనను, యుద్ధలాంఛనముగా నొక ఖడ్గమాత్రము నడుమున కట్టియుండెను.

విప్లవనాయకుఁడగు మర్రేప్రభువు రెండుమూఁడువేల సైన్యమును గలిగియుండెను. ఆర్గీలు చాటలు ప్రభువులట్లు విప్లవపరాఙ్ముఖులైన యనంతరము స్కాట్లాండునం దుండఁజాలక, ఇంగ్లాండు దేశమునకుఁ బర్వెత్తి, తా మొనరించిన రాజద్రోహమును క్షమింపవలయునని దీనముగ లిఖించి తమరాణికంపిరి. యుద్ధానంతరము వారివిషయ మాలోచింపఁదగునని మేరీరాణి ప్రత్యుత్తరమీయలేదు. బలవంతు లగు ఆర్గీలు చాటలు ప్రభువులు వెనుజూపినంతనే, గాల్డిశూరుఁ డూహించినట్లు, విప్లవనాయకు లనేకులుగూడ నాదారినే పోయిరి. ఐనను, మర్రేప్రభువుమాత్రము చలింపక యుద్ధసన్నద్ధుఁడయ్యెను. విఘ్నములను విఘాతములను నొకచీరికిం గొనక, తాఁదలపెట్టిన కార్యము కొనసాగవలయునని యాధీరవరుఁడు కృతనిశ్చయుఁడైయుండెను. రాజధానియం దాతనిపక్షపాతులు పెక్కండ్రు కలరు. కావున, ఎట్టులైనను రాజధానిం జేరినయెడల బలగౌరవములుగాంచి, సర్వాధికారము వహించి, పార్లమెంటును రావించి, వారి యనుమతిమీఁద ధనము వడసి, మేరీరాణిని సింహాసనచ్యుతను గావింపవచ్చునని మర్రేప్రభువు దృఢముగ విశ్వసించి, యట్లుచేయుటకు దృఢతరముగ సమకట్టెను.

మేరీరాణి యుద్ధసన్నద్ధయై రాజధానినుండి బయలుదేఱెనని మర్రే ప్రభునకుఁ దెలియవచ్చెను. తోడనే యాతఁడు తన సైన్యమును వడివడి నడిపించి గ్లాస్గోనగరము డాసెను. తదీయపౌరులహృదయమారసి వారి సాహాయ్యము గాంచవలయునని యాతఁడు ప్రయత్నించెను. కాని

గూఢచారులావిషయమును రాణికెఱింగించిరి. విప్లవసైన్యము నానగరము జేరకుండ వారించుటావశ్యకము. ఆమె గ్లాస్గోనగరమును శీఘ్రతరముగఁ బ్రవేశించెను. రాజభక్తి పరాయణులగు నాపౌరులు తమరాణికి మహత్తరస్వాగతమొసంగిరి. లావణ్యరాశియగు తమరాణి యోధవేషవిరాజితయై గోచరించినంతనే వారు సంభ్రమాశ్చర్యపరవశులై ప్రేమబద్ధులై తమ ప్రాణములర్పించుటకుఁగూడ సంసిద్ధులైరి.

విప్లవకారులు వేఱొకమార్గముఁబట్టిరి. వారిని వెనుదఱిమి భంజింప వలయును. మఱునాఁడు వేకువయైనంతనే రాజ్ఞీసైన్యముచ్చటి నదీకూలమునసాగి 'హామిల్టను' నగరము జేరఁబోయెను. ఆకాశమింతలో భయంకరముగఁదోఁచెను. కారుమబ్బులు వడివడిఁగ్రమ్మెను. భయంకర ఝంఝామారుతము రేగు సూచనలు విస్పష్టముగాఁ గనవచ్చెను. అంతమాత్రమునఁ జలింపక, విద్రోహులను రయమ్మున నెదుర్కొనుటకే మేరీరాణి సంకల్పించెను. భీరుఁడగు నృపాలుఁడు రయమ్మున సాధారణ కవచముదాల్చి సమరమునకాయిత్తుఁడై యుండెను.

సైన్యము మూఁడు భాగములుగా నడుచుచుండెను. గాల్డ్ శూరుఁడు తన శతయోధులతోడ మున్ముందువెడలి వైరిజాడలరయఁ బ్రయత్నించుచుండెను. ఇంతలో వర్షమారంభమాయెను. మారుతము ప్రచండముగ వీవఁదొడంగెను. నదీతోయములు భయంకరముగాఁ గలంగఁ దొడంగెను. నృపాలుఁడంత రాణితోడ రహస్యముగా నిట్లనెను — "తిరిగి గ్లాస్గోనగరమునకు మఱలుట క్షేమకరము సుమా. నాకై వెనుదీయువాఁడఁ గాను — నిన్నుదలంచి చెప్పుచుంటిని."

"ప్రియా! నాకై భయపడకుము. ప్రకృతి మనకనుకూలముగనే యున్నది." రాణియట్లు సోత్సాహముగా బలుకునంతలో, వడగండ్లు వడవడ పడెను. నృపాలుఁడు చీకాకుపడెను. రాణి యిట్లు సమాధానము జెప్పెను— "ప్రియా! ప్రకృతి మన కనుకూలించెనని నేనేలఁ

జెప్పితినని, మనము ఝంఝానిలంబున కోహటించి, గ్లాస్గోనగరము ననే యుందుమని భ్రమించి, విద్రోహు లేమరియుందురు. కావున, వారినిఁ గలంచుట కిదియే సమయము. నెచ్చెలులారా ! ఏమందురు? ఈజడివానకు జడియుదురా. ”

“ దేవీ ! నిన్ననుసరించుటకు మాకు భయమేల ? ” యని మేరీ నామధేయులు నల్వురు నేకకంఠమున బదులాడిరి. నృపాలుఁడు చిన్న వోయి పెదవిఁగఱచుకొని ప్రయాణ మొనరించెను. కాని, తుపాను దారుణముగాఁ బరిణమించెను. చిరకాలమునుండియు నట్టి భయద ఝంఝానిలంబు నాప్రాంతస్థులు కనివిని యెఱుంగరు. వర్షము ఝరుల వలెఁ గురిసెను. వడగండ్లు శిలాశకలములవలెఁ గొట్టెను. చూచు చుండగనే నది పొంగిపొరలెను. పొలములు బాటలు జలావృతములై యేకమయ్యెను. చిన్న చిన్న కాల్వలు నదీనదంబుల యేపునఁ బ్రవహిం చెను. గోడలుపెట్టిన చందమున మార్గావరోధ మొనరించు నాప్రచండ ఝంఝామారుతంబును ద్రోసికొనిపోవలసిన సైనికుల దురవస్థ వర్ణ నాతీతము. అశ్వములు భయవిహ్వలములై చిందులుద్రొక్కెను. కొన్ని హయములు భయాధికమున మ్రాన్పడెను. ప్రకృతిభీభత్సమును సైన్య దైన్యావస్థనుగాంచి, ‘నృపాలుఁడు చెప్పినంతనే గ్లాస్గోనగరమునకుఁ దిరుగనైతిఁగదా ’ యని రాణి పశ్చాత్తాపతప్తహృదయయయ్యెను. కాని, యట్టియవకాశము మించిపోయెను. ఏమన, వీడిన నగరముకంటె గమ్యస్థానమే దగ్గఱనుండెను.

గాలివాన యంతకంతకు నుగ్రతరమయ్యెను. వర్షసాంద్రతచేత, మంచుక్రమ్మినట్లు, సన్నిహితపదార్థము లగోచరమయ్యెను. భీషణ నిర్ఘోషములచేత గాలివాన మఱియు భయానకమయ్యెను. ఎట్టిధీర స్వాంతుఁడైనను విహ్వలింపవలసినదే. ప్రళయకాల మాసన్నమైనట్లు, మహాశక్తివంతమగు ప్రకృతి విచ్ఛిన్నమైనట్లు, మహార్ణవము తెగివచ్చి

ముంచివేయునట్లుగ నుండెను. మహావృక్షములు గాలిచే నుత్పాటనములై, సుళ్లుదిరిగి మహావేగంబునఁ బ్రవహించు నదీప్రవాహములఁ గొట్టుకొని పోవుచుండెను. కరాళవాహినీప్రవాహములనైన యసంఖ్యాకజంతుగణంబులు మహాజవంబునఁ గొట్టుకొనిపోవుచుండెను.

అట్టి భయానకసమయమునను నైనను మేరీరాణి సుస్థిరగాంభీర్యధుర్యయై యుండెను. ఒడలంతయు నార్ద్రీభూతమైనను, సుందరవదనము వగోపల హతి గాసిల్లినను, అశ్వమునుండి పడఁద్రోయఁ జూచు దుర్వారవాయు తోద్వేగమునకుఁ జలింపకుండుట బహుకష్టసాధ్యమైనను, రాణి ధీరో దాత్తచిత్తయై, యథామధురసంభాషణంబులఁ దన యనుచరుల కుత్సా హము గల్గింపఁ బ్రయత్నించెను. నృపాలుఁడన్ననో! ముఖమునఁ వడ గండ్లు తగులకుండ భద్రముగ ముఖత్రాణముం గప్పుకొని, లోలోన ఘూర్ణిల్లుచు నశ్వము త్రవహించెను.

విష్లవనిర్మూలనోత్సాహసందీపితమై, వైభవమొప్ప బయల్వెడలిన సైన్య మిపు డెంతటి దైన్యమునకుఁ బాల్పడెను! చినిఁగిన కేతనములు, తడిసిన పింఛములు, వన్నె దొలఁగిన కవచములు, ఉత్సాహరహిత మందగమనము, క్రోధవివశమై, ప్రళయతాండవ మొనరించు ప్రకృతి నెవ్వఁడు ప్రతిఘటింపఁగలఁడు? రంధ్రమువడి, నీరముగొని, మందమంద గమనాయమానమగు నౌకవలె నాసైన్యము మెల్లమెల్లగ నడుచు చుండెను. గట్టుపుట్టలు, మిట్టపల్లములు దెలియకుండ నేకార్ణవమువలె నుండిన యా జలరాశియందు నా సేనానౌక మునిఁగిపోవునటులే యుండెను. కాని, కొంతకాలమునకు హిమశిలాపాతము విరమించెను. వర్షధాటితగ్గెను. హామిల్టనునగరము సమీపమయ్యెను. నృపాలుఁడంతఁ దన ముఖత్రాణముం దొలఁగించి, యిట్లు ప్రశ్నించెను — "మనసైన్య మతి పరిశ్రాంతమై యున్నది: మనవైరులీ ప్రాంతమున విడిసియున్న యెడల, మనకుఁ బ్రమాదము వాటిల్లుగదా?"

రాణి యిట్లు పలికెను — "స్వామీ! స్కాచిసైనికులు భయ మొందింపగా, పరిభవము, మనసైన్యము ద్విగుణముగదా."

క్రోధఘూర్ణమానమానసుండైన నృపాలుండు తన హస్తాగ్రహ మెవ్వ రిపై నైనను జూపవలయునని యిట్లనెను — "మేరీ! ఈ గాల్డిశూరుఁ డేమయ్యెను? సైనికుల యునికి యెరసి యురుదెంతునని దర్పములాడిన మహాధీరుఁడు కానరాఁడేమి? కబురైనను బంపఁడే! శత్రువెచటఁ దార సిల్లునో తెలియును. వాఁడు వెడలిన ప్రయోజనమేమి?"

"గాల్డిశూరుఁడు మహాప్రవాహమునఁ బడి మరణించియుండును! లేదేని, యా ధీరవరుఁడు వైరికిఁ జిక్కియుండును."

ఎర్రసైన్యప్రభు వట్లు సమాధానముం జెప్ప, రాణి ససంభ్రమముగా నిట్లనెను — "ప్రభూ! అల్లదె! ఆ జలరాశినుండి యొకరాతు యురు దెంచువాఁడు!"

అంతలో వర్షము వెలిసెను. గాల్డిశూరునిమూర్తి దృగ్గోచర మయ్యెను. ఆతఁడు తన యల్పసైన్యముతోడ బయల్వెడలి 'హామిల్టను' నగరము గాంచివచ్చెను. మర్రేప్రభువా నగరము వీడెను. శత్రుసైన్యము రాణికిఁ దెలియకుండ రాజధానికిఁ బ్రయాణమయ్యెను. మనశూరుఁడు కొంతదవ్వు వారిని వెన్నంటి తిరిగివచ్చెను. ఆవార్త వీనులఁబడినంతనే, జీవరహితవలె రాణి వెల్లవాఱెను. తన యదృష్టభానుఁ డస్తమించి నట్లు, తాను కూర్చుండిన సింహాసన మట్టులే కదలిపోయినట్లు, శీర్షము నుండి కిరీటము పడిపోయినట్లును, రాణికి దారుణముగా ననుభూత మయ్యెను.

నృపాలుఁ డంత దురంతబాధా క్రోధ భయ ప్రకంపితస్వరమున నిట్లనెను — "చూచితివా! సర్వనాశనమైనది. వైరి సమాచారము తెలియువఱకు గ్లాస్గోనగరమున నుండక, తీవ్రవడి యిటులరుదెంచుట వలనఁ గలిగిన ఫలితముగదా యిది? నీ రాజధానిని వైరులాక్రమింతురు,

సర్వనాశనమైనది! సర్వనాశనమైనది!" నృపాలుఁ డశ్రుపూరిత నయనుఁడై నిస్పృహావేశమునఁ జేతులు పిసుకుకొనెను.

మేరీరాణి వెంటనే తెలివొందెను. కపోలములు యథావిధమున రక్తరంజితములయ్యెను: నేత్రము లుదాత్తధైర్యవిస్ఫురితములయ్యెను. భయవిహ్వలుఁడైన భర్తకు ధైర్యముగఱపి, విప్లవకారులను వెన్నాడుటకే యామె కృతనిశ్చయురా లయ్యెను. కాని, మర్రేప్రభువు మూడు నాలుగు గంటలు ముందుగ బయలుదేఱుటయే కాక, జలావృతముగాని సమప్రదేశమునఁ బ్రయాణ మొనరింపఁ గలిగెను. కాన, నాతని వెన్నంటుట యసాధ్యము. రాణి చేయునది లేక, కలందారుభవనము నందు విడిసెను.

స్థితిగతులు నిరుత్సాహకరముగ నుండెను. మర్రేప్రభువు రాజధానిని బ్రవేశించియుండును. సందేహములేదు. తదీయపౌరులఁ బెక్కండ్రను దనవంకఁ ద్రిప్పుకొనియుండునా? రాజధాని నాక్రమించిన విప్లవనాయకుఁడు ప్రతిష్ఠాగరిష్ఠుఁడు కాఁగలఁడు. అతఁడు బలాధికారగౌరవ సంకలితుఁడై మేరీరాణినిఁ దృణీకరింపఁగలఁడు. ఈ యా విషయములను దలంచి యామె చింతాసంక్షుభిత చిత్తయయ్యెను. ఐనను, ఆమె సంకల్పము నెఱవేఱు నవకాశము లేకపోలేదు. రాజధానియందలి పౌరులింకను రాజభక్తిపరాయణులై యుండవచ్చును. అన్యథాయగునేని, తన యల్పసైన్యముతోడ రాణి రాజధాని నాక్రమించుట కష్టము. చిత్తము తాదృశాలోచనా తప్తమైయున్నను, తనపరివారము ధైర్యము దొఱంగకుండ, మేరీరాణి యథాగాంభీర్యోత్సాహములు దాల్చియుండెను. నృపాలుఁడన్ననో! సర్వచింతాపహారిణి యగు మధువు ద్రావి మైమఱచెను.

వేకువయైనంతనే రాజ్ఞీసైన్యము ప్రయాణమున కాయితమయ్యెను. మర్రేప్రభువు రాజధానియగు నెడెంబరోనగరమునఁ బ్రవేశించెను. అందుఁ

దన యధికారము బ్రతిష్ఠించుకొనవలయునని యెంచి, పార్లమెంటు సభ్యులందఱు సమావేశము గావలయునని యాతఁడు బ్రకటించెను. రాణి కీ వార్త తెలియవచ్చెను. తోడనే, ఆమె తన మంత్రివర్గముతోడ సంప్రదించెను. అట్టిసమయమున గాల్డీశూరుఁడు కానరాకుండుట విపరీతముగా నుండెను. మధుపానమత్తుఁడై క్రోధావిష్టుఁడై యుండిన నృపాలుఁడిట్లనెను — "గాల్డీనామధేయుఁ డేమాయెనని విచారింపనేల? మనప్రయత్నము విఫలమగునని గ్రహించి, మూషికసహజమగు వివేకముతోడ నిన్నువీడి, బలాధికుఁడైన మఱ్ఱేప్రభు నాశ్రయించియుండును. హాః! హాః! హాః!"

నృపాలుఁడట్లు వికటాట్టహాస మొనరించునంతలో దవ్వున నొక సైన్యము గోచరించెను. దానిని మోర్టనుప్రభువు ముందరసి యందఱకుఁ జూపించెను. అయ్యది తనసైన్యవిభాగము కావలయునని రాణి భ్రమించెను. ఇటలీశూరుఁడేమో యని నృపాలుఁ డెక్కసక్కెములాడెను. కాని, యాదండు రాజ్ఞీస్కంధావారము వంకనుగాక, వేఱొకవంకఁ గాన్పించుచుండెను. మఱియు, గాల్డీశూరుఁడు శాసించునది యేకశత యోధవిభాగము. క్రొత్తసైన్యము పంచశతాయతముగాఁ దోఁచెను.

వారలా పగిది నాలోచనాధీనులై యుండ, మేరీచతుష్టయ మాయుధములు ధరించి, పరిస్థితులగుఱించి ప్రసంగింపుచు నుద్యానవనమున కరుదెంచిరి. అంతలో నొకయోధుఁ డాకస్మికముగా నెదురయ్యెను. వాఁడు దృఢగాత్రుఁడు: అయోవినిర్మితమగు వర్మముధరించి, వీపున డాలు వహించియుండెను. ఆ యోధుని గమనమును, మీసగడ్డములును, కంటియందలి మచ్చయును వికృతముగా నుండెను.

ఆ యేకాక్షి మేరీచతుష్టయ మబలలని గుర్తింపఁజాలక, ద్విముష్టిఘటితమగు దీర్ఘకరవాలమును రయమ్మునఁదీసి, వారచట నిలువవలయునని యుగ్రముగ నాజ్ఞాపించెను. పిడుగువలె నుట్టిపడిన యోధునిఁ

గాంచియుఁ జలింపక, యా ధీరస్వాంతలు స్వీయరక్షణార్థము తమ కృపాణములు సారించిరి. కాని, డగ్లసుకన్య యాతఁడు 'బాత్వేలు' నామధేయుఁడగు పొలిమేరప్రభువని గుర్తించి తన చెలులకుఁ దెలియఁ బఱచెను. ఆతఁడును మత్త్రేసోదరిని గుర్తించి, శస్త్రమును డాచి, యిట్టు లనెను — "సుందరీ! నీవు డగ్లసువంశసంభవురాలవు గావలయు. నేను దేశబహిష్కృతుఁడను గాకపూర్వ మొకసారి నిన్నుఁ గాంచియుంటిని. ఈమె సేతనుకన్య కావలయు. ఇఁక మఱి యిరువురుగలరే, వారిరువురు: మీరు మేరీచతుష్టయము గావలయు!"

అంతట సేతనుకన్య గంభీరముగా నిట్లనెను — "ప్రభూ! మేరీ రాణిపైఁ గుట్రలుసల్పి యీ దేశమునుండి బహిష్కరింపఁబడిన వాఁడవు నీవేనా?—"

"సుందరీ! మన రాణికిది కష్టసమయమని విని, యింగ్లాండు దేశము నుండి యరుదెంచితిని. అనుమానింపకుఁడు. అరిభీకరులగు నాసైనికు లాఱువందలమది యీ మెట్టప్రక్కను విడిసియున్నారు. రాణినన్ను విశ్వసింపవలయునని యొంటిగావచ్చితిని. రాణికి నివేదింపుము."

డగ్లసుకన్య తక్షణము వెడలి రాణిని సందర్శించి, బాత్వేలుప్రభు సందేశము విన్నవించెను. కాని, బాత్వేలు నామాక్షరములు వీనులఁ బడినంతనే, మేరీరాణి విస్మయాగ్రహ పరవశయై, సావేశముగా నిట్లనెను — "ఒకసారి నన్ను వంచించిన ఘాతకుఁడిపుడు రక్షించునా?"

"వాఁడుకాదు, వాఁడుకాదు! గాల్డిశూరుఁడు రక్షించెను! గాల్డిశూరుఁడు రక్షించెను!" అని యఱచుచు రిజియోమహాశయుఁడు రోజుచుఁబ్రవేశించెను. డగ్లసుకన్య మహదానందప్రకంపితహృదయ యయ్యెను. అందలి జనులందఱు నివ్వెరపడి యనిమిషనయనులై యుండ మహాశయుఁడు సోత్సాహముగా నిట్లనెను —

"గాల్డిశూరుని వీరకృత్యమత్యద్భుతము! మన శూరాగ్రణి విప్లవ

సైన్యమును జీల్చుకొనిపోయి, దుర్గముఁజొచ్చి, యస్థిరచిత్తమునఁ బోరాడిన దుర్గసైన్యమును నేర్పుమెయి శాసించి—"

"ఓయీ! పర్యవసానమేమి?" యని కుతూహలంబున రాణి ప్రశ్నింప, మహాశయుఁడిట్లు బదులాడెను— "మత్ప్రభువు పరాజితుఁడై, గాయితుఁడయ్యెను. రాజధాని తన రాణి యాగమనమున కెదురుచూచుచున్నది. కాని, మహోపకారి యగు నా ప్రభువు మాత్రము క్షతగాత్రుఁడయ్యెను. గాయము గట్టిదైనను, ప్రాణభయములేదు.

రాణియుత్సాహమంతరించెను. డగ్లసుకన్యయన్ననో ఉద్వేగ వృత్తాంతము వినఁజాలక, శిరము దిర్రఁదిరుగ శిలాప్రతిమ సాలభంజిక పగిది స్తంభమీఁద వ్రాలెను.

౨౦

విజయోత్సాహకారణమున, మేరీకన్య నెవ్వరుఁగనిపట్టలేదు. ఆమెను గాంచినవారైనను, రాజ్ఞీవిజయవార్తాశ్రవణ సంజాతసంతోషపారవశ్యమున నాకన్నియ మేనుమఱచియుండునని తలంచిరి. ఆవార్తాశ్రవణమోదమంత మెత్తింగినఁగదా, యథార్థము గ్రహించుటకు? రిజియో మహాశయునకంతయుఁ దెలిసియుండుటవలన నామెను దక్షిణము మందిరాంతమునకుఁ దరలించెను. కరుణామయియగు మేరీరాణి మూర్ఛపోయిన మేరీకన్య ప్రబోధముగాంచునట్లు తత్సమయోచిత శీతలోపచారములు చేయించి, తానును జేసెను. సూక్ష్మగ్రాహియు, కోమలహృదయయునగు నాసాధ్వీమతల్లి యంతమాత్రమున నూఱకుండక, ఎద్దియో యొక నెపంబున మేరీకన్యను రాజధానియగు నెడింబరో పట్టణమునకుఁ బంపవలయునని యెంచి, రిజియోమహాశయుని రావించి, యిట్లనెను —

"మహాశయా! నీవీక్షణము యశ్వారోహుఁడవై రాజధానికిఁ బరువెత్తి, [illegible] దర్శించి, మదీయకృతజ్ఞతాభివందనములను నివేదింపుము. ఆమహానీయునకు సర్వసదుపాయములు నొనరింపుము." అంతనామె దగ్గఱనున్నకన్యనుగాంచి యిట్లనెను — "నెచ్చెలీ! నీవు మహాశయుని [illegible]. [illegible] నీతోడ నరుదెంచును. అట్టి [illegible] భాత్రీకృత్య మొసఁగింపవలయును."

[illegible] కృతజ్ఞతాపూర్వకముగా రాజ్ఞి [illegible] నెపంబునఁ దన యాసనమును మఱుఁగుపఱచెను. [illegible] రాణి నియోగించెను. [illegible]మహాశయుఁడంతట, రాజ్ఞీసందర్శనార్థము [illegible] ప్రభువు వేచియుండెనని విన్నవించెను. రాణి యిట్లుపలికెను —

"మహాశయా! మఱచితి. పూర్వకాలమున నీతఁడు మాకుఁ గీడు తలపెట్టిన కారణమున దేశమునుండి బహిష్కరించితిమి. కాని, మన మిప్పుడపాయ గ్రస్తులమైతిమని తెలిసికొని, మనము పాహ్వానింపకయే మనకడ కేతెంచెను. ఇతఁడు తప్పక పశ్చాత్తాపతప్తుఁడై, రాజభక్తి [illegible]డై యుండవలయును. అట్టివానిపై నింకను నాగ్రహము వహించుట యధర్మము, అసంగతము, అనవసరముగూడను."

మహాశయుఁడేమియు బదులాడక చింతాపరుఁడై యట్టె నిలిచి యుండెను. వానిభావము గుర్తించి రాణి యిట్లనెను — "మిత్రమా! ఈ రాజద్రోహిని మన్నించు టనుచితమని తలంతువుగాబోలు? అతఁడు మూర్ఖుఁడు, ధూర్తుఁడు, అనాగరికుఁడు. నీవు విశ్వసింపవని, సహింపవని యెఱుంగుదును. కాని, పశ్చాత్తాపతప్తుఁడగు నేరస్థుఁడు క్షంతవ్యుఁడుగదా! కృతజ్ఞతయు నౌదార్యమునటుండ, నిట్టి యాపత్సమయమునఁ గోరివచ్చిన బలవంతుని నిరసించి నిరాకరించుట రాజనీతికి విరుద్ధము. కాన, వేఱువిచారముదక్కి యాతనిఁ బ్రవేశపెట్టుము."

మేరీరాణి సభాగారమున సింహాసన మలంకరించెను. క్షితిపాలురును, అమాత్యులును, తదితరులును దమతమ పీఠముల నాసీనులైరి. రాణి యంతట బాత్వెలుప్రభువునకు దర్శన మొసంగి, [illegible]పరాధమును మన్నించెను. ఆమరణాంతము దాను విశ్వాసబద్ధుఁడనై సేవింతునని యా ప్రభువు ప్రతిన యొనరించెను.

ఈ లోపున రిజియోమహాశయుఁడు హయారూఢుఁడై రాజధానికి బయలుదేఱెను. మేరీడగ్లసుకన్యయు, సేతనుకన్యయును సపరివారముగా మహాశయుని వెంబడించిరి. వారందఱుగూడ నశ్వారూఢులై వడివడి ప్రయాణ మొనరించి, యలసట దీర్చుకొనుటకై యొక్క సత్రమున విడిసిరి. గాల్డిశూరవిరచితాద్భుత సాహసకృత్యము లచట విశదముగా దెలియవచ్చెను. వెనుకటిదివసమున మత్తెప్రభువు రాజధానిం బ్రవేశించెను. కాని, యాతని మిత్రులే సాదరముగా సోత్సాహముగా నాతనికి స్వాగతమీయరైరి. జనసామాన్యమునం దుత్సాహము శూన్యము. దుర్గాధిపతియన్ననో! — సమయానుకూలముగా వర్తించు నేర్పరి. దుర్గపాలకుని లోఁబఱుచుకొని, దుర్గమునాక్రమింప వలయునని మత్తెప్రభువు ప్రయత్నించెను. జయాపజయము లెటులుండునో యని విచారించి, సమయజ్ఞుఁడగు దుర్గపాలకుఁడు విప్లవనాయకునిఁ దిరస్కరింపక, దుర్గ మాతని స్వాధీనము జేయక, కాలహరణ మొనరించెను. ఆకారణమున విప్లవసైనికులు నిశాసమయమున శస్త్రములువీడక, రాజధాని నందందు విశ్రమించిరి. రేయికడచి యరుణకాంతులు వెలువడు సమయమున గాల్డిశూరుఁడు నిజయోధజనమండితుఁడై రాజధాని సమీపించి, యందు విప్లవసైన్యము విడిసియుండెనని తెలిసికొని, కర్తవ్యము తత్క్షణము నిశ్చయించి, యొక్కక్షణమైన విరామ మొసంగక, వారింపగడంగు విప్లవసేనానివహంబుల నతిసాహసంబునఁ జీల్చి చెండాడి, రాజధానిం జొచ్చుటయేకాక, దుర్గమునందుఁగూడఁ బ్రవేశిం

నెను. ఇతికర్తవ్యతా విమూఢుండైన దుర్గాధిపతిని శోకసాగరమునఁ బడవైచి
నాలింపలేదు. అతని యోధులు వెంటనే శతఘ్నులనమర్చి విప్లవసైన్య
మును భస్మీభూతము నొనరింపఁ దొడఁగిరి. దుర్గాంతరసైన్యముకూడఁ
బ్రోత్సాహముగాఁ బోరాడెను. ధీరుఁడగు ముత్త్రప్రభు వంతమాత్ర
మునఁ జాలించక, దుర్గాక్రమణప్రయత్న మొనరించెను. కాని, దుర్గము
నందలి సైన్యము గాల్డిశూరునకు సాయపడుటచేత మత్త్రప్రయత్నము
భగ్నమయ్యెను. విప్లవసైన్యము రాజధానియందు నిలువఁజాలక
పోయెను. అంతవఱకు నుదాసీనముగానుండిన పౌరులు ధైర్యమువహించి
యాసైన్యమును బాధించిరి. వెన్నిచ్చినసైన్యమును గాల్డిశూరుఁడు
నిర్దయుఁడై తఱిమివైచెను. కాని, విప్లవసైనికులు స్వీయరక్షణార్థము
విడిచిన తుపాకిగుండొకటి గాల్డిశూరునకు వక్షమునఁదగిలెను. ఆ విధ
మున, రాణికి మహావిజయమును, శూరునకుఁ దీవ్రమగు క్షతియును
బ్రాపించెను.

ఆ యుదంత మాలించినంతనే డగ్లసుకన్యహృదయ మనిర్వచనీయ
ముగా సంక్షోభించెను. తన హృదయాధినాథునిం దత్క్షణము గాంచ
వలయునని యామె కడుంగడు దత్తరపడెను. ఎంతశీఘ్రముగాఁ బ్రయా
ణించిన, హృదయాందోళన మంత యధికమగుచుండెను. క్షణమొక
గంటవలెను, అడుగొక మైలువలెను నుండెను.. ఎట్టకేలకు రాజధాని
యందుఁ బ్రవేశించి దుర్గముఁజొచ్చి, జీవరహితమగు ప్రతిమవలె శయ్యా
గతుఁడై యున్న గాల్డిశూరుని మేరీకన్య కాంచెను. తాను వినినదంటె
శూరునిస్థితి యపాయకరముగానుండెను. ఐనను, ధీరస్వాంతయగు నా
కన్నియ తనదురంతసంతాపము నడంచుకొని, సుస్థిరధైర్య గాంభీర్య
ములువహించి, ధాత్రీకృత్యమునకుఁ గడంగెను. సేతనుకన్యతోడ్పడెను.

వ్యవధానము లేకుండ యుద్ధమొనరించి యోటువడి పాఱిపోయిన
ముత్త్రప్రభుని సామగ్రికొంత దుర్గమునం దుండిపోయెను. అతని రహస్య

లేఖాసంపుటముగూడ నంపియుండెను. దానిని రిజియోమహాశయుఁడు భద్రపఱచెను.

నాఁటి సాయంసమయమునఁ దనసేనాముఖంబున మేరీరాణి రాజధానిం బ్రవేశించెను. పౌరులందఱు నత్యంత సంతోషోత్సాహదీపితవదనులై కేతనము లెగురవేయుచు, శతఘ్నులను బ్రయోగించుచు బహువిధ జయజయధ్వనులు గావించుచుఁ దమ రాణికి స్వాగతమొసంగిరి.

పదునైదుదినములు గడచినయనంతరము మేరీరాణి రిజియోమహాశయు నాకస్మికముగ సభామందిరమునకు రావించెను. హెన్రీనృపాలుఁడును, ఆతనితండ్రియగు లెనాక్సుప్రభువును, మేరీద్వయమును రాణినిఁజుట్టివేష్టించియుండిరి. ఆమెహస్తమునందొక లేఖయుండెను. రాణి మనోహరానంద భాసురాననయై తనభర్తను శ్వశురునిఁదిలకించుచుండెను. రిజియో యరుదెంచినంతనే యామె యిట్లనెను—

"మహాశయా! ఆంగ్లరాణి ప్రసన్నురాలైనది. నృపాలుని తల్లికి నాంగ్లనిర్బంధావాసము తీఱెను. మాసోదరియగు నెలిజబెత్తు రాణి సౌహార్దమొప్ప నీవిషయమును నాపేరనే లిఖించిపంపినది. మనకృతజ్ఞత సువ్యక్తమగునట్లు మనము ప్రత్యుత్తరమీయవలయు. అయ్యది లిఖింపవలయునని నిన్ను రావించితిని."

రాణిని మహాశయుఁ డభినందించెను. కాని, సంతసమావంతయుఁ జూపఁడయ్యెను. రాణియంతట ససంభ్రమముగా నాజాబును మహాశయున కందిచ్చెను. అందలి విషయముల నాతఁడుపరికించి, తన యభిప్రాయమును నిశ్చలముగా విన్నవింపఁబోయెను. ధూర్తస్వభావుఁడగు నృపాలుఁ డాగ్రహావేశమున నాతనివారించి యిట్లనెను — "ఓయీ! మాజనయిత్రి విముక్తిగాంచెనని మేముసంతసించువారము. ఇట్టి సమయమున నసంబద్ధముగ వాఖ్యానముజెప్పక, సరియైన ప్రత్యుత్తరము వ్రాసియిమ్ము."

మహాశయుఁడు యథావినయవినమ్రశిరస్కుఁడై మిన్నకుండెను. రాణి యిట్లనెను —

"హెన్రీ! మహాశయుని పలుకులెన్నఁడు ననమంజనములుగావు. ఆతని యభిప్రాయ మాలింతము."

మహాశయుఁడట్టు లనుజ్ఞాతుఁడై సవినయముగా నిట్టు లనెను—

" మహనీయులారా! చిత్తగింపుఁడు. ఆంగ్లరాణి యౌదార్య మేమాత్రమో యరసి యామె నభినందింపవలయునని విన్నవింతును. నృపాలునిజనని నిర్బంధవిముక్తిఁ గాంచుట యాంగ్లరాజ్ఞీ నిర్వ్యాజ కరుణావిశేషముచేఁగాదు. వేటొోకని రహస్యప్రోద్బలమువలన నారాణి యిట్టి యౌదార్యమును బ్రదర్శింపుచున్నదని గ్రహింపుఁడు."

నృపాలుఁ డట్టిమాటలు సహింపక, కటకటంబడి, నిందాగర్భిత ముగా నిట్లు పలికెను — " ఏమి, వీని యాగడము! ఇయ్యది తన ప్రతాపమని తలచుగాఁబోలు! వంది ప్రభువు కాఁగలదేని, యిట్టి మహత్కార్యమును వీడు సాధింపఁగలఁడు!"

" నృపాలాగ్రణీ, యిందు నాప్రతాపమేమియు లేదు. వేటొోక మహనీయుఁడు — "

"వాఁ డెవ్వఁడు?"

"గాల్డిమహాశూరుఁడు!"

గాల్డియనినంతనే నృపాలుని హృదయము భగ్నమయ్యెను. ఆమహా శూరుఁడు రాజ్ఞీక్షేమంకరుఁడై యతిసాహసము లొనరించియుండెను గదా! నృపాలుఁడు, భీరుఁడు, సంకుచితమనస్కుఁడు. గాల్డిశూరునిఁ దలంచునప్పుడెల్ల వానిచిత్తము దురంతక్రోధానలతప్త మగుచుండెను. ఆకారణమున, రిజియోమహాశయుఁడు 'గాల్డి' యనినంతనే హృద యము భగ్నమన, "గాల్డి! గాల్డి! ఈదురాత్ముఁడు మరణించుగాక!" యని నృపాలుఁ డప్రయత్నముగా, నస్పష్టముగా ననెను. అతఁడెద్దియో

గొణుగుటఁగాంచి రాణి ప్రశ్నింప, నాటక్కారి కాపురుషోచితమగు కుటిలమందహాస మొనరించి, గాల్డీశూరు నభినందించెను. రిజియో మహాశయుఁడు మగుడ నిట్లనెను —

"దేవీ! నృపాలునిజనని విముక్తిగాంచుట గాల్డీశూరుని కారణము ననే యని విశ్వసింపుము. ఇతరమైన రహస్యములనుగూడఁ బ్రకటించుట కీసమయ మెంతయు ననుకూలముగానున్నది. రహస్యాక్షర లేఖా సంపుటము శూరునకుఁ జిక్కెనుగదా. అందలి రహస్యము లన్యులకుఁ దెలుపకుండ నాయుదారవంతుఁడు మహత్కార్యములను సాధించెను. తానొనరించు ఘనకార్యములను బ్రకటించుటాతని స్వభావముకాదు. కాని, యుద్ధమున నాతఁడు క్షతగాత్రుఁడై, స్మృతిహీనుఁడై కావించిన యవ్యక్తాలాపములాలించి నేను గ్రహించితిని. దేవీ! మనకుఁ దెలియకుండ నామహాపురుషుఁ డెట్టి యుత్కృష్టకార్యము లొనరించెను! ప్రముఖులైన ఆర్గీలు, చాటలుప్రభులు మర్రేప్రభునకు వ్రాసినజాబులు నీ కిచ్చియుంటినిగదా. అందలి తేదీ — "

నృపాలుఁడాతనివారించి, "ఏ తేదీ? "యని విసువునంబ్రశ్నింప, మహాశయుడిట్టులనెను — "శూరుఁడు డన్సలేదుర్గమునకుఁబోయిన తేదీయే."

" ఈయసంబద్ధాలాపములేల ? "

" నృపాలా! చిత్తగింపుము. ఖండితములైన ఖడ్గంపుఁబిడులుగూడ శూరుని సంచియందున్నవి. అయ్యవి ఆర్గీలు చాటలు ప్రభువులు ధరించిన కృపాణముష్టులు: శూరుఁడు వారిని జయించిన చిహ్నములగుట నిస్సంశయము."

మేరీరాణి యంతటఁగృతజ్ఞతానందప్రకంపిత స్వరంబున నిట్లు పలికెను — "ఇటులనా ? ఆ విప్లనాయకులోటువడి, గాల్డీశూరుఁడు విధించిన షరతులకు బద్ధులై, విప్లవపరాఙ్ముఖులై యట్లువ్రాసిపంపిరి. మహాశయా! గాల్డీమహాశూరుఁడు మాకొనరించిన మహోపకారము

లింకను చేర్కొందువా ? ”

మహాశయుఁడు వెంటనే ప్రత్యుత్తరమీయక, డోలాయమానమానసుఁడై మిన్నకుండెను. అన్యుఁడేదియో చెప్పఁజాలక బాధపడు చుండెనని యెంచి, రాణి యతని సంకటము బాధింపఁగలదని యెఱింగి హెచ్చరించెను — “ఓయీ! పలుకవేమి? ఆ సంగతిని గుఱించి సవిస్తరముగాఁ జెప్పుము— ”

నృపాలునివలె నిందాగ్రస్తితముగాక, రాణి సకరుణముగా హెచ్చరింప, మహాశయుఁడిట్లనెను — “విషయము నీవు సమగ్రముగా నెఱుంగ వలసినదే: కాని, బాధాకరంబని సంశయింతును. శూరుఁడు సన్నిపాత జ్వరంబునఁ బ్రలాపించిన యంశములను దెలుపవచ్చునాయని యనుమానింతును. కాని, నేనొక్కఁడనుగాక, వేరే నేతనుకన్యయు, పన్నసు కన్యయు, శూరునియనుచరుఁడునుగూడ నాలించిరి— ”

నృపాలుని కుతూహలము దుస్సహమయ్యెను. ఆతఁడు తత్తరపాటున నిట్లనెను — “శాఖాచంక్రమణమేల ? ఇంతమందికిఁదెలియు రహస్యము రహస్యమగునా ? సత్వర మెఱింగింపుము.” మహాశయుఁడిట్లనెను—

“దేవీ ! నీ కోమలహృదయమే విషాదవ్యథిత మగునని, విచ్ఛిన్న మగునని భీతిల్లుదును. ఇంతవఱకును భవదీయపరివారమునందు ద్రోహా యత్తచిత్తలగు కృతఘ్నులుండిరని గ్రహింపుము, మేధావియగు గాల్ఫ్ శూరుఁడు వారివిద్రోహ మరసెను. కాని, ఆ యౌదార్యమూర్తి వారు దుర్భరలోకాపవాదభరమ్మునఁ గ్రుంకిపోవుటసహింపక, దేవికి వారి వలన నపాయము మాత్రము ఘటిల్లరాదనియెంచి, వారి నుద్యోగము నుండి తొలగించుటకుఁ బ్రయత్నించెను. మఱియు — ”

రాణికి సర్వము గ్రాహ్యమయ్యెను. తాను చెలియండ్రవలెఁ బ్రేమించు చెలిమికత్తెలట్లు ఘాతుకముగా మెలంగుదు రని యెఱుంగని రాణి ప్రమాన్పడి, బాష్పపూరితనయనయై, “పరాత్పరుఁడు మమ్ము రక్షించుఁ

గాక ! నాకుఁ బ్రేమాస్పదలైన మేరీతో మాత్రము [illegible] !" [illegible] యుక్తముగా నడుగొనెను.

అట్టి [illegible] నేర మొనరించిన వారి నుచితవిధమున దండింపక [illegible] [illegible] నృపాలుఁడు క్రుద్ధుడై విచారించెను.

రాణి యంతట [illegible] యాధారము నడంచుకొని [illegible] నభినందించెను. —

"మేధావంతుఁడగు నీధీరోదాత్తుఁడు బాహ్యాంతర పరిస్థితులను గనుపట్టుచు నిరంతరము మార్గ్షేపు మరయుచుండెను."

రాణి యటులు శూరుని నుగ్గడించినంతనే, నృపాలుఁ డనవమాన కళంకిత చిత్తుఁడై, అసూయాపరుఁడై చయ్యన నిటులనెను —

"పూర్వకాలమున శూరులు కాతరవనితాజనంబుల నుద్ధరించుటకు బద్ధకంకణులై దేశసంచార మొనరించుచుండిరని వినియుంటిమి. కాని, ఈయుటలీశూరుఁ డా సంచారశూరులవలె దేశాంతర మరుదెంచి, తన యంతర మెఱుంగక, యత్యున్నత ఫలాపేక్షాపరుఁడై యున్న చాఁడు నేని — "

నృపాలుని భావ మసహ్యముగ, నసభ్యముగనుండెను. మేరీరాణి యాగ్రహలజ్జారుణరంజిత వదనయై యాతని వారించెను — "సోదరీ! సిగ్గుసిగ్గు! ఔదార్యశౌర్యగుణంబులు గాల్డిశూరుని రూపమున మూర్తీభవించెనని గ్రహింపుము. ఆతఁడు యోగ్యతాలగు కన్నియను బ్రేమించియే యుండెనని స్మరించుము. రిజియోమహాశయా ! శూరునకుఁ గుశలమేగదా ?"

"దేవీ ! గాల్డిశూరుఁ డిప్పుడొకగంట యారామవిహారము చేయుచున్నాఁడు. తమ యనుజ్ఞ యగునేని సందర్శింపఁ గోరుచున్నాఁడు."

"మహాశయా ! ఈక్షణముననే యా మహనీయుని రావింపుము — పునరారోగ్యము గాంచినందుల కభినందింపవలయును."

అనతికాలమున గాల్డీశూరుఁడు సభామందిరము ప్రవేశించెను. అతఁడొక్కింత డస్సి పోయి యుండెను. కాని, గంభీరపురుషలక్షణ లక్షితుఁడగు నామహాశూరునకట్టి వైవర్ణ్యముగూడ శోభాయమాన ముగా నుండెను. అయిన, ఆ మహాశూరుఁడొనరించిన యాత్యద్భుత స్వాతంత్ర్యసంపాదనకార్యములను, మేరీరాణి కొనరించిన మహోపకారమును జ్ఞప్తికిఁ దెచ్చి ప్రకాశించుచుండెను.

మేరీరాణి పరివారములో సేవకులు సేవికలు కన్యలుగూడ నప్పుడే యరు దెంచిరి. వారికిఁదెలియని సభానిశేషములను రెండవ మేరీద్వయము — లింగ్స్టన్, ఫాసుకన్యలు రాణిశ్రవణమునఁ దెల్పిరి. బేతను, స్లెమింగుకన్య లొనరించిన దురంతద్రోహము సేతనుకన్య యెఱుంగదు.

మేరీరాణి సురుచిరమందహాస విరాజితవదనయై, మృదుమధుర మంజుల వీణారవంబున గాల్డీశూరుని నభినందించునంతలో నొక సేవకుఁడు ప్రవేశించి, మహాశయుని శ్రవణమున నేమియో చెప్పెను. వెంటనే, యాతఁడు లేచి, రాణికిట్లు నివేదించెను — "దేవీ! ఇటలీదేశమునుండి యఱునదినుండి యరుదెంచిరి. వారినాయకుఁడగు 'కౌంటు గార్డియా' యను నాతఁడు గాల్డీశూరునితోఁడ మాటాడవలయునని ద్వారమున వేచియున్నవాఁడు —"

నూతనాగతుఁడు రాణిని దర్శించుటకుఁగాక గాల్డీశూరునిఁ గాంచు టకే వచ్చియున్నను, సభామర్యాదననుసరించి మహాశయుఁడు రాణికి నివేదించెను. ఆపలుకులాలించినంతనే గాల్డీశూరుఁడొక్కింత కలవర పడి, "ఆ! ఇంత వేగిరమా!" యని యవ్యక్తముగాననెను. రాణి యిట్ల నెను — "గార్డియాకౌంటును ప్రవేశపెట్టుము. గాల్డీశూరుని మిత్రులు మనకును మిత్రులు. శూరాగ్రణీ! ఈ 'గార్డియా' యభిధాన మపరి చితము కాదు. రెండుమూఁడు సంవత్సరములక్రిందట నీతఁడును రిమినీ రాజ మొఁడును ఆంగ్లరాజాస్థానమున రాయబారులుగనుండిరిగదా. పాపము!

రిమినీరాజన్యుఁడు 'తే' నదీతోయములంబడి మరణించెను."

"గార్డియాప్రభువు సహాయరాయబారిగానుండెను." శూరుఁడట్లు బదులాడ, రాణి యిట్లనెను —

"రిమినీరాజన్యుఁడు ప్రధానరాయబారి కావలయు. పాపమా హత భాగ్యుని సమాధినిగాంచి, కన్నీరు విడుచుటకే గార్డియాప్రభు వను దెంచియుండును."

ఆ ప్రభువు రాజ్ఞీసభాంతర్గతుఁడు గాకపూర్వము తాను వెడలి యాతని తోడ మాటాడవలయునని గాల్డిశూరుఁడు తత్తరపడెను. కాని, రాణి యాతనివారించి యిట్లనెను — "శూరాగ్రణీ! తన మిత్రుఁడు మాయాస్థానమునఁగాంచు గౌరవాధిక్యములను గార్డియాప్రభువు తన నయనములతోఁజూచుఁగాక! మఱియు, మహిమాయుఁగల యత్యున్నత బిరుదములను నీవు ధరింపక కేవల శూరబిరుదధుర్యుఁడవై యుండుటకుఁ గారణము మాకృతజ్ఞతాలోపము కాదనియు, నిరుపమానమైన భవదీయ శౌర్యమును మించిన యుడుకువయే యందుకుఁగారణ మనియు నీమిత్రుఁడు గ్రహించుఁగాక!"

రిజియోమహాశయుఁడంతలో, నిర్వికార గంభీరోదారమూర్తిని రుచిరాంబరధారునిఁ బ్రవేశపెట్టి, వాని నామధేయము బ్రకటించి, తదీయ సభాగౌరవపురస్సరముగా రాణిచెంతకుఁగొంపోయెను. గార్డియా ప్రభువు సగౌరవముగా మోఁకరించి, రాణియొసంగిన కరమును నిజా ధరంబునఁజుంబించెను. ఆసమయమున నే, గాల్డిశూరుఁడు డగ్లసుకన్యా శ్రవణమున వడివడి హెచ్చరించెను— "సుందరీ! వెఱగందకుము. మదీయ మిథ్యాప్రవర్తన మీముహూర్తమునఁ బ్రకటీకృతము కాఁగలదు!" అట్టి యసంబద్ధాలాపములకు బెగడుపడిన తనప్రేయసిని వీక్షణమాత్ర మున సముదాయించి, యాతఁడు గార్డియాప్రభున కభిముఖుఁ డయ్యెను. ఆప్రభువు నృపాలునకుఁగూడ బ్రణమిల్లెను. అంతకంటె

సర్వోత్తమ వినయగౌరవములు గార్డియాప్రభునకుఁ బ్రదర్శించి, యనంతరఁ దిగ్భ్రమ నుపశమింపఁజేసెను — "రాజన్యా! తమరు యీ వేషము ధరియించి జగద్విఖ్యాతమగు 'పోప్' ఒసంగిన లేఖలనుగొని, యుత్కృష్టపరిమితిగల నను దెంచితిని."

గార్డియా ప్రభువు చూపిన యఖండ వినయగౌరవములు గార్డియానుఁ దేశసామ్రాజ్యాధీశుఁడుగాఁడని స్పష్టీకరించెను. సభ్యులందఱు సంభ్రమాశ్చర్య సంభరిత స్వాంతులై యనిమిషనయనులై నిరీక్షింపుచుండ, రాణి మధురమందహాస విరాజితవదనయై రిజియోనా నుద్దేశించి యిట్లనెను— "మహాశయా! నీవు గార్డియాప్రభు నామధేయమునుఁ బ్రకటించి యుంటివి: ఇంకను నొక నామధేయమునుఁ బ్రకటింపవలసియున్న దని భావింతుము."

మహాశయుఁడిట్లు బదులాడెను — "దేవీ నా చిత్తము విస్మయ వివశమైయున్నది. ఐనను, ఈ మహనీయుఁడు సుప్రసిద్ధుఁడగు 'కాసిమోడ్ రిమినీ రాజన్యుఁడే' కావలయును !"

మహాశయుని పలుకు నిక్కము. గార్డియాప్రభుఁడు నిజముగా రిమినీ రాజన్యుఁడే! అతఁడంతట నిరుపమాన గౌరవౌదార్యపురస్సరముగా వినమ్రుఁడై యిట్లనెను — "మహారాజ్ఞీ! నేనీ దేశమున విడిసిన రెండు మూఁడు మాసములును బ్రచ్ఛన్నముగాఁ జరించితిని, క్షమింపుము. వేఱొక నామధేయము ధరించి—"

"వేఱొక నామధేయము ధరించి, యద్భుతకృత్యము లొనరించి, నీకుఁగల రాజన్యబిరుదము కంటెను మిన్నయగు ప్రతిష్ఠను సముపార్జించితివి! మహనీయా! నీవు రాజన్యుఁడ వగుటచేతనే, మే మొసంగఁ బోయిన ప్రభ్వాదిబిరుదములనుఁ బరిగ్రహింపవైతివి! నీవు మాకొనరించిన యుపకృతి యగణ్యము. పునఃపునరభివందనము లర్పించుట తప్ప వేఱు ప్రత్యుపకారము మేము చేయఁజాలము."

మేరీరాణి యిట్లుపలికినంతనే రిమినీరాజన్యుఁడిట్లులనెను — " దేవీ! నారాధనసేవించిన యల్ప సేవలకు మహత్తర వరంబొకటి కోరెద — ప్రసాదింపుము." — పాండురములైన కపోలములు పురుషోచితగర్వోత్సాహములచే దీపింప, నా రాజన్యుఁడు నిజప్రణయినీ కరం బందుకొని వెండియు నిట్లనెను — "దేవీ! ఈపాణి గ్రహించునటు లనుగ్రహించి, నన్నుఁ గృతార్థు నొనరింపుము."

రిమినీరాజన్యుఁడు డగ్లసుకన్యను ప్రేమించెనని రాణి గ్రహించియే యుండెను. కాని, సంకుచితహృదయుఁడగు హెన్రీనృపాలుఁ డన్యథా యనుమానించెఁ గదా. ఆవిషయమిపుడు వెల్లడియగుటచేత, రాణి తద్భావగర్భితముగాఁ దనమగనిపై నొకవీక్షణము బఱపెను. ఆమె యా ప్రణయినీ ప్రణయులను దిలకించి, సాభిమానముగా, సావేశముగాఁ దన సమ్మతి దెలిపి, వారి నాశీర్వదించెను. డగ్లసుకన్య కృతజ్ఞతాభరమ్మున రాజ్ఞీచరణములకుఁ బ్రణమిల్లఁబోయెను. రాణి యా కన్నియను వారించి, నిర్భరహృదయావేశ జనితాశ్రుజలగళితకపోలయై యామెను దనయక్కునఁ జేర్చి, గాఢానురాగమున నాలింగన మొనరించెను. మిగిలిన మువ్వురు మేరీకన్యలుగూడ సంతోషముచేత వదనములు వికసింపఁ దదావేశమున నేడ్చిరి. ఎల్లరును డగ్లసుకన్యను నభినందించిరి. నృపాలుఁడు సహితమట్టియవసరమున విరసముగాఁ బ్రవర్తింపరాదని ప్రసన్నవదనుఁడయ్యెను.

రాణియంతట రిమినీరాజన్యునిఁ గాంచి, యతఁడా విధంబునఁ బ్రచ్ఛన్నముగా సంచరింపనేల యని ప్రశ్నింప, నా రాజన్యుఁడిట్లు వక్కాణించెను — " దేవీ! ఆలింపుము. జగద్గురువు పంపినసందేశము గొని వచ్చితినని నీకుఁ దెలియుఁగదా. మాపడవ 'తే' నదీతీరమున మునిఁగుటయు, నేనొక్కఁడను దప్ప నా యనుచరులందఱు మరణించుటయుఁ గూడ నీకు విదితమె. ఒక్క పరిచారకుఁడైనను లేకుండ, స్కాట్లాండు

రాజ్ఞీసమక్షమున రాజన్యుఁడనని చెప్పుకొనుటకు లజ్జించితిని. మఱి యొక మహాకారణముగూడ నున్నది. ఈ దేశమునందలి ప్రభుకూటము నీపైఁ బగవూని ద్రోహాయత్తులై యుండిరని వినవచ్చెను. ఆప్రభువులు నీ వివాహమును బ్రతిఘటించుటకు సర్వవిధములఁ బ్రయత్నింతురు. నేను రాజన్యునివలె ఘనంబుగ సంచరించినయెడల వైరులు నన్ను ననుమానించి, జగద్గురువొసంగిన యమూల్యపత్రిక నపహరింపఁ బ్రయత్నింతురు. కాన, సామాన్యునివలెఁ బ్రయాణించుట క్షేమకరమని తలంచి, గాల్డ్రిశూర నామధేయము ధరించితిని. ఆ భాగ్యహీనుఁడు నా మిత్రుఁడు, అనుచరుఁడు.

అంత, రాణియిట్లనెను — "పాపము! నిజమైన గాల్డ్రిశూరుఁడు మరణించెనా? కాని, రాజన్యా! జగద్గురు వొసంగినపత్రము నా కిచ్చిన యనంతరమైన నీ యాధిక్యముం దెలుపవేమి? నిన్నుఁ దదుచితముగా సంభావించి యుందునే —"

"దేవీ! నేను రాజన్యుఁడనని ప్రకటించుకొని, యిచ్చటిప్రభువుల మాత్సర్యములకు గుఱియగుటకంటె, సామాన్యశూరునివేషమున నీకు నధికమగుసేవ యొనరింపఁగలనని యెంచి యటులాచరించితిని. ఈ దేశము మెట్టినదాది భవదీయసేవాపరతంత్రుఁడ నైనట్టులే, వేఱొక కార్యమునఁగూడఁ జిక్కువడితిని. ఆ విషయము విశదీకరింపవలయునా?" యని ప్రశ్నించి రిమినీరాజన్యుఁడు మందస్మితవదనుఁడై డగ్లనుకన్యను దిలకించెను.

రాణియును మధురస్మేరాననయై యిట్లు పలికెను — "రాజన్యా! తెలిసె. భవదున్నతపదవికి భ్రమించు మత్తకాశినిం గొననొల్లక, సాధారణశూరుని గుణగణంబున కలరి హృదయార్పణ మొనరించు కన్యారత్నమును జేపట్టవలయునని సంకల్పించితివి. స్వార్థరహితయై వినిర్మలప్రేమబంధురస్వాంతయై యలరారు ప్రణయునికి సముచితంబగు

సమయమున నీవు విశేషభూమండలాధినాథుఁడవని ప్రకటించి, తత్సమ యానంద సౌఖ్యములను జూరగొనవలయుననియుఁ దలంచితిని!"

రిమినీరాజన్యుఁ డంగీకారసూచకముగా మందహాస మొనరించెను. అట్టి మహోదారుని ప్రేమను గాంచితింగదా యని డగ్లసుకన్య ఆనందో త్ఫుల్ల వదన యయ్యెను.

ఇటలీదేశమునుండి క్రొత్తగా నేతెంచిన గార్డియాప్రభువు రిమినీ రాజన్యుని యధికారవర్గమునందు ముఖ్యుఁడు. రాజన్యుని యాజ్ఞయగుట చేత, గార్డియాప్రభువు సముచితపరివార సమేతుఁడై శీఘ్రముగా నరుదెంచెను. జగద్గురువగు 'పోపు' రిమినీరాజన్యునకుఁ గొన్ని రాజ కీయములను నియోగించి యందులకు వలయునుత్తరములను గార్డిప్రభు నిచే నంపెను. రిమినీరాజన్యుఁ డీవిధంబున పోపుయొక్క రాయబారి యగుటవలన, తదీయగౌరవార్థము రాణి దుర్గమునఁ బందొమ్మిది ఫిరంగులు పేల్చిరి. ధీరోదాత్తచిత్తుఁడగు గార్డియారుఁడు రిమినీరాజన్యుఁ డనువార్త రాజధానియం దంతటను వ్యాపించెను.

ఒక మాసము కడచినపిమ్మట, రిమినీడగ్లసుకన్యల వివాహము రాజమందిరమున రాజ్ఞీసమక్షమున నత్యంతశోభాయమానముగా జరి గెను. వధూసోదరుఁడగు జార్జిడగ్లసుకూడ నా సమయమున వచ్చెను.

రిమినీరాజన్యుఁడు వివాహానంతరము కొన్నిమాసములు దూత కృత్యము లొనరింపుచు స్కాట్లాండు దేశ రాజధానియం దుండవలసినవాఁ డయ్యెను. 1566 వ సంవత్సరము జనవరిమాసాంతమున రిమినీ రాజన్యుఁడు నిజప్రాణేశ్వరీసమేతుఁడై, స్వీయపరివారపరివృతుఁడై తన యిటలీదేశమునకుఁ బ్రయాణమయ్యెను.

౨౧

రిమినీరాజన్యుఁడు స్కాట్లండు దేశమున నుండినంతకాలము మేరీరాణికి సంభవించిన యపాయములు నివారితములయ్యెను. కుట్రలు రాజద్రోహ

ములును [illegible] కాని, [illegible]
నంతనే, [illegible]
లోకు[illegible] మేరీ [illegible]
రక్షకులులేక దేశకాలీనమైన రాణీ రాజ్య[illegible]మై, [illegible]
బానిసయై, తుదకు వధింపఁబడెను. [illegible]
చూచుట [illegible]
స్యానిభార్యకు వ్రాసి[illegible] [illegible] —

“ రాజమందిరము. 12 – 3 – 1566.

“ కోమలిన మూర్ఖహృదయుఁడగు నీవిభీషణ మాత్యా[illegible] యెంతపరితపించుచుంటివో యూహింపఁగలను. రిజియోమహాశయుండు హతుఁడాయెను! ధృతవిహీనహృదయుఁడగు నీవల్లభుఁడు దారుణముగ వధింపఁబడెను! నెచ్చెలీ! ఈవార్త తెలియుఁగనే, నాహృదయమునవలె నీహృదయముగూడ నంతవిషాదభరమ్మున నిర్భిన్నమగును. ఆ సాధుచరుఁడు మదీయసేవాపరతంత్రుఁడగుటవలననే మాసోపముఁబొందెను. కాని, నాకు దాపురించిన కష్టమిదియొక్కటియే కాదు. నాభర్తనుగుఱించి చెడుపలుకులు వ్రాయువలసివచ్చెనని చిత్తమెంతయు సంక్షోభించినది. నేను లజ్జాభిమానములచేత సత్యమునుమఱుగుపఱచినను, కర్ణాకర్ణిగ నీకుఁ దెలియకపోదు, గ్రంథస్థముగుటకూడఁదథ్యము. నెచ్చెలీ! ఇంతటి దీర్ఘోపోద్ఘాత మేలయని తత్తరపడెదవు. ఏమిచెప్పుదును? నాకుఁ బ్రాణసముఁడగు నృపాలుఁడు చూచుచుండఁగనే రిజియో వధింపఁబడెను! అంతమాత్రముకాదు! — అబ్బ! తలంచినంతనే చిత్తము వికలమగుచున్నది! — నృపాలుఁడు చూచుటయేకాదు — రిజియోమహాశయునిఁ బరిమార్చనమకట్టిన హంతకులకు బాసటయై యూదురాత్ములను నా యంతఃపురంబునఁ జొరఁబెట్టెను.

నెచ్చెలీ! మఱతునన్నను మఱపునకు రాక, ఆమరణము నన్ను

నిరంతరము బాధించు నిట్టి దుర్భరహృదయ వ్యధ యణుమాత్రమైన నీ కెన్నఁడు ననుభూతము గాకుండుఁగాక ! ఆగ్రహావేశమున సలసలఁ గ్రాగు చిత్తమొకింత శాంతిఁగాంచిన యనంతరము, భయవ్యాకుల మైన హృదయ మొకింత యూఱటఁగాంచిన యనంతరము, హత్యావిష యములను విపులముగా వ్రాయఁగలను. నా మందిరమునకుఁ గల రహస్య సోపానమార్గము నీకుఁ దెలియుఁగదా ? హంతకు లచ్చటనే మహాశ యుని వధించి, భూస్థాపన మొనరించిరి. కాని, నీశరీర మాపాదమస్త కము విహ్వాలించును ! — మదీయశ్రేయోభిలాషియగు రిజియో మహా శయుఁడు, మూర్తీభవించిన స్వార్థత్యాగమని కొనియాడవలసిన మహా శయుఁడు, క్రూరమైన యేఁబదిగాయములు తిని మరణించెను !

నెచ్చెలీ ! పై సంగతులను వ్రాసినపిమ్మట నామగఁడు నా చెంత కరుదెంచి, మహాశయ హత్యాకాండమునఁ దనకుఁగల బాధ్యతను సావకాశముగా విశదీకరించెను. తన యపరాధము నొప్పుకొనెను. ఆ దుష్టాత్ముల వెఱపింపులకును లాలింపులకును నధీనుఁడై నృపాలుఁడు వారికిఁ దోడ్పడెనని విశ్వసింతును. మదీయరాజ్య కోశాధ్యక్షుఁడగు మోర్టనుప్రభువు సహితము విద్రోహులలోఁ గలసెను. వానినే యన నేల ? నృపాలుని జనకుఁడు — నామామగారు — లెనాక్సుప్రభువుకూడ హత్యనుఁ బ్రోత్సహించెను. ఈవిధముగాఁ బలుకుబడిగల ప్రభువులు పెక్కండ్రు కలసి నృపాలుని సాహాయ్యమవసరమని యెంచి, యాతని వశంవదు నొనరించుకొనిరి. వారి పలుకులాలించి, తనకు మహాశ యుఁడు పరమవిరోధియని నృపాలుఁడు భ్రమించెను. తనకు రాజ్యాధి కారవిరహితమైన రాజబిరుదము ప్రాపించుటకు మహాశయుఁడే కారకుఁ డనియు, ఆతఁడు వారింపనియెడల నేను రాజ్యాధికారమును దనహస్త గత మొనరించియుందుననియు నృపాలుఁడు విశ్వసించెను. ఆదుష్టులావిధఁ బున నృపాలునిమానసమును నాశా క్రోధమాత్సర్యకలుషిత మొన

రించుటయే గాక, తమకెల్లరకు నసహ్యాశత్రువగు రిజియోను శీఘ్ర
ముగాఁ గడ తేర్పనియెడల, మగుడ విప్లవధ్వజమెత్తి, దేశభ్రష్టుండై
యాంగ్లదేశము వెడలిన మఱ్ఱేప్రభు నాహ్వానించి, కృతకృత్యులమగుదు
మని భయపెట్టిరి. తాను తనక్షేమము కొఱకును, అంతకంటె నధిక
ముగా నా క్షేమము కొఱకును, గర్భస్థమగు మాశిశువుకొఱకును దల్ల
డిల్లి, రిజియోను వధించుట పాపావహమని యెఱింగియు, గత్యంతర
రము గానక యొడఁబడితినని నృపాలుఁ డవిరళాశ్రుధారాసయనుఁడై
నా తోడఁ జెప్పెను. నానాథుఁడు పశ్చాత్తాపతప్తుఁడై నాచరణముల
మీఁద వ్రాలి, యట్టియకార్య మెన్నఁడొనరింపననియు నన్నిఁక నఖండ
గాఢానురాగముతోడఁ బ్రేమింతుననియు, నాకుఁ దెలుపక యే కార్య
మొనరింపననియు బాస యొనరించెను. నే నెట్లు మన్నింపకుందును?

నెచ్చెలీ! హృదయదౌర్బల్యముచేత నామగనియెడ నిట్లు ప్రవర్తిం
చితినని తలంపకుము. పరిస్థితుల ననుసరించియైనను, నేనటు లొన
రించుట సమంజసమని గ్రహింపుము. ఏమందువో కాని, యొకసాహస
కృత్యముఁ జేసితిని. గత్యంతరముతోఁచదయ్యెను. రిజియోమహాశయునిఁ
బరిమార్చిన దుష్టులను విశ్వసింపఁజాలక మఱ్ఱేప్రభు నాహ్వానించితిని.
నన్నుఁ జుట్టియున్న కలుషాత్ముల బారినుండి నా భ్రాతయే నన్నుఁ
గాపాడవలయునని వ్రాసి, దూతనంపి, యాహ్వానించితిని. విప్లవనాయ
కులై, దేశభ్రష్టులైన ఆర్గీలుచాటలు ప్రభువులను క్షమించి, చేరఁదీసి
తిని. వీరిసాహాయ్యమున, రిజియోనుఁ జంపిన హంతకవర్గము నణచి
వేయఁగలనని తలంతును.

నెచ్చెలీ! మహాశయునిఁ గోల్పోయి కష్టసాగరమున నీఁదులాడు
చుంటినని నీవెంతగా విలపింతువో?

నీ నెచ్చెలి,
మేరీ స్టుఅర్టు."

హెన్రీనృపాలుఁడు తొంటియట్లు దుష్టాత్ముఁడై మహాశయుని వధించి వినిర్మల ప్రేమబంధుర స్వాంతయగు మేరీరాణికెంతటి యప కారమొనరించెనో పైనుదహరించిన యుత్తరమువలనఁ దెలియఁగలదు. ఆకృతఘ్నుఁ డంత యొనరించినను అమాయకురాలగు రాణి వాని మహాపరాధమును విస్మరించెను. మూడుమాసముల యనంతరమామె యొకపుత్రునిఁగాంచెను. దాన, భర్తృవ్యామోహము సహజముగా నగ్గలంబయ్యెను.

ఒక సంవత్సరము లోపుననే యతిదారుణమగు నింకొక హత్య కావింపఁబడెను. రాణివ్రాసిన రెండవ జాబరయుదము—

"రాజమందిరము 12 — 2 — 1567.

నెచ్చెలీ !

దుర్భరభయవిహ్వలాయమాన హృదయనై యున్న నాకు వ్రాయు టకు మాటలు స్ఫురింపకున్నవి. గాఢాంధకారబంధుర మందిరమున శయనించి భయంకరదుస్స్వప్నముఁగాంచి దద్దరిల్లి మేల్కాంచు చంద మున నున్నదానను. నిజముగా నిట్లు ఘటిల్లెనా యనిపించును. చెంత నున్న పదార్థములను స్పృశించి మేల్కాంచితినని గ్రహింతును. ఈలోకముననే యుంటినా? లేక, ఇంతకంటెను నిష్ఠురబాధామయ మైన మఱియొక లోకమునకుఁ దరలింపఁబడితినా? యని సంశయిం తును. నాశ్రవణములు చిల్లులువడునట్లు, హృదయము నిర్భిన్నమగు నట్లు మతిసెడి యున్మత్తురా లగునట్లు నాశిరముపై నిరంతరమృత్యు ఘంటా ఘోషము వినవచ్చును. అది యేమందువా? హెన్రీనృపాలుని మృత్యుఘంటా ఘోషము !

నెచ్చెలీ! నామగఁడు వధింపఁబడెను! నృపాలుఁడు గ్లాస్గోనగరము జూడఁబోయి, యట స్ఫోటకవ్యాధిపీడితుఁడయ్యెను. అవ్యాధి ప్రబల మైన యంటురోగమువలన, నృపాలుని రాజధానికి రప్పింపరా

దనియు, నేనైనను గ్లాస్గోనగరము వెడలి చూడరాదనియు నాకు హితముఁజెప్పిరి. నాకునూఁగని క్షేమముఁదలంచి యాతనినందే యుంచితిని. కాని, విపద్గ్రస్తుఁడైన మగనికి నుపచారము లొనరింపకుండ దవ్వున నెటులుండుదును? కావున, రయమ్మునఁబోయి పతిసేవాపరాయణనైతిని. భర్తృసేవ యెంత మోదావహము! వ్యాధి తొలఁగెను. నృపాలుఁడు క్రమముగా జవసత్త్వములు గాంచుచుండెను. నా హృదయారాట మంతరించెను. నా హృదయాధినాథుఁడు నాకుఁ దక్కెనని యుప్పొంగితిని. కాని, ఈదౌర్భాగ్యురాలి కంతటియదృష్టమా? అవివేకినినై యొకరేయి నృపాలునెడఁబాసితిని. నన్ను గాఢాలింగనమొనరించి, హృదయావేశమున బాష్పవారి ప్రవహింప, "ప్రేయసీ! దివారాత్రములరయక, జాగరణముండి, నాకు సేవలొనరించి, యెంతయు డస్సియున్నదానవు: రాజధానియందు దీరేయి నయ్యెడు నుత్సవములం జూచి, విరామముగాంచి, రావలయునని బ్రతిమాలెను. నానాథున కెంతటి యభిమానము! నా యానందమునకు మేరలేదు. మఱునాఁడు చూడఁగలనని నాథునెడఁబాసితిని. కాని, అయ్యది శాశ్వతవియోగమయ్యెను! ఆ నిశీథముననే హంతకులు నృపాలునిఁ గడతేర్చిరి!

నెచ్చెలీ! దురంతమగు నామనోవ్యథనెట్లు వర్ణించఁగలను? అధఃపతితనైతిని: ఘోరభయంకరాంధ తమసమున మునిఁగిపోతిని. ఇంకను జీవించియుంటినో, మరణించితినో తెలియకున్నది. హెన్రీనామధేయా! మదీయ హృదయాధినాథా! నన్నును, నీపుత్రిని నెడఁబాసితివే?

బాత్వెలు ప్రభువే యీఘాతుక మొనరించెనని లెనాక్సుప్రభువభియోగము దెచ్చియున్నాఁడు. నాఁడు విప్లవానలావృతనై యుండినపుడు బాత్వెలుప్రభు వాకస్మికముగా నరుదెంచి నాకుఁ దోడ్పడఁబోయెఁగదా! నేనపుడు సంతసించి యాతని పూర్వాపరాధమును సైరించితిని. నాఁటఁగోలె భయభక్తి పరాయణుఁడై యతఁడు నన్ను

సేవించుచుండెను. అట్టివాఁడిట్టి దారుణమాచరించునా యని శంకింతును. లెనాక్సుప్రభు నభియోగమును విచారింపగా, బాత్వెలుప్రభువు నన్నుఁ జేపట్టుటకై యీమహాద్రోహ మొనరించెనని స్ఫురించుచున్నది. ఎంతదారుణము! ఎంతవిపరీతము! తలంచునంతమాత్రమున హృదయము భగ్గున దహించుకొని పోవుచున్నది. దుస్సహము! దుస్సహము! కేవలమసంబద్ధము! తను నేవగించునని వానికిఁ దెలియును. మఱియు నాహృదయము నాకర్షించుటకిదియా మార్గము? వానికి భార్యయుఁ గలదు. కావున, పుత్రహత్యానలతప్తచిత్తుఁడగు లెనాక్సు ప్రభువు హంతకుని నిరూపింపనేరక, బాత్వెలు ననుమానించి యభియోగము దెచ్చియుండునని తలంతును. ఏమైనను, బాత్వెలుప్రభుని విచారింతును. ఇంతటి ఘోరాపరాధ మొనరించిన హంతకులు పట్టుపడి శిక్షాపాత్రు లగుదురుగాక!

నెచ్చెలీ! చిత్తమీవిధమున వివిధభయంకరాలోచనానలతప్తమై యున్నది. ఇతికర్తవ్యతాపరిజ్ఞానము సమసిపోయినది. నాశిశువుకొఱకుఁ బరాత్పరుఁడు చిత్తశాంతి యలవఱిచి వివేకమునుఁ దక్కించుగాక!

గాల్డీశూరుఁడు లేకపోయెనే యని యీసంవత్సరమనేక సమయములందుఁ బొగులుదానను. ఆమహాశూరునకు, నీనాథుఁడగు రిమినీ రాజన్యునకు నావృత్తాంతము నివేదింపుము.

హతభాగ్యయగు హితురాలు
మేరీ స్టుఆర్టు"

౨౨

రిమినీరాజన్యునకు మేరీ రాణి వ్రాసిన మూడవ యుత్తరము గాంచి విషాదకరమగు మేరీరాజ్ఞి జీవితమునందలి యింకొక ప్రఖ్యాతవిషయ మరయుదము—

"రాజమందిరము 14 — 5 — 1567

నెచ్చెలీ!

నాకుఁ బ్రాపించిన మహాకష్టములకు నీ వెంతయు [illegible]. నీహృదయ మెంతయో విహ్వాలించి యుండును. కాని, ఈలేఖను గాంచి యెట్లు సహింతువో? ఈదారుణవిషయమును [illegible] దెలియునంతనే, నేను ధర్మచ్యుతిఁగాంచిన రక్కసిని పాపాత్మురాలనని మిక్కిలి యసహ్యించుకొందువు! కాని, నా స్వభావము నెఱుఁగుదువు గనుక, నా సమాధాన మాలించి, విశ్వసించి, పరిస్థితులు నన్నిట్లు చేసె నని గ్రహింపఁగలవు. రేపు, బాత్వేలు ప్రభుని వివాహమాడెదను!

నెచ్చెలీ! ఎవ్వఁడు నామగనిఁ జంపెనను నేరమునకుఁ బొల్పడి విచారింపఁబడెనో, ఆబాత్వేలు ప్రభునకే భార్యనగుచుంటిని. నేరము ఋజువుకానందున నాతఁడు విముక్తుఁడైనను, ప్రజానుమానమునుండి మాత్రము విముక్తిఁ గాంచలేదు. అట్టివానిని వివాహమాడుచున్నాను. బాత్వేలుప్రభు వాలినిఁ గల మగఁడే, యని తలపోయుదువు. శాస్త్ర సమ్మతముగా నా సంబంధము విచ్ఛేదమయ్యెను. నా నైజము నీకుం దెలియును గనుక, నేనాతని వరించి పెండ్లికి సిద్ధపడినదానను గానని నీవు గ్రహింపఁగలవు. వికృతాకారుఁడగు నా మోటుమానిసి వరించుట కెంతమాత్రము యోగ్యుఁడు కాకుండుట నా యదృష్టము. ఏమన, వానిం గాంచువారందఱు నాప్రవర్తన మన్యధా భావింపక, యని వార్యమగు కారణముననే నేనిట్టి మహోగ్రత్యాగమున కొడఁబడితి నని గ్రహింపఁగలరు. భావి చరిత్రకారులు కౌటిల్యమునకు దొరఁకొని నను నేను మోహావరవశనై వివాహమాడితినని వ్రాయుటకు సాహసింప నేరరు.

కాని, ఈవివాహ మేల? చెప్పెద నాలింపుము: పదునైదుదినముల క్రిందట స్టర్లింగు నగరమునుండి రాజధాని కరుదెంచుచుంటిని. రాజ

ధాని కనుచూపుదూరమున నుండెను. అంత నాకస్మికముగా సాయుధులగు శాతులు వేయిమంది ప్రత్యక్షమై నన్నుఁ జుట్టివైచిరి. నాపరివార మల్పము. వారిని వారించుట యసాధ్యము. బాత్వేలు ప్రభువే యా సేనాముఖంబున నుండెను. దుష్టుఁడగు నాప్రభువు దయారహితుఁడై, నన్ను గొనిపోయి, డంబారుదుర్గమున బంధించెను. నావారలరుదెంచి నన్ను విడిపింతురని కొంతకాలము నిరీక్షించితిని. కాని, అతిసాహసమునకుఁ దెగఁబడిన బాత్వేలు నాయుత్తరము లన్యుల కంద నీయక, తన దౌర్మార్గ్యము పూర్తిగఁ గొనసాగునటు లప్రమత్తుఁడై కట్టుదిట్టము లొనరించుకొని యుండెను.

బాత్వేలు తలంపేమి! నెచ్చెలీ! ఏమి చెప్పుదును! ఒకనాడు ప్రశ్నించితిని. ఆతఁడు ప్రత్యుత్తరపూర్వకముగా నొక పత్రమందించెను. బాత్వేలుప్రభుని నేను పెండ్లాడవలయునని దేశమునందలి ముఖ్యనాయకు లందఱుఁగలసి వ్రాసినపత్రమయ్యది. చిత్త మాగ్రహానలతప్తమయ్యె నని చెప్పవలయునా? మఱునాఁడు నభిజన పరివృతఁడై యుద్యానవనమునందుండ, నామోటుమూనిసి నన్నవమానించుటకు సాహసించెను. నేను నిరాకరించినయెడల నన్నును నాకుమారుని రాజ్యభ్రష్టుల నొనరించి మఱియొకని సింహాసనమునఁ బ్రతిష్ఠింతునని బెదరించెను. ఎట్టి త్యాగమునకైనను నొడఁబడి మానగౌరవములను దక్కించుకొనవలయునని నిశ్చయించితిని. కాని, నారాజ్యముమాత్రముగాక, నా మానగౌరవములు సహితము తన యధీనమున నుండినటు లాతఁడు రాక్షసవికటహాసకలుషితవదనుఁడై వెడలిపోయెను.

నెచ్చెలీ! ఇఁక వ్రాయఁజాలను. శక్తివంచనలేకుండ వానిని నిరసించి నిరాకరించితిని. కాని. ఆరాక్షసుఁడు కృతకృత్యుఁడయ్యెను. ఆ దురాత్ముఁడు మందు కలిపించెనని గ్రహింపఁజాలక, ద్రాక్షరసము ద్రావి స్మృతివిహీననైతిని — ఇఁక — నీవేగ్రహింతువు — నాగౌరవము నిలువు

కొనుటకు వానిని వివాహమాడుట తప్పనిదయ్యెను. మానసంరక్షణార్థము మరణింపరాదాయని తలంతువు ? నాప్రాణరక్షకై జీవించియుంటిని: జీవిత మింక దుర్భరకష్టబాధా పరంపరాసంకలితమని తెలిసియు జీవించియుంటిని.

నెచ్చెలీ! నన్ను నిందింపక, కనికరింపుము.

మేరీ స్టుఅర్టు"

మేరీరాణి బాత్వెలుప్రభుని వివాహమాడిన పిమ్మట వేత్రాకశక్ష తిరుగఁబడుటయుఁ దదీయనాయకుఁడగు 'కరుకాల్డీ' యను వానికి రాణి చిక్కి 'లాక్లీవను' దుర్గమునందు (కారాగారదుర్గము) బంధింపఁబడుటయు, నామె భ్రాతయగు ముర్రేప్రభువు రాజ్యసంరక్షకుఁడను బిరుదమున రాజ్యాధికారము వహించుటయుఁ జరిత్రకోవిదులకుఁ దెలిసిన విషయములె. ఆదుర్గమున నుండి మేరీరాణి వ్రాసిన లేఖావిషయ మరయుదము :—

"లాక్లీవను 7—5—1568

నెచ్చెలీ!

నా యీదేశమునకుఁ గట్టువడి, నన్నోదార్చుటకై నీవు రాకుండుట మేలు. నిన్నుఁ గాంచునంతనే, నీవు నాకొనరించిన మహోత్తర సాహాయ్యము దలంచి నీ తల్లి సహిత మనుమానగ్రస్తురాలగును. నీ సోదరుఁడగు జార్జికి వ్రాసిన జాబుచేరినది. నన్నుఁ దప్పించుట కాతఁడు సంసిద్ధుఁడై యున్నవాఁడు. నా మిత్రులు నా కొఱకు నిరీక్షించుచున్నారు. ఇఁక, నా రాజధాని నుండియే నిరాఘాటముగా నీకు వ్రాయఁగలనని విశ్వసింతును. ... ...

మేరీ స్టుఅర్టు."

కాని, రాణి యాశా విశ్వాసములు భగ్నములయ్యెను. ఆమె శత్రు దుర్గమునుండి తప్పించుకొనెనుగాని, యుద్ధమున మత్తప్రభునిచే నోటువడి, ఇంగ్లాండు దేశమునకుఁ బాఱిపోయి, ఆంగ్లరాణిని శరణు వేడెను. తన దురవస్థను దెల్పుచు వడివడి లిఖించి రిమినీరాజన్యున కంపెను.

పందొమ్మిది దీర్ఘ సంవత్సరములు గడచెను. ఆమె వధింపఁబడుటకు ముందు వ్రాసిన యంత్యలేఖయం దిటు లుండెను:—

"ఫాదరింగే దుర్గము 2—8—1587

నెచ్చెలీ! ఈజాబు నీకందకపూర్వమే నాయాత్మ యీ యాతనా ప్రపంచము బాసి, శాంతిసౌఖ్యముల కాలవాలమగు మఱియొక లోకమును జేరఁగలదు. నీవును నీభర్త రిమినీరాజన్యుఁడును నన్నుఁ గాంచుటకై సాభిమానముగా నరుదెంచినపుడు, ఆంగ్ల రాణియొక్క యీర్ష్యానుమానము లుపశమించెనని యంటిని. మీరు తల్లడిల్లుదురని యట్లంటిని. నాయంతము జూచువఱకు నాంగ్లరాణి యూఱడిల్లదని నాకు స్ఫురించెను. ఆకాలమిపుడు సన్నిహితమయ్యెను. ఆంగ్లపరిజనులు నేను వ్రాసితినని యసత్యలేఖలను నీచాతి నీచముగఁ గల్పించి, తలంపరాని — సహింపరాని మిథ్యానేరము లారోపించి, నాకు మరణశిక్ష విధించిరి. వధోచిత భీషణ సన్నాహము లీ విశాల మందిరముననే చేసియున్నారు. కాని, నెచ్చెలీ! నాకొఱకు విలపింపకుము — నాకొఱకు విలపింపకుము. ఏమన, నాకు మృత్యువే మోక్షప్రదాయిని. అప్పుడే, మృత్యుదేవతా వినీలపక్షములు నన్నాచ్ఛాదించుచున్నవి. కాని, నాయాత్మ దోషము లెఱుంగదు: మృత్యుదర్శనము నాకు భయావహముకాదు.

నావైరుల నందఱను క్షమింతును. దయారహితురాలగు నాంగ్ల రాజ్ఞిని సహితము క్షమింతును. ఐహికాముష్మిక ప్రపంచముల పొలిమేరల నున్నదానను. దుఃఖమయమగు నీలోకము విడిచి, సుఖమయ

మగు పరలోకమునకు వెడలు నాకీ మహాసమయమునం గ్రోధకాలుష్యములు తగవు. నాశత్రువులను తప్పక క్షమింతును.

నెచ్చెలీ! ఇఁక నాకు సెలవు! నిన్నును నీభర్తను, నీసంతానమును పరాత్పరుఁడు రక్షించుఁ గాక!"

మేరీ స్టుఆర్టు"

మేరీరాణి వధింపఁబడెను. అంతవఱకును, మేరీ నామధేయురాలగు నేతనుకన్య మాతృసమానురాలగు తన రాణినిఁ గనిపెట్టుకొనియుండి, ఆపిమ్మట విరాగిని యయ్యెను.

సంపూర్ణము
